సంక్రాంతి వచ్చిందే తుమ్మెదా!



జిల్లాలో సంక్రాంతి సంబరాలు మొదలయ్యాయి. అందుకు ప్రారంభసూచకంగా అమలాపురం మండలం భట్లపాలెం బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థినుల ఆటాపాట...9లో

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



తూర్పుగోదావరి

16

గురువారం 4 జనవరి 2018



వేలిముద్రల ఆధారంగా నిందితుడిని గుర్తించామని వివరిస్తున్న అర్బన్ ఎస్పీ

ఆరోజు ఏం జరిగిందంటే!

మౌజన్ ఫరూఖ్ హత్య కేసులో నిందితుడు మణిరత్నం అరెస్ట్

విలేకరుల సమావేశంలో వివరించిన అర్బన్ ఎస్పీ రాజకుమారి

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 3: రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనం రేకెత్తించిన రాజమహేంద్రవరం లాలాచెరువు నురానీ మసీదు మౌజన్ ఫరూఖ్ హత్య కేసును అర్బన్ పోలీసులు వేగవంతంగా ఛేధించారు. ఈ హత్య చేసింది దేవాలయాలు, చర్చిలు, మసీదులలో హుండీలు దొంగతనాలు చేసే ఆరుముగం మణిరత్నం అలియాస్ మణిగా పోలీసులు గుర్తించారు. ఈ మేరకు అర్బన్ ఎస్పీ రాజకుమారి రాజమహేంద్రవరం అర్బన్ ఎస్పీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, డీజీపీలు మినిట్ టు మినిట్ మానటరింగ్ చేశారన్నారు. కేసును నిశితంగా దర్యాప్తు చేస్తున్న క్రమంలో ప్రకాష్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ కాలనీలో గణపతి ఆలయంలో నవంబరు 22న హుండీని చోరీ చేసిన దొంగ ఫింగర్ ప్రింట్స్, మసీదులో హుండీ డబ్బుల కోసం ఫరూఖ్‌ను హత్యచేసిన అగంతకుని ఫింగర్ ప్రింట్స్ ఒకటే కావడం..అతను గుంతకల్లుకు చెందిన నేరస్తుడు ఆరుముగం మణిరత్నం అలియాస్ మణి, ఆలియాస్ రాజు ఈ నేరానికి పాల్పడినట్టు ఫింగర్ ప్రింట్స్ ఆధారంగా గుర్తించామన్నారు. రాజమహేంద్రవరంలో ఉన్న తన అన్న సింధిల్‌కుమార్ అత్తగారింటికి వచ్చి వెడుతూ ఉండే మణి గత నెల 29న రాజమహేంద్రవరం వచ్చి అక్కడ నుంచి లాలాచెరువు చేరుకుని ఒక వైన్‌షాపులో మద్యం తాగాడన్నారు. అటుపై అర్ధరాత్రి మసీదు వీధిలోంచి నడుచుకుంటూ వెడుతూ మసీదులో హుండీ దొంగిలించాలని అక్కడ సమీపంలో నిర్మాణంలో ఉన్న ఒక భవనం వద్ద కర్రను తీసుకుని మసీదు గోడ దూకి లోపలికి వెళ్ళారన్నారు. లోపల మౌజన్ ఫరూఖ్ అలికిడి వినిపించడంతో పడుకుని ఉన్న ఫరూఖ్‌పై కర్రతో దాడి చేసి లోపలికి వెళ్ళి (మిగతా 15లో)

ప్రమోషన్ .. ఎవరికివ్వాలి



ఏసీగా అర్హతలేని అధికారికి ఎండోమెంట్ డీసీ పదవి ☆ ఇంటిలిజెన్స్, ఐబీ అధికారుల దృష్టి!

చట్టవిరుద్ధంగా ఇచ్చిన ఎన్‌వోసీలపైనా విచారణ ☆ ఏసీబీకి పట్టుబడిన ఆజాద్‌తో లింకులపై ఆరా!

ఆంధ్రజ్యోతి ప్రతినిధి-కాకినాడ

అసలు ప్రభుత్వశాఖల్లో ప్రమోషన్లు ఎలా ఇస్తారు? ఇప్పుడది మిలియన్ డాలర్ల ప్రశ్నలా మారింది. ఒకప్పుడు ప్రభుత్వ ఉద్యోగం వేరు.. ఇప్పుడు వేరు.. ఎందుకంటే ఇప్పుడంతా యువతరం..వారు ఎంతో ఉత్సాహం, ఉన్నతాశయాలతో వస్తున్నారు.. తీరా వచ్చాక జరుగుతున్న పరిణామాలతో ముందుకి వెళ్లలేక,వెనకడుగు వేయలేక సతమతమవుతున్నారు. అందుకు కారణం.. ఇంతకాలం కొండలా పేరుకు పోయిన అవినీతి.. లంచాలు, కొందరు తెలివిగా వీఆర్‌లో వెళుతున్నారు, కొందరు సస్పెండ్ అవుతున్నారు, తర్వాత సమస్య సద్దుమణిగాక తిరిగి ఉద్యోగాల్లో చేరడం.. ఈ పరిస్థితుల్లో తాజాగా ఒక డిప్యూటీ కమిషనర్‌గా ప్రమోషన్ ఎలా ఇచ్చారనేది? అందరిలో చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు ఉన్నతాధికారులు స్పందించకపోతే..ప్రమోషన్లు రాని వాళ్లు, ఎదురుచూస్తున్న వాళ్లే కాదు..కొత్తవారిలో కూడా ఆత్మ నూన్యతా భావం ఏర్పడి..అది ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన ప్రభుత్వ కార్యక్రమాలపై పడుతుందనే విమర్శలు వినిపిస్తున్నా యి. వివరాల్లోకి వెళితే..

'అడహాక్ ఏసీ కేడర్‌లో ఉన్న ఉద్యోగికి డిప్యూటీ కమిషనర్ పదవీ బాధ్యతలు ఎలా అప్పగించారు? చట్టవిరుద్ధంగా ఈ పదవి ఇవ్వడానికి ఏయే స్థాయి అధికారులు సహకరించారు? ఇన్‌ఛార్జి ఏసీగా పనిచేస్తుంటే.. మళ్లీ డిప్యూటీ కమిషనర్ ఇన్‌ఛార్జి ఎలా ఇస్తారు? ఎండోమెంట్ యాక్ట్‌కి విరుద్ధంగా ఇచ్చిన పదోన్నతికి ఎవరు బాధ్యులు..' అనేదానిపై ఇంటిలిజెన్స్ అధికారులు ఆరా తీస్తున్నారు. ఇంటిలిజెన్స్ బ్యూరో అధికారులూ దృష్టి సారించినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

దేవాదాయశాఖలో రాజమహేంద్రవరంలో ఇన్‌ఛార్జి ఏసీగా పనిచేస్తున్న డిఎల్‌వి రమేష్‌బాబుకు ఏడాది క్రితమే కాకినాడ డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు అప్పగించారు. ఇది మూడు జిల్లాల పరిధి పోస్టు. రమేష్‌బాబు కంటే సీనియార్టీ ఉన్న ఆరుగురు అధికారులు ఉన్నారు. అయితే వారందరినీ పక్కన పెట్టి లాబీయింగ్ చేసి ఇతనికి పదవి కట్టబెట్టారంటూ గతంలోనే దేవాదాయశాఖ మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీలకు ఫిర్యాదులు చేశారు. మంత్రి అండదండలతోనే తనకు పదవి వచ్చిందని బాహాటంగా చెప్పుకుంటున్నట్లు ఎండోమెంట్ అధికారులే ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

డీసీ పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత సదరు అధికారి ఎండోమెంట్ భూములపై ఇచ్చిన ఎన్‌వోసీలపై ఆశాఖ ఉన్నతాధికారులకు పలు ఫిర్యాదులు వెళ్లినట్లు సమాచారం. రాజమహేంద్రవరం, కాకినాడ నగరాలతోపాటు.. అమలాపురం కాంప్లెక్స్ సమీపంలో అన్యాక్రాంతమైన ఎండోమెంట్ భూముల వ్యవహారంలో కబ్జాదారులకు పరోక్షంగా సహకరించినట్లు కూడా ఆరోపణలు వస్తున్నాయి. కోర్టులకు వెళ్లి స్టే తెచ్చుకునే వరకు సమయం ఇవ్వడం, న్యాయపరమైన సలహాలు ఇవ్వడంపైనా ఆరా తీస్తున్నారు.

ఆజాద్‌తో లింకులు..? గత నెలలో ఏసీబీకి పట్టుబడిన ఎండోమెంట్ ఆర్‌జేసీ ఆజాద్‌తో సదరు (మిగతా 15లో)

విద్యార్థులకు..ఒక పరీక్ష



160 పాఠశాలల్లో 4,6,9 చదివే 8వేలమంది

విద్యార్థుల్లో సామర్థ్యం గుర్తించేందుకు.. 'స్లాస్' సర్వే

ఆంధ్రజ్యోతి, కాకినాడ

ప్రాథమిక, అప్పర్ ప్రైమరీ, ప్రాథమికోన్నత విద్యనభ్యసిస్తోన్న విద్యార్థుల్లో విద్యాసామర్థ్యాలు గుర్తించడానికి ప్రభుత్వం ఓ ప్రణాళిక రూపొందించింది. ఇందుకు స్టూడెంట్ లెర్నింగ్ ఎచీవ్‌మెంట్ సర్వే (స్లాస్) పేరుతో ఓ వినూత్న పథకాన్ని సిద్ధం చేసింది. స్టేట్ కౌన్సెల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎస్‌సీఈఆర్‌టీ)కి బాధ్యతలప్పగించిది. నిర్ణయించిన తరగతుల వారీగా విద్యార్థులు ఎంతవరకు సామర్థ్యాలు సాధించారో గుర్తించేందుకు వీరికి స్లాస్ పరీక్ష నిర్వహించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్‌సీఈఆర్‌టీ ఆధ్వర్యంలో 4,6,9 తరగతుల విద్యార్థులకు ఈ పరీక్ష నిర్వహిస్తారు. జిల్లాలో తొలి విడతగా ప్రభుత్వ,ప్రైవేట్ యాజమాన్యాలకు చెందిన 160 స్కూళ్లలో 8 వేలకు పైగా విద్యార్థులకు పరీక్ష నిర్వహించడానికి విద్యాశాఖ సమయాత్తమైంది. వాస్తవానికి ఈ నెల 5,6,8 తేదీల్లో పరీక్ష నిర్వహించాల్సి ఉంది. జన్మభూమి- మా ఊరు కార్యక్రమం వల్ల వాయిదా వేశారు. త్వరలో తేదీలు ఖరారు చేస్తారు. పరీక్ష అనంతరం విద్యార్థుల సామర్థ్యాన్ని తెలుసుకుంటారు. 4వ తరగతిలో (మిగతా 15లో)

ఎవరిలో ఎంత సామర్థ్యం ఉందో తెలుస్తుంది: డీఈవో ఎస్.అబ్రహాం



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సామర్థ్యం తెలుసుకోడానికి స్లాస్ అమల్లోకి వచ్చింది. ఈ పరీక్ష రాసిన విద్యార్థులకు వచ్చిన మార్కుల ప్రకారం ఎవరిలో ఎంత విద్యాసామర్థ్యం ఉందో తెలుస్తుంది. ఎవరు వెనుకబడి ఉన్నారు, ఎంతమంది బాగున్నారు, ఎంతమంది ఫర్వాలేదు, ఎంతమంది బాగా సామర్థ్యం ఉందనుకునే వారో తెలుస్తుంది. తద్వారా డల్‌గా ఉన్న విద్యార్థుల సామర్థ్య పెంపునకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, తదుపరి తరగతిలోకి ప్రమోట్ అయ్యే ముందు వారి విద్యా ప్రమాణాలను పెంచడానికి స్లాస్ బహు ప్రయోజనకరంగా ఉంటుంది.

2 తూర్పుగోదావరి ● గురువారం 4 జనవరి 2018 ఆంధ్రజ్యోతి www.andhrajyothy.com

ఏడాదిలోగా గుడా మాస్టర్‌ప్లాన్

- ఇప్పటివరకు రూ.కోటీ40లక్షల ఆదాయం
- గుడా ప్రాంతీయ కార్యాలయం ప్రారంభోత్సవంలో చైర్మన్ గన్ని కృష్ణ

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 3: ఏడాదిలోగా గుడా మాస్టర్ ప్లాన్‌ను సిద్ధమౌవుతుందని చైర్మన్ గన్నికృష్ణ అన్నారు. రాజమహేంద్రవరం కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన గుడా ప్రాంతీయ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుడా పరిధిలోకి జిల్లాలో రాజమహేంద్రవరం, కాకినాడ నగరపాలక సంస్థలతోపాటు సామర్లకోట, పెద్దాపురం, పిఠాపురం మునిసిపాలిటీలు, గొల్లప్రోలు నగర పంచాయతీ, 26 మండలాలు, 290 గ్రామాలు ఉన్నాయన్నారు. వీటిలో మాస్టర్ ప్లాన్ లేని గ్రామాలకు ప్లాన్‌ను రూపొందించి గుడా మాస్టర్ ప్లాన్‌ను తయారు చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఇది పూర్తి రూపం వచ్చి అమలయ్యేందుకు ఏడాది కాలం పడుతుందని చెప్పారు. గుడా ఏర్పాటు చేశాక ఇప్పటివరకు లే అవుట్‌లు, ప్లాన్‌లు అనుమతులు ఇవ్వడం ద్వారా రూ.కోటి40 లక్షలు ఆదాయం వచ్చిందని చెప్పారు. గ్రామీణప్రాంతాల్లో 300 చదరపు మీటర్లు దాటినా, పట్టణాల్లో, నగరాల్లో వెయ్యి చదరపు మీటర్లు దాటిన వాటికి ప్లాన్ అనుమతులు గుడా పరిధిలోకి వస్తాయని చెప్పారు. ఇప్పటివరకు ఆన్‌లైన్‌లో 1228 దరఖాస్తులు రాగా 967వాటికి



గుడా ప్రాంతీయ కార్యాలయంలో మాట్లాడుతున్న చైర్మన్ గన్నికృష్ణ

అనుమతులు ఇచ్చామని, మిగిలిన 356లో పరిశీలనలో 256, చిన్న లోపాలతో సరిచేయాల్సినవి ఐదు ఉన్నాయని చెప్పారు. లే అవుట్‌లకు, బహుళ అంతస్తుల నిర్మాణాలకు, పరిశ్రమలకు అనుమతులు గుడాయే ఇవ్వాలని చెప్పారు. పరిశ్రమలకు సంబంధించి ఆన్‌లైన్‌లో 14 దరఖాస్తులు వచ్చాయని, వాటి అప్రూవల్స్‌కు 13 ఇంటికి అనుమతిచ్చామని, కొన్ని లోపాలు ఉండడంవల్ల ఒకటి వెనక్కి పంపించామని తెలిపారు. గుడా పరిధిలో 216మంది సర్వేయర్లు ఎన్‌రోల్ చేసుకున్నారన్నారు. గుడా సేవలు పారదర్శకంగా అందిస్తున్నామని, సీఎం చంద్రబాబు తమపై పెట్టిన బాధ్యతలను సమర్థవంతంగా నెరవేరుస్తామని అన్నారు.

అనంతరం గుడా సెక్రటరీ ఇన్‌చార్జి సాయిబాబా మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ లేని గ్రామాలకు శాటిలైట్ పిక్చర్ ద్వారా మాస్టర్ ప్లాన్ వేగవంతంగా రూపొందించి గుడా స్వరూపాన్ని తీసుకువచ్చి గుడా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించి ప్రభుత్వ ఆమోదానికి పంపిస్తామని చెప్పారు. కాకినాడ మాస్టర్ ప్లాన్‌ను గుడా పరిశీలన చేసి అప్రూవల్ ఇచ్చి కాకినాడ కార్పొరేషన్‌కు నివేదించిందని అభ్యంతరాల స్వీకరణ అనంతరం మళ్లీ గుడాకు వాళ్లు నివేదిక ఇచ్చాక ప్రభుత్వానికి పంపిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, గుడా డైరెక్టర్లు పిల్లి రవికుమార్, వెలిశెట్టి నాని, గంటి సత్యనారాయణ, సెక్రటరీ ఇన్‌చార్జి సాయిబాబా, ప్లానింగ్ ఆఫీసర్ సంజయ్, అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ శాంతిలత, సత్యమూర్తి, జేపీవో ప్రసాదరావు, కార్పొరేటర్ మర్రి దుర్గా శ్రీనివాసరావు, టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాశీ నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగువేల మంది యువతకు

ఉద్యోగ కల్పన లక్ష్యం

- తొలిసారిగా ఎస్సీ, ఎస్టీల కోసం ప్రత్యేక జాబ్‌మేళా
- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ డీడీ, వికాస పీడీ


విలేకరులతో మాట్లాడుతున్న నాన్‌రాజు, వికాస పీడీ రావు

దివాన్‌చెరువు, జనవరి 3: నాలుగువేల మంది ఎస్సీ ఎస్టీ నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన లక్ష్యంగా జిల్లాలో ఈనెల 5, 6 తేదీల్లో ప్రత్యేక జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ వి నాన్‌రాజు, వికాస ప్రాజెక్టు డైరెక్టర్ వీఎన్ రావు తెలిపారు. నన్నయ విశ్వ విద్యాలయ ప్రాంగణంలోని వికాస కార్యాలయం వద్ద బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్, వికాస సంస్థ సంయుక్తంగా దీనిని నిర్వహిస్తున్నాయని చెప్పారు. 5వ తేదీన నన్నయ విశ్వ విద్యాలయంలో. 6వ తేదీన అమలాపురం సమీపంలోని అనాతవరం గ్రామంలోని ప్రసిద్ధ ఇంజనీరింగ్ కళాశాలలోనూ ఈ జాబ్ మేళాలు జరుగుతాయన్నారు. ఒక్కొక్క జాబ్ మేళాకు 36 కంపెనీలు వస్తున్నాయని చెప్పారు. ఒక్కొక్క అభ్యర్థి ఎన్ని కంపెనీల ఇంటర్వ్యూలకైనా హాజరు కావచ్చన్నారు. తాము ఇంటర్వ్యూకు హాజరయ్యే ప్రతి కంపెనీకి తమ విద్యార్హత ధృవపత్రాలు జిరాక్స్ ప్రతులను, బయోడేటాను సమర్పించవలసి ఉంటుందని చెప్పారు. ఇంతర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 9 గంటలకు ఇంటర్వ్యూ జరిగే ప్రాంతానికి హాజరై, తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. ఇంటర్వ్యూకు హాజయ్యే అభ్యర్థులకు భోజనాన్ని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఏర్పాటు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ, జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ అభ్యర్థులకు తొలిసారి ప్రత్యేక జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. దీనికి 10వ తరగతి నుంచి పీజీ, ఐటీఐ, డిగ్రీ, ఇంటర్, 10వ తరగతి, బీటెక్ చదివిన అభ్యర్థులు అర్హులన్నారు. ఈనెల 5వ తేదీన నన్నయ విశ్వ విద్యాలయంలో జరిగే జాబ్ మేళాను రాజానగరం ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ ప్రారంభిస్తారని, జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ, ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు ముఖ్య అతిథులుగా హాజరవుతారని చెప్పారు.

క్షయ నివారణకు చర్యలు

- జిల్లాలో కొత్తగా 3 సీబీఎన్‌ఏఏటీ మిషన్ల ఏర్పాటు
- జిల్లా క్షయ నివారణ అధికారి వెంకట్రావు



కోటనందూరు, జనవరి 3: జిల్లాలో కొత్తగా మూడు అడ్వాన్స్‌డ్ మిషన్లు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా క్షయ నివారణ అధికారి వెంకట్రావు అన్నారు. బుధవారం అల్లిపూడిలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ గతంలో మైక్రోస్కోప్ విధానంతో కళ్లె పరీక్ష చేసేవారన్నారు. ప్రస్తుతం దాని పరిధిలో సీబీఎన్‌ఏఏటీ అనే అడ్వాన్స్‌డ్ మిషన్ల ద్వారా పరీక్షలు నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లాలో రంపచోడవరం, అమలాపురం, కాకినాడలో వీటిని ఏర్పాటు చేస్తున్నామని, గతంలో మూడు ఉండేవి మొత్తం ఆరు యూనిట్లు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో టీబీ పరీక్షా కేంద్రాలు 63 ఉన్నాయని, ప్రతి 2.50లక్షలు ప్రజలకు 1టీబీ యూనిట్ అందుబాటులో ఉందని, ప్రస్తుతం జిల్లాలో 23 కేంద్రాల్లో ఉన్నాయని చెప్పారు. వీటి ద్వారా టీబీ రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. క్షయ వ్యాధితో బాధపడి ప్రైవేటు వైద్యం చేయించుకుంటున్న రోగుల వివరాలను ప్రభుత్వాస్పత్రిలో తెలియజేయాలన్నారు. దీనివల్ల జిల్లాలో ఎంతమంది ఉన్నారో పూర్తిగా తెలిసి మందులు అందించేందుకు వీలు పడుతుందన్నారు. ప్రస్తుతం జిల్లాలో 2017లో 6,375 కేసులు నమోదు కాగా వీరికి వైద్యం అందిస్తున్నామన్నారు. కొత్త కేసులపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఆయన వెంట డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని, రాజ్‌గోపాల్ ఉన్నారు.

ఆన్‌లైన్ డ్రాలో ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్ల నియామకం: జేసీ

కాకినాడ(ఆంధ్రజ్యోతి), జనవరి 3: గ్రామీణప్రాంతాల్లో ప్రజలకు వంట గ్యాస్ సరఫరా విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులను తగ్గించడానికి కొత్తగా ఏజెన్సీల నియామకం చేపట్టామని జేసీ ఎ.మల్లికార్జున స్పష్టం చేశారు. దీనికి గతంలో ఏజెన్సీకోసం దరఖాస్తు చేసిన వారిలో అర్హులను ఎంపిక చేశామన్నారు. మొత్తం 15ఏజెన్సీలకు ఎక్కువమంది దరఖాస్తు చేశారన్నారు. కంప్యూటరైజ్డ్ ఆన్‌లైన్ డ్రా విధానంతో డిస్ట్రిబ్యూటర్‌లకు ఎంపిక ప్రక్రియ చేపట్టామన్నారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్ విధానగౌతమి సమావేశమందిరంలో జిల్లాలోని 15 ప్రాంతాల్లో ఐఓసీ, హెచ్‌పీ, భారత్ పెట్రోలియం ఏజెన్సీల్లో ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్ల ఎంపిక పూర్తి చేశారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ జిల్లాలో వివిధ ఏజెన్సీలకు చెందిన 72 ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్ల ద్వారా ప్రజలకు వంట గ్యాస్ సరఫరా చేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కొత్తగా 15 ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్ల నియామకం చేపట్టడం ద్వారా మహిళలకు సరఫరా చేస్తున్న దీపం కనెక్షన్‌లకు గ్యాస్ కొరత లేకుండా కొత్త ఏజెన్సీలకు అవకాశం ఇచ్చామన్నారు. కంప్యూటరైజ్డ్ ఆన్‌లైన్ విధానాన్ని వీడియోగ్రఫీ చేశామన్నారు. ఐఓసీ, హెచ్‌పీసీఎల్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ల డిప్యూటీ జనరల్ మేనేజర్లు, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ అధికారులు సమక్షంలో జేసీ పర్యవేక్షించారు.


డ్రాలో పాల్గొన్న దరఖాస్తుదారులు

పెనుకూరు, కోటనందూరు, అడ్డతీగల, రంగంపేట, పెదమల్లాపురం, నెల్లిపూడి, వరరామచంద్రపురం ప్రాంతాల్లో రిజర్వేషన్ కేటగిరీలకు చెందిన అభ్యర్థులకు డ్రా ద్వారా ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లుగా నియామకం చేపట్టారు. సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ కె.కృష్ణారావు, ఐవోసీ డీజీఎం ఏకే నాయక్, హెచ్‌పీసీఎల్ డీజీఎం ఎన్.శ్రీనివాసరావు, హెచ్‌పీసీఎల్ ఏరియా సేల్స్ మేనేజరు రవికుమార్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ టెరిటరి మేనేజర్ బి.రమేష్, సేల్స్ ఆఫీసర్ నితిన్‌థాంసన్, హెచ్‌పీసీఎల్ డిప్యూటీ మేనేజరు శ్యామ్‌సుందర్, ఐఓసీ అసిస్టెంట్ మేనేజర్ కిరణ్‌చంద్, ఎన్ఐసీ అధికారి ఉస్మాన్ పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ

కాంట్రాక్ట్ విద్యుత్ ఉద్యోగుల నిరసన

భానుగుడి(కాకినాడ), జనవరి 3: కాంట్రాక్ట్ విధానం రద్దు చేసి తమకు శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగులు బుధవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో కాకినాడ ఎలక్ట్రికల్ డీఈ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కోఆర్డినేటర్ వీవీ నాగు మాట్లాడుతూ రాష్ట్రంలోని 13 జిల్లాల్లో ట్రాన్స్‌కో, జెడ్‌కో డిస్కంల్లో పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేశామని ఎన్నికల మేనిఫెస్టో పేజీ నెంబరు 30లో పేర్కొన్నారన్నారు. అధికారంలోకి వచ్చాక ఆ విషయం గురించి ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. దాంతో రాష్ట్ర విద్యుత్X కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యవేదిక కమిటీ కార్యచరణలో భాగంగా మొదటి దఫాగా ఈ నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందన రాకపోతే ఈనెల 20 నుంచి 26 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ కార్యాలయాల ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం ట్రాన్స్‌కో డీఈ ఏవీ రమణ, డిస్కం ఈడీ జి.ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సామర్లకోట, పెద్దాపురం , వేట్లపాలెం, మాధవపట్నం, పిఠాపురం, గొల్లప్రోలు, జి.మామిడాడ, కరప, కాజులూరు, తిమ్మాపురం, కాకినాడ రూరల్, సిటీలలో పని చేస్తున్న కార్మికులు కంప్యూటర్ ఆపరేటర్లు, బిల్లు రీడర్‌లు పాల్గొన్నారు.

సమాచారం

అన్నవరం



అన్నవరం సత్యదేవుని సన్నిధిలో బుధవారం 395 వ్రతాలు జరిగాయి. వివిధ విభాగాల ద్వారా రూ.5లక్షలు ఆదాయం లభించగా అన్నదానపథకానికి రూ.95వేలు విరాళంగా సమకూరింది. దేవస్థానం విచారణ కార్యాలయం నెంబరు 08868-238163.

సత్రంవివరం	గదులు	ఖాళీలు
సీతారామసత్రం	93	22
ఓల్డ్‌సీసీ	47	17
న్యూసీసీ	47	11
ప్రకాశ్ సదన్	86	19
ఎస్‌జీహెచ్	59	15
హరిహరసదన్	140	85
సత్యనికేతన్	60	35
వనదుర్గ	12	4

\- అన్నవరం

అంతర్వేది



శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్యాన్న దానానికి బుధవారం 646మంది భక్తులు విచ్చేయగా విరాళంగా రూ.32,744 ప్రత్యేక టిక్కెట్ల ద్వారా రూ.13,258 వచ్చినట్టు ఆలయ ఇన్‌ చార్జి సహాయ కమిషనర్ ఎం.లక్ష్మీనారాయణ తెలిపారు.

-అంతర్వేది

మధురపూడి విమానాశ్రయం



● **జెట్ ఎయిర్‌వేస్ సర్వీస్**

మొదటిది: మధురపూడి నుంచి హైదరాబాద్‌కు ఉదయం 11.20గంటలకు బయల్దేరుతుంది. **రెండోది:** మధురపూడి నుంచి హైదరాబాద్‌కు మధ్యాహ్నం 2.40 గంటలకు బయల్దేరుతుంది.
విచారణ కౌంటర్‌నెం: 0883-2487009

● **స్పైస్‌జెట్ సర్వీస్**

మొదటిది: మధురపూడి నుంచి హైదరాబాద్‌కు 11.35గంటలకు బయల్దేరుతుంది. **రెండోది:** మధురపూడి నుంచి 3 గంటలకు చెన్నై బయల్దేరుతుంది.
విచారణ కౌంటర్‌నెం: 0883-2004002

-కోరుకొండ

చికెన్ ధరలు

వెన్‌కాబ్(రూ.)

ఫారం	89
రిటైల్	104
విత్‌స్కిన్	146
స్కిన్‌లెస్	172

నెక్..

కోడి గుడ్డు

గోదావరి జోన్
రైతు ధర రూ.3.85
తూ.గో.జోన్
రైతు ధర రూ.3.85

7న రాజమహేంద్రవరంలో 5కె రన్

జిల్లా ఇన్‌చార్జి మంత్రి కళా వెంకట్రావు రాక

సబ్‌కలెక్టర్ సాయికాంత్ వర్మ వెల్లడి

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 3: జన్మభూమి-మా ఊరు కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం ఈనెల 7న రాజమహేంద్రవరంలో 5కె రన్ నిర్వహిస్తున్నట్టు రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ సీఎం సాయికాంత్ వర్మ వెల్లడించారు. ఈ రన్‌లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కె.కళావెంకట్రావు, హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, కలెక్టర్ కార్తికేయ మిశ్రా, జాయింట్ కలెక్టర్ ఏ.మల్లికార్జునతోపాటు జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మేయర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొంటారని తెలిపారు. సబ్‌కలెక్టర్ కార్యాలయంలో పోలీస్, నగరపాలక సంస్థ, వైద్య, క్రీడలు, విద్యాశాఖల అధికారులతో బుధవారం సమావేశమై 5కె రన్‌పై సమీక్షించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ 7వతేదీ ఉదయం 6గంటల నుంచి 7.30గంటల వరకూ ఈ 5కె రన్ జరుగుతుందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ సాయికాంత్‌వర్మ

5కె రన్ మొదటి బహుమతి రూ.6వేలు

ఈ రన్‌లో పాల్గొనేవారికి ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాల్లో నిలిచినవారికి నగదు బహుమతులు అందజేస్తామన్నారు. మొదటి బహుమతి రూ.6వేలు, రెండో బహుమతి రూ.4వేలు, మూడో బహుమతి రూ.2వేలు అందజేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్పీ వైవీ రమణకుమార్, జిల్లా స్పోర్ట్సు అధికారి సయ్యద్ సాహెబ్, డిప్యూటీ కమిషనర్ ఫణిరామ్, విద్యాశాఖ అధికారి పి.విష్ణు మూర్తి, డాక్టర్ నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్ పరిశీలించిన డీఆర్‌ఎం



రైల్వేస్టేషన్ పరిశీలిస్తున్న డీఆర్‌ఎం ధనుంజయులు

దేవీచౌక్(రాజమహేంద్రవరం), జనవరి 3: ఈ నెల 5వ తేదీన దక్షిణ మధ్య రైల్వే జీఎం రాక నేపథ్యంలో సందర్భంగా రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్‌ను విజయవాడ రైల్వేడివిజనల్ మేనేజర్ ఆర్.ధనుంజయులు బుధవారం పరిశీలించారు. మధ్యాహ్నం ప్రత్యేక సెలూన్‌లో స్టేషన్‌కు చేరుకున్నారు. పీడబ్ల్యుఐ, రైల్వే క్వార్టర్స్, పిల్లల పార్కు, హెల్త్ యూనిట్, రైల్వే స్కూల్, ప్రాంగణం, బుకింగ్ కౌంటర్లు, క్రూలాబీలు తనిఖీ చేశారు. పనులు వేగంగా పూర్తిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సీనియర్ డీపీవో చైతన్య, సీనియర్ ఎలక్ట్రికల్ డీఈఎన్ ప్రసాదరావు, డీసీఎం చంద్రశేఖర్, ఏడీఈఎన్ హరికృష్ణారెడ్డి, సీటీఐ కేశవ భట్ల శ్రీనివాస్, ఎస్ఎస్ఈ వర్క్స్ జాన్ విజయ్, ఎస్ఎం, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

6న ఎన్‌ఆర్‌ఐల సాంస్కృతిక ఉత్సవం

అంతర్జాతీయ ప్రముఖుల ప్రదర్శనలు ఎన్‌ఆర్‌ఐ సీతా మడభూషి

దేవీచౌక్(రాజమహేంద్రవరం), జనవరి 3: రాజమహేంద్రవరంలోని ఆనం కళాకేంద్రంలో ఈనెల 6న అంతర్జాతీయంగా పేరుగాంచిన ప్ర ముఖులు, ఎన్‌ఆర్‌ఐల బృందం తాన్‌సేన్-త్యాగరాయ నృత్య, సంగీత సాంస్కృతికోత్సవం నగరంలో తొలిసారిగా నిర్వహిస్తున్నామని ఎన్‌ఆర్‌ఐ సీతా మడభూషి తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీతా మాట్లాడుతూ ఇప్పటికే అమెరికాలోని హోస్టన్‌లో గ్లోబల్ క్రియేటివ్ ఆర్ట్స్ అకాడమీ స్థాపించి భారతీయ శాస్త్రీయ సంగీతం, నృత్యాలను నేర్పించామన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు అ త్యున్నతమైనవన్నారు. వాటి గొప్పతనం తెలపడానికి అమెరికాలో ఇన్‌స్టిట్యూట్ స్థాపించి భారతీయ సం ప్రదాయ కళల్లో శిక్షణ ఇస్తున్నామని, ప్రతిఏటా దేశం లో ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని చెప్పారు. అంత ర్జాతీయ ప్రముఖ విద్వాంసులు మైసూర్ మంజునాథ్, ఇంద్రదీప్ ఘోష్, గౌరీశంకర్ కర్మాకర్, పత్రి సతీష్‌కుమార్‌లు జుగల్‌బందీ, సంజయ్‌కుమార్ జోషి, శ్రీరా మచంద్రమూర్తి మహంకాళీలు కథక్, కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఆరోజు ఆనంకళా కేంద్రంలో సాయంత్రం 5.30కు ప్రారంభం అవుతాయని తెలిపారు. అలయన్స్ క్లబ్ ఇప్పటికే అంతర్జాతీయంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తుందని ఇప్పుడు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం మొదలు పెట్టిందని క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ టీఎస్ఎన్ రెడ్డి అన్నారు. క్లబ్ డిప్యూటీ గవర్నర్, టీడీపీ నాయకురాలు కొయ్యన కుమారి, సహేలి క్లబ్ సుధారాణి, మాధవి, కె.బుచ్చిరాం పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న సీతా మడభూషి, యూఎస్ఏ

7న యానాంలో బాడీబిల్డింగ్ ఎంపికలు

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 3: యానాం బాడీ బిల్డింగ్ అసోసియేషన్, మంత్రి మల్లాడి కృష్ణారావు ఆధ్వర్యంలో యానాంలో ఈనెల 7న ఉదయం 11 గంటలకు ఆంధ్రప్రదేశ్ జూనియర్, మాస్టర్సు, ఫిజికల్ ఛాలెంజ్ బాడీబిల్డింగ్ ఎంపికలు జరుగుతాయని జిల్లా బాడీబిల్డింగ్ అసోసియేషన్ కార్యదర్శి అడ్డూరి వెంకటరమణమూర్తి తెలిపారు. ఎంపికైన వారు ఫిబ్రవరి 4 నుంచి 7వ వరకూ పంజాబ్ రాష్ట్రంలోని లూధియానాలో జరిగే అఖిలభారత పోటీలకు ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులుగా పంపుతామని పేర్కొన్నారు. వివరాలకు 9849579603లో సంప్రదించాలని కోరారు.

7న కాకినాడలో జిల్లా చదరంగం పోటీలు

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 3: జిల్లా చదరంగం సంఘం ఆధ్వర్యంలో ఈనెల 7న కాకినాడలో నాలుగో శేషమ్మ మెమోరియల్ జిల్లా ఓపెన్ చదరంగం పోటీలు నిర్వహిస్తున్నట్టు జిల్లా చదరంగం సంఘం అధ్యక్షుడు వైడీ రామారావు తెలిపారు. ఈ పోటీలు కాకినాడలోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం పక్కన, కల్పన థియేటర్ సెంటర్ దగ్గరలోని గాంధీభవన్‌లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఎవరి బోర్డుసెట్టు వారే తెచ్చుకోవాలన్నారు. క్రీడాకారులు తమ పేర్లను ఈనెల 6లోగా 8328343570 నెంబరులో నమోదు చేసుకోవాలని జిల్లా కార్యదర్శి కుమార్ తెలిపారు.

ఇన్ఫర్మేషన్ పాయింట్

10,11,12 తేదీల్లో జిల్లాస్థాయి కబడ్డీ టోర్నమెంట్

పెద్దాపురం రూరల్, జనవరి 3: పెద్దాపురంలో సంక్రాంతి సందర్భంగా ఈనెల 10, 11, 12 తేదీల్లో వీర్రాజు హైస్కూల్ గ్రౌండ్స్‌లో పాఠశాల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఓపెన్ కబడ్డీ టోర్నమెంట్(పురుషులు) నిర్వహించనున్నట్టు నిర్వాహకులు వాసంశెట్టి గంగ, సప్పా కొండరాజు, మురళి తెలిపారు. సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమయ్యే టోర్నమెంట్‌లో విజేతలకు మొదటి బహుమతిగా రూ.10వేలు, రెండో బహుమతి రూ.8వేలు, మూడో బహుమతి రూ.6 వేలు, నాలుగో బహుమతి రూ.4 వేలు అందజేస్తామని, బెస్ట్ ప్లేయర్ అవార్డును ప్రకటిస్తామని చెప్పారు. క్రీడాకారులు ఈ నెల ఎనిమిదో తేదీలోగా కమిటీకి తెలియజేయాలని సూచించారు. వివరాలకు 92901 27616, 7013315709, 9985259425, 9182159348 నెంబర్లలో సంప్రదించాలని వారు కోరారు.

తొలిరోజు సక్సెస్

జిల్లా వ్యాప్తంగా 183 గ్రామ సభలు

కలెక్టర్ కార్తికేయ మిశ్రా

కాకినాడ(ఆంధ్రజ్యోతి), జనవరి 3: ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం తొలి రోజు సక్సెస్ అయ్యిందని కలెక్టర్ కార్తికేయ మిశ్రా తెలిపారు. జిల్లాలో 133 గ్రామ పంచాయతీలు, 50 పట్టణ వార్డుల్లో వెరసి మొత్తంగా 183 గ్రామసభలు విజయవంతంగా నిర్వహించామని ఆయన వెల్లడించారు. సభలో నిర్వహిం చిన చర్చావేదికలు, అవగాహన కార్యక్రమాలకు 28,857మంది ప్రజలు హాజరయ్యారన్నారు. 3,560మంది ఆటలు, రంగోలి పోటీల్లో, 3,194మంది సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాల్లోను ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. సంక్షేమ పథకాల పంపిణీలో భాగంగా 1,165 రేషన్‌కార్డులు, 2,133 మంది ఉపకార వేతనాలు, 154ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేశామన్నారు. చంద్రన్న బీమా పథకం ద్వారా రూ.13కోట్ల క్లెయిమ్ పరిహారాన్ని పంపిణీ చేశామన్నారు. కార్మికశాఖ ద్వారా 4,580 కుటుంబాలకు రూ.1.22 కోట్ల ఉపకార వేతనాలు అందించామన్నారు. గ్రామ, వార్డు సభల సందర్భంగా నిర్వహించిన 183 ఆరోగ్య శిబిరాలలో 7,183మంది హాజరయ్యారని, వీరిలో 7,049మందికి మందులు పంపిణీచేసి 19మంది ని ఎన్టీఆర్ ఆరోగ్య సేవా ద్వారా ప్రత్యేక వైద్యసేవలు అందించేందుకు గుర్తించామన్నారు. 133 పశువైద్యశిబిరాలు నిర్వహించి 16,757 పశువుల కు చికిత్సలు, 9,167 గొర్రెలకు, దూడలకు నట్టల మందు అందించామన్నారు. సభల్లో హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, శాసన మండలి ఉపాధ్యక్షుడు రెడ్డిసుబ్రహ్మణ్యం, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే లు పాల్గొని 33అభివృద్ధి పనుల ప్రారంభోత్సవా లు, 7పనులకు శంకుస్థాపనలు చేశారన్నారు.

నేడు లూయి బ్రెయిలీ జయంతి

కాకినాడ,ఆంధ్రజ్యోతి, జనవరి 3: అంధు ల ఆశాజ్యోతి లూయిబ్రెయిలీ 210వ జయంతి ఈనెల 4న తమ కార్యాలయంలో నిర్వహిస్తామని సర్వశిక్షాభియాన్ పీవో ఎం.శేషగిరి తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనే అంధ ఉద్యోగులందరినీ ఆన్ డ్యూటీలో ఉన్నట్లుగా పరిగణించాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఆయా ప్రభుత్వ కార్యాలయాధిపతులకు సూచించినట్టు పీవో తెలిపారు. జాతీయ అంధుల సమాఖ్య చేసిన విజ్ఞప్తి మే రకు కలెక్టర్ ఈ వెసులుబాటు కల్పించారన్నారు

పర్యాటక ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కృషి

మారేడుమిల్లి జనవరి 3: రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు కేటాయించి అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు రాష్ట్ర హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. బుధవారం విలీన మండలాల పర్యటనకు వెళుతూ మార్గమధ్యలో మారేడుమిల్లి పర్యాటక ప్రాంతంలో రూ.9 కోట్లతో చేపట్టిన కాటేజీల నిర్మాణ పనులనుపరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మారేడుమిల్లి పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని, ఇక్కడ పర్యాటకులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు ఆదేశించారు.

విలీన మండలాల అభివృద్ధే లక్ష్యం

చింతూరులో హోం మంత్రి చిన్నరాజప్ప



చింతూరు ఐటీడీ ఏ కార్యాలయంలో మాట్లాడుతున్న హోం మంత్రి చినరాజప్ప

చింతూరు, జనవరి 3; విలీన మండలాల అభివృద్ధే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని హోం శాఖా మంత్రి చిన్నరాజప్ప అన్నారు. బుధవారం విలీనమండలాల్లో పర్యటించిన చిన్నరాజప్ప చింతూరు ఐటీడీఏ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడున్నరేళ్లలో చంద్రబాబు పాలనలో ప్రజాసమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. విలీన మండలాల జడ్పీటీసీలు, ఎంపీపీలు పలుసార్లు ప్రజా సమస్య లను తమ దృష్టికి తీసుకురావడంతో వాటిని పరిష్కరించా మన్నారు. విలీన మండలాల మారుమూల గ్రామాల్లో సైతం రహ దారులు నిర్మించామన్నారు. అటవీ ప్రాంతంలో పాత రహదా రులను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. రహ దారుల అభివృద్ధికి అటవీశాఖ అభ్యంతరాలపై చింతూరు ఎంపీపీ చిచ్చడిమురళి తన దృష్టికి తీసుకురావడంతో ఈవిషయంలో అటవీశాఖకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. నూతన రహదారుల నిర్మాణంలో ఆటంకం ఏర్పడితే అవసరమగు చర్యలు తీసుకుం టామని చిన్నరాజప్ప పేర్కొన్నారు. సీఎం చంద్రబాబునాయుడు విలీన మండలాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. మారుమూల గ్రామాలకు కూడా నెట్‌వర్క్ సౌకర్యం కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. చాపరాయి ఘటన నేపథ్యంలో ఇకపై మారుమూల గ్రామాల్లో అటువంటి సంఘటనలు చోటుచేసుకోకుండా సీఎం చంద్రబాబు పల్లెలపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. విద్య, వైద్య రంగాల్లో అభివృద్ధి పర్చేందుకు ఉపాధ్యాయ, వైద్య పోస్టులను భర్తీ చేశామన్నారు. కలెక్టర్ కార్తికేయమిశ్రా, చింతూరు ఐటీడీఏ పీవో అభిషిక్‌కిషోర్, జడ్పీ ఛైర్మన్ జ్యోతుల నవీన్, ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, టీడీపీ విలీన మండలాల ఇన్‌చార్జి కొమరం ఫణీశ్వరమ్మ పాల్గొన్నారు.

విలీన మండలాల సమస్యల పై ప్రత్యేక దృష్టి..

ఎటపాక, జనవరి 3: పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసమే ప్రభుత్వం పనిచేస్తుందని, విలీన మండలాల ప్రజలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తామని డిప్యూటీ సీఎం నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. బుధవారం నెల్లిపాకలో నిర్వహించిన జన్మభూమి- మాఊరు గ్రామసభలో ఆయన మాట్లాడారు. ముందుగా డిప్యూటీ సీఎం రాజప్ప నెల్లిపాక పీహెచ్‌సీని సందర్శించి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈనేపథ్యంలో పీహెచ్‌సీలో సంచార వైద్య వాహనాన్నిప్రారంభించారు. అక్కడ నుంచి సెంటర్ వద్దకు వచ్చి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అక్కడి నుంచి స్థానిక టీడీపీ నాయకులు డిప్యూటీ సీఎంను, ప్రజాప్రతినిధులను, అధికారులను కొమ్ము నృత్యాలు, డ్యాన్సలతో ఘన స్వాగతం పలుకుతూ జన్మభూమి సభ ప్రాంగణం వద్దకు తీసుకెళ్లారు. ఈసందర్భంగా జన్మభూమి సభలో డిప్యూటీ సీఎం రాజప్ప మాట్లాడుతూ విలీన మండలాల్లో అర్హులందరికీ వారందరికి రేషన్‌కార్డులు, పింఛన్లు, గ్రామాల్లో రహదారులు, తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నెల్లిపాక పీహెచ్‌సీని 30పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసినట్లు తెలిపారు. విలీన మండలాల్లోని ఆసుపత్రుల్లో మెరుగైన వెద్య సేవలు అందించేందుకు వైద్యులు, సిబ్బంది నియామాకం చేపడుతున్నామన్నారు. ముంపు గ్రామాల్లో కూడా తాత్కాలికంగా రహదారులు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ప్రజల నుంచి వస్తున్న విన్నపాలను పరిశిలీంచాలని కలెక్టర్‌ను ఆదేశించారు. విలీన వాసులకు తెలంగాణలోని భద్రాచలం ఆసుపత్రుల్లో కూడా హెల్త్‌కార్డుల ద్వారా వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఏజెన్సీలో రూ.2 కోట్లతో స్పోర్ట్స్ అథారిటీ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం రైతు రథం పథకం కింద మంజూరైన ట్రాక్టర్లను రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వంతల రాజేశ్వరీ, ఎమ్మెల్సీ శివకుమారి, కలెక్టర్ కార్తీకేయ మిశ్రా, చింతూరు ఐటీడీపీ అభిషేక్త్ కిషోర్, ఎస్సీ,ఎస్టీ కమిటీ సభ్యురాలు కొమరం ఫణీశ్వరీ,జడ్పీచైర్మన్ జ్యోతుల నవీన్, ఎంపీపీ పొడియం శ్యామలత, నెల్లిపాక ఎంపీటీసీ సభ్యుడు దుద్దుకూరి సింహాద్రి, సర్పంచు కోర్సారుక్మిణి, మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు మువ్వా శ్రీనివాస్, టీడీపీ జిల్లా కమిటీ కార్యదర్శి మాదిరెడ్డి కృష్ణబాబు, తెలుగు యువత జిల్లా కార్యదర్శి నలజాల శ్రీకాంత్‌చౌదరి, జిల్లా రైతు సంఘం వైస్ ప్రెసిడెంట్ కిలారు వెంకన్న, సినీయర్ నాయకులు బొల్లానర్సింహారావు, కానూరి బుల్లబ్బాయి, పూరేటి వెంకటేశ్వరరావు, పూసంరాఘవయ్య, నలజాల శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికే జన్మభూమి

మారేడుమిల్లి, జనవరి 3: గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించుకునేందుకు జన్మభూమి- మాఊరు గ్రామ సభలు దోహదపడతాయని మండల ప్రత్యేకాధికారి బీవీవీఎస్ మూర్తి అన్నారు. బుధవారం మండలంలోని దొరచింతపాలెం, డి.వెలమల కోట పంచాయతీలలో సర్పంచ్‌లు పల్లాల రాజారెడ్డి, వలసవాడ లక్ష్మి అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. ఈసందర్భంగా లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా గిరిజన రైతులకు గునపాలు పంపిణీ చేశారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఐటీడీఎస్ సీడీపీవో నాగలక్ష్మి ఆధ్వర్యంలో గర్భిణీలకు సామూహిక సీమంతాలు చేశారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి కేవీఎస్ సూర్యనారాయణ, తహసీల్దారు యండీ యార్ఖాన్, హౌసింగ్ ఏఈ శ్రీనివాస్, ఎంఈవో సత్యనారాయణరెడ్డి, ఉపాధి హామీ ఏపీవో సాయిబాబు, టీడీపీ మండల అధ్యక్షుడు కాసగాన సూరిబాబుగౌడ్, పాఠశాల ఉపాధ్యాయుడు ఎల్.వేణుగోపాల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చవిటి దిబ్బలు, పనసలపాలెంలో జన్మభూమి

వైరామవరం, జనవరి 3: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేకాధికారి నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం చవిటి దిబ్బలు, పనసలపాలెం గ్రామాల్లో ఎంపీడీవో బాపన్నదొర అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కర్రా వెంకటలక్ష్మిమాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు రెండో విడత పసుపు కుంకుమ నగదు బ్యాంకుఖాతాల్లో జమచేయలేదని, పలువురు అర్హులకు ఫించన్లు అందడం లేదని తెలిపారు. మండలంలో 194 రేషన్‌కార్డులకు ఆన్‌లైన్ చేయగా కేవలం 27మాత్రమే మంజూరు కావడం బాధాకరమన్నారు. పలు శాఖల అధికారులు ఆయాపథకాల ద్వారా లబ్ధిదారుల జాబితాను వివరించారు. పలువురుకి రేషన్ కార్డులు, పింఛన్లు, రుణ అర్హత కార్డులు పంపిణీ చేశారు. గర్భిణులకు శ్రీమంతాలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థులకు ఈనెల11న వైరామవరంలో జన్మభూమి కార్యక్రమంలో బహుమతులు అందజేస్తామని ఎంపీడీవో బాపన్నదొర తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ జిలాని, ఎంఈవో ప్రసాద్‌బాబు, వైద్యాధికారి రాజ్‌కుమార్, ఏటీఎం రాజు, ఏపీవో ప్రకాశ్ పాఠశాల హెచ్ఎం ఆనందరాజు, సర్పంచ్ కన్నయమ్మ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే జన్మభూమి ధ్యేయం

గంగవరం, జనవరి 3: రాష్ట్రంలో పేద ప్రజల పేదరికాన్ని పారద్రోలడానికే జన్మభూమి గ్రామ సభలను నిర్వహిస్తున్నామని ఎంపీడీవో సుభాషిణి అన్నారు. బుధవారం మండలంలోని పిడత మామిడి, బయనపల్లిలలో జన్మభూమి- మాఊరు గ్రామ సభలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వంఅమలు చేస్తున్న సంక్షేమ పథకాలను శాఖల వారీగా వివరించారు. ఎన్ని సార్లు దరఖాస్తులు చేసుకున్న అర్హులైన వారికి పింఛన్లు, రేషన్ కార్డులు అందడంలేదని, గతంలో మంజూరు చేసిన గృహనిర్మాణాలు శిథిలవస్థకు చేరుకోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పలువురు గిరిజనులు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈసందర్భంగా పలువురు గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పండమ్మ, పార్వతి, ఎంఈవో మల్లేశ్వరావు, ఏడీఎంఅండ్‌హెచ్‌వో అప్పారావు, వైద్యులు మురళీ మోహన్‌రెడ్డి, నరసింగరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

లోతట్టులో జన్మభూమికార్యక్రమం

అడ్డతీగల, జనవరి 3: అడ్డతీగల మండలం లోతట్టుగ్రామాలైన దాకోడు,దుచ్చర్తి,పులివెందులపాడు,తిమ్మాపురం గ్రామాలలో జన్మభూమిమాఊరు కార్యక్రమాలు ఎంపీడీవో శ్రీనువాసు దొర తహసీల్దార్ శ్రీపల్లవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయాగ్రామాలకు మంజూరైన స్కాలర్‌షిప్ పించన్లు పంపిణీచేసారు.జడ్పీటీసీ ఆడారి కృష్ణవేణీ మండల టీడీపీఅధ్యక్షులు ఆడారినాగబాబు ఆయా గ్రామసర్పంచ్‌ల చేతుల మీదగా చంద్రన్న సంక్రాంతి కానుకల కిట్‌లు పంపిణీచేసారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలుగు దేశం ప్రభుత్వం ప్రజలకందిస్తున్న సంక్షేమపథకాలు ప్రభుత్వ విధివిధానాలగురించి వివరించారు.

సంక్షిప్త వార్తలు

ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి

- ఆదివాసీ సంక్షేమ పరిషత్

రంపచోడవరం, జనవరి 3: రంపచోడవరం కేంద్రంగా ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటరు ఏర్పాటు చేయాలని కోరుతూ ఐటీడీఏ పీవో ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు తెల్లం శేఖర్ కోరారు. పీవోను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ నిరుద్యోగ ఉపాధ్యాయులకు ఏపీటెట్‌లో 30శాతం ఉత్తీర్ణతగా పరిగణించాలని ఆయన కోరారు. కుంజం పోతురాజుదొర, మోసం కన్నయ్య, అందాల రత్నారెడ్డి తదితరులు పీవోను కలిసిన వారిలో ఉన్నారు.

ఏఎస్పీకి వీడ్కోలు సభ



రంపచోడవరం, జనవరి 3: రంపచోడవరం ఏఎస్పీగా పనిచేసి కడప ఓఎస్డీగా పదోన్నతిపై వెళుతున్న అడ్నాన్ నయీం అస్మీకి మంగళవారం రాత్రి నిర్వహించిన వీడ్కోలు సభలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, రంపచోడవరం ఏఎస్పీగా నియమితులైన వెజేండ్ల అజిత, ఐటీడీఏ పీవో ఏఎస్ దినేష్‌కుమార్, సబ్ కలెక్టరు డాక్టరు వి.వినోద్‌కుమార్, డీఎఫ్‌వో నందిని సలారియా, మేజిస్ట్రేట్ బాబూనాయక్, చింతూరు డీఎస్పీ దిలీప్‌కుమార్ మాట్లాడారు. శాంతి భద్రతల విషయంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు శీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్న బాబూరమేష్, సర్పంచ్ వై.నిరంజనీ దేవి, సీఐలు గీతారామకృష్ణ, వెంకటేశ్వరరావు, మురళి, ఎసైలు విజయబాబు, రాజు, ఎంపీపీ తీగల ప్రభ, జడ్పీటీసీ సభ్యురాలు పాము సూర్యకాంతం, ఆదివాసీ హక్కుల వేదిక అధ్యక్షుడు బొండ్ల వరప్రసాదరావు పాల్గొన్నారు.

సీపీఎంఎల్ లిబరేషన్ ఆధ్వర్యంలో నిరసన

అడ్డతీగల, జనవరి 3: మహారాష్ట్రలో పూనేలో దళితులపై మరణకాండకు నిరసనగా మండలంలోని సోమన్నపాలెంలో సీపీఐ ఎంఎల్ లిబరేషన్ గిరిజన సంఘం నాయకత్వంలో బుధవారం ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమానికి మండల జిల్లా కార్యదర్శి గణేశ్వరరావు, కొమ్మయ్య పాల్గొని ప్రసంగించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రోజురోజుకు దేశంలో దళితులపై దాడులు పెరిగిపోయాయని ఆరోపించారు. దళితులను అణచివేతకు గురిచేయడం మహారాష్ట్ర ప్రభుత్వం చేతకాని తనంగా భావించాలన్నారు. దీనిని లిబరేషన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. దాడుల్లో మరణించినవారికి రూ.20 లక్షలు నష్టపరిహారం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, అల్లర్లకు కారకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



మారేడుమిల్లి మండల జన్మభూమిలో పాల్గొన్న అధికారులు



గంగవరం మండలం పిడతమామిడి సభలో మాట్లాడుతున్న ఎంపీడీవో



ఏటపాక మండలం జన్మభూమి సభలో మాట్లాడుతున్న చినరాజప్ప

స్థలాలు ఇప్పించండి

చింతూరు, జనవరి 3: విలీన మండలాల్లో ఏళ్ల తరబడి పనిచేస్తున్న తమకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని విలీన మండలాల విలేకరులు హోం మంత్రి చిన్నరాజప్పను కోరారు. ఈమేరకు విలేకరులు వినతిపత్రాన్ని మంత్రికి అందించారు. ఈమేరకు స్పందించిన చిన్నరాజప్ప సాధ్యాసాధ్యాలపై కలెక్టర్‌ను అడిగితెలుసుకున్నారు. విలీన మండలాల విలేకరులకు ఇళ్ల స్థలాల కేటాయింపు విషయం పరిశీలనలో ఉందని కలెక్టర్ హోంశాఖ మంత్రికి తెలిపారు. విలీన మండలాల విలేకరులు సీహెచ్.విజయ్‌కుమార్, సౌఖత్‌అలీ, చంద్రశేఖర్, రాజేష్‌రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు

టీడీపీ కార్యాలయంలో కొద్దిసేపు

చింతూరు, జనవరి 3: స్థానిక టీడీపీ కార్యాలయంలో హోంశాఖా మంత్రి చినరాజప్పను టీడీపీ నాయకులు కలుసుకున్నారు. ఈసందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు ఓబిళ్ళనేని రామారావుచౌదరి ఆధ్వర్యంలో మంత్రిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు ఎం.వెంకటేశ్వరరావు, టిఎల్‌నర్సింహారావు, జె.వెంకటేశ్వరరావు, సూరిశెట్టి నారాయణమూర్తి, పులిపాటి త్రిమూర్తులు, సోమక బాబూరావు, ముత్యాల శ్రీరాం, పొదిలి రామారావు, ఎండి జహంగీర్, మంగవేణి, పసుపులేటి సాల్మన్‌రాజు, తివారి మధుసూదనరావు పాల్గొన్నారు.

మండలంలోని తునికాకు సేకరణ కార్మికుల రావాల్సిన తునికాకు బోనస్ ఇప్పించాల్సిందిగా ఎంపీపీ చిచ్చడి మురళి హోం మంత్రి చిన్నరాజప్పను కోరారు. ఈమేరకు ఎంపీపీ వినతి పత్రాన్ని హోంమంత్రికి అందించారు. 2012 నుంచి బోనస్ రావాల్సి ఉందని, అటవీశాఖ దృష్టి సారించ లేదని, ప్రభుత్వం చొరవ తీసుకుని తునికాకు కార్మికులకు న్యాయం చేయాలని మురళి కోరారు.

చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ

వైరామవరం, జనవరి 3: మండలంలో బుధవారం చంద్రన్న
సంక్రాంతి కానుకల పంపిణీ ప్రారంభించారు. వైరామవరం జీసీసీ డి
పోలో సేల్స్‌మెన్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్ర
మంలో సర్పంచ్ గుడ్ల సత్యవతి లబ్ధిదారులకు సంక్రాంతి కానుకలు
అందించారు. కార్యక్రమంలో టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు రెడ్డి
సత్యన్నారాయణ, మటం చిన్నిబాబు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



సంక్షిప్త వార్తలు

పెండింగ్ ప్యాకేజీ పరిహారం వారంలోపు అందిస్తా
పీవో దినేష్‌కుమార్

దేవీపట్నం, జనవరి 3: మండలం
లోని పి.గొందూరు, నాగళ్ళపల్లి గ్రామాల్లో
ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్ బుధవారం
పర్యటించారు. నిర్వాసితులతో ఆయన
మాట్లాడారు. నేలకోట, అంగుళూరు, డి.రా
విలంక, పరగసనిపాడు, బోడిగూడెం, నా
గళ్లపల్లి, పి.గొందూరు గ్రామాలకు పెండిం
గ్‌లో ఉన్న వివిధ రకాల ప్యాకేజీలను
వారంలోగా అందజేసేందుకు చర్యలు చేప
డతామన్నారు. కొత్త భూసేకరణ చట్టం
ద్వారా అమలయ్యే ప్యాకేజీ మొత్తం
అందజేస్తామన్నారు. అదనపు ప్యాకేజీ
కూడా ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నా
మన్నారు. పునరావాస ప్రాంతంలో నిరు
ద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి, ఉపాధి, ఉ
ద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ట్రై
కార్ రుణాలను అందజేసి వ్యాపారాలను,
వెహికల్స్ రుణాలు అందజేస్తామన్నారు.
పునరావాస కాలనీలో ఇంటింటికి కుళా
యి, రోడ్లు, డ్రైనేజీలు, సీసీ రోడ్లు తదితర
మౌలిక సదుపాయాల ఏర్పాటుచేసిన
తర్వాత నిర్వాసితులు పునరావాస ప్రాంతా
నికి తరలి వెళ్లాలని కోరారు.

వెలుగు పథకాల పనితీరును పరిశీలించిన ట్రైనీ ఐఏఎస్

రాజవొమ్మంగి, జనవరి 3: మ్డ్గ్ర
లంలోని ఐక్ష్వ్లఎ ఆధ్వ్యర్యంలో ఝ్లలుగు
రిఎథ్రవుంలో ఊయొగుంత్సీన్సీ రిఎలు
అభివృద్ధి రిఎక్సీలు క్షివినైనీ ఐఏఎస్
ఆశ్వీంద్ పరిశీలించారు. బుధవారం రాజ
వొమ్మంగిలో పర్యటించిన ఆయన
ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని
పరిశీలించి మండల మహిళా సమాఖ్య
పనితీరు రైతులకు ఇస్తున్న చెల్లింపుల
వివరాలను అడిగి తెలుసుకున్నారు.
మండల నోడల్ స్టోర్ ద్వారా మహిళా
సంఘాలకు అందిస్తున్న సరుకుల వివరా
లను పరిశీలించారు. ట్రైనీ ఐఏఎస్ వెంట
డీపీఎం గణేష్, ఏపీఎం నీలి సూరిబాబు
తదితరులు ఉన్నారు.

సంక్రాంతి క్రీడల ప్రారంభం



కూనవరం: స్థానిక జిల్లా పరిషత్
ఉన్నత పాఠశాలలో బుధవారం
సంక్రాంతి క్రీడలను సర్పంచ్ కట్టం
సునీత ప్రారం భించారు. ఈసందర్భంగా
ఆమె మాట్లా డుతూ ప్రభుత్వం గ్రామీణ
ప్రాంతాల్లో ఉన్న యువతీ యువకుల
ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడలు
నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో
ఉపాధ్యాయులు బాలరాజు, అనిగే
నాగేశ్వరరావు, పాఠశాల అభివృద్ధి కమిటీ
చైర్‌పర్సన్ యడ్ల జగన్నాథం పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి జన్మభూమి



రంపచోడరం మండలం గ్రామసభలో మాట్లాడుతున్న సబ్ కలెక్టరు

జన్మభూమి గ్రామ సభలో సబ్ కలెక్టర్

రంపచోడవరం జనవరి 3: ఏజెన్సీలోని ప్రజల సమస్యల
పరిష్కారానికి జన్మభూమి గ్రామసభలు ఎంతగానో ఉపయోగప
డతాయని సబ్ కలెక్టర్ డాక్టరు వి.వినోద్‌కుమార్ అన్నారు. బుధ
వారం మండలంలోని మడిచర్లలో సర్పంచ్ వలల వెంకాయమ్మ
ఆధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి గ్రామ సభలో సబ్‌కలెక్టరు
ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఏజెన్సీలోని మారుమూల ప్రాం
తాల్లోని సమస్యలు పరిష్కరించుకునేందుకు జన్మభూమి గ్రామ
సభలు ఒక వేదికన్నారు. గ్రామాల్లోని సమస్యలు కమిటీల ద్వారా
తీర్మానాలు చేసి అధికారులకు అందజేయాలని ప్రజలను కోరారు.
అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు మండలానికి రూర్బాన్ మిషన్
ద్వారా రూ.30 కోట్ల నిధులు వినియోగించుకోవచ్చన్నారు. మడి
చర్ల పంచాయతీలో తాగునీటికి ఇబ్బంది లేకుండా మూడు వాటర్
ట్యాంకులు మంజూరు చేశామన్నారు. 24మంది విద్యార్థులకు
ఉపకార వేతనాలు, ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా 46మం
దికి గృహాలు మంజూరయ్యాయన్నారు. కొండపోడు భూములకు
పట్టాలు, సీసీ రోడ్లు, వాటర్ ట్యాంకులు, మడిచర్ల-ఇసుకపట్ల
కాలువకు వంతెన ఏర్పాటు చేయాలని, గుంజుగూడెంలో అంగన్
వాడీ భవనానికి మరమ్మతు పనులు చేయించాలని గ్రామస్థులు
గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సబ్‌కలెక్టరు స్పందించి
అర్హులకు కొండపోడు భూములకు పట్టాలు ఇస్తామన్నారు. ఏడు
మండలాల్లో మొత్తం 500 కొండపోడు భూములకు పట్టాలు
మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. నరసాపురం పీహె
చ్‌సీ వైద్యాధికారి కేఎస్ఎస్‌వీ హర్ష మాట్లాడుతూ జననీ సురక్షా
యోజన క్రింద ఆసుపత్రిలో పురుడు పోసుకున్న వారికి రూ.1000
ప్రోత్సాహం, తల్లీబిడ్డల ఎక్స్‌ప్రెస్ ద్వారా ఇంటికి చేర్చడం, ఎన్టీఆర్
కిట్టు ఇస్తామన్నారు. ఎంపీడీవో బి.సరస్వతి మాట్లాడుతూ స్వచ్ఛ్
భారత్‌లో 95కుటుంబాలకు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మిం
చామన్నారు. తొలుత వి.ప్రశాంత్‌కుమార్ జానపద బృందం జన్మ
భూమి కార్యక్రమాలపై అవగాహన కల్పించింది. కార్యక్రమంలో
మలేరియా ఎక్స్‌టెన్షన్ అధికారి రత్నరాజు, హౌసింగ్ ఈఈ గణ
పతి, ఏఈ విజయకుమార్, ఏవో ప్రభాకర్, డిప్యూటీ తహసీల్దారు
ఎం.మురళీ, జన్మభూమి మండల కమిటీ అధ్యక్షుడు అడబాల
బాపిరాజు, పంచాయతీ కార్యదర్శి ఎస్.ఆలీ, వీఆర్వో గణపతి,
ఎస్ఎంఐ జేఈ మూర్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

దేవీపట్నం, జనవరి3: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం
పర్చుకుంటూ మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు
వేయాలని ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్ అన్నారు. బుధవారం
మండలంలోని శరభవరంలో సర్పంచ్ కొమరం అమ్మాజీ అధ్యక్ష
తన నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన
ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఈసందర్భంగా పీవో మాట్లా
డుతూ వెలుగు విభాగం ద్వారా డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల
వరకు రుణాలు అందించనున్నట్టు తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వా
నికి వారధిగా సాధికార మిత్రలు పనిచేస్తూ నెలకు ఒక్కో కుటుం
బం రూ.10వేలు సముపార్జన దిశగా చేరుకునేలా చర్యలు చేప
డతున్నామన్నారు. పి.గొందూరు, నాగళ్లపల్లి, పునరావాస కాలనీల్లో
పీవో పర్యటించారు. తదుపరి ప్రత్యేకాధికారి బి.శ్రీనివాసులు
కార్యక్రమాన్ని కొనసాగించారు. వివిధ శాఖల ద్వారా జరుగుతున్న
అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును సమావేశంలో వివ
రించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో
ఝాన్సీలక్ష్మీబాయి, ఎంఈవో వీరభద్రరావు, గృహ నిర్మాణశాఖ
ఏఈ సత్తిబాబు, వెలుగు ఏపీఎం శ్యాంబాబు, వ్యవసాయాధికారి
ప్రవీణకుమార్, ఎంపీపీ పండా జయలక్ష్మి, జడ్పీటీసి మట్టా రాణి,
టీడీపీ మండల అధ్యక్షుడు మాగాపు బాబూరావు, టీడీపీ నాయ
కులు ముంద్రు మధుసూదనరావు, తైలం గంగాధర్, మడకం
శ్రీనివాసరావు, జొన్నల శ్రీనివాస్, చిక్కాల బూరయ్య పాల్గొన్నారు.

జన్మభూమి గ్రామ సభల్లో సమస్యల హోరు

రాజవొమ్మంగి, జనవరి 3: జన్మభూమి - మాఊరు గ్రామ
సభల్లో ప్రజలు సమస్యలను ఏకరువు పెడుతున్నారు. మండ
లంలో ఎంపీడీవో, తహసీల్దారు ఆధ్వర్యంలో రెండు బృందాలు
బుధవారం నాలుగు పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు.
ఎంపీడీవో కేఆర్ విజయ ఆధ్వర్యంలో లబ్బర్తిలో సర్పంచ్ గణే
శుల పెద్దిరాజు, లాగరాయిలో సర్పంచ్ వంతు బాలకృష్ణ ఆధ్వ
ర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ఈపంచాయతీల్లో గత 3,4
జన్మభూమి సభలను కిర్రాబు వద్ద ఆనకట్ట నిర్మించాలని, లాగరా
యిలో సెల్‌టవర్‌ను వినియోగంలోకి తీసుకురావాలని గిరిజనులు
బహిష్కరించారు. దీంతో ఐటీడీఏ పీవో, సబ్‌కలెక్టర్‌లు ఆయా
సర్పంచ్‌లతో ముందుగా సమావేశం నిర్వహించి ఈరెండు సమ
స్యలు త్వరలో పరిష్కారమవుతాయని హామీ ఇవ్వడంతో ఈ
సభలు సజావుగా సాగాయి. లబ్బర్తి, నెల్లిమెట్లలో సీసీ రోడ్లు
నిర్మాణం, రక్షతి మంచినీటి పథకాలు నిర్మించాలని తదితర సమ
స్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళారు. రేషన్‌కార్డులు మం
జూరు చేయాలని10మంది, పింఛన్లు కోసం 31మంది, హౌసింగ్‌కు
16మంది, ఉపాధి జాబ్‌కార్డులకు 5గురు దరఖాస్తు చేసుకున్నారు.
లాగరాయిలో సర్పంచ్ వంతు బాలకృష్ణ అధ్యక్షతన జరిగిన జన్మ
భూమి సభలో వైస్ ఎంపీపీ దంతులూరి శివరామచంద్రరాజు
మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా టీడీపీ ప్రభుత్వం
పని చేస్తోందన్నారు. కిర్రాబు ఆనకట్ట నిర్మాణానికి రూ40కోట్లు
మంజూరు చేయడంతో అన్నిశాఖల అభ్యంతరాలను తొలగించి
పూర్తి స్థాయి నిర్మాణానికి సర్వం సిద్ధం చేసిందన్నారు. ఈఆనకట్ట
నిర్మాణంతో 4,729ఎకరాల భూమి సస్యశ్యామలం అవుతుం
దన్నారు. ప్రభుత్వ వైద్యులు స్థానికంగా ఉండక పోవడం, ఉన్నా
సరైన వైద్య చికిత్స చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు
పడుతున్నారని ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీల
సమాఖ్య మండల అధ్యక్షుడు మాతిరెడ్డి సోమినాయుడు, సర్పం
చ్‌ల సమాఖ్య అధ్యక్షుడు కనిగిరి దుర్గాప్రసాద్, ఎస్.రవికుమార్,
వివిధ శాఖల అధికారులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.
సీఎం చంద్రబాబు హయాంలో అమలు చేస్తోన్న సంక్షేమ పథకా
లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ సభ్యురాలు
కోసూరి బుజ్జిచిన్నాలమ్మ అన్నారు. బుధవారం నాగులకొండ పరి
వాహక ప్రాంతం లోదొడ్డి, వాతంగి పంచాయతీల్లో ఆయా సర్పం
చ్‌లు లోతా రామారావు, జుర్రా జాన్ అధ్యక్షతన జన్మభూమి
గ్రామ సభలు నిర్వహించారు. తహశీల్దారు జే.శ్రీనివాసు ఆధ్వ
ర్యంలో జరిగిన సభల్లో ప్రజలు పలు సమస్యలను అధికారుల
దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీపీ కలింకోట నూకరత్నం, టీడీపీ
మండల అధ్యక్షుడు గణజాల తాతారావు, ఎంపీటీసీ మొండెం
సీతామహలక్ష్మి, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

న్యాయమైన పరిహారం ఇవ్వండి

కూనవరం, జనవరి 3: పోలవరం ప్రాజెక్టుతో ముంపునకు
గురవుతున్న సిర్వాసితులకు, భూములు కోల్పోయే రైతులకు
న్యాయమైన ప్యాకేజీ అందించేలా అధికారులు చర్యలు తీసు
కోవాలని జన్మభూమి మాఊరు గ్రామ సభలో గిరిజనులు కోరారు.
మండలంలోని పోచవరం కాలనీ, కాచవరం గ్రామాల్లో బుధవారం
జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈసభల్లో పోలవరం
సమస్యలతో పాటు గ్రామాల్లో ఉన్న తాగునీటి సమస్యలు, రోడ్లు,
పింఛన్లు, రేషన్ కార్డుల మంజూరు తదితర సమస్యలను అధి
కారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈసందర్భంగా పలువురికి పిం
ఛన్లు, రేషన్ కార్డులు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు.
ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు.
ఎంపీపీ కొమరం పెంటయ్య, జడ్పీటీసీ యడవల్లి కన్యకాపర
మేశ్వరి, ఎంపీడీవో కె.సత్యనారాయణమూర్తి, తహసీల్దార్ రవీంద్ర
కుమార్ గౌరిదేవిపేట పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ధర్మానా
యక్, ఎంఈవో ఎస్.వెంకటరావు, సర్పంచ్‌లు శీలం లక్ష్మీ, లక్ష్మీ
కాంతం, ఎంపీటీసీ మహాలక్ష్మీ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



దేవీపట్నం మండలం గ్రామసభలో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో



కూవనం మండలంలో గర్భిణులకు సీమంతాలు



రాజవొమ్మంగి మండలం శరభవరంలో జన్మభూమిగ్రామ సభలో ప్రతిజ్ఞ

తూర్పు మన్యంపై సీఎం ప్రత్యేక దృష్టి

-మన్యం టీడీపీ నేతలతో ఉప ముఖ్యమంత్రి రాజప్ప

రంపచోడవరం, జనవరి 3: తూర్పు మన్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబునా
యుడు ప్రత్యేక దృష్టి సారించారని, ఈప్రాంతాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై ప్రణాళి
కల రూపకల్పనకు అధికార యంత్రాంగానికి తగు ఆదేశాలను ఇచ్చారని రాష్ట్ర ఉప
ముఖ్యమంత్రి, హోం మంత్రి ఎన్.చినరాజప్ప పేర్కొన్నారు. బుధవారం విలీన
మండలాల పర్యటకు వెళుతూ రంపచోడవరంలో ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, మాజి
ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు ఇతర ముఖ్యనేతలతో ఆయన మాట్లాడారు. ఈ
సందర్భంగా మన్యంలో సమస్యలపై ఎమ్మెల్యే రాజేశ్వరి, మాజి ఎమ్మెల్యే శీతంశెట్టిలు
చర్చించారు. ఇంటింటి తెలుగుదేశంలో వచ్చిన సమస్యలను వివరించారు. ఈ సంద
ర్భంగా రాజప్ప ఇక్కడి అంశాలపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి ఉన్నదని, దశలవారీగా
ఆయా సమస్యలను పరిష్కరించడంతో పాటు ఇక్కడి వనరుల ఆధారంగా గిరిజనుల
సర్వతోముఖాభివృద్ధికి ప్రణాళికలను కూడా రూపొందించనున్నారన్నారు. ఆయనను
కలిసిన వారిలో రంపచోడవరం దేశం పార్టీ మండల అధ్యక్షుడు అడబాల బాపిరాజు,
సర్పంచ్ వై.నిరంజనీదేవి, గంగవరం నాయకుడు కనిగిరి రాంబాబు ఉన్నారు.

'పేదలందరికి ఇళ్లు మంజూరు చేయండి'

చింతూరు, జనవరి 3: విలీన
మండలాల్లోని పేదలందరికి కులాలతో సంబం.
దం లేకుండా ఇళ్లను మంజూరు చేయించాలని
టీడీపీ మండల ఉపాధ్యక్షుడు సూరిశెట్టి
నారాయణమూర్తి హోంమంత్రిని కోరారు.
ఈమేరకు ఆయన వినతిపత్రం హోంమంత్రికి
అందజేశారు. మోతుగూడెం ఎన్టీఆర్ లేఅవుట్
గృహనిర్మాణాలకు నిధులు పెంచాలని, జెన్కోలో
కాంట్రాక్టు పద్ధతిన విధులు నిర్వర్తిస్తున్న
ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు.
కార్యక్రమంలో టీడీపీ మోతుగూడెం ఇన్‌చార్జి
పులిపాటి త్రిమూర్తులు పాల్గొన్నారు.

చంద్రన్న కానుకల పంపిణీ

గంగవరం: నిరుపేదలు సంక్రాంతి పండుగను ఘనంగా
జరుపుకోవాలనే ఉద్ధేశ్యంతోనే సీఎం చంద్రబాబు చంద్రన్న కాను
కలు అందేస్తున్నారని ఎంపీపీ తీగల ప్రభ, తహశీల్దారు చిన్నారా
వు అన్నారు. బుధవారం మండలంలోని మోహనపురం సర్పంచ్
నేసం సోమాలమ్మ, పంద్రపోలు సర్పంచ్ మడకం సత్యవతి
అధ్యక్షతన జరిగిన జన్మభూమి- మా ఊరు గ్రామ సభలకు
ముఖ్యఅతిధిలుగా హజరయిన వారు మాట్లాడుతూ సమస్యల
పరిష్కారం కోసం నిర్వహిస్తున్న గ్రామ సభలను సద్వినియోగం
చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు,
పింఛన్లు, గృహలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.
ఈ సంధర్భంగా పలువురు గర్భవతులకు సామూహిక
శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడీఎంఅండ్‌హె
చ్‌వో కోసూరి అప్పారావు, పీహెచ్‌సీ వైద్యులు లిడియా, భవానీ
శంకర్, ఉపాధి ఏపీవో అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఘటన



పడగెత్తిన నాగుపాము

రౌతులపూడి, జనవరి 3: రౌతులపూడిలో ఇంటిగ్రేటెడ్ వసతి గృహంలో నాగుపాము హల్‌చల్ చేసింది. అటుగా వెళ్తున్న కొందరు నాగుపామును గుర్తించారు. చంపడానికి ప్రయత్నించగా పడగ ఎత్తడంతో భయాందోళనకు గురయ్యారు. ఎట్టకేలకు పామును చంపివేశారు. ఈ వసతి గృహంలో సుమారు 200 మంది పిల్లలు చదువుకుంటున్నారు.

వేర్వేరు సంఘటనలలో ముగ్గురిపై కేసు నమోదు

ముమ్మిడివరం, జనవరి 3: బాకీ చెల్లించమని అడిగినందుకు వ్యక్తిపై తండ్రీ కొడుకులు దాడిచేసి గాయపరిచిన సంఘటనపై ముమ్మిడివరం పోలీసులు కేసునమోదు చేశారు. రెడ్డివారిపాలేనికి చెందిన గొవ్వాల వెంకటేశ్వరరావు మట్టాడిపాలేనికి చెందిన దొమ్మేటి నాగేశ్వరరావుకు ఆరునెలల క్రితం రూ.20వేలు అప్పుగా ఇచ్చాడు. ఈ నెల 1న వెంకటేశ్వరరావు తాను ఇచ్చిన అప్పు తీర్చమని నాగేశ్వరరావును కోరగా, నాగేశ్వరరావు, అతడి కుమారుడు దుర్భాషలాడి ఇనుపరాడ్‌తో దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో గాయపడిన వెంకటేశ్వరరావు అస్వస్థతకు గురవడంతో ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈమేరకు ఎస్‌హెచ్‌వో బీబీ స్వామి కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఉమ్మడిదారిలో చెత్త పోస్తున్నాడని సరిహద్దు వ్యక్తిని చెత్త పోయవద్దన్నందుకు అతడిపై దాడికి పాల్పడిన వ్యక్తిపై ఎస్‌ఐ బి.ప్రభాకరరావు కేసునమోదు చేశారు. మహిపాల చెరువు వడ్డివారిపేటకు చెందిన గంటి భీముడు, వడ్డి ఏడుకొండలుకు ఇంటివద్ద ఉమ్మడిదారి ఉంది. ఏడుకొండలు ఆ ఉమ్మడిదారిలో చెత్త వేయడంతో భీముడు దారిలో చెత్త వేయవద్దని ఏడుకొండలుకు సూచించాడు. దీనిపై ఏడుకొండలు ఆగ్రహించి భీముడిపై దాడిచేసి గాయపరచడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.

స్త్రీ నిధికి 100 కోట్ల రుణాలు
డీఆర్‌డీఏ ఏజీఎం ధర్మేంద్ర

సీతానగరం, జనవరి 3: స్త్రీనిధికి రూ.100 కోట్ల రుణాల లక్ష్యంగా పనిచేస్తున్నట్టు డీఆర్‌డీఏ ఏజీఎం ధర్మేంద్ర తెలిపారు. బుధవారం సీతానగరంలోనిస్త్రీ శక్తి భవనాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఇప్పటి వరకు రూ.50కోట్లు రుణాలుగా ఇచ్చామని, మార్చి 31 నాటికి మిగిలిన రూ.50 కోట్లు రుణాలు ఇస్తామన్నారు. పాడి పశువుల నిమిత్తం రూ.10 కోట్ల రుణాలు ఇవ్వడానికి కృషి చేస్తున్నామన్నారు. మార్చి 31 నాటికి మొండి బకాయిలు వసూలుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఆయన వెంట మేనేజర్ ప్రసన్నలక్ష్మి, వెలుగు ఏపీఎం బాబూరావు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నెహ్రూ

లాభాలబాటలో జగ్గంపేట విశాల సహకార పరపతి సంఘం

జగ్గంపేట, జనవరి 3: జగ్గంపేట విశాల సహకార పరపతి సంఘం బ్యాంకు నుంచి రూ.13 కోట్ల రుణాలు రైతులకు అందించినట్టు ఎమ్మెల్యే నెహ్రూ తెలిపారు. బుధవారం పరపతి సంఘం ఆవరణలో ఆయన మాట్లాడుతూ దశాబ్దల క్రితం ఏర్పాటైన జగ్గంపేట కోపరేటివ్ సొసైటీ బ్యాంకు అంచలంచెలుగా అభివృద్ధి చెందిందన్నారు. రూ.62 లక్షలతో మూడంతస్థుల భవ నం నిర్మించామన్నారు. కింది భాగంలో విశాల వ్యవసాయ పరపతి సహకార సంఘం, రెండవ అంతస్తులో కాకినాడ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ (బ్రాంచ్), మూడో అంతస్తు అతిథిగృహంగా కేటాయించామన్నారు. గురువారం ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప భవనాన్ని ప్రారంభిస్తారన్నారు. ఈ బ్యాంక్‌కు ప్రస్తుతం రూ.42 లక్షల లాభాలలో ఉందని, ఈ ప్రాంతంలో వ్యవసాయ ఉత్పత్తుల నిల్వకు గోదాము నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామన్నారు. సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు అందించేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. జగ్గంపేట వ్యవ సాయ మార్కెట్ కమిటీ భవనాన్ని ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు, విద్యుత్ శాఖమంత్రి కిమిడి కళావెంకటరావు, సీహెచ్ ఆదినారాయణరెడ్డి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్, డీసీసీబీ చైర్మన్ వరుపుల రాజా, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, కాకినాడ ఎంపీ తోట నరసింహం, పలువురు నాయకులు విచ్చేస్తారన్నారు.



ధాన్యానికి గ్రామోత్సవం నిర్వహిస్తున్న రామ భక్తులు

నెల్లూరుకు కోటి తలంబ్రాల ధాన్యం

గోకవరం, జనవరి 3: కోటి తలంబ్రాల కోసం గోటితో వడ్లు ఒలుపు కార్యక్రమం ప్రారంభించిన కోరుకొండ శ్రీకృష్ణ చైతన్య సంఘం నిర్వాహకులు రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు ధాన్యాన్ని తరలిస్తున్నారు. దీనిలో భాగంగా గోకవరం నుంచి బుధవారం సుమారు 60 కిలోల ధాన్యాన్ని నెల్లూరు జిల్లాలోని రామ భక్తులకు పంపించారు. గోటి ధాన్యాన్ని పంపేందుకు ముందు గ్రామోత్సవం, విశ్వశాంతి హారతి నిర్వహించారు. విజయనగరం జిల్లా శృంగవరపుకోట సమీపంలో ఉన్న ధర్మవరానికి కూడా గోటి తలంబ్రాల ధాన్యం పంపించినట్టు కళ్యాణం అప్పారావు తెలిపారు.



వేద పండితుల ఆశీర్వచనం పొందుతున్న సాంబశివరావు

సత్యదేవుడి సన్నిధిలో టీటీడీ పూర్వపు ఈవో

అన్నవరం, జనవరి 3: టీటీడీ పూర్వపు ఈవో, వాణిజ్యపన్నులశాఖ చీఫ్ కమిషనర్ సాంబశివరావు బుధవారం సత్యదేవుడిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈవో జితేంద్ర ఆలయ మర్యాదలతో ఆయన ఘనస్వాగతం పలికారు. దర్శనానంతరం వేద పండితులు వేదాశీస్సులు అందజేయగా ఈవో స్వామి ప్రసాదం అందజేశారు. టీడీపీ ఎస్సీ సెల్ జాతీయ అధ్యక్షుడు శ్రీశైలం మాదిగ కూడా స్వామిని దర్శించుకున్నారు. స్థానిక దళిత నాయకులు పలివెల సతీష్, రాజాల చిట్టిబాబు తదితరులు స్వాగతం పలికారు.

కాకినాడ-పిఠాపురం మెయిన్ లైన్ లేనట్టే!

సామర్లకోట, జనవరి 3: కాకినాడ - పిఠాపురం మెయిన్‌లైన్ ప్రస్తుతానికి లేనట్లే. సుమారు రెండు దశాబ్దాలపాటు పిఠాపురం, కాకినాడ మెయిన్‌లైన్‌పై ప్రజానికాన్ని ప్రజా ప్రతినిధులు నమ్మించి ఊరించినప్పటికీ ఆ ఆశలకు నీళ్లు చల్లినట్లయ్యింది. ఈ లైను ఏర్పాటు ఎంత మాత్రం ఆర్థిక ప్రయోజనం చేకూర్చదని, ఈ నేపథ్యంలో లైన్ ఏర్పాటు లేదని రైల్వే ఉన్నతాధికారుల బృందం నిర్ణయించినట్టు తెలిసింది. ఇప్పటికే కాకినాడ పోర్టు, సామర్లకోట మధ్య రెండవ లైనింగ్‌తోపాటు ఉండూరు రైల్వే గేటు నుంచి సామర్లకోట రైల్వే స్టేషన్‌కు సంబంధం లేకుండా విశాఖకు ప్రత్యేక సైడ్‌లైనింగ్ ఏర్పాటు చేయడంతో కాకినాడ నుంచి నేరుగా విశాఖకు విజయవాడకు రైలుమార్గాన్ని సుమారు ఏడేళ్ల క్రితమే నిర్మించారు. ఈ లైను మధ్యలో సర్పవరం రైల్వే స్టేషన్‌ను ఏర్పాటు చేయడంతో గూడ్స్ రైళ్ల రాకపోకలకు ప్రత్యేక సదుపాయం ఏర్పడింది. పిఠాపురం, కాకినాడల మధ్య మెయిన్ లైన్ల మధ్య సమస్య తొలగిపోయింది. పాసింజర్లకు సైతం ఎటువంటి ప్రయోజనం లేని కాకినాడ పిఠాపురం మెయిన్ లైన్ ఏర్పాటుకు రైల్వే ఉన్నతాదికారులు ముందుగానే విముఖత వ్యక్తం చేసి అప్పట్లో కాకినాడ, సామర్లకోట మధ్య ప్రత్యేక సైడ్‌లైనింగ్ ఏర్పాటు చేసినట్టు తెలిసింది. బుధవారం సామర్లకోటలో పర్యటించిన రైల్వే డీఆర్‌ఎం ధనుంజయులు దృష్టికి ఈ విషయాన్ని ఆంధ్రజ్యోతి తీసుకురాగా కాకినాడ-పిఠాపురం మెయిన్‌లైన్ అంత ప్రయోజనం కాదని ప్రయాణికులకు కూడా ఎంత మాత్రం ఉపయోగపడదన్నారు. ఇటీవల కాకినాడ, సామర్లకోట మధ్య విశాఖ మెయిన్‌లైన్‌కు కలుపుతూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సైడ్ లైనింగ్‌తో రవాణా సదుపాయాలు మరింత మెరుగయ్యాయన్నారు. కాకినాడ పిఠాపురం మధ్య మెయిన్‌లైన్‌ల మధ్య సమస్య ఇక లేదన్నారు.

విశాఖ- విజయవాడ మధ్య మూడో లైను

రైల్వే ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు ట్రాక్‌పై మరింత భద్రత పెంచేందుకు విజయవాడ-విశాఖ మధ్య మూడో ట్రాక్ ఏర్పాటు చేసే యోచన ఉందని డీఆర్‌ఎం ధనుంజయులు చెప్పారు. ఇప్పటికే రెండు ట్రాక్‌ల ద్వారా రైళ్ల రాకపోకలు నిర్వహిస్తుండగా పెరుగుతన్న రైళ్ల ట్రాఫిక్‌కు అనుగుణంగా మూడో ట్రాక్ ఏర్పాటు చేసే అంశం ఎప్పటి నుంచో పరిశీలనలో ఉందన్నా త్వరలో కార్యరూరం దాల్చే అవకాలు ఉన్నాయని ధనుంజయులు చెప్పారు.

సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌కు లింక్ కట్

విశాఖ-గుంటూరు మధ్య నడుస్తున్న సింహాద్రి ఎక్స్‌ప్రెస్ రైలుకు నిడదవోలు స్టేషన్ వద్ద నర్సాపూర్ వెళ్లేందుకు ప్రస్తుతం అమలులో ఉన్న లింకు రైలు వ్యవస్థను రద్దు చేసే యోచనలో ఉన్నట్టు డీఆర్‌ఎం ధనుంజయులు చెప్పారు. ఈ ప్రతిపాదన కార్యచరణలోకి వస్తే విశాఖ నుంచి గుంటూరుకు నేరుగా సింహాద్రి ఎక్స్‌ప్రెస్ రాకపోకలు సాగిస్తుందన్నారు. నర్సాపూర్ నుంచి అక్కడి ప్రయాణికుల సౌకర్యార్థం విజయవాడకు ప్రత్యేక రైలు సదుపాయం ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. ఒకే స్టేషన్‌లో ఎక్కువ సమయం రైలు నిలుపుదల ప్రయాణికులతో ఉన్న రైలు బోగీలను షంటింగ్ చేయించడం భద్రతారీత్యా క్షేమం కాదని రైల్వే భద్రతా అధికారులు యోచించి ఈ ప్రతిపాదన తీసుకొచ్చారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే ఉన్నతాధికారులు ఎన్.ఆర్.విఠల్, వరప్రసాద్, రామరాజు, డివివిఎస్.రాజు, చైతన్య, శ్రీనివాస్, శేషు తదితరులు పాల్గొన్నారు.



ఎస్‌ఎస్‌పీని పరిశీలిస్తున్న డీఆర్‌ఎం ధనుంజయులు

2.33లక్షల చెరకు క్రషింగ్

సామర్లకోట, జనవరి 3: జిల్లాలో నవభారత్ షుగర్స్ సామర్లకోట, సర్వారాయ షుగర్స్ చెల్లూరు చక్కెర కర్మాగారాల్లో బుధవారం సాయంత్రం నాటికి 2లక్షల34వేల174 మెట్రిక్ టన్నుల చెరకు క్రషింగ్ చేసి 2లక్షల11వేల030 క్వింటాళ్ల పంచదార ఉత్పత్తి చేయడం ద్వారా సరాసరిన 9.20 పంచదార దిగుబడి శాతం సాధించినట్టు జిల్లా చెరకు సహాయ కమిషనర్ లోకేష్ తెలిపారు. సామర్లకోట నవభారత్ షుగర్స్ చక్కెర కర్మాగారంలో ఇప్పటి వరకు లక్ష83వేల459 మెట్రిక్ టన్నుల చెరకు క్రషింగ్ చేసి లక్ష68వేల510 క్వింటాళ్ల పంచదార ఉత్పత్తి ద్వారా సరాసరిన 9.31 పంచదార దిగుబడి శాతం సాధించింది. చెల్లూరు సర్వారాయ షుగర్స్‌లో ఇప్పటి వరకు 50 700 మెట్రిక్ టన్నుల చెరకు క్రషింగ్ చేసి 42500 క్వింటాళ్ల పంచదార దిగుబడి చేయడం ద్వారా 8.90 పంచదార దిగుబడి శాతంసాధించింది. ఇంకా లక్ష 70వేలమెట్రిక్‌టన్నుల క్రషింగ్ లక్ష్యంతో పనిచేస్తున్నట్టు లోకేష్ తెలిపారు.

మరిడమ్మ హుండీ ఆదాయం లెక్కింపు



పెద్దాపురం రూరల్, జనవరి 3: స్థానిక మరిడమ్మ హుండీ ఆదాయం బుధవారం లెక్కించారు. రూ.2.57,028 వచ్చినట్టు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ పుష్పనాథం తెలిపారు. జాతర మహోత్సవాల తరువాత హుండీ ఆదాయాన్ని లెక్కించినట్టు అసిస్టెంట్ కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ డాక్టర్ చిం తపల్లి బ్రహ్మాజీ, ధర్మకర్తలు ఆకుల మురళీకృష్ణ. తమ్మన మైనర్‌బాబు, కోరాని గణేష్, కొంగర సత్యనారాయణ, హిందూ ధర్మప్రచార పరిషత్ సభ్యుడు రేపాక ప్రసా ద్, కొత్త వీరభద్రరావు, ఎక్స్‌అఫీషియో సభ్యుడు రాయి విజయ్, శ్రీనివాసా భక్తమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శివసదన్ కాటేజీకి రూ. 10 లక్షల విరాళం



దాతతో ఈవో జితేంద్ర

అన్నవరం, జనవరి 3: సత్యదేవుడి సన్నిధిలో 138 గదుల శివసదన్ కాటేజీ నిర్మాణానికి మరో దాత ముందుకొచ్చారు. విశాఖపట్నం శ్రీవల్లీ షిప్పింగ్ కంపెనీకి చెందిన శ్రీపోలిన బాబురావు రూ.10లక్షల విరాళం అందించినట్టు ఈవో జితేంద్ర తెలిపారు. దేవాదాయ కమిషనర్ ఆదేశాలతో అన్నవరం దేవస్థానం అధికారులు దా తల సమీకరణకు సమాయత్తమవుతున్నారు. ఇప్పటికే 7గురు ముందుకు వచ్చారు. ఈ నిర్మాణానికి రూ.18కోట్ల నుంచి 20కోట్ల వ్యయం కానుంది. కార్యక్రమంలో సూపరింటెండెంట్ దామెర కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

బాలబాలాజీ ఆదాయం రూ.18,29,874

మామిడికుదురు, జనవరి 3: అప్పనపల్లి బాలబాలాజీ స్వామి ఆదాయం రూ.18,29,874 వచ్చిందని ఆలయ సహాయ కమిషనర్ పి.బాబూరావు తెలిపారు. 47 రోజులకు హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేకాధికారిగా కాకినాడ ఎంఎస్‌ఎన్ చారిటీస్‌కు చెందిన సహాయకమిషన్ బి.నీలకంఠం హాజరయ్యారు. పై ఆదాయంతోపాటు 17 గ్రాముల బంగారం, 115 గ్రాముల సిల్వర్ లెక్కింపులో వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బొంతు సూర్యభాస్కరరావు, ఎంపీటీసీ నుదురుమాటి లక్ష్మీసరస్వతి, దేవస్థానం మాజీ చైర్మన్ మొల్లేటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఫిబ్రవరిలో జాతీయస్థాయి వాలీబాల్ పోటీలు

ఉప్పలగుప్తం, జనవరి 3: గొల్లవిల్లిలో ఫిబ్రవరి 13 నుంచి 17 వరకు ఎన్‌వీఆర్ జాతీయ వాలీబాల్ టోర్నమెంటు నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నట్లు ఎన్‌వీఆర్ వాలీబాల్ అసోసియేషన్ చైర్మన్ నిమ్మకాయల జగ్గయ్యనాయుడు తెలిపారు. ఈ మేరకు వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అనుమతి ఇచ్చినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ అసోసియేషన్ చైర్మన్ ఎ.రమణారావు అనుమతి పత్రాలు అందజేశారన్నారు. పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎన్‌వీఆర్ వాలీబాల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు అరిగెల నానాజీ, ఉపాధ్యక్షుడు గొలకోటి సత్తిరాజు, కార్యదర్శి మద్దింశెట్టి సురేష్, సాంకేతిక సలహాదారు ఉండ్రు రాజబాబు, కార్యనిర్వాహక కార్యదర్శి, ఫిజికల్ డైరెక్టర్ గొలకోటి ఫణీంద్రకుమార్ పాల్గొన్నారు.


అనుమతి పత్రాన్ని చూపిస్తున్న నిర్వాహకులు

ఎస్సీ, ఎస్టీల కోసం జాబ్‌మేళా

● రేపటి నుంచి రెండు రోజులు నిర్వహణ
● రాష్ట్రంలోనే తొలిసారిగా ఏర్పాటు

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 3:జిల్లాలో ఈనెల 5, 6 తేదీలలో ఉభయగోదావరి జిల్లాలకు సంబంధించిన ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగుల కోసం ప్రత్యేక జాబ్‌మేళాను నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ చెప్పారు. రాజమహేంద్రవరం ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో బుధవారం విలేకర్లతో ఆయన మాట్లాడారు. ప్రైవేటు సెక్టార్‌లో ఎస్సీ, ఎస్టీలకు ఉద్యోగ అవకాశాలు లేవు అనే అపోహలున్నాయని, వాటిని తొలగించడం కోసం ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వికాస్ సంస్థతో కలిసి జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో తొలిసారిగా ఇది పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నామని చెప్పారు. 5న రాజమహేంద్రవరం నన్నయ యూనివర్సిటీలోను, 6న కోనసీమలోని అనాతవరం ప్రసిద్ధ ఇంజనీరింగ్ కాలేజీలోను జాబ్‌మేళాను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ నాన్‌రాజు మాట్లాడుతూ జాబ్‌మేళాకు 36 కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరవుతారని అభ్యర్థులు ఎక్కువ రెజ్యూమ్స్ తీసుకువస్తే ఏదో ఒక కంపెనీలో ఉద్యోగాన్ని సంపాదించవచ్చునన్నారు. వికాస పీడీ వీఎన్ రావు మాట్లాడుతూ విద్యార్హత సర్టిఫికెట్లు, కుల ధ్రువీకరణ పత్రం జిరాక్స్‌లతో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు. పదో తరగతి నుంచి పీజీ వరకు చదువుకున్న ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు.


సమావేశంలో మాట్లాడుతున్న కారెం శివాజీ

సమావేశంలో దళిత సంఘాల నాయకులు జార్జ్ ఆంటోని, వైరాల అప్పారావు, బొచ్చా రమణ, తుమ్మల తాతారావు, ఊబా రాజారావు, మట్టాడి జయప్రకాష్, కాకర శ్రీను, తాళ్ళూరి బాబురాజేంద్రప్రసాద్, కోరుకొండ చిరంజీవి, కోఆప్షన్ సభ్యురాలు కప్పల వెలుగు, తురకల నిర్మల పాల్గొన్నారు.

చంద్రన్న బీమా పేరుతో వచ్చి.. చైన్‌స్నాచింగ్

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 3:చంద్రన్న బీమా నమోదు చేస్తామని ఇంటికొచ్చిన ఓ వ్యక్తి మహిళ మెడలో బంగారు ఆభరణాలు లాక్కొని పరారయ్యాడు. వివరాల్లోకి వెళితే ఇన్నీసుపేటకు చెందిన కేతా లక్ష్మీ ఇంటికి బుధవారం ఒక గుర్తు తెలియని వ్యక్తి వచ్చి ప్రభుత్వ ఉద్యోగినని చెప్పాడు. చంద్రన్న బీమా నమోదు చేస్తానని చెప్పి ఆధార్‌కార్డు జిరాక్స్ తీసుకురమ్మన్నాడు. ఆమె ఆధార్ కార్డు తీసుకువచ్చేందుకు వెళ్తుండగా అకస్మాత్తుగా ఆమె మెడలోని బంగారు ఆభరణాలు లాక్కుని పరారయ్యాడు. వెంటనే తేరుకుని వెతికినా దొంగ కనిపించలేదు. ఆందోళనతో లబోదిబోమంటూ బాధితురాలు టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. బంగారం రెండున్నర కాసులు ఉంటుందని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది.

రీపోస్టుమార్టంకు సన్నాహాలు

వారం రోజుల తర్వాత ఖననం చేసిన మృతదేహం వెలికితీతకు ఏర్పాట్లు

గొల్లప్రోలు రూరల్, జనవరి 3: గొల్లప్రోలు మండలం ఏ.విజయనగరం గ్రామానికి చెందిన శివకోటి చందు(35) మృతిపై అతని సోదరి అనుమానాలు వ్యక్తం చేయడంతో మృతదేహాన్ని వెలికితీసేందుకు పోలీసులు నిర్ణయించారు. వారం రోజుల తర్వాత పోలీసులు కేసు నమోదు చేసి గురువారం మృతదేహాన్ని వెలికితీసి రీపోస్టుమార్టం నిర్వహించాలని నిర్ణయించారు. శివకోటి చందు విశాఖలోని పాత గాజువాకకు చెందిన డ్యాన్స్ మాస్టర్ ఫినాయిల్ రాజు వద్ద అసిస్టెంటుగా పనిచేస్తున్నాడు. ఈ నెల 25వ తేదీన ఇంటికి చందు ఫోన్ చేసి తనకు డ్యాన్స్‌మాస్టర్‌తో గొడవలు జరుగుతున్నాయని వచ్చేస్తానని చెప్పాడు. ఈ క్రమంలో 26వ తేదీ ఉదయం డ్యాన్స్‌మాస్టర్ రాజు చందు బంధువులకు ఫోన్ చేసి చందు చనిపోయాడని చెప్పి మృతదేహాన్ని తీసుకువచ్చాడు. అనంతరం ఖననం చేశారు. తదనంతరం డ్యాన్స్‌మాస్టర్ రాజు చందు సోదరి కఠారి దుర్గతో ఫోన్‌లో అసభ్యకరంగా మాట్లాడడంతో చందు మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ ఆమె గొల్లప్రోలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. దుర్గ ఫిర్యాదు మేరకు గొల్లప్రోలు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని వెలికి తీసి రీపోస్టుమార్టం నిర్వహించేందుకు తహసీల్దారుకు సమాచారం అందించారు. తహసీల్దారు సమక్షంలో మృతదేహాన్ని వెలికి తీసి వైద్యులు గురువారం రీపోస్టుమార్టం నిర్వహించనున్నారు. దుర్గ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ఎస్ఐ బి.శివకృష్ణ తెలిపారు.

రెండు కార్లు ఢీ: ఉద్యోగికి తీవ్రగాయాలు

ఆలమూరు, జనవరి 3:జొన్నాడ వద్ద బుధవారం ఉదయం రెండు కార్లు ఢీకొనగా రాజమహేంద్రవరం భూగర్భ జలాల శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న దుర్గాప్రసాద్ తీవ్రంగా గాయపడ్డాడు. రాజమహేంద్రవరం నుంచి డీడీ డీఎస్.విజయ్‌కుమార్‌తో కలిసి దుర్గాప్రసాద్ కారులో మమిడికుదురు వెళుతుండగా జాతీయ రహదారిపై జొన్నాడ ఆంజనేయస్వామి గుడి సమీపంలో ముందు వెళుతున్న కారు ఆగడంతో అధికారులు కూడా తమ కారును ఆపేశారు. అయితే ఆ సమయంలో అధికారుల కారు వెనుక మరో కారు వచ్చి బలంగా ఢీకొట్టింది. ఇలా రెండు కార్లు మధ్య అధికారుల కారు చిక్కుకుంది. ఈ ప్రమాదంలో జూనియర్ అసిస్టెంట్ దుర్గాప్రసాద్ తీవ్రంగా గాయపడ్డారు. అతడిని రాజమహేంద్రవరం తరలించారు. డీడీ విజయ్‌కుమార్ సురక్షితంగా బయటపడ్డారు. అధికారులు మామిడికుదురులో జరిగే జన్మభూమి కార్యక్రమానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఆలమూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


ప్రమాద స్థలంలో ధ్వంసమైన కార్లు

‘డొంకరాయి’ నుంచి నీటి విడుదల

గోదావరి డెల్టా పరిధిలో పొలాలకు 15 టీఎంసీలు వదిలిన అధికారులు

డొంకరాయి, జనవరి 1: గోదావరి డెల్టా పరిధిలో రబీ పంటకు ఇప్పటి వరకు 15 టీఎంసీల సీలేరు జలాలను విడుదల చేసినట్లు డొంకరాయి జెన్‌కో ఈఈ లక్ష్మీరమేష్ తెలిపారు. ఇరిగేషన్ అధికారులు కోరడంతో గత ఏడాది డిసెంబరు 1 నుంచి నీటిని విడుదల చేస్తున్నామని, రోజుకు సరాసరి 7 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు చెప్పారు. ఈనెల 3వ తేదీ సాయంత్రం నాటికి డొంకరాయి పవర్‌హౌస్‌లో విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తూ పవర్‌కెనాల్ ద్వారా 4వేల 500 క్యూసెక్కులు అలాగే డొంకరాయి మెయిన్ డ్యామ్ గేట్లను ఎత్తి మరో 2 వేల 500 క్యూసెక్కులు మొత్తం 15 టీఎంసీల నీటిని విడుదల చేశామని చెప్పారు.


నీరు విడుదల చేస్తున్న దృశ్యం

● 35 టీఎంసీల వరకే అవకాశం

ఈ ఏడాది రబీ పంట అవసరాలకు 80 టీఎంసీల సీలేరు జలాలను విడుదల చేయాలని ఇరిగేషన్ అధికారులు కోరినప్పటికీ రిజర్వాయర్‌లో నీటి నిల్వలు ఆశించినంతగా లేకపోవడంతో 35 టీఎంసీల నీటిని మాత్రమే విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని ఈఈ లక్ష్మీరమేష్ తెలిపారు. 35 టీఎంసీల నీటిని మార్చి 31 లోపు గోదావరిలోకి విడుదల చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు.

భీమవరంలో వివాహిత ఆత్మహత్య

భీమవరంక్రైం, జనవరి 3: పశ్చిమగోదావరి జిల్లా భీమవరం చినపేటలో బుధవారం ఉదయం ఒక వివాహిత ఇంట్లో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. వన్‌టౌన్ సీఐ డి.వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం తూర్పుగోదావరి జిల్లా అమలాపురానికి చెందిన కె.దొరబాబు, భవానీ (23) కొన్నాళ్ళ నుంచి భీమవరంలోని చినపేటలో ఒక ఇల్లు అద్దెకు తీసుకుని ఉంటున్నారు. వారు ప్రేమవివాహం చేసుకున్నట్టు సమాచారం. దొరబాబు ఎక్స్‌కవేటర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం ఉదయం దొరబాబు టిఫిన్ తీసుకురావడానికి బయటకు వెళ్ళాడు. తిరిగి వచ్చేసరికి ఇంటి తలుపులు మూసి ఉండటంతో తలుపులను తోసి ఇంట్లోకి వెళ్లి చూడగా భవాని ఫ్యాన్ హుక్‌కు ఉరేసుకుని కనిపించింది. సమాచారం అందుకున్న సీఐ డి.వెంకటేశ్వరరావు, ఎస్ఐ ఎస్.సత్యసాయి సంఘటనా స్థలానికి వెళ్ళి వివరాలు సేకరించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్టు సీఐ చెప్పారు.



పేకాట శిబిరంపై పోలీసుల దాడి

రాజమహేంద్రవరంసిటీ, జనవరి3 : తొర్రేడు గ్రామ శివారులోని పేకాట శిబిరంపై ఏజీఎస్ పోలీసులు మెరుపుదాడి చేశారు. ఎస్పీ రాజకుమారికి అందిన సమాచారం మేరకు స్పెషల్ బ్రాంచి డీఎస్పీ రామకృష్ణ ఆధ్వర్యంలో ఏజీఎస్ ఎస్ఐ శివాజీ సిబ్బందితో వెళ్లి పేకాట శిబిరంపై దాడి చేశారు. శిబిరం నిర్వాహకుడితో సహా 21 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్దనుంచి రూ. 30 వేల 480, 10 బైక్‌లు, 15 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకుని రాజానగరం పోలీసులకు అప్పగించారు.

విగ్రహం ధ్వంసం కేసులో ఆరుగురు అరెస్టు

ఆత్రేయపురం,జనవరి 3: నార్కెడిమిల్లిలో మాజీ సర్పంచ్ మద్దింశెట్టి వెంకన్న విగ్రహం ధ్వంసం కేసులో ఆరుగురిని అరెస్టు చేసినట్టు ఎస్ఐ జేమ్స్‌రత్నప్రసాద్ తెలిపారు. ఈ నెల 2వ తేదీన విగ్రహం చేతులను ధ్వంసం చేశారన్నారు. సీఐ పెద్దిరాజు విగ్రహాన్ని పరిశీలించి విచారణ నిర్వహించారని ఈ కేసులో నల్లి సురేష్‌తో పాటు మరో ఐదుగురిని అరెస్ట్ చేసి కోర్టుకు తరలించినట్టు ఎస్ఐ తెలిపారు.

విధుల్లో దూసుకెళ్తాం

- సత్తా చాటుతున్న మహిళా కండక్టర్లు
- పురుషులకు ధీటుగా.. సమర్థవంతంగా..
- సంస్థ ఆదాయ వృద్ధికి కృషి
- ప్రయాణికుల తోబుట్టువుల్లా..



సామర్లకోట, జనవరి 3 : ఆర్టీసీలో మహిళా కండక్టర్ల ఉద్యోగాలకు ఎంపికైనప్పుడు ఎద్దేవా చేశారు. విధుల నిర్వహణలో స్థిర లక్ష్యాలను అందుకోవాలి లేకుంటే ఉన్నతాధికారుల వేధింపులతోపాటు బస్సులో చిన్నచూపు వంటి అవమానాలు వెంటాడుతాయని భయపెట్టారు. ఒక్క రోజులోనే తిరుగుటపా కడతారని హేళన చేశారు. అందరూ మగవాళ్ల మధ్య మీరెలా పనిచేస్తారని మరికొందరు బయపెట్టారు. కానీ వివిధ ఆర్టీసీ డిపోల్లో పనిచేస్తున్న మహిళా కండక్టర్లు వాటిని ఏమీ లెక్కచేయలేదు. కసితో, పట్టుదలతో విధులు నిర్వహిస్తున్నారు. కలుపుగోలు మాటలతో తమ తోబుట్టువు అనిపించేలా ప్రయాణికులకు చేరవయ్యారు. ఆర్టీసీ డిపోల్లో మహిళా కండక్టర్లు పురుషులతో పోటీగా కాదు అంతకంటే మిన్నగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఎర్నింగ్ పెర్ కిలోమీటర్(ఈపీకే టికెట్ల అమ్మకాల డబ్బు) ఆక్యుపెన్సీ రేషియో(ఓఆర్) ప్రయాణికుల శాతం సాధనలో దూసుకెళ్తున్నారు. ఒకవైపు కుటుంబ బాధ్యతలు, మరో వైపు విధి నిర్వహణ సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు.

జిల్లాలో కాకినాడ, రాజమహేంద్రవరం, ఏలేశ్వరం, రామచంద్రపురం, రావులపాలెం, తుని, గోకవరం, అమలాపురం, రాజోలు డిపోల్లో సుమారు 190మంది మహిళా కండక్టర్లు విధుల్లో దూసుకెళ్తున్నారు. అసమానమైన ప్రతిభ చూపుతూ సంస్థకు ఆదాయం తెచ్చిపెడుతున్నారు. కుంటి సాకులు చెప్పి సెలవులు తీసుకోకుండా అటు కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూనే ఇటు ఉద్యోగ విధులకు సక్రమంగా హాజరవుతున్నారు. డిపోల్లో ఎర్నింగ్ పెర్ కిలోమీటర్, ఆక్యుపెన్సీ రేషియో సాధనలో పురుష సమర్థతకు ధీటుగా నిలుస్తున్నారు. పల్లెవెలుగు సర్వీసులు దాదాపు మహిళా కండక్టర్లు ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. డిపోల్లో పనిచేస్తున్న కండక్టర్లు అయిన మహిళలు ఉద్యోగంలో చేరినప్పటి నుంచి మొత్తం సర్వీసులో నిధులకు గైర్హాజరు కావడంగానీ, కేసులు ఎదుర్కోవడంలో గానీ ఇంత వరకులేదు. ప్రతినెలా 24రోజులు విధులకు హాజరవుతున్నారు. డిపోల్లో నగదు ఈపీకే రూ.36కాగా వీరందరూ తమ సర్వీసుల్లో మొత్తం ఈపీకే సాధిస్తున్నారు. తద్వారా ఆర్టీసీ అధికారుల మన్ననలు పొందుతున్నారు. విధినిర్వహణలో ఇన్నిరంగాల్లో ఉత్తమ ప్రతిభ చూపి పలు సందర్భాల్లో ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకొంటున్నారు.



ఆర్టీసీ అభివృద్ధికి నా వంతు కృషి

- బి.అరుణ, మహిళా కండక్టర్, రాజమహేంద్రవరం డిపో



మహిళా కండక్టర్‌గా చేరిన తొలిరోజుల్లో అధైర్య పడినప్పటికీ రానురాను ధైర్యం పెరిగింది. సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తూ అధికారుల ప్రశంసలు పొందుతున్నాను. సంస్థను అభివృద్ధి పథంలోకి నడిపేందుకు నా వంతు కృషి చేస్తున్నాను. నిత్యం ప్రయాణికులతో ప్రయాణించడంవల్ల సామాన్యుల కష్టసుఖాలు అర్థమవుతాయి.

అధికారుల ప్రోత్సాహం కొరవడుతుంది

- వి.శ్యామల, మహిళా కండక్టర్, కాకినాడ డిపో



మహిళా కండక్టర్‌గా ఉద్యోగంలో చేరడం వెనుక కుటుంబ ఆర్థిక పరిస్థితి, కుటుంబ పోషణ ప్రధానం కావడం వల్ల ఉద్యోగంలో చేరాల్సి వస్తుంది. విధి నిర్వహణలో ఉన్నతాధికారుల నుంచి సరైన ప్రోత్సాహం లేకపోవడం మరో పక్క కుటుంబ ఆర్థిక పరిస్థితులు గుర్తుకురావడం మానసికంగా ముందుకెళ్లలేకపోతున్నాం. అర్ధరాత్రి సమయంలో డ్యూటీ ముగించుకుని ఇంటికి వెళ్లాలంటే అభద్రతా భావం వెంటాడుతుంది.

వృత్తే దైవం

-జి.సుధామణి, మహిళా కండక్టర్, నిడదవోలు డిపో



వృత్తినే దైవంగా భావించి ఉద్యోగం చేస్తున్నాం. మా అధికారుల సూచనలు పాటిస్తూ తోటి ఉద్యోగులు, ప్రయాణికుల సహకారంతో ముందు కెళ్తున్నాం. మా కుటుంబ సభ్యుల ప్రోత్సాహం కూడా మరువలేనిది. ఆర్థికంగా నిలదొక్కుకోవడం, ఆర్టీసీ సంస్థ పుణ్యమే. అలాంటి సంస్థ అభివృద్ధిలో నా వంతు బాధ్యత నిర్వర్తించడానికి ఎంత కష్టానైనా భరించడానికి సిద్ధం.

అందరి సహకారంతో విజయం

- రామలక్ష్మి, మహిళా కండక్టర్, సామర్లకోట



డ్యూటీలో చేరినప్పటి నుంచి అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు అందిస్తున్న సహకారంతోనే విజయాలు సాధిస్తున్నా. ఏ రూటులోకి వెళ్లినా ప్రయాణికులు వారి కుటుంబసభ్యుల్లో ఒకరిగా భావించి ఆదరిస్తున్నారు. వారి అభిమానం కొండంత సంతృప్తినిస్తుంది.

విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

- కమ్యూనిస్టు కుటుంబానికి చెందిన వ్యక్తినే..
- ట్రేడ్ యూనియన్‌పై పూర్తి అవగాహన ఉంది
- కార్మిక శాఖా మంత్రి పితాని సత్యనారాయణ
- వేడుకగా ఏపీఈఈయూ డైరీ ఆవిష్కరణ రాష్ట్రస్థాయి సమావేశం



డైరీ ఆవిష్కరిస్తున్న కార్మిక శాఖా మంత్రి పితాని సత్యనారాయణ

దేవీచౌక్(రాజమహేంద్రవరం), జనవరి 3: విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్మిక శాఖా మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. రాజమహేంద్రవరంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్(1104) నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ, రాష్ట్రస్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం మంత్రి డైరీని, ఇంధన సలహాదారు రంగనాధం కేలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రికి పది అంశాలతో కూడిన వినతిపత్రాన్ని యూనియన్ నాయకులు అందజేశారు. దీనిపై స్పందించిన మంత్రి విద్యుత్ కార్మిక సంఘాలకు ఎన్నికలు జరపాల్సిందిగా సంస్థలకు నోటీసులు జారీ చేస్తామని చెప్పారు. వినతిపత్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యుత్‌శాఖా మంత్రి దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. తానూ కమ్యూనిస్ట్ కుటుంబంలో పుట్టిన వాడినేనని, కార్మిక సంఘాలపై తనకు పూర్తి అవగాహన ఉందన్నారు. డైరీ ఆవిష్కరణను వేడుకలా చేయడంపై నిర్వహణా సంఘాన్ని అభినందించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి విఎస్ఆర్‌కె గణపతి మాట్లాడుతూ.. నిరంతరం సేవలందించాలంటే క్షేత్ర స్తాయిలో సిబ్బంది కొరత లేకుండా చేయాలన్నారు. రాష్ట్రంలో ప్రతిఏడాది వినియోగదారులు పెరుగుతూ ఉంటే ఉద్యోగులు మాత్రం తగ్గుతున్నారని తెలిపారు. సంస్థ అంతర్గత సామర్థ్యం పెంచేందుకు తక్షణమే ఖాళీగా ఉన్న జూనియర్ లైన్‌మేన్, జూనియర్ అసిస్టెంట్, జెఎల్ఎం, డ్రైవర్ పోస్టులను ప్రస్తుతం పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులతో భర్తీ చేయాలన్నారు. కార్మిక చట్టాల ప్రకారం సమాన పనికి సమాన వేతనం పౌరుగ సేవలు, కాంట్రాక్టు ఉద్యోగులకు కూడా కల్పించాలని చెప్పారు. ఒకే పరిశ్రమలో పనిచేసే వారికి ఒకే పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం ఏపీ సదరన్ పవర్ డిస్కంలో విలీనం చేసిన రెస్కో ఉద్యోగులకు డిస్కం ఉద్యోగుల మాదిరిగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. తక్షణమే జీఓ 46ను రద్దుచేసి, జీఓ నెం.5ను అమలులోని తీసుకురావాలన్నారు. 2006 నోటిఫికేషన్ ప్రకారం నియమించబడిన ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కల్పించేలా అన్ని రకాల చట్టపరమైన, న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అమరావతిలో తమ యూనియన్ ప్రధాన కార్యాలయ నిర్మాణానికి వెయ్యి గజాల స్థలం కేటాయించాలన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి సమగ్రమైన విధానాన్ని రూపొందించి, విద్యుత్ సంస్థల్లో పారిశ్రామిక శాంతి భద్రతలను పెంపొందించాలన్నారు. మేయర్ పంతం రజనీశేషసాయి, ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ, ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావులు మాట్లాడుతూ.. ప్రాణాలు పణంగా పెట్టి విద్యుత్ కార్మికులు పనిచేస్తారన్నారు. అందువల్ల ఆధునిక టెక్నాలజీ సహాయంతో సేఫ్టీని మెరుగుపర్చాలని, అందుకు ఎంత మొత్తమైనా ఖర్చుకు వెనుకాడరాదని అన్నారు. క్షేత్రస్థాయి కార్మికుల రక్షణపై దృష్టి సారించాలన్నారు. సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఈపీడీసీఎల్ సీఎండీ హెచ్‌జె.దొర, ఇంధన సలహాదారు రంగనాథం, ఎస్ఈ వైఎస్ఎన్ ప్రసాద్, రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి వీవీఎస్ నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు ఎస్ఎస్ఎస్వీ శర్మ పాల్గొన్నారు.

మౌనంగానే ఎదగమని..
ఆదర్శ.. అంధులు
ఆ బంధువులు!


అంధులు పిల్లారామారావు, భాగ్యవతితో కుటుంబసభ్యులు

మౌనంగానే ఎదగమని మొక్కనీకు చెబుతుంది..
ఎదిగిన కొద్దీ ఒదగమని అర్థమందులో ఉంది..
దూరమెంత ఉందని.. దిగులు పడకు నేస్తమా..
దరికి చేర్చు దారులు కూడా ఉన్నాయిగా..
భారమెంత ఉందని బాధపడకు నేస్తమా..
బాధ వెంట నవ్వుల పంట ఉంటుందిగా..
ఈ పాట సరిగ్గా వారికి అతికినట్టు సరిపోతుంది.

- ఒకే కుటుంబంలో నలుగురు అంధులు.. అందరికీ ప్రభుత్వోద్యోగాలు
- ఉపాధ్యాయులుగా ముగ్గురు.. ఇరిగేషన్ శాఖలో ఎల్‌డీసీగా ఒకరు
- ప్రతిభ చాటడానికి అంధత్వం అడ్డురాదని నిరూపించిన దివ్యాంగులు
- నేడు లూయి బ్రెయిలీ జయంతి

గండేపల్లి, జనవరి 3: పుట్టుకతోనే వారు అంధులు. చూపు లేకపోయినా ముందు చూపుతో చదువులో ప్రతిభ కనబరిచారు. అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు అంధులు అయినా తమ అంగవైకల్యాన్ని జయించి ఎవరిపైనా ఆధారపడకుండా స్వశక్తితో కష్టపడి చదువుకుని ఉద్యోగం సాధించి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. నేడు లూయి బ్రెయిలీ జయంతి సందర్భంగా వారి గురించి ప్రత్యేకంగా...


మల్లేపల్లి ప్రభుత్వపాఠశాలలో ఉపాధ్యాయులు గా పనిచేస్తున్న అంధులు బొమ్మసాని రాంబాబు, వెంకటలక్ష్మి దంపతులు

చదువుల కోసం వివిధ ప్రాంతాలకు..

గండేపల్లి మండలం మల్లేపల్లిలో నివాసం ఉంటున్న బొమ్మసాని సూర్యాకాంతం, వీర్రాజు దంపతులకు జన్మించిన రాంబాబు, భాగ్యవతి, వారి బంధువులైన పిల్లా రామారావు, వెంకటలక్ష్మి వీరు నలుగురు పుట్టుకతోనే అంధులు. వీరిలో బొమ్మసాని రాంబాబు, వెంకటలక్ష్మి దంపతులు కాగా పిల్లా రాంబాబు, భాగ్యవతి దంపతులు. వీరంతా ఒకే కుటుంబానికి చెందిన బంధువులు. పుట్టుకతోనే చూపులేకపోయినా వీరు నిరాశపడకుండా జీవితంలో ఏదో సాధించాలని అంగవైకల్యాన్ని పక్కనపెట్టి చిన్న వయస్సు నుంచే ముందుకు సాగారు. ముందుగా యానాం అంధుల పాఠశాలలో బ్రైలీ లిపి ద్వారా ఒకటినుంచి పదో తరగతి వరకు విద్యాభ్యాసం చేసి ఉన్నత చదువుల కోసం ఒక్కొక్కరు వేర్వేరు చోట్లకు కాలేజీల్లో చేరారు.

నలుగురూ నలుగురే..

బొమ్మసాని రాంబాబు హైదరాబాద్ కాలేజీలో ఎంఏ బీఈడీ చేసి ప్రస్తుతానికి గండేపల్లి మండలంలోనే తాళ్లూరు జడ్పీ హైస్కూల్‌లో సోషల్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ఆయన భార్య వెంకటలక్ష్మి బొమ్మూరులో ఇంటర్ టీటీసీ పూర్తిచేసి గండేపల్లి మండలం మల్లేపల్లి ఎలిమెంటరీ స్కూల్‌లో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. పిల్లారామారావు ఒకటి నుంచి పది వరకు పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం బ్లైండ్ స్కూల్‌లో విద్యాభ్యాసం చేసి ఇంటర్ డిగ్రీ నిజాం కాలేజ్ హైదరాబాద్ ఎంఏ అంబేద్కర్ యూనివర్సిటీలో చదివి ప్రస్తుతం ఎల్‌డీసీగా ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ కాకినాడలో ఉద్యోగం చేస్తున్నారు. భార్య భాగ్యవతి ఇంటర్ కాకినాడ ఉమెన్స్ కాలేజీలో చదివి డిగ్రీ ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ ఎంఏబీఈడీ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ హైదరాబాద్ స్పెషల్ బ్రైలీ డిప్లమో డెహ్రాడూన్ లో చేసి ప్రస్తుతానికి మల్లేపల్లి హైస్కూల్‌లో సోషల్ స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. వీరంతా అంధులమని ఏమాత్రం నిరాశపడకుండా జీవితంలో ఏదో ప్రతిభ సాధించాలంటే అంధత్వం అడ్డురాదని, కష్టపడితే ఏదైనా సాధించవచ్చని నిరూపించారు. ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తున్న ఈ నలుగురిపై అందరూ ప్రశంస జల్లులు కురిపిస్తున్నారు.

నా ఆశయానికి దేవుడే అండ



నాకు పుట్టుకతోనే భగవంతుడు చూపును దూరం చేసినా ఏ మాత్రం నిరాశ చెందకుండా ఉపాధ్యాయుడు అవ్వాలనే పట్టుదలతో యానాం అంధుల పాఠశాలలో చేరాను. రాత్రి, పగలు కష్టపడి చదివాను. దేవుడు చూపు దూరం చేసినా నా ఆశయానికి అండగా నిలిచాడు. ప్రస్తుతం నేను తాళ్లూరు జడ్పీ హైస్కూల్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాను. నాభార్య వెంకటలక్ష్మి మల్లేపల్లి ఎలిమెంటరీ స్కూల్‌లో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తోంది. మాకు ఇద్దరు పిల్లలు. కుమారుడు సాగర్ కుమార్తె సూర్యకళతేజస్విని. మా పిల్లలే మాకు అండ. మేము ఎంతో సంతోషంగా జీవిస్తున్నాం.

బొమ్మసాని రాంబాబు

మేము అంధులమనే మాట మరిచాం



చిన్నతనంలోనే భగవంతుడు చూపులేకుండా చేశాడని ద్వేషంగా ఉండేది. ఇప్పుడు మాపిల్లలే మా కళ్లని.. మేము అంధలమనే మాటే మరిచాం. భగవంతుడు చూపులేకుండా చేసినా చిన్నతనంనుంచి కష్టపడి చదివినందుకు నా లక్ష్యాన్ని సాధించేందుకు తోడుగా నిలిచాడు. నేను ప్రస్తుతానికి కాకినాడ ఇరిగేషన్ ఆఫీస్‌లో ఉద్యోగం చేస్తున్నాను. నా భార్య భాగ్యవతి మలేపల్లి హైస్కూల్‌లో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తోంది. మాకు ఇద్దరు కుమారులు. ఒక కుమార్తె. వారి పేర్లు విశ్వవిజయ్‌లోకేష్‌కుమార్, సత్యదివ్యసుందరకుమార్ కుమార్తె మౌనికగ్లోరి తేజస్విని మేమంతా కుటుంబసభ్యులతో కలిసి ఆనందంగా జీవిస్తున్నాం.

-పిల్లా రామారావు

సంక్రాంతి తర్వాత
60 రకాల ఎంవీఐ సేవలు
చింతూరులో ఎంవీఐ కార్యాలయాన్ని ప్రారంభించిన హోంమంత్రి


ఎంవీఐ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న హోంమంత్రి చిన్నరాజప్ప.

చింతూరు, జనవరి 3: సంక్రాంతి తర్వాత చింతూరు ఎంవీఐ కార్యాలయం నుంచి 60రకాల సేవలు పొందవచ్చని హోంమంత్రి చిన్నరాజప్ప అన్నారు. చింతూ రులో ఏర్పాటు చేసిన ఎంవీఐ (మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్) కార్యాలయాన్ని చిన్న రాజప్ప బుధవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలీన మండలాల ప్రజలకు ఎంవీఐ కార్యాలయ సేవలు అందుబాటులో తెచ్చామన్నారు. నాలుగు మండలాలు ఏపీలో విలీనమైనా తర్వాత ఇక్కడి ప్రజలు వాహనాల రికార్డుల రెన్యువల్, లైసెన్స తదితర పనులకు రాజమహేంద్రవరం, కాకినాడ వెళ్లాల్సి వచ్చేదన్నారు. విలీన మండలాల ప్రజల సౌకర్యార్థం చింత వారులోనే ఎంవీఐ కార్యాలయం ఏర్పాటు చేశామన్నారు. ప్రసు _తం చింతూరు ఎంవీఐ కార్యాలయంలో 40 రకాల సేవలు అందించేలా సాంకేతిక పరికరాలు ఏర్పాటు చేశారని, సంక్రాంతి తర్వాత 60రకాల సేవలు పొందవచ్చన్నారు. విలీన మండ లాల్లో ఐదు వేల వాహనాలు ఉన్నాయని, టూరిస్టు వాహ నాలు, చింతూరు మీదుగా వివిధ రాష్ట్రాలకు వెళ్లే వాహనాలతో ట్రాఫిక్ పెరిగిన నేపథ్యంలో రోడ్డు భద్రత చర్యలు చేపట్టా మన్నారు. ప్రమాద మలుపులవద్ద హెచ్చరిక బోర్డుల ఏర్పాటుకు చర్యలు తీసుకుం టామన్నారు. పోలవరం ముంపు గ్రామాల ప్రజలకు పునరావాస చర్యలు చేపట్టేందుకు ముంప లేని ఐదు గ్రామాలను గుర్తించా మన్నారు. ఆర్‌ఆర్ ప్యాకేజీ చెల్లించేందుకు అధికారులు చర్యలు తీసుకుం టున్నారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎస్.వెంక టేశ్వరరావు, ఆర్డీవో సిరిఆనంద్, ఎంవీఐలు, రాంబాబు, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.


భట్లపాలెం బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో సంప్రదాయ నృత్యాలు

సంక్రాంతి వచ్చిందే తుమ్మెదా..

అమలాపురం రూరల్, జనవరి 3: సంక్రాంతి వచ్చిందే తుమ్మెదా.. సరదాలు తెచ్చిందే తుమ్మెదా.. అంటూ సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ భావిభారత ఇంజనీర్లు అంబరాన్నంటేలా సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. భట్ల పాలెం బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో పదిరోజులు ముందు గానే ప్రిన్సిపాల్ డాక్టర్ జీఎంవీ ప్రసాద్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. యువ ఇంజనీర్లు పంచెకట్టులతో కోడిపందేలు ఆడితే తామేమీ తక్కువ కాదన్నట్టు యువతులు సాంప్రదాయ కట్టు, బొట్టుతో ఎడ్లబండ్లపై ఊరేగారు. శాస్త్రీయ సంగీతంతోపాటు ఆధునిక సంగీతానికి అనుగుణంగా సంక్రాం తి స్టెప్పులేసి అదరగొట్టేశారు. గంగిరెద్దుల ఆటపాటలు, హరిదా సుల కీర్తనలు, పిండివంటల ఘుమఘుమలు.. ఇలా ఒక్కటే మిటి ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణమంతా సంక్రాంతి సందడి తో నిండిపోయింది. తెలుగుదనం ఉట్టిపడేలా కట్టు, బొట్టు ధరించిన యువతులు భూఅలంకరణ (ముగ్గులు) చేశారు. సృజనాత్మకతను వెలికితీసేలా వివిధరకాల వ్యర్థాలను ఉపయోగించి తయారుచేసిన కళాకృతులతో బొమ్మలకొలువు ఏర్పాటు చేశారు. దేవతామూర్తులు, కొండపల్లి బొమ్మలతో అలంకరించారు. మెహందీ పోటీల్లో ఒకరినిమించి ఒకరు సృజనాత్మకతకు పీట వేశారు. గాలిపటాలు ఎగురవేసి ఉత్సాహంగా గడిపారు. ఆయా కార్యక్రమాల్లో బీవీసీ విద్యాసంస్థల అధినేత బోనం కనకయ్య, ఛైర్మన్ బోనం వెంకటరాజేష్, వైస్‌ఛైర్మన్ బోనం కృష్ణసతీష్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంసీఎస్ మదన్, ఏవో జేవీ కృష్ణారావు, కోఆర్డినేటర్ ఎ.సుభద్ర, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


కళాశాలలో గంగిరెద్దుల ఆటపాటలు

ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్ నూతన అధ్యక్షుడు?

1. 2017కి గాను పురుషుల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?
ఎ) మాగ్నస్ కార్ల్‌సన్(నార్వే)
బి) వ్లాదిమర్ ఫెడోసివ్(రష్యా)
సి) విశ్వనాథన్ ఆనంద్(ఇండియా)
డి) అలెగ్జాండర్ గ్రిషుక్(రష్యా)

2. 2017కి గాను మహిళల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?
ఎ) జువెన్‌జున్(చైనా)
బి) జుడిత్ పోల్గర్(హంగేరి)
సి) సోఫియా పోల్గర్(హంగేరి)
డి) అనా ఉషెనినా(ఉక్రెయిన్)

3. 2017కి గాను 'రాయల్‌కప్' ఏషియన్ టూర్ టైటిల్ విజేత శివకపూర్. అతడు ఏ క్రీడకు సంబంధించిన వ్యక్తి?
ఎ) షూటింగ్ బి) బిలియర్డ్స్
సి) గోల్ఫ్ డి) జిమ్నాస్టిక్స్

4. గ్లోబ్ సాకర్ అవార్డ్స్-2017 ఉత్తమ సాకర్ ఆటగాడిగా ఎవరు ఎంపికయ్యారు?
ఎ) లియోనల్ మెస్సీ బి) క్రిస్టియానా రొనాల్డో
సి) నెయ్‌మార్(బ్రెజిల్) డి) ముల్లర్(జర్మనీ)

5. ఢిల్లీపై గెలుపొంది 2017-18 రంజీ ట్రోఫీ చాంపియన్‌గా నిలిచిన జట్టు?
ఎ) ముంబై బి) గుజరాత్
సి) తమిళనాడు డి) విదర్భ



6. 61వ జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు ఆతిథ్యమిస్తున్న వేదిక?
ఎ) లుధియానా(పంజాబ్)
బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) బెంగళూరు(కర్ణాటక)
డి) తిరువనంతపురం(కేరళ)

7. రంజీ ట్రోఫీ ఫైనల్‌లో హ్యాట్రిక్ సాధించిన రెండో బౌలర్ రజనీష్ గుర్బానీ(విదర్భ). అయితే 1972-73లో ఈ ఘనత సాధించిన తొలి బౌలర్?
ఎ) కళ్యాణ సుందరం(తమిళనాడు)
బి) ఆర్.పి.సింగ్(ఉత్తరప్రదేశ్)
సి) అర్షద్ అయూబ్(హైదరాబాద్)
డి) జవగళ్ శ్రీనాథ్(కర్ణాటక)

8. క్రికెట్ చరిత్రలో తొలిసారిగా నాలుగు రోజుల టెస్ట్ మ్యాచ్‌ను ఏ రెండు దేశాల మధ్య నిర్వహించారు?
ఎ) ఆస్ట్రేలియా - న్యూజిలాండ్
బి) దక్షిణాఫ్రికా-జింబాబ్వే
సి) దక్షిణాఫ్రికా - న్యూజిలాండ్
డి) వెస్టిండీస్ - జింబాబ్వే

9. 2018 జనవరి 12-16 వరకు 22వ జాతీయ యువజన ఉత్సవాలు ఏ నగరం వేదికగా నిర్వహించనున్నారు?
ఎ) జైపూర్(రాజస్థాన్)
బి) రాయ్‌పూర్(ఛత్తీస్‌గఢ్)
సి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
డి) మధురై(తమిళనాడు)

10. 2017 డిసెంబర్ 27-31 వరకు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) హైదరాబాద్(తెలంగాణ)
బి) గాంధీనగర్(గుజరాత్)
సి) కొచ్చి(కేరళ) డి) భువనేశ్వర్(ఒడిశా)

11. 2018 జనవరి 13-15 వరకు అంతర్జాతీయ తీపి పదార్థాల ఉత్సవాలకు ఆతిథ్యం ఇవ్వనున్న నగరం?
ఎ) కాకినాడ(ఆంధ్రప్రదేశ్)
బి) నాగ్‌పూర్(మహారాష్ట్ర)
సి) అమరావతి(ఆంధ్రప్రదేశ్)
డి) హైదరాబాద్(తెలంగాణ)

12. 78వ 'ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్-2017' సదస్సును ఎక్కడ నిర్వహించారు?
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) జాదవ్‌పూర్ యూనివర్సిటీ(కోల్‌కతా)
సి) షేర్-ఎ-కశ్మీర్ యూనివర్సిటీ(శ్రీనగర్)
డి) బర్కతుల్లా యూనివర్సిటీ(భోపాల్)

13. 2017 డిసెంబర్ 31న బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా దేన్ని ప్రకటించారు?
ఎ) మిజోరాం బి) ఒడిశా
సి) అరుణాచల్‌ప్రదేశ్ డి) బీహార్

14. కూరగాయలకు కనీస మద్దతు ధర ప్రకటించడం ద్వారా ఆ ప్రత్యేకత పొందిన తొలిరాష్ట్రంగా నిలిచింది?
ఎ) పంజాబ్ బి) హర్యానా
సి) నాగాలాండ్ డి) బీహార్

15. ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్‌కు నూతన అధ్యక్షుడు?
ఎ) వినయ్ సహస్రబుద్దే బి) లోకేశ్ చంద్ర
సి) ప్రతిష్టశర్మ డి) నజ్మాహెప్తుల్లా

16. కేంద్ర పునర్వినియోగ ఇంధన వనరుల శాఖ వివరాల ప్రకారం మునిసిపల్ వ్యర్థాల నుంచి తయారవుతున్న విద్యుత్ 65.75 మెగా వాట్స్. మొత్తం విద్యుత్‌లో ఎంత శాతం?
ఎ) 1.6% బి) 0.02% సి) 0.8% డి) 0.6%

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

17. 2018 మార్చిలో 105వ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి ఆతిథ్యమిస్తున్నది?
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) మణిపూర్ యూనివర్సిటీ(ఇంఫాల్)
సి) శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ(తిరుపతి)
డి) ఫిజికల్ రీసెర్చ్ లేబరేటరీ(అహ్మదాబాద్)

18. పాసింజర్ రైళ్లకు ఎప్పటిలోగా బయోటాయ్‌లెట్లను 100% అమర్చాలని కేంద్రం నిర్ణయించింది?
ఎ) 2018 డిసెంబర్ బి) 2019 మార్చి
సి) 2018 జూలై డి) 2022 మార్చి

19. 2017కి గాను PETA పర్సన్ ఆఫ్ ద ఇయర్'గా ఎంపికైన బాలీవుడ్ నటి అనుష్కశర్మ. PETA ను విస్తరించండి.
ఎ) పీపుల్ ఫర్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
బి) ప్రొటెక్షన్ ఎంటాంజిబుల్ యానిమల్స్
సి) ప్రిజర్వేషన్ అండ్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
డి) పీపుల్ ఫర్ ఎమోషనల్ ట్రాకింగ్ ఆఫ్ యానిమల్స్

20. 2018 జనవరి 12న కార్టోశాట్-2 సహా 31 ఉపగ్రహ ప్రయోగాలకు ఇస్రో ఉపయోగిస్తున్న వాహక నౌక?
ఎ) PSLV-C36 బి) PSLV-C40
సి) PSLV-C342 డి) PSLV-C39

21. 2017 డిసెంబర్ 29న నిర్మలా సీతారామన్ 'సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఆపర్చునిటీస్ అండ్ లెర్నింగ్' కేంద్రాన్ని ఎక్కడ ప్రారంభించారు?
ఎ) మంగళూరు(కర్ణాటక)
బి) విశాఖపట్నం(ఆంధ్రప్రదేశ్)
సి) ట్యుటికొరిన్(తమిళనాడు)
డి) పనాజీ(గోవా)

22. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018 సంవత్సరాన్ని ఏ విధంగా ప్రకటించింది?
ఎ) నవతేజ శిశు వికాస సంవత్సరం
బి) విద్యుదీకరణ సంవత్సరం
సి) రైతు సౌభాగ్య సంవత్సరం
డి) తెలుగు అభివృద్ధి సంవత్సరం

23. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కు గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో తొలి మూడు స్థానాలు పొందిన దేశాలు వరుసగా ...
ఎ) స్వీడన్, స్విట్జర్లాండ్, డెన్మార్క్
బి) ఐస్‌లాండ్, నార్వే, ఫిన్లాండ్
సి) స్వీడన్, స్విట్జర్లాండ్, ఫిన్లాండ్
డి) ఫిన్లాండ్, స్వీడన్, నార్వే

24. హిమాచల్‌ప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి?
ఎ) జయప్రకాశ్ నడ్డా బి) ప్రేమ్‌కుమార్ దుమాల్
సి) జైరామ్ ఠాకూర్ డి) సత్పాల్‌సింగ్ సాధి

25. జాతీయ ఇ-గవర్నెన్స్‌లో భాగాంగా చేపట్టిన క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్‌వర్క్ సిస్టం ఆధారంగా 2018 జనవరి 1 నుంచి అన్ని పోలీస్ కార్యాలయాలను డిజిటలైజ్ చేసిన రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) గోవా సి) గుజరాత్ డి) ఒడిశా

26. 2017 డిసెంబర్ 27న రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన ఫైబర్ నెట్ ప్రాజెక్టును ప్రారంభించారు?
ఎ) మధ్యప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) బీహార్ డి) తెలంగాణ

27. 2018 జనవరి 1న తెలంగాణ పోలీస్‌శాఖ ప్రవేశపెట్టిన 'TSCOP' యాప్ ద్వారా ఎన్ని రకాల సేవలు అందుబాటులోకి రానున్నాయి?
ఎ) 100 బి) 63 సి) 44 డి) 54

28. సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని ఇటీవల ఏ రాష్ట్రంలో ఆరు నెలల పాటు పొడిగించారు?
ఎ) త్రిపుర బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) మేఘాలయ

29. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 700 మెగావాట్ల లక్ష్యంతో పాకిస్తాన్ ప్రభుత్వం 'ఆజాద్ పట్టాన్ జల విద్యుత్ కేంద్రం'ను ఏ నదిపై నిర్మిస్తోంది?
ఎ) సింధు నది బి) జీలం నది
సి) స్వాత్ నది డి) కుర్రం నది

30. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కి గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో భారత ర్యాంక్?
ఎ) 90 బి) 163
సి) 106 డి) 123

31. ఆంధ్రప్రదేశ్ నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజిపి)?



ఎ) నండూరి సాంబశివరావు
బి) గౌతం సవాంగ్
సి) మాల కొండయ్య
డి) అరవిందరావు

32. లైబీరియా నూతన అధ్యక్షుడు?
ఎ) జార్జి వా
బి) చార్లెస్ టేలర్
సి) ఎలెన్ జాన్సన్ సర్లీఫ్
డి) విలియం ట్యుబ్‌మన్



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

33. కేర్‌రేటింగ్స్(క్రెడిట్ రేటింగ్స్ అండ్ రీసెర్చ్)-2017 నివేదిక ప్రకారం ప్రపంచంలో అత్యధిక నిరర్థక ఆస్తులు కలిగిన దేశం గ్రీసు, కాగా భారత్ ర్యాంక్?
ఎ) 18 బి) 35
సి) 14 డి) 5

34. దేశ చరిత్రలో తొలిసారి ప్రపంచ చెస్ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ప్రాచుర్యం పొందిన దేశం?
ఎ) లిబియ బి) ఖతార్
సి) సౌదీ అరేబియా డి) ఘనా

35. 2018 జనవరి 1 నుంచి VAT(వాల్యూ ఆడెడ్ ట్యాక్స్)ను ప్రవేశపెట్టిన దేశాలు?
ఎ) సౌదీ అరేబియా, యుఎఇ బి) కెన్యా, దక్షిణాఫ్రికా
సి) గ్రీసు, వెనిజులా డి) ఇథియోపియా, గ్రీసు

36. 2017 డిసెంబర్ 26న భారత్ ఏ దేశానికి 1 మిలియన్ డాలర్ల మానవతాపరమైన వైద్య సహాయం అందించాలని నిర్ణయించింది?
ఎ) గ్రీసు బి) యెమన్
సి) మయన్మార్ డి) శ్రీలంక

37. జింబాబ్వే నూతన ఉపాధ్యక్షుడు?
ఎ) అబ్దుల్లాహి ఫర్మాజో బి) ఒమర్-అల్-బషీర్
సి) సెబాస్టియన్ పినేరా డి) కాన్‌స్టాంటిన్ చివేగా

38. మాలి నూతన ప్రధాని?
ఎ) ఇబ్రహిం కేయిత బి) బౌబయ్ మైగా
సి) మిచెల్లి బాచిలెట్ డి) సెబాస్టియన్ పినేరా

సమాధానాలు

1) సి	9) ఎ	17) బి	25) డి	33) డి
2) ఎ	10) బి	18) బి	26) బి	34) సి
3) సి	11) డి	19) ఎ	27) డి	35) ఎ
4) బి	12) బి	20) బి	28) బి	36) బి
5) డి	13) సి	21) ఎ	29) బి	37) డి
6) డి	14) బి	22) డి	30) ఎ	38) బి
7) ఎ	15) ఎ	23) సి	31) సి	
8) బి	16) బి	24) సి	32) ఎ	

ఫెలోషిప్స్

సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్

బెంగళూరులోని డిఆర్‌డిఒ-సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జూనియర్ రీసెర్చ్ ఫెలో: 15
విభాగాలు:ఏరోడైనమిక్స్, స్ట్రక్చరల్ డిజైన్ అనాలసిస్, రాడార్ ఇంజనీరింగ్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, నెట్‌వర్కింగ్ & డిస్‌ప్లే సిస్టమ్స్, మిషన్ కంప్యూటర్, థర్మల్ మేనేజ్‌మెంట్.
అర్హత:బిఇ/బిటెక్/ఎంఇ/ఎంటెక్(ఎలక్ట్రానిక్స్/ఇసిఇ/ఎలక్ట్రికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఇఇఇ/సిఎస్‌ఇ/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ఏరోనాటిక్స్/మెకానికల్ ఇంజనీరింగ్). నెట్/గేట్ అర్హత ఉండాలి.
వయోపరిమితి: 28 సంవత్సరాలు మించకూడదు
ఫెలోషిప్: రూ.25,000 **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **చివరి తేదీ:** 2018 జనవరి 19
చిరునామా: The Director, Centre for Airborne Systems (CABS), DRDO, Ministry of Defence, Belur, Yemlur PO., Bengaluru - 560 037.
వెబ్‌సైట్: https://www.drdo.gov.in

టిఫర్ విఎస్ఆర్‌పి-2018

ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్(టిఫర్) సమ్మర్ ప్రోగ్రాంలో రీసెర్చ్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
ప్రోగ్రాం: విజిటింగ్ స్టూడెంట్స్ రీసెర్చ్ ప్రోగ్రాం
కాల వ్యవధి: 2018 మే 7 నుంచి జూలై 4 వరకు
స్టయిపెండ్: నెలకు రూ.7000
అర్హత: ఆయా కోర్సుల్లో ప్రస్తుతం చదువుతున్న డిగ్రీ లేదా పీజీ విద్యార్థులు
ఎంపిక: అకడమిక్ మెరిట్, రైటప్, రిఫరీ నివేదిక ఆధారంగా **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 28
వెబ్‌సైట్: http://www.tifr.res.in

ఎన్ఐపిజిఆర్

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ జినోమ్ రీసెర్చ్ సీనియర్ రీసెర్చ్ ఫెలో భర్తీకి దరఖాస్తు కోరుతోంది.
సీనియర్ రీసెర్చ్ ఫెలో:01
అర్హత: ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్/బయో టెక్నాలజీ/ బయో ఇన్‌ఫర్మాటిక్స్/ మాలిక్యూలార్ బయాలజీ)
అనుభవం:సంబంధిత విభాగాలలో రెండేళ్ల అనుభవం ఉండాలి. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 12
చిరునామా: Dr. Swarup Kumar Parida, Scientist, NIPGR. Aruna Asraf Ali Mrag, P.O. Box No. 10531, New Delhi - 110067.
వెబ్‌సైట్: http://www.nipgr.res.in/careers

భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?

పాఠం-5

భారతదేశ నదులు, నీటి వనరులు

ఒక మార్కు ప్రశ్నలు

1. భారత నదీ వ్యవస్థ ఏ అంశాలకు అనుగుణంగా రూపొందింది?

జ: భారతదేశ నదీ వ్యవస్థ భౌతిక అంశాలకు అనుగుణంగా రూపొందింది. అవి 1) హిమాలయాలు, 2) ద్వీపకల్ప పీఠభూమి, 3) గంగా - సింధూ మైదానం.

2. హిమాలయ నదులను జీవనదులని ఎందుకు పిలుస్తున్నారు?

జ: హిమాలయ నదులు జీవనదులు, సంవత్సరమంతా వీటిలో నీరు ఉంటుంది. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీరు అందడం వల్ల వీటిని జీవనదులుగా పిలుస్తున్నారు.

3. తుంగ భద్రానది పరివాహక ప్రాంతాన్ని ఎలా విభజిస్తారు?

జ: తుంగభద్రానది పరివాహక ప్రాంతాన్ని మూడుగా విభజిస్తారు. 1)కర్ణాటకలోని ఎగువ, మధ్య పరివాహక ప్రాంతాలు, 2)ఆంధ్రప్రదేశ్ లోని దిగువ పరివాహక ప్రాంతం.

4. భూగర్భ జలాలకు సంబంధించిన చట్టాలు ఎందుకు ప్రస్తుత పరిస్థితులకు అనుకూలమైనవి కావు?

జ: భూగర్భ జలాల వినియోగం నామమాత్రంగా ఉన్న రోజుల్లో సంబంధిత చట్టాలను రూపొందించారు. దాంతో అవి నేటి కాలానికి అనువుగా లేవు.

5. 'వాటర్ షెడ్' పదాన్ని చర్చించండి.

జ: ఒక ఎత్తయిన ప్రాంతంలో ఒక వైపు నీటి ప్రవాహాలు ఒక నదిలోనూ, మరో వైపు నీటి ప్రవాహాలు మరో నదిలోనూ కలిస్తే దానిని 'వాటర్ షెడ్' అని అంటారు. ఈ నీటిని భూమిలోనికి ఇంకేలా చేయడానికి చెట్లు నాటవచ్చు. లేదా చెరువులు లాంటివి తవ్వించవచ్చు. అలా చేయడాన్ని 'వాటర్ షెడ్ అభివృద్ధి పథకం' అని అంటారు.

2 మార్కుల ప్రశ్నలు

1. హిమాలయ నదుల గూర్చి తెలపండి?

జ: హిమాలయ నదులు మూడు ముఖ్యమైన వ్యవస్థల కిందకు వస్తాయి. అవి గంగ, సింధూ, బ్రహ్మపుత్ర నదులు. ఈ నదులు దాదాపు ఒకే ప్రాంతంలో కొన్ని కిలోమీటర్ల వ్యత్యాసంతో పుట్టి పర్వత శ్రేణుల వల్ల వేరు అయ్యాయి. అవి మొదట పర్వతాల ప్రధాన అక్షానికి సమాంతరంగా ప్రవహిస్తాయి. తరవాత ఒక్కసారిగా అవి దక్షిణానికి మలుపు తిరిగి ఎత్తయిన పర్వత శృంఖలాలను కోసుకుంటూ ఉత్తర భారత మైదానాలను చేరుకుంటాయి. ఈ క్రమంలో ఇవి లోతైన V ఆకారపు లోయలను ఏర్పరిచాయి. ఇది సింధు, బ్రహ్మపుత్ర నదుల్లో బాగా కనిపిస్తుంది.

2. అవపాతం అంటే ఏమిటి?

జ: అవపాతం అంటే వర్షం ఒక్కటే కాకుండా వడగళ్లు, హిమం, పొగమంచు కూడా ఉంటాయి. అవపాతం అన్ని సంవత్సరాలు ఒకేలా కాకుండా ఏటా మారుతూ ఉంటుంది. అవపాతం సగటును పరిగణనలోకి తీసుకుంటారు.

3. హివారే బజారులో నాలుగు ముఖ్యమైన నిషేధాలు ఏవి?

జ: మహారాష్ట్రలో ఆదర్శ గ్రామ పథకాన్ని మొదలు పెట్టినపుడు గ్రామాల ఎంపికకు కొన్ని షరతులు పెట్టారు. దీంట్లో ముఖ్యమైన నాలుగు నిషేధాలు ఉన్నాయి. 'రాలేగావ్ సిద్ధి' సాధించిన విజయంతో అవి ప్రఖ్యాతిగాంచాయి. అవి..చెట్లను నరకడం నిషేధం, పశువులను స్వేచ్ఛగా మేయడానికి వదలడం నిషేధం, మత్తు పానీయాల నిషేధం, అధిక సంతానం నిషేధం. అంతే కాకుండా ప్రజలు కొంత శ్రమదానం కూడా చెయ్యాలి. భూమిలేని పేదలకు దీని నుంచి మినహాయింపు ఉంది.


4. పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జలవ్యవస్థను వర్గీకరించండి.

జ: పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జల వ్యవస్థను రెండుగా విభజించవచ్చు. అవి:1)హిమాలయ నదులు, 2)ద్వీపకల్ప నదులు. **హిమాలయ నదులు:** వీటిలో నీళ్లు ఉంటాయి. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీళ్లు అందడం వల్ల జీవనదులుగా పిలుస్తున్నారు. ఉదా: గంగా, సింధు, బ్రహ్మపుత్ర మొదలైనవి.

ద్వీపకల్ప నదులు: ద్వీకల్ప నదుల్లో సంవత్సరమంతా నీరు ఉండదు. ఇవి వర్షం మీద ఆధారపడి ఉంటాయి.

ఉదా: గోదావరి, కృష్ణా, కావేరి, మహానది మొదలైనవి

5. పటాన్ని పరిశీలించి కింది ప్రశ్నలకు జవాబులు రాయండి?



పటం : గంగా, బ్రహ్మపుత్రల సంగమం

1. హిమాలయాల్లో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులేవి?
2. బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో ఏ పేరుతో పిలుస్తారు?
3. ద్వీకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు ఏవి?
4. గంగానది ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?

సమాధానాలు:

1) గోమతి, గండక్, కోసి, ఘగ్గర్ మొదలైన ఉపనదులు
2) బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో సాంగ్‌పో నది అని పిలుస్తారు
3) చంబల్, బేత్వా, ధమ్సా, సోన్ మొదలైనవి ద్వీపకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు
4) గంగానది ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది

4 మార్కుల ప్రశ్నలు

1. మీ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. ఏయే కారణాల వల్ల ఇలా జరిగిందని నీవు భావిస్తున్నావు?

జ: 1) భూగర్భ జలం ప్రధాన జలవనరుగా ఉన్నది
2) భూగర్భ జలాలు అక్కడికి చేరుకునే వాటి కంటే ఎక్కువ మొత్తంలో వాటిని తోడి వేస్తున్నారు.
3) పర్యవసానంగా ఎక్కువ లోతుకు బోరుబావులను తవ్వుతున్నారు.
4) భూగర్భ జలాలను వ్యవసాయానికి ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.
5) పారిశ్రామిక, గృహ అవసరాలకు కూడా భూగర్భ జలాలను ఎక్కువగా వినియోగిస్తున్నారు.
6) అడవుల నరికివేత వల్ల కూడా భూమిలోకి ఇంకే నీటి పరిమాణం తగ్గుతుంది.
7) ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కువగా భూమి మీద వదలడం వల్ల భూమిలోకి నీరు ఇంకే స్థాయి తగ్గి, భూగర్భ జల మట్టాలు తగ్గిపోతున్నాయి.
8) ఇంకుడు గుంతలను సరిగా వినియోగించకపోవడం మొదలైన కారణాల వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి.

పాఠం-6

ప్రజలు

ఒక మార్కు ప్రశ్నలు

1. భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?

జ: సెన్సస్ ఆఫ్ ఇండియా అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ జనగణన, సేకరణ, నమోదు, విశ్లేషణ మొదలైన కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

2. భారతదేశ అక్షరాస్యత ఎంత?

జ: భారతదేశ అక్షరాస్యత: 74.04%, పురుషుల అక్షరాస్యత:82.14%, స్త్రీల అక్షరాస్యత: 65.46%

3. జనాభా మార్పును ప్రభావితం చేసే అంశాలు ఏవి?

జ: 1) జననాలు 2)మరణాలు 3)వలసలు

4. 2011లో భారతదేశ జనాభా వృద్ధి శాతం ఎంత?

జ: 2011లో భారతదేశ జనాభా వృద్ధిశాతం : 17.58%

5. భారతదేశంలో అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం ఏది?

జ: అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం - పశ్చిమ బెంగాల్(904)

6. భారతదేశంలో అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం ఏది?

జ: అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం - అరుణాచల్ ప్రదేశ్(13)

7. ఆంధ్ర ప్రదేశ్‌లో అత్యధిక జన సాంద్రత గల జిల్లా ఏది?

జ: ఆంధ్రప్రదేశ్ లో అత్యధిక జనసాంద్రత గల జిల్లా - కృష్ణా(519)

8. ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా ఏది?

జ: ఆంధ్రప్రదేశ్ లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా - వైఎస్ఆర్ కడప జిల్లా(188)

9. జనాభా వృద్ధి శాతం అంటే ఏమిటి?

జ: జనాభా వృద్ధి శాతం చాలా ముఖ్యమైన అంశం. దీనిని సంవత్సరానికి శాతంలో లెక్కగడతారు. ఉదాహరణకు సంవత్సరానికి 2% వృద్ధి అంటే అంతకు ముందు సంవత్సరంలో ఉన్న ప్రతి వంద మందికి ఇద్దరు చొప్పున జనాభా పెరిగిందన్నమాట. ఇది చక్రవడ్డీలాగా ఉంటుంది. దీనిని వార్షిక వృద్ధి శాతం అంటారు.

10. లింగ నిష్పత్తిని ఎలా లెక్కిస్తారు?

జ: ప్రతి 1000 మంది పురుష జనాభాకు ఉండే స్త్రీల జనాభా ఆధారంగా లింగ నిష్పత్తిని లెక్కిస్తారు.

11. మనదేశంలో గత దశాబ్దకాలంలో మరణాల శాతం తగ్గడానికి గల ప్రధాన కారణమేమిటి?

జ: 1.మెరుగైన వైద్య సేవలను ప్రజలకు అందించడం వల్ల
2.వైద్య విధానంలో ఆధునిక సౌకర్యాల వినియోగం వల్ల
3.విద్య, సైన్స్, సాంకేతిక పరిజ్ఞానం పెరిగి, ప్రజల జీవన ప్రమాణం మెరుగవడం వల్ల

2 మార్కుల ప్రశ్నలు

1. దేశ జనాభాను వయసుల వారీగా వర్గీకరించి వివరించండి.

జ: భారతదేశ జనాభాను ప్రధానంగా మూడు వయసుల వర్గాలుగా విభజించారు. అవి...
1) పిల్లలు(సాధారణంగా 15 సంవత్సరాల లోపువారు) సంరక్షణను కుటుంబం చూసుకుంటుంది.
2) పనిచేసే వయసు(15-59 సంవత్సరాలు) సాధారణంగా సమాజంలో పనిచేసే జనాభా ఇది. వీరు పునరుత్పత్తి వయసులో కూడా ఉంటారు.
3) వృద్ధులు(59 సంవత్సరాలు పైబడిన వారు) వృద్ధాప్యంలో మద్దతు కోసం ఈ వయసు తమ కుటుంబాలపై ఆధారపడి ఉంటారు.

2. భారతదేశ జనసాంద్రత హెచ్చు తగ్గులకు కారణమేమిటి?

జ: 2011లో భారతదేశ జన సాంద్రత చదరపు కిలోమీటరుకి 382 వ్యక్తులు. ఈ సాంద్రతలో తేడాలు పశ్చిమబెంగాల్‌లో 904 నుంచి అరుణాచల్ ప్రదేశ్ లో 13 వరకు ఉన్నాయి. అస్సాం, ద్వీపకల్ప ప్రాంత అనేక రాష్ట్రాల్లో జనసాంద్రత ఒక మాదిరిగా ఉంది. భూభాగం కొండలు, రాళ్లతో ఉండటం, ఒక మోస్తరు కాని నేలలు ఈ ప్రాంతంలోని జనసాంద్రతను ప్రభావితం చేశాయి. ఉత్తర మైదానాలు, కేరళలో చదునైన మైదానాలు, సారవంతమైన నేలలు, అధిక వర్షపాతం ఫలితంగా అధిక నుంచి చాలా అధిక జనసాంద్రత ఉంది.

3. కింది పేరాగ్రాఫ్‌ను చదివి ప్రశ్నకు సమాధానం ఇవ్వండి.

జ: 'ఆడపిల్ల కంటే మగపిల్లవాడు పుట్టాలని కోరుకునే వారు ఎక్కువ అవుతున్నారు. ఫలితంగా 'లింగ వివక్ష భారతదేశంలో ఇప్పట్లో పోయే సూచనలు కనిపించడం లేదు. మగపిల్లలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు దాంతో మగపిల్లల్లో కంటే ఆడపిల్లల్లో మరణాల శాతం ఎక్కువగా ఉంది. అనేక కుటుంబాలు ఆడపిల్లలను భారంగా భావిస్తాయి. మహిళల పట్ల ఈ వివక్షను తగ్గించడానికి బలమైన శక్తిగా మహిళల చదువు ఉపయోగపడుతుంది".



కె.తులసిలక్ష్మి
సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు

ప్రశ్న: లింగ నిష్పత్తిలోని తేడాల కారణంగా సమాజంపై పడే ప్రభావాలను పేర్కొనండి?

జ: 1) ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుంది
2) మగ పిల్లలందరికీ వివాహాలు జరిగే అవకాశాలు భవిష్యత్తులో తగ్గుతాయి.
3) కుటుంబ వ్యవస్థ దెబ్బతింటుంది
4) లింగ వివక్ష సమాజంలో పెరుగుతోంది
5) సమాజంలో నేర స్వభావం పెరిగిపోతుంది.


4 మార్కుల ప్రశ్నలు

1. భారతదేశ జనగణన గూర్చి వివరింపుము?

జ: భారత దేశంలోని జనాభాకి సంబంధించిన సమాచారాన్ని 'సెన్సస్ ఆఫ్ ఇండియా అందిస్తుంది. జనాభా అంతటికి సంబంధించిన సమాచారాన్ని పద్ధతి ప్రకారం సేకరించి, నమోదు చేయడాన్నే జనగణన అంటారు. పదేళ్లకు ఒకసారి భారతదేశంలోని ప్రజల సమాచారాన్ని సేకరిస్తారు. ఈ పని చేసే వాళ్లు ప్రతి ఊరు, పట్టణం, నగరంలోని ప్రతి ఇంటికి వెళ్లి అందులో ఉంటున్న వాళ్ల వివరాలు సేకరిస్తారు. ప్రజల వయసు, వృత్తి, ఇంటిరకం, చదువు, మతం వంటి అనేక వివరాలను జనగణన అందిస్తుంది. 'సెన్సస్ ఆఫ్ ఇండియా' అనే కేంద్ర ప్రభుత్వం సంస్థ ఈ సమాచార సేకరణ, నమోదులను నిర్వహిస్తుంది.

భారతదేశంలో జనగణన: భారతదేశంలో మొదటి జనగణన 1872లో జరిగింది. అయితే మొదటి సంపూర్ణ జనగణన 1881లో జరిగింది. అప్పటి నుంచి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి క్రమం తప్పకుండా జనగణనను చేపడుతున్నారు. 2011లో భారతదేశ జనాభా 1, 21, 01,93,422. ఈ 121 కోట్ల జనాభాలో 62,37,24,248 మంది పురుషులు, 58,64,69,174 మంది స్త్రీలు ఉన్నారు.

2. కింది గ్రాఫ్ ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.



ప్రశ్నలు

1) లింగ నిష్పత్తిలో 1951 నుంచి నీవు ఎలాంటి మార్పులు గమనించావు?
2) ఏ సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది?
3) స్త్రీల సంఖ్య తగ్గడాన్ని నివారించడానికి ఏమి చేయాలి?
4) స్త్రీ, పురుష నిష్పత్తి అంటే ఏమిటి?

జవాబులు:

1) 1951 నుంచి 1971 వరకు స్త్రీ, పురుష నిష్పత్తి తగ్గుతూ వచ్చి, 1991 నుంచి క్రమేపీ పెరుగుతూ వచ్చింది.
2) 1991 సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది.
3) ప్రకృతిలో స్త్రీ, పురుషులు సమానమే అనే భావనను ప్రచారం చేయాలి
4) జనాభాలో ప్రతి 1000 మంది పురుషులకు ఎంతమంది స్త్రీలు ఉన్నారో తెలియజేసే నిష్పత్తి స్త్రీ పురుష నిష్పత్తి.

ఘనంగా మహిళోపాధ్యాయ దినోత్సవం

శంఖవరం: మండలంలో అన్ని పాఠశాలలో మహిళోపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కత్తిపూడి, శంఖవరం ఉన్నత పాఠశాల, శంఖవరం ఆదర్శ పాఠశాలలో సావిత్రిబాయ్‌పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ప్రధానోపాధ్యాయులు కె.పద్మావతి, యు. కృష్ణకుమారిమాట్లాడుతూ మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా ఎంపికైన సావిత్రిబాయి పూలే బాలికలు అన్నింట ముందుండి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కలలు కనేవారన్నారు. కత్తిపూడిపాఠశాలలో విద్యార్థిని మల్లీశ్వరి చేసిన భరతనాట్యం ఆకట్టుకుంది.



సమాచారం

శంఖవరంలో పిచ్చికుక్క స్వైరవిహారం

● 16 మందికి గాయాలు



శంఖవరం, జనవరి3: స్థానిక వైష్ణవ మాన్యం కాలనీలో పిచ్చికుక్క స్వైర విహారం చేసి 16 మందిని గాయపరిచింది. స్థానికంగా ఉండే కుక్క ఒక్కసారిగా గ్రామస్థులపై దాడి చెయ్యడం ప్రారంభించిందని దీంతో గ్రామస్థులు పరుగులు తీసినట్లు తెలిపారు. గ్రామానికి చెందిన గాది కృష్ణ, పర్వత అశ్విక, అనపర్తి బాలు, గాది సత్యనారాయణ, చామంతి వీరకన కలక్ష్మి, మడిక సతీష్, పర్వత హర్షికలతోపాటు మరో 9మందిని పిచ్చికుక్క గాయపరచినట్లు స్థానికులు తెలిపారు. గ్రామస్థులు కుక్కను వెంటాడి హతమార్చారని వారన్నారు. అయితే ఆసుపత్రికి నలుగురే కుక్క గాటుతో గాయపడిన వారు వచ్చారని వీరికి ప్రాథమిక చికిత్స నిర్వాహించామని ఆసుపత్రి వైద్యురాలు రాజకుమారి తెలిపారు. గ్రామంలో పలుచోట్ల కుక్కలు ప్రమాదకరంగా సంచరిస్తున్నాయని అధికారులకు పిర్యాదు చేసినా వారు పట్టించుకోలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

రోడ్డుప్రమాదంలో ఉపాధి కూలీ మృతి



ప్రత్తిపాడు,జనవరి 3: రోడ్డుప్రమాదంలో ఉపాదికూలీ మృతి చెందిన సంఘటన మండలంలోని రాచపల్లి అడ్డురోడ్డు వద్దబుధవారంజరిగింది. స్ధానిక పోలీసులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలాఉన్నాయి. మండలంలోని రాచపల్లి గ్రామానికి చెందిన బాతుకూరి సత్యన్నారాయణ (65) గ్రామంలో ఉపాధిపనుల్లో పాల్గొని అడ్డరోడ్డు సెంటర్‌కు సైకిల్‌పై వస్తుండగా అతనిని రాజమహేంద్రవరం నుంచి తునివైపువెళుతున్న లారీ ఢీకొంది ఈప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సత్యన్నారాయణను స్ధానిక ఆసుపత్రిలో ప్రథమచికిత్స చేసి కాకినాడ తరలిస్తుండగా మార్గమధ్యలో సత్యనారాయణ మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి ఇద్దరుకుమారులు ఉన్నారు. కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు.

● సినిమా గైడ్

ఏలేశ్వరం:	
వెంకటసూర్య	ఎంసీప
జయశ్రీ	హాలో
కత్తిపూడి:	
సత్యనారాయణ	హాలో
రౌతులపూడి:	
శ్రీమహాలక్ష్మి	ఎంసీప



ప్రత్తిపాడు మండలం ఏలూరులో రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యేవరుపుల



ఏలేశ్వరం మండలం తూర్పులక్ష్మీపురంలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే



రౌతులపూడి మండలంలో గర్భిణిలకు సీమంతాలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే



కత్తిపూడిలో రేషను కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు

గ్రామాభివృద్దే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే వరుపుల

ప్రత్తిపాడు,జనవరి 3: గ్రామాల అభివృద్దే తెలుగుదేశం ప్రభుత్వ ధ్యేయం అని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు అన్నారు. మండలంలోని ఏలూరు గ్రామంలో సర్పంచ్ రొంగల యమున అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమానికి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్ధానిక ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న ప్రజాసమస్యలను ప్రజాప్రతినిధులు అధికారుల దృషికి తీసుకొచ్చేందుకే ఈ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభలో రేషన్ కార్డులు పట్టాదారు పాస్ పుస్తకాలు విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బత్తుల లోవకుమారి టీడీపీ నాయకులు కొమ్మొల కన్నబాబు, రొంగలసూర్యారావు అడ్డాల త్రిమూర్తులు, ప్రత్యేక అధికారులు జ్యోతి వెంటేశ్వరరావు ఎంపీటీసీ రొంగల సత్యన్నారయణ కొట్టేటి అర్జున్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం చినశంకర్లపూడి గ్రామంలో సర్పంచ్ గొల్లపల్లి అమలావతి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.

సంక్షేమ పథకాల అమలు ఘనత టీడీపీ ప్రభుత్వానిదే

ఏలేశ్వరం,జనవరి 3: రాష్ట్ర విభజన సంక్షోభంలోనూ పల్లెల్లో అభివృద్ధి సంక్షేమ పథకాలు పెద్దఎత్తున అమలు చేస్తున్న ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు అన్నారు. బుధవారం మండల నియోజకవర్గ ప్రత్యేకాధికారులు ఎ. రాధాకృష్ణారావు, ఎం.జ్యోతి నేతృత్వంలో తూర్పులక్ష్మీపురం, రమణయ్యపేట గ్రామాలలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలను నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచ్ లు గంగిశెట్టి సత్యనారాయణ, వెలంపర్తి అప్పల సర్సమ్మల అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల ముఖ్యఅతిథిగా హజరై ప్రసంగించారు. గ్రామాలలో ప్రభుత్వసహకారంతో చేపట్టిన అభివృద్ధి పనులు ఖర్చు చేసిన నిధులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పధకాలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. మంజూరైన చేసిన నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.అలాగే చంద్రన్న సంక్రాంతి కానుకులు, చంద్రన్న భీమా పరిహారం సోమ్మును ఎమ్మెల్యే పేదలకు అందజేశారు. జడ్పీటీసీ జ్యోతుల పెదబాబు, ఎంపీటీసీ మన్నెపల్లి రాఘవ, ఎంపీడీవో రత్నకుమారి, తహసీల్థార్ లక్ష్మీకళ్యాణి, టీడీపీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి బుజ్జి, పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం

రౌతులపూడి, జనవరి 3: పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు అన్నారు. రాజవరం ఎం. కొత్తూరు గ్రామాల్లో అధికారులు జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే వరపుల హాజరై మాట్లాడారు. ఎ.కొత్తూరులో మంచినీటి కోసం రూ.20లక్షలు నిధులు మంజూరైనట్లు తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తారన్నారు. స్కాలర్‌షిప్‌లు చంద్రన్నకానుకలు రేషన్ కార్డులను అందజేశారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ చెన్నాడ సత్తిబాబు, సర్పంచ్, ఐతే లక్ష్మి పీఏసీఎస్ అధ్యక్షుడు పల్లి సూరిబాబు, ప్రత్యేకాధికారి ఎం.శ్రీనివాస్, తహసీల్దార్ ఎం. సావిత్రి, ఈవోపీఆర్డీ కిషోర్, ఎంఈవో ఎస్‌వీ నాయుడు, ఐసీడీఎస్ సూపర్ వైజర్ శ్రీదేవి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

అందరికీ ఆరోగ్యం చంద్రబాబు లక్ష్యం

శంఖవరం, జనవరి3: ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడమే చంద్రబాబు లక్ష్యమని ప్రత్తిపాడు శాసనసభ్యులు వరుపుల సుబ్బారావు అన్నారు. బుధవారం కత్తిపూడి, వజ్రకూటంలలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమాల్లో సామూహిక సీమంతాలు నిర్వహించడంతోపాటు పలువురికి రేషనుకార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పర్వత రాజబాబు, జడ్‌పీటీసీ బచ్చుల గంగ, ఎంపీపీ బద్ది మణి, పర్వత సురేష్, వెన్నా శివ, బద్ది రామారావు, గౌతు నాగు, ఉల్లి వీరభద్రరావు, ఏఎమ్‌సీ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, సర్పంచులు కీర్తి సుభాష్, దువ్వాడ సాల్మన్‌రాజు, ఉపసర్పంచి గౌతు దొరబాబు, నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఎం.జ్యోతి, మండల ప్రత్యేకాధికారి గోపికుమార్, ఎంపీడీవో శ్రీను, సాధనాల లక్ష్మిబాబు, కంచిబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మహరాష్ట్రలో దళితులపై దాడిని నిరసిస్తూ లిబరేషన్ కార్యకర్తల రాస్తారోకో

ఏలేశ్వరం,జనవరి 3: మహరాష్ట్రలోని భీమా-కోరెగావ్ ప్రాంతంలో దళితులపై జరిగిన దాడులను కులఘర్షణలను నియంత్రించడంలో ఆ రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానాలకు వ్యతిరేకంగా బుధవారం ఏలేశ్వరంలో సీపీఐ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఆ పార్టీ జిల్లాకమిటీ సభ్యుడు మసకపల్లి ధనబాబు నేతృత్వంలో జరిగిన ఈ కారక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొని ఏలేశ్వరం పట్టణం వీధుల్లో నిరసన ప్రదర్శన చేపట్టారు. బాలాజీచౌక్ సెంటర్‌లో గంటపాటు రాస్తారోకో చేపట్టి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం మోదీ సర్కారు అనుసరిస్తున్నా దళిత వ్యతిరేక విధానాల వల్లే దేశంలో దళితులపై దాడులు, కుల, మత ఘర్షణలు అధికమయ్యాయని ఆరోపించారు. ఇటువంటి ఘటనలు పునారావృతం కాకుండా రక్షణ చర్యలు చేపట్టాలని, మృతుల కుటుంబాకు రూ.20లక్షల వంతున పరిహారం అందించాలని, ధనబాబు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెలపర్తి పురుషోత్తం,గుర్రం గోవిందు, పందిరి కన్నయ్యమ్మ, కందుల వరలక్ష్మి, కాకాడ రామలక్ష్మి, మసిరపు సంకురమ్మ, గుమ్మడి పాదాలమ్మ, వీ.మల్లేశ్వరి పాల్గొన్నారు.



ఏలేశ్వరంలో రాస్తారోకో,దిష్టిబొమ్మ దహనం చేస్తున్న దృశ్యం

ప్రత్తిపాడులో లిబరేషన్ కార్యకర్తల ఆందోళన

ప్రత్తిపాడు.జనవరి 3: ప్రత్తిపాడులో సీపీఐఎంఎల్ లిబరేషన్ పార్టీకార్యకర్తలు బుధవారం ఆందోళన నిర్వహించారు. ముంబైలో దళితులపై జరిగిన దాడులను నిరశిస్తు లిబరేషన్ పార్టీకార్యకర్తలు ఈ ఆందోళన నిర్వహించారు. దాడులకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాని డిమాండ్ చేసారు. ఈఆందోళనలో మానుకొండ లచ్చబాబు రాపాలక్ష్మి పాల్గొన్నారు.

'జన్మభూమి ద్వారానే ప్రజాసమస్యల పరిష్కారం'



ఏలేశ్వరం జన్మభూమిలో రేషన్ కార్డులు, చంద్రన్న కానుకలు అందజేస్తున్న మున్సిపల్ చైరపర్సన్ , వైస్‌చైర్మన్

ఏలేశ్వరం,జనవరి3: ప్రజల కష్టాలను తెలుసుకుని వారి సమస్యలను తెలుసుకునేందుకు ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని చేపట్టిందని ఏలేశ్వరం మున్సిపల్ చైర్‌పర్సన్ కొప్పాడ పార్వతి వైస్‌చైర్మన్ సత్యనారాయణ అన్నారు. బుధవారం ఏలేశ్వరం పట్టణంలోని 2,12,10 13వమున్సిపల్ వార్డులలో జన్మభూమి-మారుఊరు కార్యక్రమాలను నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఎంఏసుబాబు నేతృత్వంలో చైర్‌పర్సన్ పార్వతి వైస్‌చైర్మన్ పైలా సత్యనారాయణ అధ్యక్షతన ఏలేశ్వరం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఆయా వార్డుల మున్సిపల్ కౌన్సిలర్‌లు సత్యన్నారాయణ, సామంతుల సూర్యకుమార్, సతువాల కళ్యాణి,సుందరీ భజంతులమణి హాజరయ్యారు. 22 మందికి నూతన రేషన్ కార్డులు అందించారు. పలువురుకి చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్‌లు అధికారులు ఎంఏసుబాబు ,సుంకరరాంబాబు, జువ్విన వీర్రాజు, శిడగం కన్నారావు,ఎస్.రాజేశ్వరరావు, రామోజీ, కె.వాసు, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు, రెవెన్యూ ఇన్ స్పెక్టరు ప్రసాద్‌రావు, ఆంజనేయులు, తదిరులు పాల్గొన్నారు.



ఆర్‌పీడీ వెంకటేశ్వరరావును సన్మానిస్తున్న అధ్యాపకులు, కళాశాల యానమాన్యం

'విద్యార్ధుల ప్రగతికి కళాశాలల కృషి అవసరం'

ఏలేశ్వరం,జనవరి3: విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్లత సాధించేలా వారి ప్రగతికి కళాశాలలు కృషి చేయాలని ఉభయగోదావరి జిల్లాలో ఇంటర్ విద్యామండలి ప్రాంతీయ పర్వవేక్షణ అధికారి టేకి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఇటీవల బదిలీ పై వచ్చి నూతన బాధ్యతలు స్వీకరించి ఆయన బుధవారం సందర్శించారు. కళాశాలలో విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా కల్పించిన మేలిక సదుపామాలు, విద్యార్థులకు అందిస్తున్న వద్యాభోదన,విధ్యార్ధుల ఉత్తీర్ణత తదితర అంశాలపై వెంకటేశ్వరరావు అధ్యాపకులు యాజమాన్యంతో సమీక్ష జరిపి పలు సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో కాళాశాల కరస్పాండెంట్ కొల్లుమళ్ళ సత్యనారాయణ, సూపరిండెంట్ జనార్ధన్ , ప్రిన్సిపాల్ టీవీ.రమేష్, డైరక్టర్‌లు కె.సూర్యనారాయణ, కె.సత్యనారాయణ, వీరబాబు, ఝున్సిరాణీ డీఈడీ కాళాశాల ప్రిన్సిపాల్ ఎంవీ.రమణ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి 13
తూర్పుగోదావరి • గురువారం
4 జనవరి 2018
www.andhrajyothy.com

జగ్గంపేట

నియోజకవర్గం

సంక్రాంతి సంబరాలు



జగ్గంపేట, జనవరి 3: స్థానిక గురుకుల విద్యాలయ సంస్థ కార్యదర్శి కల్నల్ వి. రాములు, జిల్లా కో ఆర్డినేటర్ రమామహేశ్వరి ఆదేశానుసారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముగ్గుల పోటీలు, భోగి మంటలు, గొబ్బిళ్లు, బొమ్మల కొలువు, చిన్న పిల్లలకు, భోగి పండ్లు వేడుక నిర్వహించారు. గాలిపటాలను ఎగుర వేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.భోత లక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ వి.రమణి, ఉపాధ్యాయ, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

సమాచారం



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న రాజప్ప

సమాజంలో స్వచ్ఛంద సేవా సంస్థల పాత్ర కీలకం

జగ్గంపేట/గండేపల్లి, జనవరి 3: సామర్లకోట మండలం పెదబ్రహ్మదేవం లోని శారద రామకృష్ణ సేవాసమితి 2018 క్యాలెండర్‌ను ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్పగారికి ఆ సేవా సమితి అధ్యక్షుడు తోటకూర గంగాధర్ అందించి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి చినరాజప్ప మాట్లాడుతూ సమాజంలో స్వచ్ఛందసేవా సంస్థల పాత్ర ఎంతో కీలకమన్నారు. 1960 నుంచి సమాజసేవలో ఉన్న సమితిని, సభ్యులను అందరూ ఆదర్శంగా తీసు కోవాలన్నారు. కార్యక్రమంలో జాతీయ అవార్డు గ్రహీత తోటకూర సాయిరామకృష్ణ, అధ్యక్షుడు టి.గంగాధర్, కార్యదర్శి విజమూర్తి విశ్వనాథం, సభ్యులు టివివి. సత్యనారాయణ, పెంటకోట గంగాధరరావు, ఎన్ .బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని యువకుడి మృతి

సామర్లకోట జనవరి 3: సామర్లకోట-పిఠాపురం రైల్వే లై న్ పట్టాలు దాటుతున్న యువకుడిని రైలు ఢీకొనడంతో బుధ వారం రాత్రి అక్కడికక్కడే మృతిచెందాడు. గుర్తు తెలియని మృ తుడి వయస్సు 20 ఏళ్లు ఉండవచ్చని పోలీసులు తెలిపారు. సామర్లకోట ఐదు తూముల వద్ద జరిగిన సంఘటనపై రైల్వే హెచ్ సీ విజయ్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఉపాధి హామీ కూలీలకు పనిముట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే నెహ్రూ

● సినిమా గైడ్

జగ్గంపేట

స్క్రీన్ -1	ఎంసీఏ
స్క్రీన్ -2	హలో
రాజవేణి	ఆకలిపోరాటం
కృష్ణవేణి	మాతాంగి
వెంకటరత్నం	ఉన్నది ఒకటే జిందగీ
శ్రీ నాగేశ్వరా	ఇఈ

సంక్షేమ అర్హుల కోసమే 'జన్మభూమి': నెహ్రూ







జగ్గంపేట, గండేపల్లి, గోకవరంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న చిత్రాలు

జగ్గంపేట, జనవరి 3: మండలంలోని రాజపూడిలో బుధ వారం రెండోరోజు జన్మభూమి నిర్వహించారు. సర్పంచ్ నంగన సత్య నారాయణ ఆధ్వర్యంలో ఎంపీడీవో వాసుదేవరావు అధ్యక్షతన ప్రత్యేకాధికారి కుమార్ మాట్లాడారు. ముఖ్యఅతిథి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా సీఎం జన్మభూమికి శ్రీకారం చుట్టారన్నారు. ఎస్‌వీఎస్ అప్పలరాజు మాట్లాడు తూ అర్హులు తమ దరఖాస్తులను ఈ సేవా ద్వారా ఆన్ లైన్ చేయించుకోవాలన్నారు. అత్తలూరి సాయిబాబు మాట్లాడుతూ తాళ్లూరు పంపింగ్ ద్వారా రాజపూడికి నీటి ఎద్దడి తగ్గిందన్నారు. ఆన్ లైన్ ద్వారా 135మంది పింఛన్లకు దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమం లో పలువురు గర్భిణులకు సామూహిక శ్రీమంతం నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఉపాధి హామీ సిబ్బంది పని ముట్లను ఎమ్మెల్యే నెహ్రూ అందజేశారు.

పేదల సంక్షేమమే టీడీపీ ధ్యేయం: నెహ్రూ

గండేపల్లి, జనవరి 3: పేదల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు త్రికరణశుద్ధిగా పనిచేస్తున్నారని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. బుధవారం మండలంలోని తాళ్లూరు, బొర్రంపాలెం గ్రామాలలో ఎంపీడీవో కె. రమేష్, సర్పంచ్ లు పైణ్ణి వెంకటేశ్వరరావు పల్లపు విష్ణుచక్రం అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, హౌ సింగ్ బోర్డు డైరెక్టర్ హాజరయ్యారు. తాళ్లూరు సదస్సులో వారు మాట్లాడుతూ జన్మభూమిలో ప్రజలతో మమేకమై వారి అవసరాల కు అనుగుణంగా పనిచేస్తున్నట్టు చెప్పారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు, రేషన్ కార్డులు, స్కాలర్ షిప్‌లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఎస్‌వీఎస్ అప్పలరాజు, జడ్పీటీసీ యర్రంశెట్టి వెంకటలక్ష్మిబాబ్జి, సీడీవో డేవిడ్‌రాజు, మండల స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, జంపన శ్రీరామచంద్రవర్మ, అన్నవరం దేవస్థానం ట్రస్ట్‌బోర్డు మెంబర్ కొత్త కొండబాబు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కృషి

గోకవరం, జనవరి 3: రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం నారా చంద్రబాబునాయుడు అహర్నిశలూ శ్రమిస్తున్నారని జడ్పీటీసీ పాలూరి బోస్ అన్నారు. మండలంలోని కొత్తపల్లి, ఇటికాయిలపల్లిలో బుధవారం జరిగిన జన్మభూమి మాఊరు గ్రామసభలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. బోస్ మాట్లాడుతూ పార్టీ రహితంగా అర్హులం దరికీ న్యాయం చేయాలన్న ఆకాంక్షతో ముఖ్యమంత్రి పని చేస్తున్నారన్నారు. జన్మభూమి కార్యక్రమం ద్వారా పేదలను గుర్తించి వారికి సంక్షేమ పథకాలును అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. ప్రజల నుంచి సమస్యలపై అర్జీలతోపాటు రేషన్‌కార్డులు అందజేశారు. సర్పంచ్‌లు కుందేటి అప్పాయమ్మ, కండేప ల్లి రాంబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక అధికారి చిట్టిబాబు, ఎంపీడీవో ఎం.వెంకటరమణారావు, తహసీల్దార్ పివివి.గోపాలకృష్ణ, టీడీపీ మండలాధ్యక్షుడు దొడ్డా విజయ్, మాజీ ఎంపీపీ జనపరెడ్డి సుబ్బారావు, నాయకులు ఈది అశోక్, వల్లేపల్లి సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి 'జన్మభూమి'



సదస్సులో మాట్లాడుతున్న కాశీబాబు

కిర్లంపూడి, జనవరి 3: ప్రజల సమస్యల పరిష్కారానికి జన్మభూమి - మా ఊరు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జడ్పీటీసీ వీరంరెడ్డి కాశీబాబు అన్నారు. బుధవారం రాజుపాలెం, ముక్కొలు గ్రామాలలో సర్పంచ్ లు బస్వా వెంకటపద్మావతి, గంధం భవానీ అధ్యక్షతన నిర్వహించారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను తక్షణం పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నా రు. సంక్రాంతి కానుకలు, రేషన్ కార్డులు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, కౌలు రైతులకు ఎల్‌సీ కార్డులు పంపిణీ చేశారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు చదరం చంటిబాబు, బస్వా వీరబాబు, కంచుమర్తి రాఘవ, జ్యోతుల కోటి బ్రహ్మానందం, కె.వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే లక్ష్యం



పాడి రైతులకు స్టీల్ క్యాన్లను పంపిణీ చేస్తున్న చిత్రం

కిర్లంపూడి, జనవరి 3: రైతుల సంక్షేమమే లక్ష్యంగా పాడి పరిశ్రమ అభివృద్ధికి పనిచేస్తున్నట్టు హెరిటేజ్ మేనేజర్ మధు అన్నారు. బూరుగుపూడిలో బుధవారం పాలకేంద్రాల వద్ద పాటం శెట్టి తమ్మారావు, జీ.శ్రీనివాసు ఆధ్వర్యంలో పాడిరైతులకు స్టీల్‌క్యాన్ లు పంపిణీ చేశారు. రెండు పాల కేంద్రాలలో 110 మంది పాడి రైతులకు మేనేజర్ మధు స్టీల్‌క్యాన్ లు పంపిణీ చేశారు. మధు మాట్లాడుతూ పాడి పంటలు సమృద్ధిగా ఉన్నప్పుడే రైతులు సుఖ సంతోషాలతో ఉంటారన్నారు. రైతుల అభివృద్ధికి హెరిటేజ్ కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో హెరిటేజ్ సూపర్‌వైజర్ సురేష్ గ్రామ పెద్ద లు, రైతులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు కోసం ధర్నా

గోకవరం, జనవరి 3: పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరసన కార్యక్రమం గోకవరంలో బుధవారం కూడా కొనసాగింది. స్థానిక బాబూ జగజ్జీవన్‌రామ్ కమ్యూనిటీ హాల్ సమీపంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గరబారపు శ్రీను ఆధ్వర్యంలో నిరసన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈనెల 5 వరకు నిరసన కొనసాగిస్తామని శ్రీను తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పి.రాములు, పి.శ్రీను, బివి.చంద్రం, సీహెచ్.శ్రీను, నాగమణి తదితరులు పాల్గొన్నారు.





రేషన్ కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే తోట



నోరు తిరుగుతోందా?

How can a clam cram in a clean cream can?



సామెత


శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న దాన్ని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!



రంగులు వేయండి





పండగ సమయాల్లో వీధులు, పార్కులను కళ్లు మిరుమిట్లుగొలిపే లైట్లతో అలంకరించుకోవడం మనకు తెలుసు. కానీ ఫ్రెంచ్ రివెరాలో మాత్రం నిమ్మకాయలతో, నారింజ పండ్లతో పార్కులన్నీ అలంకరించి పండుగ చేసుకుంటారు. ఏటా అక్కడ జరిగే లెమన్ ఫెస్టివల్ కోసం ఇలా చేస్తుంటారు. ఈ ఫెస్టివల్‌ను చూడటానికి కొన్ని లక్షల మంది పర్యాటకులు అక్కడికి వెళ్తుంటారు.

కనువిందు చేసే లెమన్ ఫెస్టివల్



ఫ్రాన్స్‌లో జరిగే ముఖ్యమైన పండుగల్లో ఈ లెమన్ ఫెస్టివల్ ఒకటి. ఫార్ములా గ్రాండ్ 1 తరువాత ఫ్రెంచ్ రివెరాలో జరిగే రెండో అతి పెద్ద ఈవెంట్ ఈ లెమన్ ఫెస్టివల్. ప్రతి ఏటా ఫిబ్రవరిలో జరిగే ఈ వేడుకకు సుమారు 2 లక్షల 50 వేల మంది సందర్శకులు హాజరవుతారు. ఈ పండుగ ఈ మధ్య పుట్టిందేమీ కాదు. 1928 నుంచి ఈ ఫెస్టివల్‌ను జరుపుకుంటున్నారు. ఫిబ్రవరి 11 నుంచి మార్చి 1 వరకు జరిగే ఈ వేడుక కోసం కొన్ని వేల మంది కార్మికులు శ్రమించి పార్కులు, ఇతర ముఖ్యమైన స్థలాలన్నింటినీ అందంగా తీర్చిదిద్దుతారు. ఇందుకోసం 120 టన్నుల నిమ్మ పండ్లను ఉపయోగిస్తారట. నిమ్మ పండ్లు మాత్రమే కాకుండా ఆరెంజ్, గ్రేప్‌ఫ్రూట్ వంటి సిట్రస్ జాతికి చెందిన పండ్లను కూడా వాడతారు. అయితే ఎక్కువగా నిమ్మపండ్లే కనిపిస్తాయి. ఇలా అలంకరించిన పార్కులను చూడటానికి సందర్శకులను అనుమతిస్తారు. అత్యంత సుందరమైన తీర ప్రాంతం కలిగిన ఈ పట్టణాన్ని లెమన్ ఫెస్టివల్ జరిగే సమయంలో సందర్శించడానికి పర్యాటకులు ఆసక్తి చూపుతారు.

గోల్డెన్ ఫ్రూట్ పరేడ్

నారింజపండ్లు, నిమ్మపండ్లు రోడ్డుపై నీటివరదలా జారుకుంటూ వస్తే ఎలా ఉంటుంది? ఈ దృశ్యం చూడాలంటే గోల్డెన్ ఫ్రూట్ పరేడ్ చూడాల్సిందే. లెమన్ ఫెస్టివల్ జరిగే రోజుల్లో ప్రతి ఆదివారం మధ్యాహ్నం ఈ పరేడ్ నిర్వహిస్తారు. జానపద బృందాలు చేసే నృత్యాలు, అభిమానుల కోలాహలంతో ఈ పరేడ్ కన్నుల పండువగా ఉంటుంది. చివరి ఆదివారం రోజున పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తారు. గురువారం రోజుల్లో పరేడ్ రాత్రివేళ ఉంటుంది. ఈ ఫెస్టివల్‌ను మెంటన్ లెమన్ ఫెస్టివల్ అని కూడా అంటారు. ఎందుకంటే మెంటన్‌లోనే నిమ్మపండ్లు ఎక్కువ పండుతుంటాయి. మెంటన్ ఒక చిన్న పట్టణం. నైస్ పట్టణానికి 30 కి.మీల దూరంలో ఉంటుంది. ఇది యూరప్‌లో అత్యధికంగా నిమ్మపండ్లను పండిస్తున్న ప్రదేశంగా గుర్తింపు పొందింది.



పద్యం

నిక్కమైన మంచినీలమొక్కటి చాలు
తళుకు బెళుకు రాళ్లు తట్టెడేల
చాటుపద్యమిలను చాలదా ఒక్కటి?
విశ్వదాభిరామ వినురవేమ

భావం : జాతిరత్నం విలువ ఎన్నటికీ పూత అద్దిన రాళ్లకు రాదు. పనికిరాని వేల కవితల కన్నా మంచి నీతిని చాటే పద్యం ఒక్కటి చాలు.

జనరల్ నాలెడ్జ్

చంద్రునిపై కాలు పెట్టిన మొదటి వ్యక్తి ఎవరు?

సూక్తి

లేని గొప్పతనం ప్రదర్శిస్తే నీలో ఉన్న నిజమైన గొప్పతనం మరుగున పడిపోతుంది.

- గౌతమ బుద్ధుడు



చుక్కలు కలపండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ENHUR
2. NDGAIH
3. AKTIL
4. HAGKLOE
5. AADZ

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ :
1. NEHRU
2. GANDHI
3. TILAK
4. GOKHALE
5. AZAD

జనరల్ నాలెడ్జ్ :
నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్

పొడుపు కథ :
నిచ్చెన

నేర్చుకుందాం! Anger = కోపం



పొడుపు కథ


ఎందరు ఎక్కినా విరగని మంచం

మంచి మాట

అత్తరు దుకాణానికి వెళితే అక్కడ మనమేమీ కొనకపోయినా కొంత పరిమళాన్ని గ్రహిస్తాం. ఉత్తముల సాహచర్యమూ అంతే!..



బొమ్మ గీయండి



ఆరోజు ఏం జరిగిందంటే!

(ఒకటవ పేజీ తరువాయి)

డబ్బాల రూపంలో ఉన్న హుండీలలో డబ్బులు తీసి డబ్బాలను అక్కడ వేసి ఆనవాళ్ళు దొరకకూడదని అక్కడ ఉన్న మ్యాట్‌తో పాటు హుండీలను తగులబెట్టాడని చెప్పారు. ఈ క్రమంలో మళ్ళీ కదులుతున్న పరూఖ్‌ను వెదుతూ మరొక మారు అదే కర్రతో దాడి చేసి హతమార్చాడన్నారు. హుండీల్లో తీసుకున్న డబ్బులతో నేరుగా ఈస్ట్ రైల్వే స్టేషన్ సమీపంలోకి వెళ్ళి అక్కడ బట్టలు మార్చుకుని రైలెక్కి వెళ్ళిపోయాడన్నారు. ఫోరెన్సిక్ టీమ్ నుంచి గత నెల 30న ఫింగర్ ప్రింట్ రిపోర్టు వచ్చిందని, దీంతో ప్రకాష్ నగర్ ఎస్సై ఆధ్వర్యంలో నిందితుని వేలిముద్రల ఆధారంగా అనంతపురం వెళ్ళి మణి కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు. ఉరవకుండ బస్టాండ్ సమీపంలో గుంతకల్లు, కనిగిరి పోలీసుల సహకారంతో మణిరత్నాన్ని అదుపులోకి తీసుకున్నామన్నారు. నిందితుడి వద్ద నుంచి గతంలో ప్రకాష్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలయంలో దొంగిలించిన రూ.లక్షా 25 వేలు విలువ చేసే వస్తువులు, నగదును స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ తెలిపారు. ఈ ఆలయంలో వస్తువులు నగర సమీపంలో ఒక జీడిమామిడి తోటలో ఒక గోతిలో కప్పెట్టాడని చెప్పారు. నిందితుడు గతంలో హత్యలు దొంగతనాలు, గృహ దహనం, లైంగిక తదితర 6 కేసుల్లో ముద్దాయిగా ఉన్నాడని, అతడని పట్టుకోవడంలో సహకరించిన పోలీస్ బృందాలన్నింటికీ ఎస్పీ ధన్యవాదాలు తెలిపారు. పరూఖ్ హత్య ఘటనపై బొమ్మూరు పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబరు 418/2017 అండర్ సెక్షన్ 448, 302, 436, 153-ఎ (బి) (2) అండర్ 379 ఐపీసీగా కేసు దర్యాప్తును ప్రారంభించామన్నారు. 6 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి సీఐ బాజీలాల్, కనకారావు నేతృత్వంలో రెండు బృందాలను బీహార్ పంపించామని, ఒక బృందాన్ని స్థానికంగా, అదే విధంగా ఫోరెన్సిక్ టీమ్‌లు రాష్ట్రమంతా గాలింపు చర్యలు చేపట్టాయని చెప్పారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు సంయమనంతో వ్యవహరించడం వల్ల విలువైన సమాచారాన్ని సేకరించగలుగుతామని ఎస్పీ చెప్పారు. కేసును ఛేదించిన పోలీసు అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో ఓఎస్‌డీ నయీమ్ అజ్మీ, అడిషనల్ ఎస్పీ రజనీ కాంతరెడ్డి, తూర్పు మండల డీఎస్పీ నాగరాజు, ఎస్‌బి డీఎస్పీ రామకృష్ణ, సీఐలు కనకారావు, బాజీలాల్, ఎస్సై వెంకన్న పాల్గొన్నారు.



నిందితుడి నుంచి సేకరించిన వస్తువులను వివరిస్తోన్న ఎస్పీ రాజకుమారి

విద్యార్థులకు..ఒక పరీక్ష

(ఒకటవ పేజీ తరువాయి)

60 పాఠశాలల నుంచి 3 వేల మందికి, 6వ తరగతిలో 50 పాఠశాలల నుంచి 3500 మందికి, 9వ తరగతిలో 50 పాఠశాలల నుంచి 1582 మందికి పరీక్ష నిర్వహిస్తారు. ఇది తొలి విడత.. అనంతరం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులందరికీ పరీక్ష నిర్వహిస్తారు. దీనికి సంబంధించిన ప్రశ్నాపత్రాలు ఎస్‌సీఈఆర్‌టీ రూపొందిస్తుంది. జిల్లా విద్యా శాఖ, డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డు (డీసీఈబీ) సంయుక్తంగా ఇందుకు ఏర్పాట్లు చేస్తున్నాయి. ఇప్పటికే ఎంఈవోలు, సీఆర్‌పీలతో సమావేశం ఏర్పాటు చేసి నిబంధనలపై మార్గదర్శకాలు జారీ చేశారు. దీనికి సంబంధించి ఎస్‌సీఈఆర్‌టీ నుంచి ఒక ప్రతినిధి ప్రపూర్ణ కాకినాడ వచ్చారు. 126 మంది క్లస్టర్ రీసోర్స్ పర్సన్ (సీఆర్‌పీ)లతో సమీక్షించారు. పరీక్షలకు సీఆర్‌పీలు ఇన్విజిలేటర్లుగా వ్యవహరిస్తారు. పారదర్శకత, జవాబుదారీ కోసం ఒక మండలానికి చెందిన సీఆర్‌పీలను వేరే మండలంలో నియమిస్తారు. పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థుల సామర్థ్యాలను పరిగణలోకి తీసుకుంటారు. తద్వారా వచ్చే విద్యా సంవత్సరానికి అవసరమైన ప్రణాళిక రూపొందిస్తారు.

గువహటిలో 'భారతదేశ భిన్నత్వ సంస్కృతి'

జిల్లా నుంచి ఐదుగురు ఎంపిక

కాకినాడ అర్బన్, జనవరి 3: అస్సాం రాష్ట్రంలోని గువహటిలో 'భారతదేశ భిన్నత్వ సంస్కృతి' శిక్షణ కార్యక్రమాలు జనవరి 8 నుంచి 18 వరకు నిర్వహిస్తున్నారు. ఇందులో పాల్గొనేందుకు మన జిల్లాకు చెందిన ఐదుగురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. వారిలో గంటి రాధాకృష్ణ (క్రైవోలు, పెదపూడి మండలం) ఎస్.సత్యనారాయణ (జి.వేమవరం, తాళ్ళరేవు) బి.బ్రహ్మానందం 'కాండ్రకోట, పెద్దాపురం మండలం) వి.లక్ష్మీనారాయణ (కాట్రావులపల్లి, జగ్గంపేట) జి.శ్రీనుబాస్కర్‌రావు (వేట్లపాలెం, సామర్లకోట) వీరిని డీఈవో ఎస్. అబ్రహం ఎంపిక చేశారు.

ప్రమోషన్ ..ఎవరికివ్వాలి

(ఒకటవ పేజీ తరువాయి)

ఇన్‌చార్జి డీసీకి ఉన్న లింకులపైనా ఆరా తీస్తున్నారు. ఇద్దరు అధికారులూ కలిసి చేసిన అక్రమాలు ఏమైనా ఉన్నాయా? ఆజాద్ బినామీ ఆస్తులు ఇతని ఆధ్వర్యంలో ఏమైనా పెట్టారా? అనేకోణంలోనూ దర్యాప్తు చేసినట్టు విశ్వసనీయ సమాచారం. ఆజాద్ అక్రమాస్తులు రూ 150 కోట్ల వరకు ఉంటుందని ఏసీబీ ప్రాథమిక అంచనావేసింది. ఈ సంఘటన ఎండోమెంట్‌లో తీవ్ర కలకలం రేపింది. ఆజాద్‌తో ఇతర అధికారులకు ఉన్న లింకులపై ఆరా తీసే క్రమంలో ఇన్‌చార్జి డీసీ, ఇతర అధికారులపైనా దృష్టిసారించారు. ఇప్పటికే కొన్ని ఆధారాలు సేకరించినట్టు తెలుస్తోంది.

బడ్జెట్ కేటాయింపుల్లో అక్రమాలు బడ్జెట్ కేటాయింపులకు సదరు అధికారి భారీగా డిమాండ్ చేస్తున్నట్టు ఈవోలు గగ్గోలుపెడుతున్నారు. ఒక్కో బడ్జెట్ కేటాయింపునకు రూ లక్ష వరకు మామూలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్టు చెబుతున్నారు. మూడు జిల్లాల పరిధిలో ఏడాది కాలంలో 650 వరకు బడ్జెట్ కేటాయింపులకు అనుమతి ఇచ్చారు.

విష్ణు సేవాశ్రమం ఎంక్వయిరీలో..

కాకినాడ నాగమల్లితోట ఏరియాలో ఎకరం రూ 10 కోట్ల విలువ చేసే 36 ఎకరాల భూమిని విష్ణుసేవాశ్రమం పేరుతో అడ్డదారుల్లో లీజులకు కట్టబెట్టారు. ఈ వ్యవహారంపై వచ్చిన ప్రజాందోళనలపై రెండేళ్ల క్రితం ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. రాజమహేంద్రరం ఏసీగా పనిచేస్తున్న రమేష్‌బాబును విచారణాధికారిగా నియమించారు. ఎండోమెంట్ లీజుకి తీసుకున్న స్థలాలలో శాశ్వత కట్టడాలు నిర్మించకూడదన్న ప్రాథమిక సూత్రాన్ని లీజుదారులు విస్మరించినా దానిపై ఇచ్చిన నివేదిక అనుమానాలకు తావిస్తోంది. ఏసీ, డీసీగానూ బాధ్యతలు నిర్వహిస్తున్న సదరు అధికారిపై ఇలాంటి విచారణలపై ఎన్నో ఆరోపణలు వస్తున్నాయి.

ప్రభుత్వానికి నివేదిక?

ఇన్‌చార్జి డీసీగా రమేష్‌బాబు వ్యవహారం వల్ల ఖరీదైన ఎండోమెంట్ భూములు కోల్పోవడంపైనా, అర్హతలేకపోయినా కీలక పదవి కట్టబెట్టడంపైనా ప్రభుత్వానికి నివేదిక వెళ్లింది. అయితే కీలక ప్రజాప్రతినిధులతో లాబీయింగ్ చేసుకుని తనపై చర్యలు లేకుండా చేసుకోగలిగే సత్తా ఉందంటూ ప్రకటిస్తున్నారని ఎండోమెంట్‌లో ఈవో స్థాయి అధికారి ఒకరు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అలాగే మంత్రి ఓఎస్డీ, పీఎస్‌లతోనూ తనకు లాబీయింగ్ ఉందని చెప్పుకుంటున్నట్టు సమాచారం. ఏసీ, డీసీగా సదరు అధికారి ఇచ్చిన ఎన్‌వోసీలు, బడ్జెట్ కేటాయింపులు, ఉద్యోగ నియామకాలపై ఆరా తీస్తే మరిన్ని అక్రమాలు వెలుగులోకి వస్తాయని ఎండోమెంట్ ఉద్యోగులే బాహాటంగా చెబుతున్నారు.

6న మంత్రి లోకేష్ ప్రత్తిపాడు రాక



మంత్రి లోకేష్ సభ జరిగే ప్రదేశాన్ని పరిశీలిస్తున్న డీసీసీబీ చైర్మన్‌రాజా

ప్రత్తిపాడు, జనవరి 3: ఈ నెల 6న రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి నారాలోకేష్ ప్రత్తిపాడు రానున్నారని, ఈ పర్యటనను విజయవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, డీసీసీబీ చైర్మన్ వరుపుల రాజాల కోరారు. బుధవారం సాయంత్రం స్థానిక తోట వీధిలోని జరిగిన నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమావేశంలో వారు ప్రసంగించారు. మంత్రిలోకేష్ వచ్చే ప్రత్తిపాడు సభకు 25000 మంది పైబడి హాజరయ్యే విధంగా కార్యకర్తలు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ద్వాక్రాసంఘాలు, పార్టీ కార్యకర్తలు సమావేశానికి తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఉదయం డీసీసీబీచైర్మన్ రాజా సభజరిగే ప్రదేశాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పర్వతరాజాబాబు,కొమ్ముల కన్నబాబు,పర్వతసురేష్,గొంతిన సురేష్, బద్దిరామారావు, ఉల్లిపీరబ్రద్రావు, పైలాబోసు, గొల్లపల్లి బుజ్జి, జల్లిగంపలప్రభాకర్‌రావు యాళ్లజగదీష్, తదితరులు పాల్గొన్నారు.

ధార్మిక సంస్థలనూ వదిలిపెట్టరా?: టీడీపీ

అమరావతి, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): వైసీపీ నేతలు తమ నీచ రాజకీయ దుష్ప్రచారానికి ధార్మిక సంస్థలను కూడా వదిలిపెట్టడం లేదని తెలుగుదేశం పార్టీ విమర్శించింది. విజయవాడ కనకదుర్గ ఆలయంలో జరిగిన ఘటనను సీఎం కుటుంబానికి ఆపాదిస్తూ ఆ పార్టీ రోజా తదితరులు మాట్లాడటం వారి దిగజారుడుతనానికి నిదర్శనమని టీడీపీ నేత పీఆర్ మోహన్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఘటనలో వాస్తవాలు వెలికితీయడానికి ప్రభుత్వం ఇప్పటికే విచారణ జరిపిస్తోందని, కానీ వైసీపీ నేతలు తమ అలవాటు కొద్దీ బట్టలకు, మోకాలికి లంకె పెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తమ తప్పుడు వ్యాఖ్యలపై వైసీపీ నేతలు తక్షణం బహిరంగ క్షమాపణ చెప్పాలని మోహన్ డిమాండ్ చేశారు.

టైపిస్ట్, స్టెనోగ్రాఫర్స్ సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ

అమరావతి, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర టైపిస్ట్, స్టెనోగ్రాఫర్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను ప్రభుత్వ సాధారణ పరిపాలనాశాఖ జాయింట్ సెక్రటరీ(జీఏడీ సింగిల్ యూనిట్) ఎన్ శ్రీనివాసులు బుధవారం సచివాలయంలోని తన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ టైపిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్రన్న యాదవ్, కార్యదర్శి సాంబశివరావు, అసోసియేషన్ అధ్యక్షులు ఎన్‌జీవీఎల్‌వీ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి జీఎం గోపాలకృష్ణ, కార్యవర్గ సభ్యులు, గుంటూరు, కృష్ణా జిల్లా కార్యవర్గ అధ్యక్షులు కె. హరనాధ్, టీ. వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్ట సంఖ్యలు : 3, 7, 4

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై ప్రతిఫలం అందుకుంటారు. ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం.

మిథునరాశి: (మే21-జూన్21): చెక్కులు, విలువైన డాక్యుమెంట్లు అందుకుంటారు. స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యులు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి అనుకూల సమయం. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబరు23): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరతారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సినీ, రాజకీయ, న్యాయ రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబరు24-అక్టోబరు23): వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబరు24-నవంబరు22): ఉద్యోగ, వ్యాపారాలకు సంబంధించిన శుభవార్త అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన సమాచారం లభిస్తుంది.

ధనూరాశి: (నవంబరు23-డిసెంబరు21): ప్రయాణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. సంకల్పం ఫలిస్తుంది. వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు.

మకరరాశి(డిసెంబరు22-జనవరి21): బీమా వ్యవహారాలకు అనుకూలం. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం. పూర్వమిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సినీ, రాజకీయ రంగాల వారికి కొత్త పరిచయాలు లాభిస్తాయి. భాగస్వామి గురించి ఆలోచిస్తారు. లక్ష్య సాధనకు పరిచయాలు తోడ్పడతాయి. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19-మార్చి20): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు. బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పార్టీలకతీతంగా అభివృద్ధి, సంక్షేమం..!

» రెండోరోజు జన్మభూమి-మా ఊరులో ఉపముఖ్యమంత్రి చినరాజప్ప

కాకినాడ(ఆంధ్రజ్యోతి)జనవరి 3: పార్టీలకతీతంగా అభి వృద్ధి, సంక్షేమ ఫలాలు అందిం చేది తెలుగుదేశం ప్రభుత్వమని ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. నిరుపేదలందరికీ ప్రభుత్వ పథకాలను అందించేందుకు జన్మభూమి-మాఊరు కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన స్పష్టం చేశారు. బుధవారం విలీన మండలాలు చింతూరు, నెల్లిపాక, కోతులగూడెం గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో మంత్రి పాల్గొన్నారు. ఆయనతోపాటు జడ్పీచైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్, రంపచోడవరం ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, కలెక్టర్ కార్తికేయమిశ్రా, చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అభిషిక్త్ కిషోర్ ఉన్నారు. కార్యక్రమాల్లో రేషన్‌కార్డులు, పింఛన్లు, చంద్రన్న బీమా క్లైయిమ్‌లు తదితర పథకాలను లబ్ధిదారులకు మంత్రి పంపిణీచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విలీన మండలాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించామన్నారు. పథకాల మంజూరు, పంపిణీలో ఈ మండలాలకు అదనపు కేటాయింపులు పాటిస్తున్నామన్నారు. జిల్లాలోని వివిధ మండలాలు, నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ప్రత్యేకాధికారులు గ్రామసభలకు హాజరై ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామసభలలో ఆరోగ్య శిబిరాలు, పశువైద్య శిబిరాలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. అలాగే రాష్ట్రప్రభుత్వ విజన్, మిషన్‌లు వాటి సాకారానికి ప్రభుత్వం చేపట్టిన కృషిపై అవగాహన కార్యక్రమాలు, విద్యార్థులకు, యువతకు ఆటల పోటీలు, మహిళలకు రంగోలి పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు, పింఛన్లు పంపిణీచేశారు. బుధవారం ఉప్పలగుప్తం మండలం గంగవరం, అమలాపురంరూరల్ మండలం ఇందుపల్లి, అల్లవరం మండలం దేవగుప్తం, బండారులంక, అమలాపురం మున్సిపాల్టీలోని 7, 8వార్డులలో జరిగిన వార్డుసభల్లో అమలాపురం ఎమ్మెల్యే ఎ.ఆనందరావు, మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, అమలాపురం ఆర్డీవో పీవీ రమణ, డివిజన్ అబ్జర్వర్ ఈఎస్ పాండేదాసు పాల్గొన్నారు

ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు ప్రత్తిపాడు మండలం ఏలూరులో, గండేపల్లి మండలం తాళ్ళూరులో, జగ్గంపేట మండలం రాజపూడిలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి కాకినాడ రూరల్ మండలం సర్పవరంలో, కరప మండలం పెనుగుదురులో, ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు కాకినాడలోని 12వడివిజన్, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పెదపూడి మండలం ఏపీ త్రయం గ్రామంలో, పిఠాపురం ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎన్ వర్మ పిఠాపురం మండలం కోలంక, ఎల్ఎన్‌పురం గ్రామాలలో, పిఠాపురం మున్సిపాల్టీ 1వ వార్డులో, గొల్లప్రోలు నగర పంచాయతీలోని 1,30 వార్డులలో నిర్వహించిన జన్మభూమి సభలలో పాల్గొన్నారు. ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు తాళ్ళరేవు మండలం ఉప్పంగల, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 9, 10, 11, 12, 13 వార్డులలో నిర్వహించిన వార్డు సభలలో పాల్గొన్నారు. రావులపాలెం మండలం వెదిరేశ్వరం గ్రామంలో జరిగిన జన్మభూమి గ్రామసభలో శాసన మండలి ఉపసభాపతి రెడ్డిసుబ్రహ్మణ్యం, రాజమహేంద్రవరం రూరల్ కాతేరులో గోరంట్ల బుచ్చయ్య చౌదరి, డివిజన్ ప్రత్యేకాధికారి అనంతశేఖర్ పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం

» రంపచోడవరం సబ్‌డివిజన్ తొలి మహిళా ఏఎస్పీ అజిత

» ఆస్మిన్ నుంచి బాధ్యతల స్వీకరణ



ఆస్మిన్ నుంచి బాధ్యతలు స్వీకరిస్తున్న కొత్త ఏఎస్పీ అజిత

రంపచోడవరం, జనవరి 3: రంపచోడవరం ఏఎస్పీగా వేజెండ్ల అజిత గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు పనిచేసిన ఏఎస్పీ ఆస్మిన్‌ను పదోన్నతిపై కడప ఓఎస్డీగా బదిలీ చేశారు. ఈసందర్భంగా అజిత మీడియాతో మాట్లాడారు. ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించే కమ్యూనిటీ పోలీసింగ్ యథావిధిగా సాగుతుందని, అసాంఘిక కార్యకలాపాలపై తీవ్రంగా స్పందిస్తామన్నారు. అసాంఘిక శక్తులకు దూరంగా ప్రజలు జీవనం సాగించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రజలకు అండగా నిలవాలని, మంచి సమాజం కోసం తాము చేసే కృషికి అందరూ సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. తమ సమస్యలపై ప్రజలు నేరుగా తనను కలుసుకోవచ్చునని, పోలీసుల సేవలు మరింత విస్తృతం కావాల్సి ఉందని, అన్నివిధాలా ప్రజలకు పోలీసులు భరోసా కల్పించాలన్నారు.

8న మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

కొత్తపేట, జనవరి 3: ఈనెల 8వ తేదీన కొత్తపేట వ్యవసాయ మార్కెట్‌కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం జరుగుతుందని టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ముత్యాల బాబ్జి తెలిపారు. రావులపాలెం పార్టీ ఆఫీసు నుంచి పార్టీ ఇన్‌చార్జి బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో రావులపాలెం మార్కెట్‌యార్డు వరకు భారీ ఊరేగింపు నిర్వహిస్తామని, ఈ కార్యక్రమానికి రాష్ట్రమంత్రులు యనమల రామకృష్ణుడు, కళా వెంకట్రావు, సుజయకృష్ణరంగారావు, రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరవుతారని, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

కొత్తపేట

నియోజకవర్గం

సంక్షిప్తం..

లక్ష తులసిపూజ



వేణుగోపాలస్వామి ఆలయంలో పూజలు

ఆత్రేయపురం, జనవరి 3: పురాణ ప్రసిద్ధిగాంచిన ర్యాలి జగన్మోహినీకేశవస్వామి ఆలయ క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామి ఆలయంలో బుధవారం లక్ష తులసిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, నీరాజనమంత్రపుష్పం, శాంతికల్యాణం, కలశస్థాపన, పూర్ణాహుతిని అర్చకస్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించి అభిషేకాలు నిర్వహించారు. అధికంగా భక్తులు పాల్గొన్నారు. ఆలయ ఈవో వై.వెంకటేశ్వరరావు ఏర్పాట్లను నిర్వహించారు.

విద్యార్థులతో 'జన్మభూమి'

కొత్తపేట, జనవరి 3: కొత్తపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కోలా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులతో కలిసి 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమం నిర్వహించారు. మార్కెట్ వీధి, మేదరవీధి, బిస్మిల్లానగర్‌లో వ్యక్తిగత ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం స్వచ్ఛాంధ్రప్రదేశ్ కోసం చేస్తున్న కృషిని వివరించి ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకోవాలని వివరించారు. కార్యక్రమంలో జన్మభూమి కోఆర్డినేటర్ బాలాజీ, పి.చిన్నారావు, సింహాద్రిరావు, నరసింహం, వై.భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

రావులపాలెం రూరల్, జనవరి 3: రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్ సీహెచ్ కూర్మయ్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రక్తదాతలు ప్రతి ఒక్కరూ ప్రాణదాతలేనన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ రాజశేఖరరావు, వరం, శ్రీనివాస్, సత్యమూర్తి పాల్గొన్నారు.

'సంహిత'లో యువతరంగ్

రావులపాలెం రూరల్, జనవరి 3: రావులపాలెం సంహిత విద్యాసంస్థల్లో జనవరి 7,8,9 తేదీల్లో యువతరంగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ వెంకటేష్ తెలిపారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొనాలని, 5న సాయంత్రంలోపు 9863444666లో సంప్రదించాలన్నారు.

● సినిమా గైడ్

రావులపాలెం:

అక్షర-1	**టైగర్ జిందాహై**
అక్షర-2	**హలో**
పద్మశ్రీ	**ఎంసీఏ**
వెంకటేశ్వరా	**ఇఈ**

విమర్శలకు వేదిక కాదు 'జన్మభూమి'

▸▸ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం

▸▸ జన్మభూమి-మా ఊరు సభలు

ఆలమూరు, జనవరి 3: జన్మభూమి-మాఊరు గ్రామసభలు విమర్శలకు వేదికలు కావని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం ప్రతిపక్షాలకు సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలు, ఏమైనా లోపాలుంటే ఈ సభల్లో తెలియజేయాలని, విమర్శలు చేయడం పద్ధతి పేర్కొన్నారు. నవాబుపేటలో బుధవారం జరిగిన గ్రామసభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ లోపాలను పెద్దగా చూపించి విమర్శలు చేయడం సరైన విధానం కాదన్నారు. నవాబుపేటలో 140పింఛన్లు ఇస్తున్నారని, అర్హులు 11మందికి ఇవ్వాలసి ఉందని దీనికోసం రాద్ధాంతం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కొత్త రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలుతోపాటు ప్రభుత్వ లబ్ధి పథకాలను ఎమ్మెల్సీ రెడ్డి సుబ్రహ్మణ్యం చేతుల అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ బి.గురుచంద్రస్వరూప్, ఎంపీపీ కొత్తపల్లి ధనలక్ష్మి, జెడ్పీటీసీ దండంగి మమత, ఎఎంసీ చైర్మన్ ఈదల నల్లబాబు పాల్గొన్నారు.

పథకాలు అమలు టీడీపీదే

కొత్తపేట: పార్టీ భేదాలు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. బుధవారం గంటిలో సర్పంచ్ నక్కా భారతి అధ్యక్షతన జరిగిన 'జన్మభూమి-గ్రామసభ'కు ముఖ్యఅతిథులుగా రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, ఎమ్మెల్సీ



గంటిలో మాట్లాడుతున్న సుబ్రహ్మణ్యం

సత్యనారాయణరాజు హాజరయ్యారు. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రతి గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించడంతో వారికి న్యాయం జరుగుతుందన్నారు. చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ధర్నాల రామకృష్ణ, ఎంపీపీ రెడ్డి అనంతకుమారి, ఎంపీటీసీ అంజనీకుమారి పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు

ఆత్రేయపురం: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలని కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పేర్కొన్నారు. బొబ్బర్లంకలో బుధవారం సర్పంచ్ గొల్ల తేజోత్స్న అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మా ఊరు గ్రామసభలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డి పాల్గొన్నారు. చంద్రన్న బీమా సహాయం చెక్కును, సంక్రాంతి కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వేగేశ్న చంద్రరాజు, ఎంపీపీ వాకలపూడి వెంకటకృష్ణారావు, జడ్పీటీసీ మద్దూరి సుబ్బలక్ష్మి, స్పెషలాఫీసర్ రామలింగప్రసాద్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం

జన్మభూమి గ్రామసభల ద్వారా ప్రజాసమస్యలు పరిష్కరిస్తున్నట్టు మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి బండారు సత్యానందరావు పేర్కొన్నారు. బుధవారం పేరవరంలో జరిగిన జన్మభూమి గ్రామసభలో బండారు గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఉచిత వైద్యశిబిరం, పశువైద్యశిబిరాలు నిర్వహించి సేవలు అందించారు. ఉపాధి కూలీలను సత్కరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

అందరికీ సంక్షేమ ఫలాలు

రావులపాలెం రూరల్: టీడీపీ ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలు పేదలందరికీ అందుతాయని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. వెదిరేశ్వరంలో జన్మభూమి కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డిప్యూటీ చైర్మన్ సుబ్రహ్మణ్యం, బండారు సత్యానందరావు, ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణరాజు పాల్గొన్నారు. పశువైద్యశిబిరం, పీహెచ్‌సీ వైద్యశిబిరం, వ్యవసాయ క్షేత్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎంపీపీ కోట చెల్లయ్య, ప్రసన్నకుమార్, దండు వెంకటసుబ్రహ్మణ్యవర్మ ఉన్నారు.

క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

వీసీ ముత్యాలనాయుడు

రావులపాలెం రూరల్, జనవరి 3: విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని నన్నయ్య విశ్వవిద్యాలయం వీసీ ముత్యాలనాయుడు అన్నారు. రావులపాలెం ఎన్‌ఎస్‌ఎన్ రాజు డిగ్రీ కళాశాలను సందర్శించిన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో రాణించడంతోపాటు క్రమశిక్షణకు మారుపేరుగా మెలగాలన్నారు. అనంతరం ప్రతిభ కనబరచిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎన్‌వీఎస్‌ఎన్ రాజు, డైరెక్టర్ ఎన్.రవిచంద్ర, ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరావు, రాజు పాల్గొన్నారు.

రాజవరంలో అపారిశుధ్య నిర్మూలన చర్యలు

ఆత్రేయపురం, జనవరి 3: ప్రభుత్వం నిర్వహిస్తున్న 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో అపారిశుధ్య నిర్మూలనకు చర్యలు చేపడుతున్నారు. అమలాపురం ఇన్‌చార్జి డీఎల్‌పీవో డీవై నారాయణ ఆదేశాల మేరకు కార్యదర్శులు చర్యలు చేపడుతున్నారు. రాజవరంలో సర్పంచ్ కోమలి సత్యనారాయణ ట్రాక్టర్ ద్వారా అపారిశుద్ధ్యాన్ని తొలగించి డంపింగ్‌యార్డుకు తరలించారు. డ్రైనేజీల్లో పేరుకుపోయిన సిల్ట్‌ను తొలగించారు. బ్లీచింగ్ చల్లి వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టారు.

శ్రాద్ధకర్మల భవన ప్రారంభం

రావులపాలెం రూరల్, జనవరి 3: ఎవరైనా మృతిచెందినప్పుడు వారి శ్రాద్ధకర్మల కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో దాతల సహకారంతో శ్రాద్ధకర్మల భవనాన్ని నిర్మించినట్టు డీసీఎంఎస్ చైర్మన్ కేవీ సత్యనారాయణరెడ్డి అన్నారు. రావులపాలెం కాల్వ అవతల దాతల సహకారంతో రూ.8 లక్షలతో నిర్మించిన శ్రాద్ధకర్మల భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ పోతుమూడి విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో చైర్మన్ కేవీ సత్యనారాయణరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొవ్వూరి జగన్నాధరెడ్డి, వెలవెల శ్రీనివాసరెడ్డి, దాసరి ప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి

రావులపాలెం రూరల్, జనవరి 3: మండలంలో సావిత్రిబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ కోట చెల్లయ్య, జడ్పీ ప్రతిపక్ష నేత సాకా ప్రసన్నకుమార్ పాల్గొన్నారు. ఊబలంకలో బీఎస్పీ ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించారు.

ఆత్రేయపురంలో...

ఆత్రేయపురం: భారతీయ సంఘసంస్కర్త, రచయిత్రి, ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు. రాజవరం, ఉచ్చిలి ప్రాథమిక పాఠశాలల్లో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె జీవితచరిత్ర, పేదవిద్యార్థులకు అందించిన సేవలను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయురాలు మట్టా స్వరూపారాణిని ఘనంగా దుశ్శాలువాతో పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎస్.జ్యోతిబసు, సత్యనారాయణ, రిటైర్డ్ హెచ్‌ఎం ఎ.వెంకట్రామయ్య పాల్గొన్నారు.

ఆలమూరులో..

ఆలమూరు: నేటి తరం మహిళలు సావిత్రిబాయ్‌పూలేను ఆదర్శంగా తీసుకోవాలని పలువురు వక్తలు సూచించారు. జొన్నాడలో జెడ్పీ హైస్కూల్‌లో పూలే జయంతి వేడుకలు శ్రమ



రావులపాలెంలో పూలేకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

స్వచ్ఛందసేవా సంస్థ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం వైఆర్‌కె.శాస్త్రి, ఉపాధ్యాయురాలు వి.అనురాధ ప్రసంగించారు. కష్టనష్టాలతో ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించి నేటి తరం మహిళలకు ఆదర్శంగా నిలిచిన మహనీయురాలని, ఆమె జీవిత విశేషాలను వివరించారు. కార్యక్రమంలో శ్రమ సంస్థ ప్రతినిధులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: బండారు

కొత్తపేట, జనవరి 3: కొత్తపేట నియోజకవర్గంలో టీడీపీకి లభిస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కొందరు అరాచకవాదులు రాజకీయ లబ్ధి కోసం 30 ఏళ్లనాటి పరిస్థితులను పునరావృతం చేసి రాజకీయ లబ్ధిపొందాలని చూస్తున్నారని, వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొత్తపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బండారు సత్యానందరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదలచేస్తూ కులాల మధ్య కొట్లాటలు సృష్టించడం కోసమే విగ్రహాల ధ్వంసం వంటి కార్యక్రమాలకు పూనుకుంటున్నారని, అవిడి, ఆత్రేయపురం మండలం నార్కెడిమిల్లిలో జరిగిన విగ్రహాల విధ్వంసమే ఇందుకు ఉదాహరణని చెప్పారు. వ్యక్తిగత లబ్ధికోసం సమాజాన్ని చీల్చడం, రెచ్చగొట్టడం మంచిపద్ధతి కాదన్నారు. ఆధునిక టెక్నాలజీ, పెరిగిన పోలీసుల సామర్థ్యంతో నిందితులను పట్టుకుంటారని, వాస్తవాలు తొందరలోనే ప్రజల ముందుకు వస్తాయన్నారు. ఈ సున్నితమైన పరిణామాల పట్ల ప్రజలు సంయమనం పాటించాలని, ఐక్యమత్యాన్ని చెడగొట్టే అసాంఘిక శక్తులను కంట కనిపెట్టాలని బండారు సూచించారు.

చిచ్చుకోసమే విగ్రహాల ధ్వంసం

రావులపాలెం రూరల్: కొందరు స్వార్థపరులు విగ్రహాలు ధ్వంసం చేస్తూ కులాల మధ్య చిచ్చురేపి రాజకీయ లబ్ధి పొందాలని ఆశిస్తున్నారని, వారిపట్ల కొత్తపేట నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టీడీపీ ఇన్‌చార్జి బండారు సత్యానందరావు కోరారు. రావులపాలెం టీడీపీ మండల పార్టీ కార్యాలయంలోని సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీకీ అన్నివర్గాల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడటం దారుణమన్నారు. కొందరు వ్యక్తిగత లబ్ధికోసం ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని, వరి వలలో పడి యువత భవిష్యత్ పాడుచేసుకోవద్దని చెప్పారు.

'జన్మభూమి'ని అడ్డుకోవడానికి యత్నం

అడ్డుకున్న పోలీసులు

ఆలమూరు, జనవరి 3: తమ గ్రామంలో ఉన్న లంకభూమి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అఖిలభారత రైతుకూలీ సంఘ నాయకులు బుధవారం బడుగువానిలంకలో జన్మభూమి గ్రామసభను అడ్డుకోవడానికి ప్రయత్నించారు. పోలీసులు అప్రమత్తతో ఎటువంటి ఆందోళనలు జరగకుండా అడ్డుకున్నారు. లంక భూమి సమస్యలను పరిష్కరించకుంటే తమ గ్రామంలో జన్మభూమి గ్రామసభను నిర్వహించనీయమని ముందుగానే తహసీల్దార్‌కు వినతి పత్రం అందించిన విషయం తెలిసిందే . జన్మభూమి గ్రామసభ బుధవారం సర్పంచ్ అత్తిలి ఉమాదేవి అధ్యక్షతన జరుగుతుండగా సభను అడ్డుకోవడానికి రైతుకూలీ సంఘ నాయకులు నినాదాలు చేసుకుంటూ వచ్చారు. మండపేట రూరల్ సిఐ కె.లక్ష్మణరెడ్డి, ఎస్ఐ పి.దొరరాజు తమ సిబ్బందితో వారిని అడ్డుకున్నారు. తహసీల్దార్ కె.పద్మావతి, సిఐ



నాయకులతో చర్చిస్తున్న తహసీల్దార్, సీఐ

లక్ష్మణరెడ్డి ఎస్ఐ దొరరాజు రైతుకూలీ సంఘ నాయకుడు జనుపెళ్ల సత్తిబాబుతో చర్చించారు. ఖాళీగా ఉన్న లంక భూమికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టాలు ఇవ్వడం ఆర్డీవో పరిధిలో ఉందని, వారికి తెలియజేసి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామి ఇవ్వడంతో రైతుకూలీ సంఘ నాయకులు ఆందోళన విరమించి వెనుతిరుగారు. ఆందోళన విరమించడంతో జన్మభూమి గ్రామసభ ప్రశాంతంగా జరిగింది.

పసలపూడిలో సహకార సంఘం మహాజనసభ

రాయవరం, జనవరి 3: మండలంలోని పసలపూడి గ్రామంలో బుధవారం రైతులు, సహకార సంఘసభ్యులతో మహాజనసభ నిర్వహించారు. సహకారసంఘం ఈసీవో వై.ఏసుదాసు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు నల్లమిల్లి వెంకటరెడ్డి(చిన్నకాపు) పాల్గొని మాట్లాడారు. సహకార సంఘం మరింత బలోపేతానికి తీసుకోవల్సిన చర్యలపై చర్చించడంతోపాటు, గత ఆర్థిక సంవత్సరంలో సహకార సంఘం సాధించిన ప్రగతిని వివరించారు. కార్యక్రమంలో సహకార సంఘం ఉపాధ్యక్షుడు కర్రి సముద్రారెడ్డి, పాలకవర్గ సభ్యులు, సహకార సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

సమాచారం



పసలపూడిలో సినిమా షూటింగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు

పసలపూడిలో సినిమాషూటింగ్ ప్రారంభం

రాయవరం, జనవరి 3: మండలంలోని పసలపూడిలో బుధవారం అగ్నిహోత్రఫిలిమ్స్ పతాకంపై నిర్మిస్తున్న చిత్రం షూటింగ్ ప్రారంభమైంది. స్థానికసాయిబాబా ఆలయం వద్ద ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు క్లాప్‌కొట్టి చిత్రం షూటింగ్ ప్రారంభించారు. ఈసందర్భంగా దర్శకుడు ఆర్.సురేష్ మాట్లాడుతూ యాక్సన్ చిత్రంను కొత్త నటీనటులతో నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈచిత్రం రెగ్యూలర్ షూటింగ్ పసలపూడి, మాచవరం, సోమేశ్వరం, మాచవరం, రామచంద్రపురం పరిసర ప్రాంతాల్లో షూటింగ్ జరిపనున్నట్లు చెప్పారు. చిత్రం పేరును త్వరలో నిర్ణయిస్తామన్నారు. కార్యక్రమంలో రామచంద్రపురం డీఎస్పీ జేవీ సంతోష్, నటుడు కర్రి రామారెడ్డి, గాదంశెట్టిసూర్యనారాయణ, టీడీపీ మండలాధ్యక్షుడు కొవ్వూరి రాజగోపాలరెడ్డి పాల్గొన్నారు.

'చుండ్రు' కుటుంబానికి ప్రముఖుల పరామర్శ

కపిలేశ్వరపురం, జనవరి 3 : మండలంలోని వడ్లమూరులో చుండ్రు ఎస్వీ సత్యనారాయణమూర్తి కుటుంబసభ్యులను బుధవారం పలువురు ప్రముఖులు పరామర్శించారు. గ్రామానికి చెందిన చుండ్రు భూలోకవతి(90) సోమవారం ఆకస్మికంగా మృతిచెందారు. ఆమెకు 5గురు కుమారులు. రాజకీయ ప్రాధాన్యత సంతరించుకున్న ఈ కుటుంబంలో పెద్ద కుమారుడు సత్యనారాయణమూర్తి ఆలమూరు తాలూకా రైస్‌మిల్లర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు కాగా ఆఖరి కుమారుడు చిట్టిబాబు మాజీ జడ్పీటీసీగా పనిచేశారు. ఆయన భార్య మంగాయమ్మ, అల్లుడు నెక్కంటి శ్రీరాంజీలు గతంలో కపిలేశ్వరపురం ఎంపీపీలుగా పనిచేశారు. భూలోకవతి మృతికి చుండ్రు కుటుంబాలను ఎంపీపీ కాద వెంకటరాంబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ రెడ్డి ప్రసాద్, వైస్ ఎంపీపీ గజ్జరపు శ్రీహరిరావు, పారిశ్రామికవేత్త మేడపాటి రామలింగారెడ్డి, తదితర ప్రముఖులు పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.



భూలోకవతి (ఫైల్‌ఫొటో)

• సినిమా గైడ్

మండపేట:

సత్యశ్రీ	జవాన్
రాజారత్న	10
రాజారత్న మినీ	హలో
అంబికా	ఎంసీఏ
సప్తగిరి	ఒక్క క్షణం
సప్తగిరి మినీ	మళ్లీ రావా
విజయమహల్	2 కంట్రీస్
కృష్ణామహల్	మామా ఓ చందమామ

కపిలేశ్వరపురం:

అంగర శ్రీభీమేశ్వర	మిడిల్ క్లాస్ అబ్బాయ్
శ్రీవెంకట మాణిక్యాంబ	2 కంట్రీస్

సీఎం దూరదృష్టితోనే
జన్మభూమి రూప కల్పన

▸▸ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం - జేసీ మల్లిఖార్జున్



అర్తమూరులో జేసీని సన్మానిస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల, వీర్రెడ్డి



జన్మభూమి ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల

మండపేట జనవరి 3 : రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చేందుకు దూర దృష్టితో మా ఊరు జన్మభూమి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారని జిల్లా జాయింట్ కలెక్టర్ మల్లికార్జున్ అన్నారు. మండలం అర్తమూరులో బుధవారం గ్రామ ప్రత్యేకాధికారి బలుసు రవి ఆధ్వర్యంలో పెద్ద నూతి సెంటర్ వద్ద జన్మభూమి-మా ఊరు 5వ విడత కార్యక్రమాన్ని నిర్వహించారు. నోడల్ అధికారి మండపేట తహసీల్దార్ మేకా వెంకటేశ్వర్లు కార్యక్రమాన్ని నిర్వహించారు.

కార్యక్రమానికి ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, జేసీ, రామచంద్రపురం ఆర్‌డీవో హాజరయ్యారు. జన్మభూమి సందర్భంగా నిర్వహించిన సభలో ప్రభుత్వ శాఖల పని తీరుపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారా? సంక్షేమ ఫలాలు అందుతున్నాయా? అన్న విషయాలపై జేసీ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ప్రభుత్వ పథకాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలు, వైద్య ఆరోగ్య శాఖ సేవలు, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖల పథకాల గురించి ఆయా శాఖల అధికార్లు వివరించారు.

ఎమ్మెల్యే వేగుళ్ల మాట్లాడుతూ నియోజకవర్గంలోని అర్తమూరు, మాచవరం గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. వాటి స్థానే ఈ ఏడాది చివరికల్లా మిగిలిన 41 గ్రామాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. అర్తమూరు గ్రామంలో రూ.10 కోట్ల అభివృద్ధి పనులకు వరాలిచ్చారు. అర్తమూరులో అభివృద్ధి టీడీపీ హయాంలోనే జరిగిందని గత 10 ఏళ్లలో గత కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి చేసిందో రాష్ట్ర నాయకులుగా చెప్పుకుంటూ అభివృద్ధికి అడ్డుపడుతున్న నాయకులు సమాధానం చెప్పాలని ఆయన కోరారు. అభివృద్ధి చేసే టీడీపీ కావాలా? లేక అడ్డుకొనే పార్టీ నాయకులు కావాలా? అంటూ ప్రశ్నించారు.

అర్తమూరు గ్రామాభివృద్ధే తన జీవితాశయమని తన సొంత నిధులతో 1998 నుంచి చేసిన అభివృద్ధి పథకాలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వీర్రెడ్డి వివరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో డ్వాక్రా సంఘాలకు మంజూరైన రూ.16 లక్షల ఋణాన్ని అధికారులు, నేతలు పంపిణీ చేశారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన ఆటోను కూడా లబ్ధిదారుడికి జేసీ, ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సభలో రామచంద్రపురం ఆర్‌డీవో నక్క రాజశేఖర్, మండల ప్రత్యేక అధికారి కె బాబూరావు, జన్మభూమి ప్రత్యేక అధికారిణి సునీత, మండపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పంతంగి పద్మ, ఎంపీపీ గోసాల సుజాత, జెడ్‌పీటీసీ పిల్లి మీనా, మండపేట మండల ఉపాధ్యక్షుడు వైట్ల భాస్కరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ నూని వీర్రాజు, మండల జన్మభూమి కమిటీ సభ్యుడు అడబాల బాబ్జీ, ఏఎంసీ మాజీ చైర్మన్ రమేష్ రాజు, తాపేశ్వరం సొసైటీ అధ్యక్షుడు పడాల రామకృష్ణా రెడ్డి, కర్రి జంబయ్య, కార్యకర్తలు, జన్మభూమి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

▸▸ జేసీకి సన్మానం

జన్మభూమి-మా ఊరు గ్రామ సభలో పాల్గొనేందుకు తొలి సారిగా అర్తమూరు వచ్చిన జిల్లా జాయింట్ కలెక్టర్ మల్లికార్జున్‌ను బుధవారం గ్రంథాలయ సంస్థ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ప్రజా ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆర్‌డీవో రాజశేఖర్, ప్రత్యేకాధికారి సునీత, తహసీల్దార్ మేకా వేంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

మారేడుబాకలో

మండపేట మండలం మారేడుబాకలో బుధవారం జన్మభూమి మా ఊరు గ్రామ సభను స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేకాధికారి ఎంపీడీవో ఏ వెంకట లక్ష్మి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే వేగుళ్ల, ఎంపీపీ గోసాల సుజాత తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో జన్మభూమి నోడల్ బృందం అధికారులు, స్థానిక టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండపేటను అభివృద్ధి చేసింది టీడీపీ ప్రభుత్వం :ఎమ్మెల్యే వేగుళ్ల

మండపేట పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదే నని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. 5వ విడత జన్మభూమి-మా ఊరు గ్రామ సభలను బుధవారం పట్టణంలోని 22, 23, 24,25 వార్డుల్లో నిర్వహించారు. ఈ సభలకు వార్డు కౌన్సిలర్‌లు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే వేగుళ్ల, మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్ హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రత్యేకధికారిణి సునీత, మున్సిపల్ కమీషనర్ కాన్యాకుమారీ, మున్సిపల్ వైస్ ఛైర్మన్ గడి సత్యవతి, వార్డు కౌన్సిలర్‌లు సుబ్బారావు చౌదరి, ధర్మవరపు విజయ, చింతల రాజేశ్వరి, ముక్కా లోవ కుమారీ, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

▸▸ జీవన ప్రమాణాలు మెరుగుపర్చడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే వేగుళ్ల

రాయవరం, జనవరి 3: సమాజంలో ప్రతీకుటుబం ఆర్థిక ప్రగతి సాధించాలని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడమే లక్ష్యంగా చంద్రబాబు సర్కారు జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహిస్తుందని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని వెదురుపాక, రాయవరం గ్రామాల్లో జన్మభూమి మాఊరు గ్రామసభలు నిర్వహించారు. ఆయాగ్రామాల్లో జరిగిన జన్మభూమిగ్రామసభల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వెదురుపాక గతమూడున్నర సంవత్సరాలకాలంలో జరిగిన అభివృద్ధిని ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో వెదురుపాక, రాయవరం సర్పంచ్‌లు కె.సత్యప్రభ, పాలింగిచిన్నబాబు, ఎంపీపీ మాకనమీనాక్షి, వైస్‌ఎంపీపీ సత్తిహిమరాణి సావిత్రిదేవి,ఉపసర్పంచ్ టి.గంగాధరరెడ్డి, జన్మభూమి ప్రత్యేకాధికారి టీఎస్ సునీత,మండల ప్రత్యేక అధికారి ఎం.రామకోటేశ్వరరావు, తహసీల్దారు వి.సీత ఎంపీడీవో అడపా వెంకటలక్ష్మి, టీడీపీ నాయకులు కొవ్వూరి రాజగోపాలరెడ్డి, తమలంపూడి వెంకటరామారెడ్డి, సత్తివీరాఘవరెడ్డి, సత్తిశ్రీనివాసరెడ్డి,వడ్డాదిచిన్నకృష్ణంరాజు, వాసంశెట్టివీరాఘవులు, వివిధశాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



రాయవరం జన్మభూమిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగేశ్వరరావు

▸▸ 'పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం'



నిడసనమెట్టలో చంద్రన్న కానుకలు అందజేస్తున్న ఎంపీపీ రాంబాబు

కపిలేశ్వరపురం, జనవరి 3 : పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా సీఎం చంద్రబాబు ముందుకు సాగుతున్నారని ఎంపీపీ కాద వెంకటరాంబాబు అన్నారు. బుధవారం మండలంలోని నిడసనమెట్ట, వడ్లమూరు గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల వద్ద ఆయా గ్రామాల సర్పంచ్‌లు నందికోళ్ళ మంగరాజు, ఆతవ సత్యవతి సాంబశివరావు అధ్యక్షతన జన్మభూమి - మా ఊరు గ్రామ సభల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. కార్యక్రమంలో భాగంగా జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. సీఎం ప్రసంగాన్ని చదివి వినిపించారు. ఈ గ్రామసభల్లో పెన్షన్, రేషన్‌కార్డులు, హౌసింగ్, తదితర వాటికోసం ప్రజలు అధికారులకు దరఖాస్తులు అందజేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. కార్యక్రమాల్లో మండల ప్రత్యేకాధికారి ఎన్‌వీవీ రెడ్డి, జెడ్పీటీసీ జుత్తుగ సూర్యావతి, వైస్ ఎంపీపీ గజ్జరపు శ్రీహరిరావు, ఎంపీటీసీ వల్లూరి జానకిరత్నం, ఎంపీడీవో వి. అబ్రహాంలింకన్, తహసీల్దార్ సాయి సత్యనారాయణ, కార్యదర్శి వీర్రాజు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు, పాల్గొన్నారు.

ఎమార్పీఎస్ నాయకుల రాస్తారోకో

రాయవరం, జనవరి 3: ఎమార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ అరెస్టుకు నిరసనగా మండల కేంద్రమైన రాయవరంలో ఎమార్పీఎస్ నాయకులు బుధవారం రాస్తారోకో నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద కొద్దిసేపు రాస్తారోకో నిర్వహించిన అనంతరం ఏమార్పీఎస్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మల్లిపూడి శివకుమార్ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగను తెలంగాణ ప్రభుత్వం అరెస్టుచేయడం అమానుషం అన్నారు. మాదిగల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వచ్చేఎన్నికల్లో తగినబుద్దిచెప్పేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. ఈకార్యక్రమంలో యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు వై.గణేష్, కొమ్ము నారాయుడు, చంద్రమళ్ల ఉదయ్‌కుమార్, లంకజాన్, మచ్చాసూర్యారావు పాల్గొన్నారు.



రాయవరంలో రాస్తారోకో నిర్వహిస్తున్న ఎమార్పీఎస్ నాయకులు

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు

మండపేట జనవరి 3: భారత దేశంలో మొట్ట మొదట మహిళా ఉపాధ్యాయురాలుగా కాంత్రీ జ్యోతీ సావిత్రిభాయి పూలే 1848లో పాఠశాలను ప్రారంభించి మహిళలు చదువుకొనేలా ప్రోత్సహించారని ఏపీ బీసీ సంఘం జిల్లాధ్యక్షుడు కోన సత్యనారాయణ అన్నారు. సావిత్రి భాయి పూలే 187వ జయంతి వేడుకలను బుధవారం బీసీ సంఘ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు చింతల శీను, ముక్కా దాలియ్య, కాళ్ల ఆనంద్, గుత్తుల వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో పలువురి చేరిక

మండపేట జనవరి 3: మండపేట పట్టణానికి చెందిన 3వ వార్డు ఎస్సీ కాలనీకి చెందిన 200 మంది బుధవారం రాత్రి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వేగుళ్ల సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిని ఎమ్మెల్యే వేగుళ్ల సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వారి అభివృద్ధికి అనేక ఋణాలను అందిస్తుందన్నారు. పార్టీలో చేరిన వారిలో వైసీపీకి చెందిన గంధం శిరోమణి, కాంగ్రెస్ పార్టీకి చెందిన చాపల విశ్రాంతి, ఎస్సీ నాయకులు గంధం చిన్నా, సుందరపు పత్తిబాబు, గంధం వెంకన్న, తొత్తరమూడి ఇజ్రాయిల్, అయినవిల్లి రమణ, పలివెల నరేష్, కట్టా మహలక్ష్మీతో పాటూ 200 మంది పార్టీలో చేరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీప్రకాష్, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు వీ సాయికుమార్ బాబు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఉంగరాల రాంబాబు, పట్టణ తెలుగుయువత అధ్యక్షుడు సురేంద్ర, టీడీపీ కౌన్సిలర్‌లు మందపల్లి దొరబాబు, బండి గోవిందు, చుండ్రు సుబ్బారావు చౌదరి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే వేగుళ్ల సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ, కాంగ్రెస్ కార్యకర్తలు

కోడిపందేలపై దాడి: ఆరుగురి అరెస్టు

ఐ.పోలవరం, జనవరి 3: టి.కొత్తపల్లి పంటకాల్వగట్టుపై జరుగుతున్న కోడిపందేలపై ఐ.పోలవరం ఎస్‌ఐ టి.క్రాంతికుమార్ బుధవారం దాడి చేశారు. కోడిపందేలు ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారివద్దనుంచి రెండు పందెంకోళ్లు, రూ.7200 నగదు స్వాధీనం చేసుకున్నారు. సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ క్రాంతికుమార్ హెచ్చరించారు.

సంక్షేమ పథకాలకు ముఖ్యమంత్రి పెద్దపీట

» ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు » నియోజకవర్గంలోని పలు మండలాల్లో జన్మభూమి-మా ఊరు గ్రామసభలు» కాట్రేనికోనలో ప్రోటోకాల్ రగడ

కాట్రేనికోన జనవరి 3: సీఎం చంద్రబాబు సంక్షేమ పథకాలకు పెద్దపీట వేశారని ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు. బుధవారం దొంతుకుర్రులో స్థానిక సర్పంచ్ పెయ్యల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. దొంతుకుర్రులో పలువురికి కొత్త రేషన్‌కార్డులు అందించారు. 162మంది వివిధ సమస్యలపై దరఖాస్తు చేసుకున్నారు. కందికుప్పలో స్థానిక సర్పంచ్ మేకల వనితా అధ్యక్షతన జరిగిన జన్మభూమిలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు, టీడీపీ మండలాధ్యక్షుడు నడింపల్లి సుబ్బరాజు తొమ్మిదిమందికి కొత్తగా రేషన్‌కార్డులు, పలువురికి చంద్రన్నకానుకలు అందజేశారు. 184 మంది వివిధ సమస్యలపై దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆకాశం సత్యనారాయణమూర్తి, ఆకాశం శ్రీను, ఇసుకపట్ల వెంకటేశ్వరరావు, ఈ.రాంబాబు, వి.బుజ్జి, బండారు ఏసు, గంగుమళ్ల బాబ్జీ, నెల్లి పల్లారావు, ప్రత్యేకాధికారి జీపీపీ ప్రసన్న, ఎంపీడీవో డి.రాంబాబు, తహసీల్దార్ ఎన్.రమేష్ పాల్గొన్నారు.

ముమ్మిడివరంలో.. ముమ్మిడివరం నగర పంచాయతీ 19, 20వార్డుల్లో కమిషనర్ పి.రవివర్మ అధ్యక్షతన బుధవారం జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో చైర్‌పర్సన్ చెల్లి శాంతకుమారి పాల్గొని మాట్లాడారు. వ్యక్తిగత, సామాజిక సమస్యల పరిష్కారానికి ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా అధికారులే ప్రజలవద్దకు వచ్చి వారి సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశ్యంతోనే ఈ జన్మభూమి కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఆయా వార్డుల్లోని కౌన్సిలర్ యల్లమిల్లి సీతాలక్ష్మి, పిల్లి నాగరాజు వార్డులోని ప్రజల సమస్యలను వివరించారు. చంద్రన్న సంక్రాంతికానుక కిట్లను అందజేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెమొరీలో ప్రపంచస్థాయి ప్రతిభా అవార్డు సాధించిన గురుకుల పాఠశాల విద్యార్థిని జగడం జ్యోతికి చైర్‌పర్సన్ రూ.2వేలు బహుమతిగా అందించారు. కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ దివి మహాలక్ష్మి, కౌన్సిలర్లు జగతా గోవిందరావు, లోకినీడి వెంకటేశ్వరరావు, ములపర్తి బాలకృష్ణ, శీలం కృష్ణమూర్తి, నాయకులు చెల్లి అశోక్, దొమ్మేటి రమణకుమార్, దాట్ల బాబు, గొల్లపల్లి గోపి, బొక్కా రుక్మిణి, నడింపల్లి శ్రీనివాసరాజు, బీఎస్ఆర్ చౌదరి, మెండి కమల, తహసిల్దార్ ఎం.వీర్రాజు, ఆర్ఐ భారతి పాల్గొన్నారు. ముమ్మిడివరం మండలంలో కొమానపల్లి, ఠాణేల్లంక గ్రామాల్లో జరిగిన జన్మభూమి గ్రామసభల్లో దొరబాబు పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి కోటేశ్వరరావు, మండల ప్రత్యేకాధికారి డీవై నారాయణ పాల్గొని ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ పితాని సత్యనారాయణ, జడ్పీటీసీ శీలం సత్యనారాయణ, ఎంపీడీవో డి.రాంబాబు, తహసాల్దార్ ఎం.వీర్రాజు, అర్ధాని శ్రీనివాసరావు, చిక్కాల అంజి, కె.వెంకన్నబాబు, పొద్దోకు నారాయణరావు, జె.నాగేశ్వరరావు, పి.భారతీదేవి పాల్గొన్నారు.



కాట్రేనికోనలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుచ్చిబాబు



తాళ్లరేవులోని ఉప్పంగలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఐ.పోలవరంలో.. గుత్తెనదీవి, గోగుల్లంక గ్రామాల్లో సర్పంచ్‌లు అంగాని సీతారాం, ఇసుకపట్ల లక్ష్మి అధ్యక్షతన జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహించారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ రాజశేఖర్ సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, పెన్షన్లు అందిస్తున్నామన్నారు. ఆయా గ్రామాల్లో పశువైద్యశిబిరం, ప్రజారోగ్య శిబిరాలు ఏర్పాటుచేశారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో నియోజకవర్గ అభివృద్ధి అధికారి పి.కోటేశ్వరరావు, మండల ప్రత్యేకాధికారి ఎంఏ షంషి, మురమళ్ల డీసీ సాగిరాజు సూరిబాబు, ఇందుకూరి కేశవరామరాజు, ఎంపీడీవో కె.అప్పారావు, తహసీల్దార్ సీహెచ్ శివరామకృష్ణ, నీటిసంఘం అధ్యక్షుడు సాధనాల బాబూరావు, ఎంపీటీసీ గంగాబత్తుల సన్యాసిరావు, ఈవోపీఆర్డీ పి.హరికృష్ణ సత్యరెడ్డి, పంచాయతీ కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

తాళ్లరేవులో.. ఉప్పంగల, ఇంజరం గ్రామాల్లో జన్మభూమి-మాఊరు గ్రామసభలు సర్పంచ్‌లు మట్టపర్తి ఈశ్వరి, ఆకెళ్ల లలిత అధ్యక్షతన ప్రోగ్రాం కన్వీనర్ ఎంపీడీవో సీహెచ్.చినబాబు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాట్ల మాట్లాడుతూ పేదల ఆరోగ్యాల రక్షణకు ప్రభుత్వం కోట్లాదిరూపాయల్ని ఖర్చుచేస్తోందన్నారు. ప్రధానమంత్రి మంత్రిత్వయోజన ద్వారా గర్భిణిగా రిజిస్టరు చేయుంచుకున్న దగ్గరనుంచి (మొదటకాన్పు)బిడ్డపుట్టే వరకు వివిధ దశల్లో రూ.6000లు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలకు జమచేస్తోందన్నారు. ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా పేదలకు ప్రభుత్వాసుపత్రుల్లో ఉచిత వైద్యసేవలు, ఎక్స్‌రేలు, స్కానింగ్ సెంటర్ల ద్వారా సేవల్ని అందిస్తోందన్నారు. అనంతరం రేషన్‌కార్డులు, చంద్రన్నకానుక, ప్రతిభాఅవార్డు విద్యార్థులకు ట్యాబులు, స్కాలర్‌షిప్‌లు, ఐసీడీఎస్ బాండ్లు పంపిణీ చేశారు. ప్రజాసమస్యలపై ఫిర్యాదుల విభాగం, వైద్యఆరోగ్యం, వెటర్నరీ, స్త్రీసంక్షేమం, మత్స్యశాఖలు గ్రామసభల వద్ద స్టాల్స్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీఎమ్మెల్యే చెల్లి వివేకానంద, ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్ ఎల్.జోసఫ్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ సాగి సుబ్బరాజు, వేగేశ్న భాస్కరరాజు, ఎంపీటీసీ మేడిశెట్టి వెంకటలక్ష్మి, టీడీపీ మండలాధ్యక్షుడు దున్నా సత్యనారాయణ, కార్యదర్శి వాడ్రేవు వీరబాబు, ధూళిపూడి వెంకటరమణ, వేగేశ్న శ్రీనురాజు, పార్వతీశం, వుంగరాల వెంకటేశ్వరరావు, బోయిడి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొటోకాల్ పాటించలేదు: వైస్ ఎంపీపీ

కందికుప్ప, దొంతుకుర్రు గ్రామాల్లో బుధవారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమాలకు తనను అధికారులు పిలవలేదని మండలప్రజాపరిషత్ ఉపాధ్యక్షుడు కాశి హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు ప్రొటోకాల్ పాటించకపోవడం పట్ల తాను మనస్థాపానికి గురయ్యానన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్‌తోపాటు ఉన్నతాధికారులకు ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేశానని తెలిపారు.



ముమ్మిడివరంలో గర్భిణులకు సీమంతాలు



ఐ.పోలవరంలోని గుత్తెనదీవిలో గర్భిణులకు సీమంతాలు

సమాచారం

సావిత్రీబాయి పూలే జయంతి

ఐ.పోలవరం జనవరి 3: మహిళా తొలి ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలేను ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకుని ఆమె ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని పలువురు వక్తలు కోరారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో పాత ఇంజరం, వడ్డిచెరువు జడ్పీహెచ్ స్కూలువద్ద సావిత్రీబాయి పూలే 187వ జయంతిని జరుపుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎం ప్రసూన, యూటీఎఫ్ కార్యదర్శి కె.అరుణకుమారి, మండలశాఖ అధ్యక్షులు ఆర్.అప్పలస్వామి, కె.కల్పన, వి.శాస్త్రి పాల్గొన్నారు. అలాగే ఎస్‌టీయూ ఆధ్వర్యంలో కేశనకుర్రు మెయిన్‌స్కూలు వద్ద సావిత్రీబాయి జయంతి వేడుకలు నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ చైర్మన్ సత్తిరాజు, యు.వెంకట్రావు, ఎస్.బాలసుందర్, డి.నారాయణరావు, కె.గంగాభవానీ, ఎంవీ గ్రేస్, గుత్తుల వెంకటేశ్వరరావు, సీహెచ్ రామకృష్ణ పాల్గొన్నారు.

కాట్రేనికోనలో.. కందికుప్పలో సావిత్రీబాయి పూలే 187వ జయంతి సందర్భంగా స్థానిక జడ్పీ హైస్కూల్‌లో ఆమె విగ్రహానికి ఎస్‌టీయూ మండలాధ్యక్షుడు విళ్ల సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రీబాయి రచయిత్రిగా, సంఘసంస్కర్తగా సమాజానికి చేసిన సేవలు ఎనలేనివని, దేశంలో మహిళలకు ప్రత్యేక పాఠశాలల స్థాపన ఆమె కృషి ఫలితమేనని ఆయన అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం అమ్మాజీ, బాలాజీ, ఎస్‌టీయూ ప్రధాన కార్యదర్శి వీవీఆర్ వర్మ, బీఏ స్వామి, డీవీవీ మూర్తి, చిన్నారావు, రాములు, ఏఎస్ ప్రభాకరరావు, ఏడుకొండలు, రవికిరణ్, సతీష్, మణికంఠ, శివరామకృష్ణ, మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరంలో.. ముమ్మిడివరంలో దివ్యాంగుల భవిత పునరావాస కేంద్రంలో సావిత్రీబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సక్కు ట్రస్టు చైర్మన్ రెడ్డి గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ కుడుపూడి సూర్యనారాయణరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు దుప్పట్లు, మంచినీటి బాటిల్స్‌ను పంపిణీ చేశారు. ట్రస్టు చైర్మన్ గోపాలకృష్ణ మాట్లాడుతూ తన తల్లి జ్ఞాపకార్థం ట్రస్టుద్వారా పలు సామాజిక సేవాకార్యక్రమాలు అమలుచేస్తున్నామన్నారు. వివిధరంగాల్లో సామాజిక అభివృద్ధికి సేవలందిస్తున్న పలువురు వ్యక్తులకు ట్రస్టు తరపున అవార్డులు అందజేశారు.



ముమ్మిడివరంలో సావిత్రీబాయి జయంతి

● సినిమా గైడ్

ముమ్మిడివరం:

శ్రీవెంకటేశ్వర	**ఎంసీఏ**
శ్రీకృష్ణ	**హలో**

తాళ్లరేవు:

దేవి మహాల్	**ఆక్సిజన్**

'పదో పీఆర్‌సీ బకాయిలను చెల్లించాలి'

ముమ్మిడివరం, జనవరి 3: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పదో పీఆర్‌సీ బకాయిలను వెంటనే చెల్లించాలని ఎస్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి పీవీవీ సత్యనారాయణరాజు డిమాండు చేశారు. ముమ్మిడివరం బళ్లగేటుసెంటర్ పాఠశాలలో ఎం.లక్ష్మణకుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సత్యనారాయణరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది లక్షలమంది ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు పదో పీఆర్‌సీ బకాయి చెల్లించాల్సి ఉందన్నారు. వాటిని వెంటనే చెల్లించి బకాయి ఉన్న రెండు కరువు భత్యాలను కూడా వెంటనే చెల్లించాలని ఆయన డిమాండు చేశారు. 11వ పీఆర్‌సీకి కమిషన్ నియమించి స్పెషల్ టీచర్స్‌కు నోడల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని, హెల్త్‌కార్డుల ద్వారా అన్నిరకాల వైద్యసేవలు అందించాలని ఆయన కోరారు. ఈసందర్భంగా సమావేశం సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళా ఉపాధ్యాయులందరినీ అభినందించారు. సమావేశంలో పి.హిమబిందు, ఎంహెచ్ అబ్బాస్, వీకే పల్లంరాజు, ఎ.పార్థశ్రీనివాస్, బి.వేణుగోపాల్, వి.రవికుమార్, జె.శ్రీధర్, ఎ.మల్లేశ్వరరావు, పి.రాంబాబు, ఎ.సూర్యమోహన్, కేఎల్‌వీ త్రిమూర్తులు, వైఎస్‌వీపీ చిట్టిబాబు, పి.వెంకటేశ్వరరాజు, ఏవీవీ సత్యనారాయణ, బి.విజయలక్ష్మి పాల్గొన్నారు.

'దోషులను శిక్షించాలి'

ముమ్మిడివరం, జనవరి 3: మహారాష్ట్రలో భీమాకోర్‌గావ్ ఉత్సవాలపై మతోన్మాదులు జరిపిన దాడికి మహారాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని రిపబ్లికన్ పార్టీ సభ్యులు డిమాండు చేశారు. నగర పంచాయతీ కార్యాలయ ఆవరణలో చీకురుమిల్లి శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం ఆర్‌పీఐ సమావేశం జరిగింది. బ్రాహ్మణ పీష్వా పాలనపై మోహర్ సైన్యం పోరాడి విజయం సాధించి 200 ఏళ్లు పూర్తైన సందర్భంగా మోహర్‌లు చేస్తున్న విజయోత్సవంపై బీజేపీ మతోన్మాదులు దాడి చేయడం దారుణమన్నారు. దుండగులను వెంటనే అరెస్టుచేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో పాము రాజేంద్రప్రసాద్, డి.ఆంజనేయులు, మెల్లం అంబేద్కర్, పీవీ చక్రవర్తి, ప్రసాదరావు పాల్గొన్నారు.

జి.వేమవరం ఉపసర్పంచ్ టీడీపీకి రాజీనామా

తాళ్లరేవు, జనవరి 3: జి.వేమవరం ఉపసర్పంచ్ నీలపాల శ్రీనివాసరావు టీడీపీకి రాజీనామా చేసినట్లు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13ఏళ్లుగా టీడీపీలో కష్టపడి పనిచేశానని, పార్టీలో ప్రస్తుతం స్వార్థం పేరుకుపోయిందని, పార్టీలో ఇమడలేకపోతున్నానని ఆయన అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో పార్టీలో పయనించలేనని అన్నారు. దీంతో పార్టీకి రాజీనామా చేసినట్లు ఎమ్మెల్యే సుబ్బరాజుకు తెలియజేసినట్లు శ్రీనివాసరావు చెప్పారు.

హోటళ్లలో ఆహార పదార్థాల తనిఖీ

పెద్దాపురం రూరల్, జనవరి 3: పట్టణంలో హోటల్ వెంకటేశ్వరలో మున్సిపల్ శానిటరీ అధికారి డేవిడ్‌రాజు బుధవారం తనిఖీలు చేశారు. బుధవారం ఆంధ్రజ్యోతిలో వచ్చిన సాంబారులో ప్లాస్టిక్ వ్యర్థాలు అనే కథనానికి ఆయన స్పందించారు. ఆహార పదార్థాలు వండే సమయంలో జాగ్రత్తలు పాటించాలని లేకపోతే చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. పరిస్థితి పునరావృతం కాకుం డా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



సమాచారం



సంప్రదాయ క్రీడలపై మక్కువ పెంచుకోవాలి

● ఏఎంసీ చైర్మన్ ముత్యాల రాజబ్బాయి

పెద్దాపురం రూరల్, జనవరి 3: సంప్రదాయ క్రీడల పట్ల యువత మక్కువ పెంచుకోవాలని ఏఎంసీ చైర్మన్ ముత్యాల వీరభద్రరావు (రాజబ్బాయి) అన్నారు. మండలంలోని ఆర్‌బీ పట్నంలో గ్రామ యూత్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసికోల్లాసం కలుగుతుందన్నారు. నియోజకవర్గస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు సుమారు 30 జట్లు వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. సుమారు 10 రోజులపాటు పోటీలు జరుగుతాయని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కల్యూరి శ్రీనివాస్, సర్పంచ్ వల్లపు బంగారమ్మ, యూత్ సభ్యులు తదిరులు పాల్గొన్నారు.

30 లీటర్ల సారా స్వాధీనం

పెద్దాపురం రూరల్, జనవరి 3: పెద్దాపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌పరిధిలో బుధవారం నిర్వహించిన దాడుల్లో 30 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్టు సీఐ పి.నాగభూషణం తెలిపారు. ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్టు తెలిపారు.

మానసిక దివ్యాంగులకు దుప్పట్ల పంపిణీ

సామర్లకోట జనవరి 3: సామర్లకోట సిరి మానసిక దివ్యాంగ విద్యార్థులు 70 మందికి భాష్యం 10వ తరగతి విద్యార్థులు దుప్పట్లు పంపిణీ చేశారు. శీతాకాలంలో మానసిక దివ్యాంగుల రక్షణకు తమ విద్యాసంస్థల విద్యార్థులు దుప్పట్ల పంపిణీకి ముందుకు రావడం సమాజ సేవ పట్ల స్పందించడం అభినందనీయమని ఆ విద్యా సంస్థల ప్రిన్సిపాల్ సూర్య, రామకృష్ణ, వి.గోవిందరాజులు అన్నారు. కార్యక్రమంలో సిరి విద్యాసంస్థల కరస్పాండెంట్ డి.గోపిదేవి తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

సామర్లకోట:

జయలక్ష్మి-1	**ఒక్క క్షణం**
జయలక్ష్మి-2	**2 కంట్రీస్**
సత్యకృష్ణ	**ఆక్సిజన్**
విఘ్నేశ్వర	**ఎంసీఏ**

పెద్దాపురం:

లలిత	**స్పైడర్**
శ్రీలలిత	**కథలో రాజకుమారి**
శోభ	**స్పైడర్**
వీరభద్ర	**జై లవకుశ**

సమస్యల పరిష్కారానికి 'జన్మభూమి' దోహదం





పెద్దాపురం, సామర్లకోటలో జన్మభూమి మా ఊరు నిర్వహిస్తున్న చిత్రం

పెద్దాపురం రూరల్, జనవరి 3: ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు జన్మభూమి మా ఊరు ఎంతగానో దోహదపడుతుందని మున్సిపల్ చైర్మన్ రాజాసూరిబాబురాజు అన్నారు. పట్టణంలో 9,10, 11,12 వార్డుల్లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ కొరుపూరి రాజు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు రంధి సత్యానారాయణ (సత్తిబాబు) మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలను పటిష్ఠంగా అమలుచేస్తున్న ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానులు, పింఛన్లు, రేషన్‌కార్డులను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బీఆర్ శేషాద్రి, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ బొడ్డు బంగారుబాబు, టీడీపీ పట్టణ కార్యదర్శి తూతిక రాజు, కౌన్సిలర్లు త్సలికి సత్యభాస్కరరావు, బేదంపూడి సత్తిబాబు, కొయ్యన రాజు, కురసాల సూర్యావతి, తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిని సద్వినియోగం చేసుకోవాలి

జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్యేకాధికారి బీకే మల్లిఖార్జున కోరారు. మండలంలోని చదలాడ, ఉలిమేశ్వరం గ్రామాల్లో ఎంపీడీవో పి.వసంతమాధవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించేందుకు ఈకార్యక్రమం చక్కని వేదికన్నారు. తహసీల్దార్ ఆధ్వర్యంలో తాటిపర్తి, చంద్రమాంపల్లి గ్రామాల్లో జన్మభూమి నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రా గాల మాణిక్యాంబ, కురుమెళ్ల కల్యాణి, దాసు శివబాబు, ఉపసర్పంచ్ కోడిగుడ్డు త్రిమూర్తులు, పేకేటి వెంకటేశ్వరరావు (దొరబాబు) తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి జన్మభూమి దోహదం: జడ్పీటీసీ

సామర్లకోట, జనవరి 3: గ్రామాలలో సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం జన్మభూమి మా ఊరు అమలు చేస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ గుమ్మళ్ల విజయలక్ష్మి, ఎంపీపీ గొడత మార్త అన్నారు. సామర్లకోట కాపవరం, పి.వేమవరంలో నిర్వహించిన గ్రామసభలకు ముఖ్య అతిథిగా జడ్పీటీసీ ఎంపీపీ హాజరయ్యారు. తహసీల్దార్ ఎల్.శివకుమార్, ఎంపీడీవో బి.నాగేశ్వరరావు, ఈవోపీఆర్డీ సీహెచ్.జగ్గారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ముందుగా జన్మభూమి ప్రతిజ్ఞ నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కడప జిల్లా పులివెందల నుంచి ప్రసంగించిన ప్రసారాన్ని ప్రత్యేక స్క్రీన్‌లు ఏర్పాటు చేసి ప్రదర్శించారు. అనంతరం సుమారు 70మంది బాలికలకు విద్యా ప్రోత్సాహకంలో భాగంగా ఉపకారవేతనాలను జడ్పీటీసీ, ఎంపీపీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆకునూరి సత్తిబాబు, ఐకెపి ఏపీఎం జగదీశ్వరి, వ్యవసాయాధికారి శామ్యూల్‌జాన్, పశువైద్య సహాయ సంచాలకుడు డాక్టర్ వై.శ్రీనివాసరావు, సర్పంచ్ మాణిక్యం, పోలవరపు చక్రవర్తి, ఎంఈవో కె.వి.రమణమ్మ, మండల ఇంజనీర్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు చేరువగా ప్రభుత్వ పథకాలు: చైర్‌పర్సన్

సామర్లకోట జనవరి 3: పేదలకు మరింత చేరువగా ప్రభుత్వ పథకాలు అందించేందుకు జన్మభూమి మా ఊరు కార్యక్రమాలు ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మపర్సన్ మన్యం పద్మావతి తేన్నారు. జన్మభూమి మా ఊరు 2వ రోజు గ్రామసభలు గణపతినగరం వాటర్‌ట్యాంకుల వద్ద ఉప్పువారివీధి రామాలయం వద్ద మున్సిపల్ కమిషనర్ సీహెచ్.వెంకటేశ్వరరావు, మేనేజర్ కె.డబ్లు. జయకర్ అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా జన్మభూమి ప్రతిజ్ఞ, అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్వహించారు. గృహ నిర్మాణం, పింఛన్లు, డ్వాక్రా రుణాలు, వ్యక్తిగత రుణాలు వంటి అంశాలపై దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్‌చైర్మన్ యార్లగడ్డ రవిచంద్రప్రసాద్, మన్యం చంద్రరావు, ఊబా జాన్‌మోజెస్, కోడేల అర్జునరావు, బడుగు శ్రీకాంత్, అందుగుల జార్జిచక్రవర్తి, ఐసీడీఎస్ ప్రతినిధులు మంగ, నళిని, మణి తదితర మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన పెంపొందించాలి

మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న కమిషనర్ వెంకటేశ్వర్లు

సామర్లకోట, జనవరి 3: స్వచ్ఛ భారత్ పనితీరును మున్సిపాలిటీల వారీగా తెలుసుకునేందుకు కేంద్ర అధికారుల బృందం స్వచ్ఛ సర్వేక్షణ్ పేరిట సామర్లకోటలో సర్వే చేయనున్నందున స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ప్రజలలో అవగాహన పెంపొందించాలని మున్సిపల్ కమిషనర్ సీహెచ్.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. సామర్లకోటలోని మున్సిపల్ ప్రధానోపాధ్యాయులు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్‌లు తదితర మున్సిపల్ అధికారులతో అవగాహన కార్యక్రమం కమిషనర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ పరిశీలన దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలలో 4041 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు పాల్గొంటున్నందున కేంద్ర బృందం ఈ నెల 20 నుంచి ప్రతీ మున్సిపాలిటీని సందర్శించి ర్యాంకింగ్ ఇస్తారన్నారు. మొత్తం నాలుగు వేల మార్కులకు 1400 మార్కులు చెత్త సేకరణ తడి, పొడి చెత్త వేరుచేయడం కంపోస్టుయార్డుకు తరలించడం అంశాలపై పరిశీలిస్తారన్నారు. 1200 మార్కులకు క్షేత్ర పరిశీలనకు 1400 మార్కులు ప్రజల స్పందనకు కేటాయిస్తారన్నారు. కమ్యూనిటీ, పబ్లిక్ టాయిలెట్లు పరిశుభ్రంగా అందుబాటులో ఉంటాయా పురసేవను మీ సమస్యల పరిష్కారం కోసం వినియోగిస్తున్నారా అనే అంశాలపై స్వచ్ఛభారత్ మిషన్ బృందం ప్రజల నుంచి సమాచారాన్ని సేకరిస్తారన్నారు. ప్రజలలో పాజిటివ్‌గా స్పందించేలా సామర్లకోట మున్సిపాలిటీకి మెరుగైన ర్యాంకింగ్ ఇచ్చేలా ప్రధానోపాధ్యాయులు, కళాశాల ప్రిన్సిపాల్‌లు ప్రత్యేక అవగాహన పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో ప్రసన్నరాజు, సుగుణరాజు, మున్సిపల్ లైజన్ అధికారులు శ్రీహరి, ప్రధానోపాధ్యాయులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శారద తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సీమంతాలు

సామర్లకోట, జనవరి 3: పోషకాహార విలువలపై అందరూ అవగాహన పెంపొందించుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని రూపొందించేందుకు కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మన్యం పద్మావతి అన్నారు. గణపతినగరం, వాటర్‌ట్యాంకుల వద్ద జన్మభూమి మా ఊరు గ్రామసభల అనంతరం ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు సామూహిక అన్నప్రాసనలు మున్సిపల్ చైర్‌పర్సన్ నిర్వహించారు. ఐసీడీఎస్ ప్రతినిధులు నళిని, మణి ఆధ్వర్యంలో గర్భిణులకు పూలు, పండ్లు, నూతన వస్త్రాలు, గాజులు, పోషకాహార కిట్లను అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మన్యం చంద్రరావు, బడుగు శ్రీకాంత్, కోడేల అర్జునరావు, మున్సిపల్ టిపిఎస్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు టీడీపీకే సాధ్యం

పెద్దాపురం రూరల్, జనవరి 3: ప్రజా సంక్షేమ పథకాల అమ లు టీడీపీకే సాధ్యమని ఎంపీపీ గుడాల రమేష్ అన్నారు. బుధవారం మండలంలోని ఆర్‌బీ కొత్తూరులో ఆయన చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. ప్రతీ పేదవాడు సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలని ప్రభుత్వ కానుకలను అందజేస్తోందని చెప్పారు. అనంతరం లబ్ధిదారులకు సరుకులు పంపిణీ చేశారు. శిరివాడలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మిల సుబ్బారావు చంద్రన్న కానుకలను అందజేశారు. కార్యక్రమంలో తెలుగు యువత మండలాధ్యక్షుడు నూనే రామారావు, ఎంపీటీసీ ముప్పిడి చిలకమ్మ, శిరివాడ సర్పంచ్ బూరాడ రాఘవమ్మ, అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి



పెద్దాపురం రూరల్, జనవరి 3: విద్యార్థులు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ బేతినీడి శ్రీనివాసరావు అన్నారు. దివిలి కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ డెవలప్‌మెంట్ (సీఈడి) ఆధ్వర్యంలో వ్యాపార రంగ నైపుణ్యాలపై బుధవారం ఆయన మాట్లాడారు. విద్యార్థులు చదువుకునే సమయం నుంచి నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. దేశాభివృద్ధిలో పా రిశ్రామకవేత్తలు ఎంతో కీలకమన్నారు. పారిశ్రామికవేత్తలుగా తయారుకావడానికి శిక్షణతోపాటు వనరులు, ప్రాజెక్ట్ రిపోర్టులు ఎలా తయారు చేయాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ శర్మ, ఏవో కేఆర్ సందీప్ ఈవో జెన్నిబాబు, ఏసీవో పెదకాపు, టీపీవో రాఘవేంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని యువకుడి మృతి

సామర్లకోట జనవరి 3: సామర్లకోట- పిఠాపురం రైల్వే లైన్ పట్టాలు దాటుతున్న యువకుడిని రైలు ఢీకొనడంతో బుధవారం రాత్రి అక్కడికక్కడే మృతిచెందాడు. గుర్తు తెలియని మృతుడి వయస్సు 20 ఏళ్లు ఉండవచ్చని పోలీసులు తెలిపారు. సామర్లకోట ఐదు తూముల వద్ద జరిగిన సంఘటనపై రైల్వే హెచ్ సీ విజయ్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైల్వే డీఆర్ఎం సామర్లకోట తనిఖీలు

సామర్లకోట జనవరి 3: సామర్లకోట రైల్వే స్టేషన్‌లో బుధవారం రైల్వే డీఆర్ఎం ధనుంజయులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ నెల 5న రైల్వే జనరల్‌మేనేజర్ రాజమహేంద్రవరం, సామర్లకోట, కాకినాడ రైల్వేస్టేషన్లు సందర్శించనున్న దృష్ట్యా ముందుగా డీఆర్ఎం ధనుంజయులు ఈ తనిఖీలు నిర్వహించారు. 2వ నెంబర్ ఫ్లాట్‌ఫారం శివారున ప్రత్యేక సెలూన్ రైలు దిగిన డీఆర్ఎం ధనుంజయులు తదితర రైల్వే ఉన్నతాధికారుల బృందం ప్రత్యేక ట్రాలీలలో అయిదు తూముల జంక్షన్ వరకు పర్యటించి ట్రాక్ సామర్థ్య తీరును డీఆర్ఎం పరిశీలించారు. అనంతరం రైల్వేస్టేషన్ ఆవరణలోని నెం.2, నెం.1 ప్లాట్‌ఫారంలను క్షుణ్ణంగా పరిశీలించారు. రైల్వే పార్శిల్ కార్యాలయ షెడ్లను అధునాతనంగా తీర్చిదిద్దాలని ఆయన ఆదేశించారు. ప్లాట్‌ఫారంపై చేపల రవాణాకు తరలించే వాహనాలను తొలగించాలన్నారు. రిజర్వేషన్ కౌంటర్ల వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక కౌంటర్ల ఏర్పాట్లను నిర్వహించాలన్నారు. అనంతరం డీఆర్ఎం ఉన్నతాధికారుల బృందం సామర్లకోట రెండు కిలోమీటర్ల దూరంలో గల విద్యుత్ సబ్‌స్టేషన్‌ను పరిశీలించింది. రైల్వే జీఎం ఈ నెల 5న ఈ సబ్‌స్టేషన్‌ను పరిశీలించనున్నందున తగిన ఏర్పాట్లపై పరిశీలించారు. ఈ సందర్భంగా రైల్వే డీఆర్ఎం వెంట సీనియర్ డీఓఎం శ్రీనివాస్, సీనియర్ డీఈఎన్ కోఆర్డినేషన్ డివివిఎస్.రాజు, ఏఈ ఎన్.శేషు ఎడీఆర్ఎం.రామరాజు, నార్త్ డీఈఎన్ రామారావు, సీనియర్ డీవోఎం చైతన్య, డీఎస్‌టీఈ ఎన్ఆర్.విఠల్, సీనియర్ డీఈ ఎలక్ట్రికల్ ఎన్.వరప్రసాద్, స్టేషన్ మేనేజర్ శాస్త్రి, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

అంబాజీపేట, జనవరి 3: దివంగత నేత, మాజీ మంత్రి మెట్ల సత్యనారాయణరావు జయంతి సందర్భంగా అమలాపురంలోని మెట్ల స్వగృహంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు సొసైటీ అధ్యక్షులు గణపతి వీరరాఘవులు తెలిపారు. కంటి, గుండె, ఉపిరితుత్తులు, షుగర్, ఎముకలు, కీడ్నీ, దంత వైద్యంతో పాటు స్త్రీలకు సంబంధించిన వ్యాధులు, చెవి, ముక్కు, గొంతు వ్యాధులపై పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను అందిస్తారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ప్రజాసమస్యల పరిష్కార వేదిక జన్మభూమి

» ఎమ్మెల్యేలు పులపర్తి నారాయణమూర్తి, గొల్లపల్లి సూర్యారావు » నియోజకవర్గంలోని పలు మండలాల్లో జన్మభూమి-మా ఊరు గ్రామసభలు

మామిడికుదురు జనవరి 3:. ప్రజాసమస్యల పరిష్కార వేదికగా జన్మభూమి కార్యక్రమం నిలుస్తోందని ఎమ్మెల్యేలు గొల్లపల్లి సూర్యారావు, పులపర్తి నారాయణమూర్తి పేర్కొన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమం మండలంలోని మామిడికుదురు, ఈదరాడ, కొమరాడ, పెదపట్నం గ్రామాల్లో బుధవారం జరిగింది. ఈదరాడలో జరిగిన కార్యక్రమంలో రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు పాల్గొని గృహనిర్మాణపత్రాలు, పెన్షన్లు, చంద్రన్న బీమా, ఉపకార వేతనాలు పంపిణీచేశారు. పెదపట్నంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నారాయణమూర్తి పాల్గొని పెన్షన్లను, రేషన్‌కార్డులను పంపిణీచేశారు. ఆయాకార్యక్రమాల్లో ఎంపీపీ మద్దాల సావిత్రి, సర్పంచ్‌లు గంధం సూర్యనారాయణ, ఎంపీటీసీలు మెండా సత్యవతి, యెరుబండి లక్ష్మయ్య, యాండ్ర వీరబాబు, మద్దాల కృష్ణమూర్తి, సూదాబాబ్జి, ఈలి శ్రీనివాస్, బోనం నాగేశ్వరరావు, భూపతిరాజు ఈశ్వరరాజువర్మ, అధికారులు పాల్గొన్నారు.

పి.గన్నవరంలో.. మొండెపులంకలో సర్పంచ్ గూడాల వెంకటరమణ అధ్యక్షతన జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి పాల్గొని మాట్లాడారు. సీఎం చంద్రబాబు పాలనలోనే గ్రామీణప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. నిర్వహించారు. తొలుత చంద్రబాబు ప్రసంగం, ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. గర్భిణులకు సీమంతాలు, వైద్యఆరోగ్యశాఖ, పశువైద్యశాఖ, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో శిబిరాలు ఏర్పాటుచేశారు. లంకలగన్నవరంలో కొపనాతి సీతారామస్వామి అధ్యక్షతన జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి జిల్లా టీడీపీ అధ్యక్షుడు నామన రాంబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, పింఛన్లకు ఎంపికైన లబ్ధిదారుల వివరాలు వెల్లడించారు. జన్మభూమి కార్యక్రమాల వద్ద రాజమహేంద్రవరం వి.శ్రీనివాస్ కళాజాత ఆధ్వర్యంలో బుర్రకథలు ఏర్పాటుచేశారు. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ కార్యనిర్వాహక రాష్ట్ర కార్యదర్శి డొక్కానాథ్‌బాబు, ఎంపీపీ


పి.గన్నవరంలో రేషన్‌కార్డులు అందిస్తున్న పులపర్తి, నామన


మామిడికుదురులోని కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్లపల్లి

సంసాని లక్ష్మీగౌరి, తహసీల్దార్ డి.సునీల్‌బాబు, ఎంపీడీవో ఎం.ప్రభాకరరావు, హౌసింగ్ డీఈ ఎంజీకే నాగరాజు, ప్రత్యేకాధికారి సుగుణకుమారి, ఏడీఏ బి.నాగకుమార్, ఎంపీటీసీలు కేతా వెంకటేశ్వరరావు, పైడి బుజ్జి, యర్రంశెట్టి నాగేశ్వరరావు, సీడీపీవో శ్రీలక్ష్మి, ముచ్చర్ల సాయి, ఆరుమిల్లి లాల్‌బాబు, గనిశెట్టి కేదారేశ్వరరావు, శేరు శ్రీనుబాబు, కట్టా అబ్బు పాల్గొన్నారు.

అయినవిల్లిలో.. పోతుకుర్రు, క్రాప, శంకరాయగూడెం గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి మాట్లాడుతూ ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు కృషిచేస్తోందని, ప్రజలు అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సలాది పుల్లయ్యనాయుడు, జడ్పీటీసీ గంగుమళ్ల అన్నపూర్ణ, మద్దాల సుబ్బారావు, టీడీపీ అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాస్, సయ్యపరాజు సత్యనారాయణరాజు, బొబ్బలి రాంబాబు, నేదునూరి వీర్రాజు, ఎంపీడీవో బండారు సూరన్న, ప్రత్యేకాధికారి భాస్కరరెడ్డి పాల్గొన్నారు.

అంబాజీపేటలో.. ఇరుసుమండ, పుల్లేటికుర్రు గ్రామాల్లో జన్మభూమి- మా ఊరు కార్యక్రమాలను ఆయా సర్పంచ్‌లు


అంబాజీపేటలో రైతులకు మందుల పంపిణీ దృశ్యం


అయినవిల్లిలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే పులపర్తి

చిన్నం లక్ష్మి, కాండ్రేగుల గోపాలకృష్ణల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దాసరి సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యుడు బొంతు పెదబాబు మాట్లాడుతూ పార్టీలు, కుల మతాలకు అతీతంగా సీఎం చంద్రబాబు రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్నారన్నారు. పుల్లేటికుర్రు గ్రామం ఎంపీ పండుల రవీంద్రబాబు దత్తత తీసుకోవడంతో అభివృద్ధి చెందిందని సర్పంచ్ గోపాలకృష్ణ అన్నారు. గ్రామంలో మంచినీరు, రహదారులు, మౌళిక వసుతలను కల్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పశుసంవర్ధ శాఖా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి దుర్గాప్రసాద్, ఎంపీడీవో టి.ఎస్.విశ్వనాథ్, తహసీల్దార్ ఎ.శ్రీనివాస్, ఆత్మా కమిటీ ఛైర్మన్ పబ్బినీడి రాంబాబు, టీడీపీ మండలాధ్యక్షుడు గణపతి బాబులు, సొసైటీ అధ్యక్షుడు యనమదల సోమచంద్రరావు, ఎంపీటీసీలు వాసంశెట్టి పల్లంశెట్టి, నేదునూరి వెంకరటమణబాబు పాల్గొన్నారు.

ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు

మామిడికుదురులో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆల్‌కేస్ట్ కాలనీకి చెందిన పలువురు జన్మభూమి కమిటీవారు ఇష్టారాజ్యంగా వ్యవహరించి అర్హులైనవారికి మొండిచేయి చూపిస్తున్నారని ఆరోపించారు. గత జన్మభూమిలో పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకుంటే ఇప్పటివరకు పెన్షన్ మంజూరు కాలేదని గ్రామానికి చెందిన నయినాల సత్యనారాయణమూర్తి సమావేశం దృష్టికి తెచ్చారు. అదేవిధంగా 80శాతం అంగవైకల్యం ఉన్న తమ కుమార్తెకు వికలాంగ పెన్షన్ మంజూరుకాలేదని చెల్లింగి శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తంచేశారు. దీనిపై జడ్పీటీసీ విత్తనాల మాణిక్యాలరావు స్పందిస్తూ వెంటనే అర్హులైనవారందరికీ సంక్షేమపథకాలు అందేలా అధికారులు కృషిచేయాలని కోరారు.

సమాచారం

బాధితులకు ఆర్థికసాయం



పి.గన్నవరం, జనవరి 3: అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో రూ.10వేలు ఆర్థికసాయం బుధవారం అందజేశారు. ముంగండలో ఎలుగుబండి నాగేశ్వరరావు తాటాకిల్లు ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో దగ్ధమైంది. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి రూ.10వేలు ఆర్థికసాయం, దుప్పట్లు, బియ్యం తదితర వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో యేడిద శ్రీను, మైపాల తాతాజీ, ఎంపీటీసీ పిండి వరదరాజు, సుంకర బాలాజీ, యేడిది చిన్ని, గంధ్రోతు కృష్ణమూర్తి, సాయిగణపతి ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

బాధితులకు శివాజీ పరామర్శ

పి.గన్నవరం, జనవరి 3: పి.గన్నవరంలో మృతిచెందిన వ్యాపారి అడ్డగళ్ల అచ్యుతచంద్రబోస్ కుటుంబాన్ని బుధవారం ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ పరామర్శించి సానుభూతిని వ్యక్తంచేశారు. అలాగే యర్రంశెట్టివారిపాలెంకు చెందిన యర్రంశెట్టి సూర్యనారాయణ కుమారులైన రాజబాబు, చిట్టిబాబు, దుర్గాప్రసాద్‌ను జిల్లా టీడీపీ అధ్యక్షుడు నామన రాంబాబు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్‌బాబు పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు. కోట రామ్మోహనరావు, పమ్మి అర్జునరావు, సంసాని పెద్దిరాజు, మేడిద సాయిబాబు, కాకర శ్రీనివాసరావు, ఎన్X .చంటి, పోతుమూడి చినబాబు, దాకే కుమారస్వామి పాల్గొన్నారు.

రెవెన్యూ ఉద్యోగులకు అభినందనలు

పి.గన్నవరం, జనవరి 3: గత నెల 28నుంచి 30వ తేదీవరకు జరిగిన రెవెన్యూ క్రీడల్లో పి.గన్నవరానికి చెందిన పలువురు ఉద్యోగులు విజయం సాధించారు. ఈ సందర్భంగా వారిని తహసీల్దార్ డి.సునీల్‌బాబు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. రాజులపాలెం వీఆర్‌వో ఎంఎస్ రాయుడు చెస్, క్యారమ్, బాస్కెట్‌బాల్, బాల్ బాడ్మింటన్‌లకు సంబంధించి నాలుగు కప్పులు సాధించారు. అలాగే ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ వీవీఎస్ మూర్తి కబడ్డీ, బాల్‌బ్యాడ్మింటన్‌లో కప్పులు సాధించారు. వీఆర్‌ఏ పుష్పరాజు కబడ్డీలో ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా వీరిని రెవెన్యూ సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జి.వెంకటరత్నం, వై.రమాకుమారి, సీనియర్ అసిస్టెంట్ ఎన్.శ్రీనివాస్, సర్వేయర్ ఎం.శ్రీను, దేశిరాజు సీతారామయ్య పాల్గొన్నారు.

● సినిమా గైడ్

తాటిపాక:	
శ్రీనివాసా	**టైగర్ జిందా హై**
శ్రీలక్ష్మి	**ఎంసీఏ**
పద్మప్రియ	**పడిపోయానే నీ మాయలో**
వెంకటేశ్వర	**ఇఈ**
అన్నపూర్ణ	**హలో**
అంబాజీపేట:	
వీరభద్ర	**ఒక్కక్షణం**

లక్ష్మీనరసింహస్వామికి లక్ష తులసి పూజ


లక్ష తులసిపూజ నిర్వహిస్తున్న భక్తులు

మామిడికుదురు, జనవరి 3: ఈదరాడలోని లక్ష్మీనరసింహస్వామికి లక్ష తులసి పూజ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ధనుర్మాసాన్ని పురస్కరించుకుని స్వామివారికి విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, మండపారాధన, హోమం, లక్ష తులసిపూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. 40మంది భక్తదంపతులు పూజాకార్యక్రమాలు నిర్వహించారు. పై కార్యాక్రమాలన్నీ ఆలయ అర్చకులు మేడూరి వల్లీనాధ్‌దీక్షితులు ఆధ్వర్యంలో అంగరంజనీకుమార్ పర్యవేక్షణలో జరిగాయి. అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

అంబాజీపేట, జనవరి 3: తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయిపూలే సేవలు అభినందనీయమని మహిళా శక్తి జాతీయ కన్వీనర్ కొంకి రాజామణి అన్నారు. సావిత్రీబాయి జయంతి సందర్భంగా కె.పెదపూడి పాఠశాలలో హెచ్.ఎం సీవీ.ప్రభాకరరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళర్పించారు. ఈ సందర్భంగా రాజామణి మాట్లాడుతూ సావిత్రీబాయి జయంతిని అంతర్జాయతీ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని కోరారు. సావిత్రిబాయి పూలే, జ్యోతిరావు పూలే చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చాలన్నారు. అలాగే తొండవరం, అంబాజీపేట జడ్పీ హైస్కూల్స్‌లో సావిత్రిబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. హెచ్.ఎంలు బీర హనుమంతరావు, మోకా ప్రకాష్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. పుల్లేటికుర్రులోని అంబేడ్కర్ విగ్రహా ప్రాంగణంలో జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కాండ్రేగుల గోపాలకృష్ణ, ఎంపీటీసీ వి.పల్లంశెట్టి, నాయకులు దొమ్మేటి సురేష్, ఎన్X .చిన్న, వర్మ, ఎన్X .ఉదయ్ పాల్గొన్నారు.

పి.గన్నవరంలో.. పి.గన్నవరం ఎంఆర్‌సీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లాశాఖ ఎం.విజయగౌరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే మహిళల కోసం చేసిన పోరాటాలు మరువలేనివని అన్నారు. జడ్పీ హైస్కూల్‌లో హెచX ఎం కొక్కిరి దామోదరం ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల మాలమహానాడు ఆధ్వర్యంలోను, ఊడుమూడి మెయిన్X పాఠశాలలో హెచX ఎం యర్రంశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలోను, జీఎంసీ బాలయోగి కళాశాల వద్ద ప్రిన్సిపాల్ నాగాబత్తుల నాగభూషణం ఆధ్వర్యం లోను సావిత్రిబాయి జయంతి వేడుకలను ఘనంగా జరిగాయి. ఆయా కార్యక్రమాల్లో కొక్కిరి రవికుమార్, కత్తుల ఆనందరావు, కె.శివరామకృష్ణ, వాసంశెట్టి కుమార్, డి.చిట్టితల్లి, కె.నవ్యదుర్గ, నల్లి లిల్లీ, నాగాబత్తుల నాగభూషణం, గోగి రాంబాబు, జి.జ్యోతి, యన్నాబత్తుల శ్రీనివాస్, ఎన్X .శ్రీనుబాబు పాల్గొన్నారు.

అయినవిల్లిలో.. యూటీఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం ముక్తేశ్వరం జడ్పీ హై స్కూల్‌లో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహిళా విద్యాభివృద్ధికి ఆమె చేసిన సేవలను పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఐ.వెంకటేశ్వరరావు, బంగారాజు, శ్రీనివాసరావు, దంగుడుబియ్యం శ్రీనివాస్, సుబ్బలక్ష్మి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మామిడికుదురులో.. మామిడికుదురులోని బాలికల సాంఘిక సంక్షేమ వసతిగృహంలో ఎస్సీ, బీసీ ఉద్యోగుల సంక్షేమసంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతిని జరిగింది. లూటుకుర్రులో ఐద్వా ఆధ్వర్యంలోను, ఈదరాడ జడ్పీ హైస్కూల్‌లోను సావిత్రిబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. సమాజంలో మార్పుకోసం పోరాడి, తన జీవితాన్ని వెనుకబడిన వారికోసం అంకితం చేసిన ధీశాలి అని కొనియాడారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకుల పెయ్యల వీరభద్రరావు, గుబ్బల మురళీకృష్ణ, భయ్యా మోహన్, రాయుడు నాగేశ్వరరావు, వాసంశెట్టి శంకరరావు, గెద్దాడ నాగేశ్వరరావు, సాధనాల సత్యనారాయణ, బాలం పెద్దిరాజు ఐద్వా సభ్యులు పాల్గొన్నారు.



పడగెత్తిన నాగుపాము

రౌతులపూడి, జనవరి 3: రౌతుల పూడిలో ఇంటిగ్రేటెడ్ వసతి గృహంలో నాగుపాము హల్‌చల్ చేసింది. అటుగా వెళ్తున్న కొందరు నాగుపామును గుర్తిం చారు. చంపడానికి ప్రయత్నించగా పడగ ఎత్తడంతో భయాందోళనకు గురయ్యారు. ఎట్టకేలకు పామును చంపివేశారు. ఈ వసతి గృహంలో సుమారు 200 మంది పిల్లలు చదువుకుంటున్నారు.

సమస్యల సుడిగుండంలో చీడీలపొర

అక్రమ మోటార్లతో తాగునీటికి కటకట

డ్రైన్‌పై రక్షణ గోడ లేక ప్రమాదపు ఘంటికలు

భయాందోళనల్లో ప్రజలు

సర్పవరంజంక్షన్ (కాకినాడ), జనవరి 3: కాకినాడ సిటీలో చీడీలపొర అంటే తెలియని వారండరు. ఒకప్పుడు ఇక్కడ నుంచే సిటీ ప్రజలకు దుస్తులు శుభ్రం,ఇస్త్రీ చేసి రజకులు జీవనోపాధి పొందేవారు. అటువంటి కాలనీ సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతోంది. అక్రమ మోటార్లను వినియోగించి తాగునీటిని తోడేయడంతో వీధి కొళాయిలకు తాగునీరందక తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. మేజర్ డ్రయిన్‌కి రక్షణగా నిర్మించిన గోడ కూలిపోవడంతో ఎప్పుడేం ప్రమాదం సంభవిస్తోందని తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. సమస్యల పరిష్కారానికి కాకినాడ కార్పొరేషన్ కమిషనర్ తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



రక్షణ గోడ కూలిపోవడంతో ప్రమాదకరంగా మారిన డ్రయిన్



వీధి కొళాయి వద్ద తాగునీటి కోసం ఖాళీ బిందెల దృశ్యం

అక్రమ మోటార్లతో తాగునీటికి కటకట

కాకినాడ కార్పొరేషన్ పరిధిలోని చీడీలపొరలో రజకులు కులవృత్తి చేసుకునేందుకు వీలుగా దశాబ్ధం కిందట పిఠాపురం మహారాజా సుమారు మూడు ఎకరాల స్థలాన్ని కేటాయించారు. ఏలేరు కాలువ నీరు వెళ్లే కాలువకానుకుని పాకలు, పక్కా భవనాలు నిర్మించుకుని రజక వృత్తిని జీవనోపాధి చేసుకుని జీవించేవారు. తదనంతరం సిటీ ప్రజల వాడకం,మురుగునీరు వేళ్లే మేజర్ డ్రయిన్‌గా ప్రభుత్వం మార్పు చేయడం, సిటీ వాతావరణం పెరగడంతో అన్ని కులాల వారు జీవిస్తున్నారు.కాకినాడ కార్పొరేషన్ 39వ డివిజన్ పరిధిలోని చీడీలపొరలో సుమారు 8,000 మంది జనాభా నివసిస్తున్నారు. ప్రజల తాగునీటి అవసరాల కోసం కార్పొరేషన్ పలు వీధుల్లో కొళాయిలను ఏర్పాటు చేసింది. అయితే ప్రైవేట్ కొళాయి కనెక్షన్లు ఉన్న వారు అక్రమంగా ఇంటి కొళాయిలకు మోటార్లను వినియోగించి ఓవర్‌హెడ్ ట్యాంకు, సంపుల్లోకి నీరు తోడేయడంతో వీధి కొళాయిలకు తాగునీరు పూర్తిస్థాయిలో రాకపోవడంతో తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. ఉదయం, సాయంత్రం రెండు పూట్లా తాగునీరు సరఫరా అవుతున్నా అక్రమ మోటార్లతో తాగునీరు సరిపోవడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పలువీధుల్లో వీధి లైట్లు మరమ్మత్తుకు గురవ్వడంతో రాత్రి సమయాల్లో లైట్లు వెలగకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.

మేజర్ డ్రయిన్ వద్ద ప్రమాద ఘంటికలు

స్థానిక రామారావుపేట నుంచి గాంధీనగర్ వరకు సుమారు కిలోమీటరు వరకు పొడవున్న మేజర్ డ్రయిన్‌కి రక్షణ గోడ కూలిపోయి ఏడాది దాటుతున్నా నేటికి అధికారులు ఎటువంటి రక్షణ చర్యలు చేపట్టకపోవడంతో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. రామారావుపేట సుబ్బయ్యహోటల్ నుంచి చీడీలపొరలోకి వెళ్లే మలుపులో డ్రయిన్‌కి రక్షణ గోడ కూలిపోయింది. రాత్రి సమయాల్లో మలుపులో ఆదమరిస్తే నేరుగా సుమారు 20 అడుగుల లోతులో ఉన్న డ్రయిన్‌లో పడిపోతే ప్రాణాలపై ఆశలు వదులు కోవాల్సిందేనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

తాగునీటికి ఇక్కట్లు

ఇంటి కొళాయిలకు అక్రమంగా మోటార్లు బిగించి తాగునీటిని తోడేయడంతో వీధి కొళాయిలకు తాగునీ రందడం లేదు. తాగునీటి కోసం వీధి కొళాయిల వద్ద మహిళలు గంటల కొద్దీ పడిగాపులు కాసినా నీరు దొరకని పరిస్థితులు నెలకొన్నాయి. ఈ విషయమై కార్పొరేషన్ కమిషనర్ తగిన చర్యలు తీసుకోవాలి

ధమర్‌సింగ్ అప్పారావు,స్థానికుడు

రక్షణ గోడ నిర్మించాలి,

రామారావుపేట నుంచి చీడీలపొరకు వెళ్లే ప్రధాన మార్గంలోని మలుపులో మేజర్ డ్రయిన్‌కి రక్షణ గోడ కూలిపోయి ఏడాది దాటింది. నేటికీ రక్షణ గోడ నిర్మించకపోవడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రమాదవశాత్తు డ్రయిన్లో పడితే ప్రాణాలపై ఆశలు వదులుకోవాల్సిందే.

ఏ.వెంకటరమణ,స్థానికుడు

నేడు నగరానికి..

మిస్‌వరల్డ్ ఆస్ట్రేలియా

రెండు రోజుల సేవా కార్యక్రమాల్లో పాల్గొననున్న ఎస్మావోలోధర్



నాగమల్లితోట జంక్షన్, జవవరి 3: కాకినాడలో తెలుగు ప్రిన్సెస్ ఆధ్వర్యంలో జరిగిన అందాల పోటీల్లో జిల్లా నలుమూలల నుంచి ఎంతో మంది యువతులు ఉత్సాహం గా పాల్గొన్నారు. 6వ తేదీన జరగనున్న అందాల పోటీల ఫైనల్‌కి ప్రత్యేక అతిథిగా మిస్ వరల్డ్ ఆస్ట్రేలియా 2017 ఇస్మాయిల్ గురువారం కాకినాడ విచ్చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె 5వతేదీన పలు సేవా కార్యక్రమాల్లో భాగంగా అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాలకు వెళ్లి అక్కడ వారితో గడపనున్నట్లు సమాచారం. 6వ తేదీన జరగనున్న అందాల పోటీల ఫైనాన్స్‌లో ఆమె ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. ఆమె ఇప్పుడు బ్యూటీ విత్ పర్పస్, వెరైటీ ద చిల్డ్రన్స్ చారిటీలకు బ్రాండ్ అంబాసిడర్‌గా, బుల్లిజీరో ఆస్ట్రేయా ఫౌండేషన్‌కు కూడా బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. క్రిస్మస్ సందర్భంగా డిసెంబరు హైదరాబాద్‌లోని చిల్డ్రన్స్ హోమ్స్, అనాధ ఆశ్రమాలను సందర్శించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కాకినాడలో కూడా ఆమె సేవా కార్యక్రమాల్లో పాల్గొనున్నట్లు తెలిసింది. ఆమె బ్రాండ్ అంబాసిడర్‌గా పలు సేవా కార్యక్రమాల ద్వారా ఎంతో ఆత్మ సంతృప్తి చెందుతున్నట్లు వెల్లడించారు. ఆమె సైకాలజీ అందునా క్రిమినాలజీలో గ్రాడ్యుయేషన్ చేశారు. నేరాలోచన ఎలా వస్తుంది. వారిని మార్చడం ఎలా అనే దానిపై ఆమె ఎక్కువ ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. ఇతరుల మనస్సులో విషయాలు తెలుసుకుని వారిని మార్చే ప్రయత్నంలో ఎక్కువగా ఆనంద పడుతుంటారు. ఈ విషయంలో వారి ఫ్యామిలీ హిస్టరీ మొత్తం పరిశీలించిన తరువాత ఆమె వారికి కౌన్సెలింగ్ ఇస్తుంటారు. ఈ క్రమంలో ఆమెను ఎవరైనా ద్వేషించినా కూడా వారిని ఆమె ప్రేమిస్తూనే ఉంటానని గతంలో ఆమె ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. ఇప్పుడు మతం చుట్టూ ఎన్నో అపోహలు, అపార్థాలు చోటు చేసుకుంటున్నాయి. నా దృష్టిలో ఈ మతాలన్నింటికన్నా గొప్పది మానవత్వం మానవంతా మనుషులా ఒకరి పట్ల ఒకరికి గౌరవం ఉండాలి. ఒకరి విశ్వాసాలను మరొకరు గౌరవించుకోవాలని తెలిపారు.

‘జన్మభూమి’లో సాంస్కృతిక కార్యక్రమాలు



కాకినాడ అర్బన్. జనవరి 3: 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలు పరిష్కారంతోబాటు నూతన సంవత్సర సంక్రాంతి సంబరాలు, ఆనందహేల ప్రతి ఇంటా నింపేలా కళాసాంస్కృతిక వేడుకలను మేళవించారు. ఇందులో భాగంగా బుధవారం సాయంత్రం స్థానిక రాజాట్యాంక్ పార్కు ఆవరణలో భాషా సాంస్కృతికశాఖ, సమాచార పౌరసంబంధాల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. జన్మభూమి స్ఫూర్తి కేంద్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. అభివృద్ధి, సంక్షేమాలతో ప్రతి ఇక్కరూ ఆనందంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆకాంక్ష మేరకు ఈ కార్యక్రమాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా రావులపాలెంకు చెందిన వై.నాగలక్ష్మి ప్రదర్శించిన జానపద గేయాలు ఆహుతులను అలరించాయి. అలాగే కాకినాడ నృత్యాంజలి కళానిలయంకు చెందిన శ్రీలోకేష్ శర్మ ప్రదర్శించిన కూడిపూడి నృత్యం అకట్టుకుంది.

పోలీసుస్టేషన్ పరిధిని సూచిస్తూ..

నడిరోడ్డుపై హోర్డింగ్


పోర్టుసిటీ, జనవరి 3: నిత్యం వాహనాలతో కిటకిటలాడే ప్రాంతంలో పోలీసు స్టేషన్ పరిధిని సూచిస్తూ నడిరోడ్డున స్థంభాలు పాతేసి హోర్డింగ్ పెట్టారు. దీనిపై సమీపంలో ఇబ్బంది తలెత్తితే సమాచారం అందించేందుకు పోలీసుల పరిధిని వారి ఫోన్ నెంబర్లు సూచిస్తూ ఈ హోర్డింగ్ ఉంది. కాని ఈ దారిన తెల్లవారు జామున 4గంటల నుండి ఆర్ఎంసి మైదానాలకు వాకింగ్‌కి క్రీడల కోసం వచ్చే చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు అంతా వెలుతుంటారు. పగలే ప్రమాదకరంగా ఉన్న ఈ హోర్డింగ్ రాత్రి అయితే మరింత ఆందోళన కలిగిస్తుంది. పైగా సమీపంలో పలు ప్రయివేటు విద్యా సంస్థలు, భారీ షాపింగ్‌మాల్, అదే దారిన ఎస్‌పి కార్యాలయం, జిల్లా క్రీడా మైదానం కూడా ఉన్నాయి. వాటి నుండి విద్యార్థులు సైకిల్లు, బైక్‌లు, కార్లతో ఉదయం సాయంత్రం కిటకిటలాడుతుంది. ఈ హోర్డింగ్‌కు సంభందించిన ఇనుప గొట్టాలు నేరుగా రహదారిపై నిలబెటడంతో వాటి వల్ల ప్రమాదాలు పాలవుతున్నామని దారిన పోయేవారు వాపోతున్నారు. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్న నేరుగా హోర్డింగ్ గొట్టాలు తగిలి పడిపోతున్నారు. పైగా వెంకట నగర్ మీదుగా గొడారిగుంట వెళ్లే మలుపులో ఇది ఏర్పాటు చేశారు.రామకోసా(రంగరాయ వైద్య విద్యార్థుల ఆసోసియేషన్) వద్ద నిత్యం వందల్లో కార్లు అక్కడే రోడ్డున పెడుతుంటారు అది మరింత ప్రమాదాలకు కారణమవుతుంది.



పోలీసుస్టేషన్ పరిధి వివరాలతో ఏర్పాటు చేసిన హోర్డింగ్

ఫెన్సింగ్ పోటీలకు ‘ఆదిత్య’ విద్యార్థి

కాకినాడరూరల్, జనవరి3: అఖిలభారత అంతర విశ్వవిద్యాలయ ఫెన్సింగ్(కత్తియుద్ధం) పోటీలకు ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థి వై.సాయిదిలీప్‌కుమార్ ఎంపికైనట్లు ఆదిత్య సమన్వయకర్త నాయుడు తెలిపారు. ఈనెల 17,18 తేదీలలో అమృత్‌సర్‌లో జరిగే ఫెన్సింగ్ పోటీలలో పాల్గొంటాడన్నారు. ప్రతిభ కనబరిచి ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైన సాయిదిలీప్‌కుమార్‌ను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ శేషారెడ్డి, కార్యదర్శి కృష్ణదీపక్‌రెడ్డి, పీడీ శ్రీను, నాయుడు అభినందించారు.



దిలీప్‌కుమార్‌ను అభినందిస్తున్న ఆదిత్య సమన్వయకర్త నాయుడు

ఘనంగా మహిళోపాధ్యాయ దినోత్సవం

శంఖవరం: మండలంలో అన్ని పాఠశాలలో మహిళోపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కత్తిపూడి, శంఖవరం ఉన్నత పాఠశాల, శంఖవరం ఆదర్శ పాఠశాలలో సావిత్రిబాయ్‌పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ప్రధానోపాధ్యాయులు కె.పద్మావతి, యు. కృష్ణకుమారిమాట్లాడుతూ మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా ఎంపికైన సావిత్రిబాయి పూలే బాలికలు అన్నింట ముందుండి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కలలు కనేవారన్నారు. కత్తిపూడిపాఠశాలలో విద్యార్థిని మల్లీశ్వరి చేసిన భరతనాట్యం ఆకట్టుకుంది.



సమాచారం

శంఖవరంలో పిచ్చికుక్క స్వైరవిహారం

● 16 మందికి గాయాలు



శంఖవరం, జనవరి3: స్థానిక వైష్ణవ మాన్యం కాలనీలో పిచ్చికుక్క స్వైర విహారం చేసి 16 మందిని గాయపరిచింది. స్థానికంగా ఉండే కుక్క ఒక్కసారిగా గ్రామస్థులపై దాడి చెయ్యడం ప్రారంభించిందని దీంతో గ్రామస్థులు పరుగులు తీసినట్లు తెలిపారు. గ్రామానికి చెందిన గాది కృష్ణ, పర్వత అశ్విక, అనపర్తి బాలు, గాది సత్యనారాయణ, చామంటి వీరకనకలక్ష్మి, మడిక సతీష్, పర్వత హర్షికలతోపాటు మరో 9మందిని పిచ్చికుక్క గాయపరచినట్లు స్థానికులు తెలిపారు. గ్రామస్థులు కుక్కను వెంటాడి హతమార్చారని వారన్నారు. అయితే ఆసుపత్రికి నలుగురే కుక్క గాటుతో గాయపడిన వారు వచ్చారని వీరికి ప్రాథమిక చికిత్స నిర్వాహించామని ఆసుపత్రి వైద్యురాలు రాజకుమారి తెలిపారు. గ్రామంలో పలుచోట్ల కుక్కలు ప్రమాదకరంగా సంచరిస్తున్నాయని అధికారులకు పిర్యాదు చేసినా వారు పట్టించుకోలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

రోడ్డుప్రమాదంలో ఉపాధి కూలీ మృతి



ప్రత్తిపాడు,జనవరి 3: రోడ్డుప్రమాదంలో ఉపాదికూలీ మృతి చెందిన సంఘటన మండలంలోని రాచపల్లి అడ్డురోడ్డు వద్దబుధవారంజరిగింది. స్దానిక పోలీసులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలాఉన్నాయి. మండలంలోని రాచపల్లి గ్రామానికి చెందిన బాతుకూరి సత్యన్నారాయణ (65) గ్రామంలో ఉపాధిపనుల్లో పాల్గొని అడ్డరోడ్డు సెంటర్‌కు సైకిల్‌పై వస్తుండగా అతనిని రాజమహేంద్రవరం నుంచి తునివైపువెళుతున్న లారీ ఢీకొంది ఈప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సత్యన్నారాయణను స్దానిక ఆసుపత్రిలో ప్రథమచికిత్స చేసి కాకినాడ తరలిస్తుండగా మార్గమధ్యలో సత్యనారాయణ మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి ఇద్దరుకుమారులు ఉన్నారు. కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు.

● సినిమా గైడ్

ఏలేశ్వరం:	
వెంకటసూర్య	**ఎంసీఏ**
జయశ్రీ	**హలో**
కత్తిపూడి:	
సత్యనారాయణ	**హలో**
రౌతులపూడి:	
శ్రీమహాలక్ష్మి	**ఎంసీఏ**



ప్రత్తిపాడు మండలం ఏలూరులో రేషX కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యేవరుపుల



ఏలేశ్వరం మండలం తూర్పులక్ష్మీపురంలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే



రౌతులపూడి మండలంలో గర్భిణిలకు సీమంతాలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే



కత్తిపూడిలో రేషను కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు

గ్రామాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే వరుపుల

ప్రత్తిపాడు,జనవరి 3: గ్రామాల అభివృద్ధే తెలుగుదేశం ప్రభుత్వ ద్యేయం అని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు అన్నారు. మండలంలోని ఏలూరు గ్రామంలో సర్పంచX రొంగల యమున అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమానికి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్దానిక ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న ప్రజాసమస్యలను ప్రజాప్రతినిధులు అధికారుల దృషికి తీసుకొచ్చేందుకే ఈ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభలో రేషX కార్డులు పట్టాదారు పాస్ పుస్తకాలు విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బత్తుల లోవకుమారి టీడీపీ నాయకులు కొమ్ముల కన్నబాబు, రొంగలసూర్యారావు అడ్డాల త్రిమూర్తులు, ప్రత్యేక అధికారులు జ్యోతి వెంటేశ్వరరావు ఎంపీటీసీ రొంగల సత్యన్నారయణ కొట్టేటి అర్జుX తదితరులు పాల్గొన్నారు. అనంతరం చినశంకర్లపూడి గ్రామంలో సర్పంచX గొల్లపల్లి అమలావతి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.

సంక్షేమ పథకాల అమలు ఘనత టీడీపీ ప్రభుత్వానిదే

ఏలేశ్వరం,జనవరి 3: రాష్ట్ర విభజన సంక్షోభంలోనూ పల్లెల్లో అభివృద్ధి సంక్షేమ పథకాలు పెద్దఎత్తున అమలు చేస్తున్న ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు అన్నారు. బుధవారం మండల నియోజకవర్గ ప్రత్యేకాధికారులు ఎ. రాధాకృష్ణారావు, ఎం.జ్యోతి నేతృత్వంలో తూర్పులక్ష్మీపురం, రమణయ్యపేట గ్రామాలలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలను నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచX లు గంగిశెట్టి సత్యనారాయణ, వెలంపర్తి అప్పల సర్సమ్మల అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల ముఖ్యఅతిథిగా హజరై ప్రసంగించారు. గ్రామాలలో ప్రభుత్వసహకారంతో చేపట్టిన అభివృద్ధి పనులు ఖర్చు చేసిన నిధులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పధకాలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. మంజూరైన చేసిన నూతన రేషX కార్డులను పంపిణీ చేశారు.అలాగే చంద్రన్న సంక్రాంతి కానుకులు, చంద్రన్న భీమా పరిహారం సోమ్మును ఎమ్మెల్యే పేదలకు అందజేశారు. జడ్పీటీసీ జ్యోతుల పెదబాబు, ఎంపీటీసీ మన్నెపల్లి రాఘవ, ఎంపీడీవో రత్నకుమారి, తహసీల్ధార్ లక్ష్మీకళ్యాణి, టీడీపీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి బుజ్జి, పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం

రౌతులపూడి, జనవరి 3: పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు అన్నారు. రాజవరం ఎం. కొత్తూరు గ్రామాల్లో అధికారులు జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే వరపుల హాజరై మాట్లాడారు. ఎ.కొత్తూరులో మంచినీటి కోసం రూ.20లక్షలు నిధులు మంజూరైనట్లు తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తారన్నారు. స్కాలర్‌షిప్‌లు చంద్రన్నకానుకలు రేషన్ కార్డులను అందజేశారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ చెన్నాడ సత్తిబాబు, సర్పంచ్, ఐతే లక్ష్మి పీఏసీఎస్ అధ్యక్షుడు పల్లి సూరిబాబు, ప్రత్యేకాధికారి ఎం.శ్రీనివాస్, తహసీల్దార్ ఎం. సావిత్రి, ఈవోపీఆర్డీ కిషోర్, ఎంఈవో ఎస్వీ నాయుడు, ఐసీడీఎస్ సూపర్ వైజర్ శ్రీదేవి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

అందరికీ ఆరోగ్యం చంద్రబాబు లక్ష్యం

శంఖవరం, జనవరి3: ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడమే చంద్రబాబు లక్ష్యమని ప్రత్తిపాడు శాసనసభ్యులు వరుపుల సుబ్బారావు అన్నారు. బుధవారం కత్తిపూడి, వజ్రకూటంలలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమాల్లో సామూహిక సీమంతాలు నిర్వహించడంతోపాటు పలువురికి రేషనుకార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పర్వత రాజబాబు, జడ్పీటీసీ బచ్చల గంగ, ఎంపీపీ బద్ది మణి, పర్వత సురేష్, వెన్నా శివ, బద్ది రామారావు, గౌతు నాగు, ఉల్లి వీరభద్రరావు, ఏఎమ్‌సీ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, సర్పంచులు కీర్తి సుభాష్, దువ్వాడ సాల్మన్‌రాజు, ఉపసర్పంచి గౌతు దొరబాబు, నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఎం.జ్యోతి, మండల ప్రత్యేకాధికారి గోపికుమార్, ఎంపీడీవో శ్రీను, సాధనాల లక్ష్మిబాబు, కంచిబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మహరాష్ట్రలో దళితులపై దాడిని నిరసిస్తూ లిబరేషన్ కార్యకర్తల రాస్తారోకో

ఏలేశ్వరం,జనవరి 3: మహరాష్ట్రలోని భీమా-కోరెగావ్ ప్రాంతంలో దళితులపై జరిగిన దాడులను కులఘర్షణలను నియంత్రించడంలో ఆ రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానాలకు వ్యతిరేకంగా బుధవారం ఏలేశ్వరంలో సీపీఐ లిబరేషX పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఆ పార్టీ జిల్లాకమిటీ సభ్యుడు మసకపల్లి ధనబాబు నేతృత్వంలో జరిగిన ఈ కారక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొని ఏలేశ్వరం పట్టణం వీధుల్లో నిరసన ప్రదర్శన చేపట్టారు. బాలాజీచౌక్ సెంటర్‌లో గంటపాటు రాస్తారోకో చేపట్టి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం మోదీ సర్కారు అనుసరిస్తున్నా దళిత వ్యతిరేక విధానాల వల్లే దేశంలో దళితులపై దాడులు, కుల, మత ఘర్షణలు అధికమయ్యాయని ఆరోపించారు. ఇటువంటి ఘటనలు పునారావృతం కాకుండా రక్షణ చర్యలు చేపట్టాలని, మృతుల కుటుంబాకు రూ.20లక్షల వంతున పరిహారం అందించాలని, ధనబాబు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెలపర్తి పురుషోత్తం,గుర్రం గోవిందు, పందిరి కన్నయ్యమ్మ, కందుల వరలక్ష్మి, కాకాడ రామలక్ష్మి, మసిరపు సంకురమ్మ, గుమ్మడి పాదాలమ్మ, వీ.మల్లేశ్వరి పాల్గొన్నారు.



ఏలేశ్వరంలో రాస్తారోకో,దిష్టిబొమ్మ దహనం చేస్తున్న దృశ్యం

ప్రత్తిపాడులో లిబరేషన్ కార్యకర్తల ఆందోళన


ప్రత్తిపాడు.జనవరి 3: ప్రత్తిపాడులో సీపీఐఎంఎల్ లిబరేషన్ పార్టీకార్యకర్తలు బుధవారం ఆందోళన నిర్వహించారు. ముంబైలో దళితులపై జరిగిన దాడులను నిరశిస్తు లిబరేషన్ పార్టీకార్యకర్తలు ఈ ఆందోళన నిర్వహించారు. దాడులకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాని డిమాండ్ చేసారు. ఈఆందోళనలో మానుకొండ లచ్చబాబు రాపాలక్ష్మి పాల్గొన్నారు.

'జన్మభూమి ద్వారానే ప్రజాసమస్యల పరిష్కారం'



ఏలేశ్వరం జన్మభూమిలో రేషX కార్డులు, చంద్రన్న కానుకలు అందజేస్తున్న మున్సిపల్ చైరపర్సX , వైస్‌చైర్మX

ఏలేశ్వరం,జనవరి3: ప్రజల కష్టాలను తెలుసుకుని వారి సమస్యలను తెలుసుకునేందుకు ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని చేపట్టిందని ఏలేశ్వరం మున్సిపల్ చైర్‌పర్సX కొప్పాడ పార్వతి వైస్‌చైర్మX సత్యనారాయణ అన్నారు. బుధవారం ఏలేశ్వరం పట్టణంలోని 2,12,10 13వమున్సిపల్ వార్డులలో జన్మభూమి-మారుఊరు కార్యక్రమాలను నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఎంఏసుబాబు నేతృత్వంలో చైర్‌పర్సX పార్వతి వైస్‌చైర్మX పైలా సత్యనారాయణ అధ్యక్షతన ఏలేశ్వరం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఆయా వార్డుల మున్సిపల్ కౌన్సిలర్‌లు సత్యన్నారాయణ, సామంతుల సూర్యకుమార్, సతువాల కళ్యాణి,సుందరీ భజంతులమణి హజరయ్యారు. 22 మందికి నూతన రేషX కార్డులు అందించారు. పలువురుకి చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్‌లు అధికారులు ఎంఏసుబాబు ,సుంకరరాంబాబు, జువ్విన వీర్రాజు, శిడగం కన్నారావు,ఎస్.రాజేశ్వరరావు, రామోజీ, కె.వాసు, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు, రెవెన్యూ ఇX స్పెక్టరు ప్రసాద్‌రావు, ఆంజనేయులు, తదిరులు పాల్గొన్నారు.



ఆర్‌పీడీ వెంకటేశ్వరరావును సన్మానిస్తున్న అధ్యాపకుల్తు, కళాశాల యానమాన్యం

'విద్యార్థుల ప్రగతికి కళాశాలల కృషి అవసరం'

ఏలేశ్వరం,జనవరి3: విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్లత సాధించేలా వారి ప్రగతికి కళాశాలలు కృషి చేయాలని ఉభయగోదావరి జిల్లాలో ఇంటర్ విద్యామండలి ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి టేకి వెంకటేశ్వరరావు పిలుపు నిచ్చారు. ఇటీవల బదిలీ పై వచ్చి నూతన బాధ్యతలు స్వీకరించి ఆయన బుధవారం సందర్శించారు. కళాశాలలో విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా కల్పించిన మేలిక సదుపామాలు, విద్యార్థులకు అందిస్తున్న వద్యాభోదన,విద్యార్థుల ఉత్తీర్ణత తదితర అంశాలపై వెంకటేశ్వరరావు అధ్యాపకులు యాజమాన్యంతో సమీక్ష జరిపి పలు సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో కాళాశాల కరస్పాండెంట్ కొల్లుమళ్ళ సత్యనారాయణ, సూపరిండెంట్ జనార్ధనX , ప్రిన్సిపాల్ టీవీ.రమేష్, డైరక్టర్‌లు కె.సూర్యనారాయణ, కె.సత్యనారాయణ, వీరబాబు, ఝన్సిరాణీ డీఈడీ కాళాశాల ప్రిన్సిపాల్ ఎంవీ.రమణ పాల్గొన్నారు.

పిఠాపురం
నియోజకవర్గం

విష్ణాలయంలో వైభవంగా సహస్ర దీపాలంకరణ

గొల్లప్రోలు, జనవరి 3: పట్టణంలోని మెయిన్ రోడ్డులోని సీతారామ స్వామి దేవస్థానం(విష్ణాలయం)లో సహస్ర దీపాలంకరణ వైభవంగా జరిగింది. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో భక్తులు దీపాలు వెలిగించారు. ఓంకారం, వెంకటేశ్వరనామాలు, శ్రీ పద్మం, స్వస్తిక్ ఆకారాలలో దీపాలు వెలిగించగా దేదీప్యమానంగా వెలుగులు చిందాయి. పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు.



కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వాసుపత్రులు

» ఎమ్మెల్యే వర్మ » ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యం: ఆర్డీవో రఘుబాబు » పలు మండలాల్లో జన్మభూమి-మా ఊరు గ్రామసభలు

పిఠాపురం, జనవరి 3: కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులు, పీహెచ్‌సీలను తీర్చిదిద్దుతున్నామని పిఠాపురం ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ చెప్పారు. పిఠాపురం పట్టణంలోని 30,1వ వార్డుల్లో బుధవారం జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అన్ని సదుపాయాలు కల్పించడంతో పాటు 200రకాలకు పైగా మందులను అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. పిఠాపురం ప్రభుత్వాసుపత్రిలో రూ.3 కోట్లతో మాతాశిశు విభాగం భవనాలు నిర్మించామని అన్నారు. పీహెచ్‌సీలు, ప్రభుత్వాసుపత్రుల్లో ఉచితంగా అందిస్తున్న వైద్యసేవలను వినియోగించుకోవాలని కోరారు. ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా పేదలకు అన్ని రకాల చికిత్సలను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. అన్న అమృతహస్తం ద్వారా గర్భిణీలు, చిన్నారులకు పౌష్టికాహారం అందజేస్తున్నామని చెప్పారు. అనంతరం సామూహిక అన్నప్రాశన కార్యక్రమం జరిగింది. సంక్రాంతి చంద్రన్న కానుకలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్పులను ఎమ్మెల్యే అందజేశారు. సాయంత్రం 2, 29వ వార్డుల్లో జన్మభూమి సభలు జరిగాయి. కార్యక్రమాల్లో మునిసిపల్ చైర్మన్ కరణం చిన్నారావు, వైస్‌చైర్మన్ పిల్లి చిన్నా, టీడీపీ పట్టణాధ్యక్షుడు రెడ్డెం భాస్కరరావు, కమిషనరు ఎమ్.రామ్మోహన్, ఏఈ వంశీ అభిషేక్, టీపీఎస్ ఉమామహేశ్వరరావు, ప్రభుత్వాసుపత్రి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ బి.విజయశేఖర్ పాల్గొన్నారు.


పిఠాపురం పట్టణంలో అన్నప్రాశన చేయిస్తున్న ఎమ్మెల్యే

గొల్లప్రోలు రూరల్, జనవరి 3: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించే లక్ష్యంతో ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కాకినాడ ఆర్డీవో ఎల్.రఘుబాబు చెప్పారు. గొల్లప్రోలు మండలం ఏకే మల్లవరంలో బుధవారం జరిగిన జన్మభూమి-మా ఊరు సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజలు నుంచి వచ్చే ప్రతి వినతిని నమోదు చేయడంతో పాటు ప్రాధాన్య క్రమంలో పరిష్కరించి అర్జీదారుడికి సమాచారం ఇస్తామన్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రజల అభిప్రాయాలు స్వీకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. తమకు సక్రమంగా వేతనాలు అందడం లేదని పలువురు కూలీలు అధికారులు, ప్రజా ప్రతినిధులకు విన్నవించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ బవిరిశెట్టి అనంతలక్ష్మి, జడ్పీటీసీ మడికి సన్యాసిరావు, సర్పంచ్‌లు రాజమహేంద్రవరపు సరస్వతి, గంపల మార్త, ప్రత్యేకాధికారి సత్యనారాయణ, హౌసింగ్ డీఈ సత్యనారాయణ, ఎంపీడీవో విజయథామస్, తహసీల్దారు వై.జయ పాల్గొన్నారు.


గొల్లప్రోలులోని ఏకే మల్లవరంలో మాట్లాడుతున్న ఆర్డీవో


అమరవల్లిలో సంక్రాంతి కానులను పంపిణీ దృశ్యం

అమరవల్లి(కొత్తపల్లి)జనవరి 3: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమి-మాఊరు కార్యక్రమాల ద్వారా గ్రామస్థాయిలో సమస్యలను తెలుసుకొనేందుకేనని కొత్తపల్లి వైస్ఎంపీపీ అనిశెట్టి సత్యానందరెడ్డి అన్నారు. అమరవల్లిలో సర్పంచ్ బోరా రమణారెడ్డి అధ్యక్షతన బుధవారం జరిగిన 5వ విడత జన్మభూమి-మాఊరు గ్రామసభలో ఆయన ప్రసంగించారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సంక్షేమ పథకాల అమలు, చేపట్టాల్సిన పనులు, పరిష్కారం కాని పనులకు పరిష్కార మార్గాలను అధికారుల ద్వారా గుర్తించేందుకు జన్మభూమి గ్రామసభలు దోహదం చేస్తాయన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు, వెలుగు పథకంలో మహిళా సభ్యుల పిల్లలకు ఉపకారవేతనాలు, ఉపాధి పథకంలో పలువురికి జాబ్‌కార్డులు, కూలీలకు గునపాలను వైస్ఎంపీపీ సత్యానందరెడ్డి జడ్పీటీసీ రాజేష్‌కుమార్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొత్తపల్లి ప్రత్యేకాధికారి ఎస్.రామమోహన్, ఎంపీడీవో పాటంశెట్టి నారాయణమూర్తి, తహసీల్దార్ కర్నీడి రత్నకుమారి, ఎంఈవో కోటి అబ్బులు, వెలుగు, మత్స్యకార సమాఖ్య కో-ఆర్డినేటర్లు వీరవేణి, కె.తవుడు, బి.విష్ణు, బీమా మిత్ర సిద్ధాంతపు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఆందోళనలు

పిఠాపురం, జనవరి 3: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా అందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు బీఎన్ రాజు తెలిపారు. పిఠాపురంలో బుధవారం జరిగిన మాలమహానాడు సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ నాయకులు తమ స్వలాభం కోసం వర్గీకరణ అంశాన్ని మరలా తెరపైకి తెచ్చి దళితుల మధ్య చిచ్చుపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ చేయరాదనే డిమాండ్‌తో ఈ నెల 22న మండల కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అందోళనా కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మాలమహానాడు నాయకులు మూరా కరుణ, బోను దేవ, నాగు, జక్రయ్య, వై.సునీల్, గుర్రం లోవరాజు పాల్గొన్నారు.

ఎవరినీ ఉపేక్షించేది లేదు

» ఇరువర్గాలపై కేసుల నమోదు

» అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు

కొత్తపల్లి, జనవరి 3: ఉప్పాడలో రెండు వర్గాల మధ్య జరిగిన సంఘటనలో ఇరువర్గాలపై కేసుల నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్టు కొత్తపల్లిఎస్ఐ కేవీఎస్ సత్యనారాయణ అన్నారు. ఉప్పాడ నాయకర్ కాలనీకి చెందిన మేరుగు జగదీష్ వర్గానికి కొత్తపట్నంకు చెందిన మత్సా అప్పలరాజు వర్గానికి మధ్య ఇటీవల ఘర్షణ జరిగింది. దీంతో రెండు వర్గాల వ్యక్తులకు గాయాలయ్యాయి. రెండు వర్గాలకు చెందిన వ్యక్తులు పోలీసులకు ఫిర్యాదులు చేశారు. దీంతో పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారన్న ఉద్దేశ్యంతో ఉప్పాడకు చెందిన టీడీపీ నేత బందన రాంబాబు ఆధ్వర్యంలో పలువురు మత్స్యకారులు బుధవారం స్టేషన్‌కు చేరారు. వారందరితో ఎస్ఐ చర్చించారు. రెండు వర్గాలకు చెందిన ఫిర్యాదులపై స్థానికంగా విచారణ నిర్వహిస్తామని ఎస్ఐ చెప్పారు. విచారణ జరిపి బాధ్యులెవరో గుర్తిస్తామని చెప్పారు. గ్రామంలో ఎవరు ఇష్టం వచ్చిన విధంగా వారు అల్లర్లు, అలజడులు సృష్టిస్తే చూస్తూ ఊరుకొనేదిలేదని ఎస్ఐ హెచ్చరించారు.

ప్రజాభిప్రాయసేకరణలో పాల్గొనాలి

పిఠాపురం, జనవరి 3: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్ 2018లో భాగంగా గురువారం నుంచి ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతోందని పిఠాపురం మున్సిపల్ కమిషనరు ఎమ్.రామ్మోహన్ తెలిపారు. ఇందులో భాగంగా పారిశుధ్య నిర్వహణపై ప్రజల్లో చైతన్యం కలిగించడం, చెత్తసేకరణ, రవాణా, ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం, బహిరంగ మలమూత్ర విసర్జన రహిత పట్టణంగా ప్రకటించడం తదితర అంశాలపై ప్రజల అభిప్రాయాలను సేకరిస్తారని వివరించారు. ఫోన్ లేదా ఆన్‌లైన్ ద్వారా జరిగే ఈ సర్వేలో ప్రజలంతా పాల్గొని సానుకూలంగా స్పందించడం ద్వారా అత్యుత్తమ ర్యాంకు సాధించేందుకు సహకరించాలని కోరారు.

• సినిమా గైడ్

పిఠాపురం:

అన్నపూర్ణ	ఎంసీఏ(మిడిల్‌క్లాస్ అబ్బాయి)
వెంకటేశ్వర	ఇ ఈ
శివదుర్గ	మాతంగి
శ్రీసత్యా	c/o సూర్య

ప్రభుత్వ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

» కడప ఎక్సైజ్ డిప్యూటీ కమిషనరు చైతన్య మురళీ » ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

గొల్లప్రోలు రూరల్, జనవరి 3: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కడప ఎక్సైజు డిప్యూటీ కమిషనరు ఏనుగుల చైతన్య మురళీ అన్నారు. తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే జయంతిని పురస్కరించుకుని గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చల్లా మంగతాయారుతో సహా 12మంది మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. సభకు అధ్యక్షత వహించిన పాఠశాల హెచ్ఎమ్ ఇజ్జన సత్యనారాయణ మాట్లాడుతూ గ్రూప్-1 అధికారిగా ఉండి చైతన్య మురళీ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివిస్తున్నారని. ప్రభుత్వ ఉద్యోగులంతా ఇది ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తాటిపర్తి సర్పంచ్ చల్లా సత్యనారాయణమూర్తి, పలువురు ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మూలపేట(కొత్తపల్లి)లో.. మూలపేట ప్రాథమిక ఆదర్శ ఎలిమెంటరీ పాఠశాలలో బుధవారం సావిత్రీబాయి పూలే 187వ జయంతి, జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రీబాయి చిత్రపటానికి సర్పంచ్ యేలేటి సుందరావు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పాఠశాలలోని సీనియర్ ఉపాధ్యాయిని, ప్రధానోపాధ్యాయురాలు బి.పాలియానాను జిల్లా బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘ అధ్యక్షురాలు బొక్కా దుర్గాదేవి సత్కరించారు. అనంతరం వృద్ధులకు, వితంతువులకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అద్దంకి వెంకన్నబాబు, ఎస్ఎంసీ ఛైర్మన్ ఏడిద దాసు, అనురాధ, నాగమణి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పిఠాపురంలో.. పట్టణంలోని సుందరయ్య కాలనీ వద్ద ఐద్వా మహిళా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం మహిళా తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. వివిధ సంఘాల ప్రతినిధులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా, వితంతు వివాహాల ప్రోత్సాహానికి పూలే చేసిన కృషి ఎనలేనిదని వారు కొనియాడారు. కార్యక్రమాల్లో ఐద్వా నాయకురాళ్లు కుంచే మణి, దడాల నాగవెంకటలక్ష్మి, యేలేటి నాగలక్ష్మి, వెలగా క్రాంతి, మేడిచర్ల విజయలక్ష్మి, కె.సూర్యకుమారి పాల్గొన్నారు.

పేకాటశిబిరాలపై పోలీసుల దాడులు

» 16మంది అరెస్టు » 20670 నగదు స్వాధీనం

పిఠాపురం/పిఠాపురం రూరల్, జనవరి 3: పిఠాపురం పట్టణం, మండలంలోని చిత్రాడ గ్రామాల్లోని పేకాట శిబిరాలపై పట్టణ ఎస్ఐ శోభన్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. పట్టణ శివారు లారీ యూనియన్ ఆఫీసు పార్కింగు ప్రదేశంలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేసి రూ.18,360 నగదు, చిత్రాడ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలోని పొలాల్లో పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అరెస్టు చేసి రూ.2,310 నగదు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ శోభన్‌కుమార్ తెలిపారు.

రుణాలను సక్రమంగా వినియోగించాలి

మెప్మా ప్రాజెక్టు డైరెక్టరు రత్నబాబు

గొల్లప్రోలు, జనవరి 3: మహిళా సంఘాల సభ్యులు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సక్రమ మార్గంలో వినియోగించాలని మెప్మా ప్రాజెక్టు డైరెక్టరు రత్నబాబు సూచించారు. ఆయన బుధవారం గొల్లప్రోలు పట్టణంలో మెప్మా కార్యాలయాన్ని సందర్శించి పట్టణ మహిళా సమాఖ్య ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఆసక్తి ఉన్న రంగంలో యూనిట్ ఏర్పాటు చేసుకుని తద్వారా ఆర్థికంగా ఎదగాలన్నారు. ఇందుకు అవసరమైన శిక్షణ, సలహాలు తాము అందజేస్తామని తెలిపారు. సమావేశంలో మెప్మా స్పెషలిస్ట్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచార ఆర్భాటం తప్ప ప్రజలకు ఒరిగిందేమి లేదు

వైసీపీ నేతలు సునీల్, కన్నబాబు

గొల్లప్రోలు, జనవరి 3: ప్రచార ఆర్భాటాలు తప్ప సామాన్య ప్రజలకు ఒరిగిందేమి లేదని, వారు సమస్యలు, ఇబ్బందులతో సతమతమవుతున్నారని వైసీపీ కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గ కన్వీనర్ కురసాల కన్నబాబు, కోఆర్డినేటర్ చలమశెట్టి సునీల్ అన్నారు. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైసీపీ కోఆర్డినేటర్ పెండెం దొరబాబు ఆధ్వర్యంలో గొల్లప్రోలు పట్టణంలోని దేవినగర్‌లో బుధవారం సాయంత్రం రచ్చబండ, పల్లెనిద్ర కార్యక్రమాలు నిర్వహించారు. కాలనీలో పర్యటించి ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఏలేరు ఆధునీకరణ పేరుతో హడావుడి చేస్తున్నారని పనులు మాత్రం జరగడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పుడు ప్రారంభిస్తున్న ప్రాజెక్టులన్ని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ హయాంలో ప్రారంభించినవేనని అన్నారు. జన్మభూమి కార్యక్రమాలకు ప్రజలు రావడం లేదన్నారు. 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రాగానే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కోఆర్డినేటర్, దొరబాబు, మాజీ మంత్రి కొప్పన మోహనరావు, ప్రత్తిపాడు కోఆర్డినేటర్ పర్వత ప్రసాద్, నగర పంచాయతీ ఫ్లోర్‌లీడర్ తెడ్లపు చిన్నారావు, వైసీపీ నాయకులు ఎం.అయ్యారావు, పర్ల రాజా, డి.లోవబాబు, పిఠాపురం మున్సిపాలిటీ ఫ్లోర్‌లీడర్ గండేపల్లి బాబి, రావూరి వెంకటేశ్వరరావు, సుదర్శన్, అనుబాబు పాల్గొన్నారు.

గంగవరంలో సావిత్రీబాయి పూలే జయంతి

కె.గంగవరం, జనవరి 3: మండల కేంద్రం కె.గంగవరంలో బుధవారం భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయిపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూటీఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్టు వారు చెప్పారు. ఈసందర్భంగా మహిళా ఉపాధ్యాయినులు కె.ప్రభావతి, టి.శైలజ, రాజేశ్వరిలను సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో ఎ.నాగరాజు, యూటీఎఫ్ నాయకులు పలివెల గుణవంతుడు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లు

కె.గంగవరం, జనవరి 3: రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా సంక్షేమం, అభివృద్ధి విషయంలో ప్రజలకు ఏవిధమైన బాధ లేకుండా పరిపాలన చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి దక్కుతుందని ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు అన్నారు. బుధవారం ఆయన పాణింగపల్లిలో జరిగిన జన్మభూమి గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. పాణింగపల్లి గ్రామంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధిని వివరించారు.


సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోట

సభలో రైతు సమస్యలు

పాణింగపల్లి గ్రామంలోని జరిగిన జన్మభూమి గ్రామ సభలో గ్రామంలో సమస్యలు తెలియజేయాలని ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు అనగా గ్రామానికి చెందిన రైతు బలుసు కృష్ణప్రసాద్ రైతుల సమస్యలు సభ దృష్టికి తీసుకువచ్చారు. తాము పండించి విక్రయించిన పంటకు ప్రభుత్వం సొమ్ములు బ్యాంకులలో వేస్తున్నాయి. బ్యాంకుల వద్ద సొమ్ములేదని రైతులను రేపుమాపు అంటు తిప్పుతున్నారు. రబీ వ్యవసాయ పనులు ముమ్మరంగా జరుగుతున్న సమయంలో బ్యాంకుల చుట్టూ తిరగడం సరిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పామర్రు ఆంధ్రాబ్యాంకు వద్ద రోజుకు రూ.10వేలు మాత్రమే విత్‌డ్రా ఇస్తున్నారని ధాన్యం సొమ్ము రూ.లక్ష తీసుకోవాలంటే పది రోజులు బ్యాంకులకు తిరగవలసిన పరిస్థితి ఏర్పడుతుందని వాపోయారు. దీనిపై ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు వెంటనే స్పందించారు. సభ నుంచే జాయింట్ కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. సమస్య తీవ్రతను వివరించారు. పామర్రు ఆంధ్రాబ్యాంకు పరిధిలో 14గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల రైతుల సొమ్ములు మొత్తం ఈ శాఖలోనే జమ అవుతున్నాయి. రైతులు వాటిని తీసుకోవడానికి చాలా ఇబ్బంది పడుతున్నారని వివరించారు. కొద్దినిమిషాల్లోనే జేసీ నుంచి ఎమ్మెల్యే తోటకు ఫోన్ వచ్చింది. గురువారం పామర్రు ఆంధ్రాబ్యాంకుకు రూ.కోటి పంపిస్తున్నామని రైతులు ఆందోళన చెందనవసరం లేదని చెప్పారు. దీనిపై రైతులు హర్షం వ్యక్తం చేశారు.

అభివృద్ధి పనులకు ప్రాంభోత్సవాలు

పాణింగపల్లిలో పలు అభివృద్ధిపనులు ఎమ్మెల్యే తోట త్రిమూర్తుల ప్రారంభించారు. అదనపు తరగతి గదులు, అంగన్‌వాడీ భవనం, సీసీ రోడ్లను ప్రారంభించారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. చిన్నారికి అన్నప్రాసన చేశారు. చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. బీర చిన్నారికి చంద్రన్న బీమా అందజేశారు. కార్యక్రమాల్లో ఆర్‌డీవో రాజశేఖర్, ప్రత్యేకాధికారి కిశోర్ ఎంపీడీవో డీవీఎల్ఎన్ శాస్త్రి, జడ్పీటీసీ సభ్యుడు మేడిశెట్టి రవికుమార్, ఎంపీపీ పెట్టా శ్రీనివాసరావు, సర్పంచ్ వైట్ల వరసుగుణ అచ్యుతరామ్‌ప్రసాద్, ఎంపీటీసీ వైట్ల సూర్యకుమారి రామారావు, పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభ్యున్నతికి ముఖ్యమంత్రి కృషి

» ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు


వెలంపాలెం గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు

ద్రాక్షారామ, జనవరి 3: రాష్ట్ర విభజనతో 16 వేల కోట్ల రెవెన్యూ లోటుతో ఉన్న రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేయింబవళ్ల కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు అన్నారు. బుధవారం రామచంద్రపురం మండలం నెలపర్తిపాడు, వెలంపాలెం గ్రామాల్లో జరిగిన గ్రామసభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమావేశాల్లో చంద్రన్న కానుకలు అందచేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ జోగా వీరభద్రరావు, ఎంపీపీ వినకోటి శ్రీనివాస్, సర్పంచ్‌లు రాయుడు సత్యన్నారాయణ, జోగా అనంతలక్ష్మి, ప్రత్యేక అధికారి పార్థసారధి, ఎంపీడీవో పీవీవీ సత్యనారాయణ, తహసీల్దార్ వైద్యనాధ శర్మ, ఈవోపీఆర్డీ ఎం.రామకృష్ణా రెడ్డి, వీవీవీ చౌదరి, తెలగాని ఏడుకొండలు, ఎంపీటీసీ రాయుడు రామ్మకృష్ణ, మందపాటి బేబి ఇతర మండల స్థాయి అధికారులు,గ్రామస్థులు పాల్గొన్నారు.వెలంపాలెంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

సంక్షిప్తంగా..


లోహితాదేవిని అభినందిస్తున్న విద్యాసంస్థ అధినేత జీవీ రావు

జాతీయ స్థాయి కరాటేలో మోడరన్ విద్యార్థిని

రామచంద్రపురం, జనవరి 3 : జాతీయస్థాయి కరాటేపోటీలలో జీఆర్‌సీ మోడరన్ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న తుణుకు లోహితాదేవి బంగారుపతకాన్ని సాధించింది. ఒంగోలులో ఇటీవల నిర్వహించిన ఈపోటీలలో ఐదు రాష్ట్రాల నుంచి పలువురు క్రీడాకారులు పాల్గొనగా మోడరన్ విద్యార్థిని లోహితాదేవి గ్రీన్‌బెల్ట్ వ్యక్తిగత స్పారింగ్‌లోను, గ్రూప్ స్పారింగ్‌లోను బంగారు పతకాలను గెలుచుకోగా పెట్రన్స్‌లో సిల్వర్ పతకాన్ని సాధించిందని విద్యాసంస్థ అధినేత జీవీ రావు తెలిపారు. ఈసందర్భంగా ఆమెను, శిక్షణనిచ్చిన కరాటే మాస్టర్ గాదంశెట్టి ప్రసాద్‌ను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆటల పోటీలు

రామచంద్రపురం, జనవరి 3 : పురపాలకసంఘ పరిధిలోని ఐదు ఉన్నత పాఠశాలల విద్యార్థులకు గురువారం నుంచి ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు కమిషనర్ చిలకమర్తి శ్రీరామశర్మ తెలిపారు. స్థానిక రత్నంపేట ఉన్నత పాఠశాలలో నిర్వహించే ఈ పోటీలకు కోఆర్డినేటర్‌గా సలాది వెంకప్పనాయుడు వ్యవహరిస్తారని ఆయన చెప్పారు. ఆయన ఆధ్వర్యంలో క్రీడా పోటీలతోపాటు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహిస్తున్నామని ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగుల ధర్నా



రామచంద్రపురం, జనవరి 3: విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను సంస్థలో విలీనంచేసి నేరుగా జీతాలను అందజేయాలని ఆసంస్థలో పనిచేస్తున్న సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నాచేశారు. బుధవారం స్థానిక ట్రాన్స్‌కో డీఈ కార్యాలయం వద్ద చేపట్టిన ఈ ధర్నానుద్దేశించి విద్యుత్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు దుగ్గిరాల శ్రీనివాస్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి సమానపనికి సమాన వేతనాన్ని ఇవ్వాలని, దశలవారీగా కాంట్రాక్టు కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డీఈకి వినతిపత్రాన్ని వారు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పి.చినబాబు, కార్యదర్శి నరాల నరేష్‌కుమార్, సహాయకార్యదర్శి టి.శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శి జి.సత్యనారాయణ ఉద్యోగులు పాల్గొన్నారు.

రామచంద్రపురంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి

» మున్సిపల్ చైర్మన్ ఎస్ఆర్‌కే రాజగోపాల్ నరసరాజు

రామచంద్రపురం, జనవరి 3 : పురపాలకసంఘ పరిధిలో కోట్లాదిరూపాయలతో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు సహకారంతో చేపట్టడం జరుగుతోందని మున్సిపల్ చైర్మన్ ఎస్ఆర్‌కే రాజగోపాల్‌నరసరాజు అన్నారు. బుధవారం పురపాలకసంఘ పరిధిలోని 4, 5, 6 వార్డులలో ఆయా వార్డు కౌన్సిలర్లు అల్లం శ్రీనివాస్, ఆకుమర్తి చినవెంకాయమ్మ, వైస్‌చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణల అధ్యక్షతన జరిగాయి. ఈ సభలనుద్దేశించి చైర్మన్ రాజగోపాల్‌నరసరాజు మాట్లాడుతూ 5వ వార్డులో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు రూ.20లక్షలు మంజూరు చేశారన్నారు. మున్సిపల్ కమిషనర్ చిలకమర్తి శ్రీరామశర్మ మాట్లాడుతూ రోడ్లపై మలమూత్ర విసర్జనచేయరాదని ఆవిధంగా చేసిన వారిపై చట్టరీత్యా నేరంగా పరిగణించి చర్యలు తీసుకుంటామన్నారు. ఈసభలలో పలువురికి చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. ఈసభలో టీడీపీ సీనియర్ నాయకుడు గిరిగిపాటి సూర్యనారాయణమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొమరిన వీర్రాజు, మున్సిపల్ వైస్‌చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. జన్మభూమి గ్రామసభలలో పాఠశాలల విద్యార్థులు చేస్తున్న ప్రదర్శనలు అలరిస్తున్నాయి. ఈవిధంగా బుధవారం పిల్లావారిస్కూల్, వైఎస్ఆర్‌నగర్, శీలంవారి సావరం మున్సిపల్ పాఠశాలల విద్యార్థులు పలుప్రదర్శనలు ఇచ్చారు.


చంద్రన్న కానుకలను అందజేస్తున్న చైర్మన్ ఎస్ఆర్‌కే రాజగోపాల్ నరసరాజు

మహిళా ఉపాధ్యాయులకు సావిత్రీబాయి ఆదర్శం

రామచంద్రపురం, జనవరి 3 : భారతదేశంలో తొలి మహిళా ఆదర్శ ఉపాధ్యాయిని సావిత్రీబాయిని మహిళా ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఎస్ఆర్‌కే రాజగోపాల్‌నరసరాజు పిలుపునిచ్చారు. బుధవారం సావిత్రీబాయిపూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి చైర్మన్ పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కమిషనర్ చికమర్తి శ్రీరామశర్మ, ఏఈలు వై.నాగేశ్వరరావు, శ్రీలక్ష్మి పలువురు నాయకులు పాల్గొన్నారు.

గంగవరంలో జన్మభూమి సభను అడ్డుకున్న గ్రామస్థులు



కె.గంగవరం, జనవరి 3: మండల కేంద్రం కె.గంగవరంలో బుధవారం జరిగిన గ్రామసభను గ్రామస్థులు అడ్డుకున్నారు. గ్రామంలో అక్రమ రొయ్యల చెరువుల కారణంగా గ్రామంలో తాగునీరు కలుషితం అవుతుందని దీనిపై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. సమస్యను పరిష్కరించే వరకూ గ్రామసభను జరగనీయమని సభను ముట్టడించారు. తహసీల్దార్ ప్రకాష్‌బాబు ఆందోళనకారులకు నచ్చజెప్పాలని చూశారు. అయినా వారు శాంతించలేదు. జెడ్పీటీసీ మేడిశెట్టి రవికుమార్ ఎమ్మెల్యే తోట త్రిమూర్తులతో ఫోన్‌లో మాట్లాడారు. సమస్యను వివరించారు. ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు ఫోన్‌లో తహసీల్దార్ ప్రకాష్‌బాబుతో మాట్లాడారు. తహసీల్దార్ ప్రకాష్‌బాబు ఫిషరీస్ అధికారులతో రొయ్యల చెరువుల వద్దకు వెళ్లి పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని వివరించారు. దీనితో ఆందోళన చేస్తున్న వారు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం సభను యదావిధిగా నిర్వహించారు. ఈ సభలో ఆత్మ చైర్మన్ అల్లూరి దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు బియ్యం పంపిణీ

రామచంద్రపురం, జనవరి 3 : సపోర్టు టు సీనియర్ సిటిజన్స్ పేరిట మోడరన్ విద్యాసంస్థ ఆధ్వర్యంలో 50మంది వృద్ధులకు ఉచితంగా ఒక్కొక్కరికీ ఏడేసి కిలోల చొప్పున బియ్యం పంపిణీచేశారు. బుధవారం లయన్ గోలి మంగాదేవి చేతులమీదుగా బియ్యాన్ని అందజేశారు. అనంతరం విద్యాసంస్థ అధినేత జీవీ రావు మాట్లాడుతూ 2013లో అప్పటి లయన్స్ గవర్నర్ డీవీఎస్ రాజు చేతులమీదుగా ప్రారంభించుకున్న ఈకార్యక్రమం నేటికీ కొనసాగిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.చిట్టిబాబు, ఏవీఎస్ ప్రసాద్, ఎన్.బలరామ్, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

దత్తత గ్రామ అభివృద్ధికి జీవీ రావు కృషి అభినందనీయం

ద్రాక్షారామ, జనవరి3: రామచంద్రపురం మండలం యనమదల గ్రామాన్ని దత్తత తీసుకుని మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ జీవీ రావు యనమదల గ్రామ అభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయమని ఎంపీపీ వినకోటి శ్రీనివాస్ అన్నారు. బుధవారం జన్మభూమి కార్యక్రమం సందర్భంగా గ్రామ సభలో లయన్ జీవీ రావును ఎంపీపీ వినకోటి శ్రీనివాస్, మండల ప్రత్యేకాధికారి పార్థసారధి, ఎంపీటీసీ సభ్యుడు విత్తనాల వెంకటరమణ, సర్పంచ్ పంపన వీరవెంకట రమణ, పీఏసీఎస్ అధ్యక్షుడు గుణ్ణం కృష్ణమూర్తి, జన్మభూమి కమిటీ సభ్యుడు నిమ్మగడ్డ విజయ్ తదితరుల ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా పుట్టిపెరిగిన గ్రామానికి జీవీ రావు అందిస్తున్న సేవలు కొనియాడారు. కార్యక్రమంలో వివిధ శాఖ మండల స్థాయి అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.


లయన్ జీవీ రావును సత్కరిస్తున్న ఎంపీపీ తదితరులు

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి : నన్నయ ఉపకులపతి

దివాన్‌చెరువు, జనవరి 3: నన్నయ విశ్వ విద్యాలయంలో ఈనెల 5న ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులకు ఏర్పాటు చేస్తున్న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాల నాయుడు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ 10వ తరగతి నుంచి పీజీ చేసిన ఎస్సీ, ఎస్టీ కులాల అభ్యర్థులు దీనికి అర్హులన్నారుఅభ్యర్థులు తమ కులధృవీకరణ పత్రాలు, సర్టిఫికెట్లు, ఫోటోలతో వచ్చి పేర్లు నమోదు చేయించుకుని ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు. ఈమేళాలో పాల్గొనే కంపెనీలు ఏపీ స్థానాలలో ఉద్యోగ అవకాశాలున్నాయి, ఇతర సమాచారాన్ని విశ్వ విద్యాలయ వెబ్‌సైట్‌లో డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ నన్నయ యూనివర్శిటీ ఇన్ఫో ద్వారా తెలుసుకోవచ్చన్నారు.

మెరుగైన సేవలే ప్రభుత్వ లక్ష్యం



దివాన్‌చెరువులో ఆర్‌టీఏ ఆన్‌లైన్ సేవా కేంద్రం ప్రారంభిస్తున్న ఆర్‌టీవో సిరి ఆనంద్, ఎమ్మెల్యే వెంకటేష్

దివాన్‌చెరువు, జనవరి 3: ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని రాజానగరం ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ అన్నారు. దివాన్‌చెరువు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్‌టీఏ ఆన్‌లైన్ సేవా కేంద్రాన్ని ఆర్‌టీఓ సిరి ఆనంద్‌తో కలసి బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే వెంకటేష్ మాట్లాడుతూ సేవా కేంద్రాల నిర్వాహకులు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. అలాగే ప్రజలకు వీటి వల్ల ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని రవాణా శాఖ అధికారులను కోరారు. ఆర్‌టీఏ సేవా కేంద్రం గ్రామీణ ప్రాంతంలో మొట్టమొదటి సారిగా దివాన్‌చెరువులోనే ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. అలాగే తమ నియోజకవర్గ పరిధిలోని సీతానగరం, కోరుకొండ మండలాల్లో కూడా ఆర్‌టీఏ సేవా కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆర్‌టీవోను కోరారు. అందుకు వారు అంగీకరించారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఆర్‌టీఓ సిరి ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో ఇంతవరకు మూడు ఆర్‌టీఏ ఆన్‌లైన్ సేవా కేంద్రాలను ప్రారంభించామన్నారు. పౌరులు ఆధార్ వేలిముద్రలతో ఆన్‌లైన్ సేవలు పొందవచ్చని చెప్పారు. అసోసియేషన్ కార్యాలయాలకు ఎక్కువ మంది వాహనదారులు వస్తారని, అందుచే అసోసియేషన్లు వద్దే ఆర్‌టీఏ ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి తెస్తున్నామన్నారు. జిల్లా అంతా వీటిని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఆర్టీవో కార్యాలయానికి రావలసిన అవసరం లేకుండా ప్రభుత్వ సేవలను వాహనదార్లు వీటి ద్వారా ఆన్‌లైన్‌లో పొందవచ్చని చెప్పారు. వాహన ట్యాక్స్ చెల్లింపులు, పర్మిట్ దరఖాస్తులు అప్‌లోడ్ చేయుట, డ్రైవింగ్ లైసెన్సు, ఓనర్‌షిప్ ట్రాన్స్‌ఫర్స్ తదితర 43 ఆన్‌లైన్ సేవలు ప్రస్తుతం పొందవచ్చన్నారు. తరువాత మరో 40 సేవలు ఆన్‌లైన్‌లో అందించే అవకాశం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు కొల్లం రత్నం, మండల జన్మభూమి కమిటీ కన్వీనర్ బచ్చు ప్రసాద్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు వంకా మల్లిబాబు, మండల టీఎన్‌టీయుసీ అధ్యక్షుడు దాసరి శ్రీనివాసరావు, మండల జన్మభూమి కమిటీ సభ్యుడు మల్లారపు సత్యానందం, టీడీపీ నాయకులు కందుల బాబూ రాయుడు, తోట కూర నాగేశ్వరరావు, బత్తుల త్రిమూర్తులు, గంగి బ్రహ్మరాజు, నూనె వెంకన్న, బెజవాడ హరి, లక్ష్మీ, సంగుల శ్రీను, ఎంపీటీసీ ఐ సాయినాథ్, ఆర్ ప్రదీప్, సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

జన్మభూమి గ్రామ సభలకు మీరూ..రండి...

▸▸ ఆర్టీవోకు ఎమ్మెల్యే వెంకటేష్ సూచన

దివాన్‌చెరువు, జనవరి 3: ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి-మా ఊరు గ్రామ సభలకు రవాణాశాఖ అధికారులు కూడా పాల్గొనాలని రాజానగరం ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ అన్నారు. దివాన్‌చెరువు గ్రామంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెంకటేష్, ఆర్‌టీఓ సిరి ఆనంద్‌కు ఈ విషయాన్ని సూచించారు. ఎంపీటీసీలు, వీలున్న సందర్భాల్లో ఆర్‌టీఓ జన్మభూమి గ్రామసభలకు హాజరై అక్కడకు వచ్చే ప్రజలకు రవాణా శాఖ ద్వారా అందించే సేవలు, డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాల్సిన ఆవశ్యకత, రహదారి భద్రతా నియమాలు వంటి వాటిని వివరించాలని కోరారు. నియోజకవర్గ కేంద్రమైన రాజానగరంలో ఈనెల 4వ తేదీ (నేడు) జరిగే జన్మభూమి-మా ఊరు గ్రామ సభకు హాజరు కావాల్సిందిగా ఆర్టీవోను ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఎమ్మెల్యేల సూచనలకు రవాణా అధికారులు అంగీకారం తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు కొల్లం రత్నం టీఎన్‌టీయుసీ మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాసరావు, మండల జన్మభూమి కమిటీ కన్వీనర్ బచ్చు ప్రసాద్, సభ్యుడు సత్యానందం, వైస్ ఎంపీపీ వంకా మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు సహాయం అందజేత

రాజానగరం, జనవరి 3 : రాజానగరంలోని నరేంద్రపురం జంక్షన్ సమీపంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో నిరాశ్రయులైన బాధితులకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు బుధవారం వంట పాత్రలు, సరుకులు, దుస్తులను అందజేశారు.

గత నెల 31న ఆదివారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని యువకులు బొడ్డు బూరమ్మ, నెల్లూరి వరలక్ష్మి, జామి వరలక్ష్మి కుటుంబాలకు నిప్పుపెట్టడంతో వంట సామగ్రితో పాటు విలువైన వస్తువులు మంటల్లో కాలి బూడిదయ్యాయి. ఈనేపథ్యంలో బాధిత కుటుంబాలకు వైసీపీ ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి 25 కిలో బియ్యం, వంట పాత్రలు, కిరాణ సరుకులను అందచేశారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ మందారపు వీర్రాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రగడ చక్రధరరావు (చక్రి), నాయకులు దూలం పెద్ద, కొల్లి వీర్రాజు, సంగిత ప్రసాద్, పిడుగు శ్రీను, ఆచంట రాజా, కాకర్ల వీరయ్య చౌదరి తదిత నాయకులు పాల్గొన్నారు.



బాధితులకు వంట సామగ్రి అందచేస్తున్న వైసీపీ యువజన నాయకుడు జక్కంపూడి రాజా

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్షలు



కొండ గుంటూరులో దీక్షలు చేస్తున్న మహిళా సమాఖ్య సభ్యులు

దివాన్‌చెరువు, జనవరి 3: జాతీయ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ దీక్షకు మద్దతుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కొండ గుంటూరు గ్రామంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలో బుధవారం రెండవ రోజుకు చేరుకున్నాయి. జిల్లా నాయకులు కొత్తపల్లి రఘు నాయకత్వంలో కొనసాగుతున్న ఈ దీక్షలలో మాదిగ మహిళా సమాఖ్య గ్రామ అధ్యక్షులు కాదా నాగరత్నం, పెనుమచ్చి పాప, కొత్తపల్లి జ్యోతి, గొర్ల గంగ, యార్లగడ్డ లక్ష్మి, కొల్లి సరిత, రాధ, మణి, ధనలక్ష్మి, బాలయేసు, వెంకన్న, బన్నీ పాల్గొన్నారు. వెంటనే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలని తమ జాతికి న్యాయం జరిగేవరకూ తమ ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు.

▸▸ రఘుదేవపురంలో

సీతానగరం జనవరం 3: రఘుదేవపురం పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షులు సనమండ్ర లాజరు బాబు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు రిలే నిరాహార దీక్షలు చేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ఆమోదించాలని ,డిమాండ్ చేశారు. ఈ మేకు పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పసలపూడి రామారావు, చిడిపి పోలియ్య, దారా జీవన్ ,కొప్పాక రమేష్, లంక నర్సయ్య,తాతపూడి లాలు, కొల్లి చిరంజీవి, కటకం చింతయ్య, మద్దూ దుర్గారావు, కొమ్మరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



రఘుదేవపురంలో వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



ఇంటింటికీ వైసీపీ కార్యక్రమంలో జక్కంపూడి విజయలక్ష్మి

వైసీపీని గెలిపించండి.. నవరత్నాలు అందుకోండి

▸▸ జక్కంపూడి విజయలక్ష్మి

సీతానగరం జనవరి 3 : వైసీపీని గెలిలపించి నవరత్నాలు అందుకోవాలని రాజానగరం వైసీపీనాయకురాలు జక్కంపూడి విజయలక్ష్మి ప్రలకు విజ్ఞప్తి చేసారు. ఇంటింటికి వైసీపీ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆమె పురుషోత్తపట్నం పంచాయతీలోని రామచంద్రపురం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె వైసీపీ అధికారంలోకి వస్తే ప్రజలకు అందించే నవరత్నాలను గురించి ఆమె ప్రజలకు వివరిస్తూ వైసీపీ గెలిపించండి నవరత్నాలు అందుకోండి అని విజ్ఞప్తిచేసారు. రాజకీయ బేధాలకు తావులేకుండా అందరికి సంక్షేమ పథకాలు అందించడమే పార్టీ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో చల్లమళ్ళ సుజీరాజు, వలవల వెంకట్రాజు ,గద్దే బాబి, చీకట్ల వీర్రాజు, దాసరి సుబ్బారావు కోడెబత్తుల గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు 'గైట్' విద్యార్థుల ఎంపిక



రోలింగ్ షీల్డు సాధించిన పవన్ యశ్వంత్, వెంకట సాయి తేజలను అభినందిస్తున్న సీఈవో డీఎల్ఎన్‌రాజు, జీఎం సుబ్బరాజు

రాజానగరం, జనవరి 3 : గైట్ పాలిటెక్నిక్ కళాశాలలోని ద్వితీయ ఏడాది విద్యార్థులు పి.పవన్ యశ్వంత్, ఎ.వెంకట సాయి తేజ టేబుల్ టెన్నిస్ క్రీడలో జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శ్రీనివాసన్ తెలిపారు. ఈసందర్భంగా విజేతలైన క్రీడాకారులకు గైట్ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం అభినందన సభ జరిగింది. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాసన్ మాట్లాడుతూ ఇటీవల ఒంగోలు జరిగిన 22వ రాష్ట్ర స్థాయి అంతర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్‌లో టేబుల్ టెన్నిస్ క్రీడలో బాలుర విభాగంలో యశ్వంత్, సాయితేజ మంచి ప్రతిభ కనబర్చి రోలింగ్ షీల్డు సాధించారన్నారు. త్వరలో జరిగే జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో మన ఆంధ్రప్రదేశ్ తరపున వీరు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. విజేతలైన క్రీడాకారులను చైతన్య సంస్థల సీఈవో డాక్టర్ డి.ఎల్.ఎన్.రాజు, గైట్ జనరల్ మేనేజర్ డాక్టర్ పి.సుబ్బరాజు అభినందించారు. కార్యక్రమంలో గైట్ అటానమస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామమూర్తి, గైట్ పాలిటెక్నిక్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పద్మజ, మెకానికల్ విభాగ అధిపతి వి.రామారావు, వ్యాయామ ఉపాధ్యాయుడు పి.శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రూపే కార్డులు వినియోగించుకోవాలి

▸▸ పేపకాయల

దివాన్‌చెరువు, జనవరి 3: రైతులు పరపతి, పరపతేతర వ్యాపార వ్యవహారాలు నిర్వహించుకొనుటకు రూపే కార్డుల అవకాశాన్ని వినియోగించుకోవాలని భూపాలపట్నంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడు పేపకాయల విష్ణుమూర్తి కోరారు. భూపాలపట్నం సొసైటీలో ఖాతాలు కలిగి ఉన్న రైతులకు బుధవారం రూపే కార్డులను విష్ణుమూర్తి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులందరూ ఈ కార్డులను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



రూపే కార్డులు పంపిణీ చేస్తున్న విష్ణుమూర్తి

వేర్వేరు చోట్ల సెల్‌ఫోను, నగదు దోపిడీ

రాజమహేంద్రవరంసిటీ, జనవరి3: రాజమహేంద్రవరంలో వేర్వేరుచోట్ల సెల్‌ఫోను, నగదును గుర్తు తెలియని దొంగలు అపహరించుకుపోయారు.

వివరాల్లోకి వెళితే శాటిలైట్ సిటీకి చెందిన సాయిస్వామి అనే ఆటోడ్రైవర్ తన ఆటోతో మంగళవారం అర్ధరాత్రి దాటాక హుకుంపేట వెళుతుండగా అక్కడ నాయుడు, మరొక యువకుడు దాడిచేసి సాయిస్వామివద్ద సెల్‌ఫోను, నగదును లాక్కుని పరారయ్యారు. ఈ దాడి లో గాయపడిన బాధితుడిని స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. స్థానిక బెస్తావీధికి చెందిన ఎర్నాకుల ఆదినారాయణ అనే వ్యక్తి ఇంటిలో నిద్రించి ఉండగా కిటికీ వద్ద పెట్టిన సెల్‌ఫోను, నగదును గుర్తు తెలియని దొంగలు కిటికీ గుండా వాటిని లాక్కుని పరారయ్యారు. ఈ మేరకు బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో బొమ్మూరు, వన్‌టౌన్‌పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాజానగరం
నియోజకవర్గం
ఆంధ్రజ్యోతి 5
తూర్పుగోదావరి • గురువారం 4 జనవరి 2018
www.andhrajyothy.com

స్త్రీ నిధికి రూ.100 కోట్ల రుణాలు : డీఆర్‌డీఏ ఏజీఎం ధర్మేంద్ర

సీతానగరం, జనవరి 3 : స్త్రీనిధికి రూ.100 కోట్ల రుణాలు లక్ష్యంగా పనిచేస్తున్నామని డీఆర్‌డీఏ ఏజీఎం ధర్మేంద్ర తెలిపారు. సీతానగరంలో స్త్రీ శక్తి భవనాన్ని బుధవారం ఆయన సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.100 కోట్ల రుణాల లక్ష్యానికి గాను ఇప్పటి వరకు 50 కోట్లు రుణాలుగా అందించామని, మార్చి 31 నాటికి మిగిలిన రూ.50 కోట్ల రుణాలు ఇవ్వనునానమన్నారు .రైతు గ్రూపులను ఏర్పాటుచేసి పాడి పశువుల నిమిత్తం రూ.10 కోట్లు రుణాలు ఇవ్వడానికి కృషి చేస్తున్నామన్నారు. మార్చి 31నాటికి మొండి బకాయిలు వసూలుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో మేనేజర్ ప్రసన్నలక్ష్మి, ఏసీ రామోజీ, వెలుగు ఏపీఎం బాబూరావు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

జన్మభూమి సభ ఆలస్యంపై ఎమ్మెల్యే ఆగ్రహం

- కలెక్టర్‌కు ఫిర్యాదు
- అధికారులకు షోకాజ్ నోటీస్‌లు

కోరుకొండ, జనవరి 3: కోరుకొండ మండలం దోసకాయలపల్లి గ్రామ పంచాయితీ వద్ద ఈరోజు ఉదయం 10గంటలకు ప్రారంభం కావాల్సిన జన్మభూమి గ్రామ సభ షెడ్యూల్ ప్రకారం ప్రారంభం కాకపోవడంతో ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు అధికారుల బాధ్యతారాహిత్యాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. దీంతో సంబంధిత అధికారులందరికీ రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ నుంచి చోకాజ్‌నోటీసులు వచ్చాయి. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఉదయం 10.15 గంటల సమయంలో గ్రామ సభలో పాల్గొనేందుకు ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ దోసకాయలపల్లి పంచాయితీకి వచ్చారు. ఆ సమయానికి అధికారుల బృందం గ్రామ సభనుప్రారంభించకపోగా కుర్చీలు, బెంచీలు సర్దుతున్నారు. దీంతో అక్కడున్న పంచాయితీ కార్యదర్శి ఇతర అధికారులను ఎమ్మెల్యే ప్రశ్నించారు. అక్కడి నుంచి ఆయన వేరే గ్రామ సభకు వెళ్ళిపోయారు. ఈ విషయాన్ని ఆయన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళడంతో మధ్యాహ్నం గ్రామ సభ ముగిసేలోపల సంబంధిత అధికారులందరికీ రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ నుంచి ఆన్‌లైన్‌లో షోకాజ్‌నోటీసులు వచ్చాయి.

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించండి

జిల్లా క్రీడా విభాగం అధ్యక్షుడు సయ్యద్ సాహెబ్



రాజానగరం హైస్కూల్ క్రీడాకారులతో జిల్లా స్పోర్ట్స్ అధికారి సయ్యద్ సాహెబ్

రాజానగరం, జనవరి 3 : ఒకనాటి గ్రామీణ క్రీడలైన బిళ్లం గోడి, కోతి కొమ్మచ్చి, తొక్కుడు బిల్ల, ఖోఖో క్రీడలు పట్ల విద్యార్థులకు ఆసక్తి, అవగాహన కల్పించాలని జిల్లా క్రీడా విభాగాధికారి సయ్యద్ సాహెబ్ ఉపాధ్యాయులకు సూచించారు. రాజానగరం హైస్కూల్‌ను బుధవారం ఆయన సందర్శించి, క్రీడలను పరిశీలించి, వ్యాయామ ఉపాధ్యాయునికి తగు సూచనలు చేశారు. ప్రస్తుతం జరుగుతున్న జన్మభూమి సదస్సుల్లో భాగంగా ఆయా గ్రామాల్లోని పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక క్రీడలను విధిగా ప్రదర్శించేలా ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ క్రీడలు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని, దీనిలో భాగంగా మండలంలో వివిధ గ్రామాల్లోని హైస్కూల్లో ఆట స్థలాలు మంజూరుకు అవసరమైన నిధులు మంజూరు చేసి, త్వరిత గతిన నిర్మాణ పనులు పూర్తి చేసేలా కృషిచేస్తున్నారన్నారు. అలాగే రూ.2 కోట్లుతో రాజానగరంలో ఏర్పాటు చేయనున్న ఇండోర్, అవుట్ డోర్ క్రీడా మైదానానికి స్థల సేకరణ చేయాల్సి ఉందని చెప్పారు.

వైద్య సేవలతోనే ప్రజలకు భరోసా

- వైద్య సిబ్బందికి ఎమ్మెల్యే పిలుపు



నిడిగట్ల గ్రామసభలో లబ్ధిదారుడుకు ఆటో అందజేస్తున్న ఎమ్మెల్యే పెందుర్తి

రాజానగరం, జనవరి 3 : ప్రభుత్వ వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ ఆస్పత్రి వైద్యంపై నమ్మకం కలిగించేలా వ్యవహరించాలని రాజానగరం ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ ఏఎన్ఎం వైద్య సిబ్బందికి సూచించారు. ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మండలంలో చక్రద్వారబంధం, పల్లకడియం, కానవరం, ఫరిజెల్లిపేట గ్రామాల్లో జన్మభూమి- మా ఊరు సదస్సులు నిర్వహించారు. ఈసందర్భంగా ఫరిజెల్లిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన సదస్సులో ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో విధులు నిర్వర్తించే ఎఎన్ఎంలు ఆయా గ్రామాల్లో అందుబాటులో ఉంటున్నారా? లేదా అంటూ వేదిక ముందున్న ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది విధిగా మకాం ఉంటూ ప్రభుత్వ ఆస్పత్రి వైద్యంపై ప్రజల్లో నమ్మకం కల్పించే దిశగా కృషిచేయాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక పథకాలకు రూపకల్పన చేశారన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులో ప్రసవం జరుపుకున్న గర్భిణీ, బాలింత, శిశువుల సురక్షిత ప్రయాణం కోసం తల్లీ బిడ్డ ఎక్స్‌ప్రెస్ ఏర్పాటు చేశారన్నారు. అలాగే ఎన్టీఆర్ వైద్య సేవా పథకంలో భాగంగా పేదలకు కార్పొరేట్ ఆస్పత్రి స్థాయిలో వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. అన్న అమృతహస్తం పథకంలో లక్షలాది మంది గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారం అందచేస్తోందన్నారు. ఆరోగ్య రక్ష పథకంలో 1044 చికిత్సలతో పాటు బీమా సౌకర్యం కల్పిస్తోందన్నారు. గ్రామంలో తాగు నీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంకటనగరం పంపింగ్ స్కీమ్ ద్వారా గోదావరి జలాలను అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.

మండలంలో కానవరంలో నిర్వహించిన సదస్సులో సబ్ కలెక్టర్ సాయికాంత్ వర్మ మాట్లాడుతూ గ్రామాలను సంపూర్ణ పారిశుధ్య గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బచ్చు శ్యామల ప్రసాద్, జడ్పీటీసీ సభ్యుడు కొల్లం రత్నం, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు వంక మల్లికార్జునస్వామి, మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు మద్దిరెడ్డి చినవెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు గంగిశెట్టి చంటిబాబు, ప్రజా ప్రతినిధులు, తహసీల్దార్ జి.అనంతలక్ష్మి సత్యవతి దేవి, వ్యవసాయాధికారి కె.సూర్యరమేష్, హౌసింగ్ ఏఈ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

- గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- జన్మభూమి ప్రత్యేక అధికారి శ్రీరామచంద్రమూర్తి

కోరుకొండ, జనవరి 3 : ప్రతీ ఇంటిలోనూ తప్పని సరిగా మరుగుదొడ్లు ఏర్పాటు చేసుకోవాలని, ఇంటి పరిసరాలను, గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని, రాజానగరం నియోజకవర్గం జన్మభూమిప్రత్యేక అధికారి శ్రీరామచంద్రమూర్తి పేర్కొన్నారు. కోరుకొండ మండలం దోసకాయలపల్లిలో గ్రామ సర్పంచ్ కర్రి సూర్యకుమారి అధ్యక్షతన 5వ విడత జన్మభూమి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి పీవిఎస్ భగవానులు శాఖల వారీగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను గ్రామ సభలో చదివి వినిపించారు. పలువురు గ్రామస్తులు తమకు రేషన్‌కార్డులు, ఫించన్లు, ఇళ్ళ స్థలాలు, ఇళ్లు, మంజూరి చేయాలంటూ అధికారులకూ దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం ఐసీడీఎస్ ద్వారా 10 మంది గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నార్త్‌జోన్ డిఎస్పీ శ్రీనివాసరావు, కర్రి నాగేశ్వరరావు, ఎంపీటీసీ కర్రి సత్యవతి రాజారాజు, సొసైటీ అధ్యక్షుడు మార్ని రాజారావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మార్ని వీరాంజనేయులు, జన్మభూమి కమిటీ మార్ని రాము, మార్ని నాని, ఐసీడీఎస్ పీవో సీతారామలక్ష్మి, వెలుగు ఏపీఎం అప్పలకొండ, వ్యవసాయాధికారి కరుణాకరరాజు, కాపవరం సర్పంచ్ తెలగంశెట్టి శ్రీనివాస్, మింగి లక్ష్మీనారాయణ, టీడీపీ నాయకులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



దోసకాయలపల్లిలో సామూహిక సీమంతాలు చేస్తున్న దృశ్యం

గ్రామాభివృద్ధే లక్ష్యంగా పని చేద్దాం

నిడిగట్ల గ్రామసభలో ఎమ్మెల్యే పెందుర్తి



జంభూపట్నంలో అంగన్‌వాడీ కేంద్రాలకు కుక్కర్లు పంపిణీ

కులమతాలు, రాజకీయాలకు అతీతంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి గ్రామాభివద్ధే లక్ష్యంగా అందరూ ఐక్యతగా కృషి చేద్దామని ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ పేర్కొన్నారు. కోరుకొండ మండలం నిడిగట్లలో బుధవారం సాయంత్రం జరిగిన 5వ విడత జన్మభూమి, మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. యువతీ యువకులు ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగ మేళా ద్వారా తమ శక్తిసామర్థ్యాలు నిరూపించుకుని ఉద్యోగాలు పొందాలన్నారు. పిల్లలకు 6నెలల వయస్సు వచ్చేవరకు తల్లిపాలు తప్పని సరిగా అందించాలన్నారు. అనారోగ్యాలకు దూరంగా ఉండేందుకు విరివిగా మొక్కలను పెంచాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. గ్రామంలో ప్రభుత్వం ప్రతీ రోజు గ్రామంలో 416 మంది విద్యార్థులకు, పిల్లలకు, గర్భిణీలకు పౌష్టికాహారం అందిస్తున్నదన్నారు. అదే విధంగా గ్రామంలోని 72 డ్వాక్రా సంఘాలకు రుణమాఫీ చేశామన్నారు. రైతు రుణమాఫీ ద్వారా గ్రామంలో 157 మంది రైతులకు 26లక్షల రూపాయలు రుణమాఫీ చేశామన్నారు. గ్రామాల్లో 22 సీసీ రోడ్లు నిర్మించామన్నారు. మరిన్ని సీసీ రోడ్లు త్వరలో నిర్మిస్తామన్నారు. గ్రామ పంచాయితీ స్థలాలు చూపిస్తే అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు ఏఎన్ఎం సెంటర్లకు నూతన భవనాలు నిర్మిస్తామన్నారు. అనంతరం ఒక లబ్దిదారుడికి మంజూరైన ఆటోను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో నోడల్ అధికారి పీవీఆర్‌కే భవవానులు, నార్త్‌జోన్ డీఎస్పీ శ్రీనివాసరావు, పంచాయితీకార్యదర్శి రూప్‌చంద్, జన్మభూమి కమిటీ బండారి అచ్చారావు, వల్లభసెట్టి సుబ్బారావు, నాగేశ్వరరావు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

- జంభూపట్నంలో రేషన్‌కార్డుల పంపిణీ

కోరుకొండ మండలం జంభూపట్నంలో 5వ విడత జన్మభూమి, మాఊరు కార్యక్రమంలో అర్హులైన వారికి నోడల్ అధికారుల బృందం రేషన్ కార్డులు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ నాగా సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన జన్మభూమి గ్రామసభలో రాజమహేంద్రవరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ తనకాల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. గ్రామసమస్యలపై పలువురు వైసీపీ నాయకులు గ్రామ సమస్యలపై అధికారులను ప్రశ్నించారు. ఈ గ్రామ సభలో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ప్రభుత్వ ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అనంతరం జన్మభూమి గ్రామ సభలో నృత్యరూపకాలను ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అదే విధంగా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు కుక్కరు, ప్లేట్లు, గ్లాసులు, ట్రంకుపెట్టెలు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అందజేశారు. వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. పశువైద్య శిబిరం ఏర్పాటు చేసి పశువులకు సంబంధించిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో మళ్ళా అప్పలనరసారావు, కోరుకొండ సొసైటీ అధ్యక్షుడు నాగారమేష్, బలరామయ్య సాగునీటి సంఘం అధ్యక్షుడు నాగా నరసింహారావు, పాఠశాల హెచ్ఎం కొచ్చెర్ల నరసింహమూర్తి, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఉల్లి చెల్లారావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మాతా సీతారాముడు, రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సహకార సంస్థ డైరెక్టర్ మాదబోయిన అప్పారావు, పంచాయితీ కార్యదర్శి కాకర్ల అప్పారావు, పలువురు మండల స్థాయి అధికారులు జన్మభూమి కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు, పలువురు పాల్గొన్నారు.



ఫరిజెల్లిపేట గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెందుర్తి



జంబూపట్నంలో రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న అధికారులు, నాయకులు

ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి గ్రామసభలు

ఏఎంసీ ఛైర్మన్ తనకాల నాగేశ్వరరావు

ప్రజాసమస్యలను ప్రజల మధ్య పరిష్కరించి ప్రభుత్వ అధికారుల జవాబుధారీ తనాన్ని ప్రజల ముందు నిరూపించేందుకే సంవత్సరానికి ఒక్కసారి అధికారులందరినీ గ్రామాలకు రప్పించి ప్రజలకు చేరువచేయడమే జన్మభూమి ముఖ్య ఉద్దేశ్యమని రాజమహేంద్రవరం వ్యవసాయా మార్కెట్ కమిటీ ఛైర్మన్ తనకాల నాగేశ్వరరావు పేర్కొన్నారు. కోరుకొండ మండలం నరసాపురం ప్రాథమిక పాఠశాల వద్ద గ్రామ సర్పంచ్ నొక్కి అప్పారావు అధ్యక్షతన జన్మభూమి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త రేషన్‌కార్డులు, చంద్రన్న భీమా చెక్కులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ప్రజాసమస్యలపై పలువురు గ్రామ సభలో ధరఖాస్తులు అందజేశారు. విద్యా, వైద్యం, ఐటిడిఎస్ సేవలు గురించి ప్రత్యేక శిభిరాలు ఏర్పాటు చేశారు. పశువైద్య శిబిరం ఏర్పాటు చేసి పశువులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి తహసీల్దార్ రియాజ్ హుస్సేన్ ఎంపీటీసీ రాయపాటి సత్యనారాయణ, జన్మభూమి కమిటీ కట్టా సత్తిబాబు, పలువురు పంచాయితీ వార్డు సభ్యులు, టీడీపీ గ్రామ కమిటీ అద్యక్షుడు అంచూరి వెంకటరమణ, వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అధికారులు, పంచాయితీ కార్యదర్శి సత్యానందకుమార్, మడకా సత్యనాయణ, బొల్లెంపల్లి పార్థసారధి తదితరుల పాల్గొన్నారు.



నరసాపురం గ్రామసభలో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

సావిత్రిబాయి పూలే జయంతి

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 3: సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా స్థానిక భాస్కరనగర్‌లో బుధవారం సమావేశం నిర్వహించారు. దళిత మానవహక్కుల నాయకులు కొంకి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐ.రాంబాబు, వెంకటరత్నం, ఉమాకుమార్, ప్రసాద్, బాబూరావు పాల్గొన్నారు.

సమాచారం

ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

- మేయర్(రజనీశేషసాయి): 7680987601
- డిప్యూటీ మేయర్(వి.రాంబాబు): 9866612626
- కమిషనర్(విజయరామరాజు): 9866657600
- అదనపు కమిషనర్(సత్యనారాయణ): 9866657601
- డిప్యూటీ కమిషనర్(ఎంవీడీ ఫణిరామ్): 9849908358
- సూపరింటెండెంట్ ఇంజనీర్(ఓంప్రకాష్): 9866657627
- సిటీ ప్లానర్(రామ్‌కుమార్): 9866657604
- ఎంహెచ్‌ఓ(ఎంవీఆర్ మూర్తి): 9440176706
- వాటర్‌వర్క్స్ డీఈ(వీరభద్రరావు): 9866657606
- శానిటరీ సూపర్‌వైజర్(నారాయణరావు): 9849908325

సినిమా గైడ్

అశోక	ఎంసీఏ
స్వామి	హలో
గీతా అప్సర	ఎంసీఏ
కుమారి	ఎంసీఏ
నాగదేవి	జవాన్
శ్రీ శివజ్యోతి	2 కంట్రీస్
రంభ	2 కంట్రీస్
ఊర్వశి	మళ్లీ రావా
మేనక	జ్యూమంజి
అనూశ్రీ(సాయికృష్ణ)	ఒక్కక్షణం
సూర్యప్యాలెస్	ఒక్క క్షణం
సూర్యమినీ	జ్యూమంజి
శ్యామల	మళ్లీ రావా
రాజా	హలో

రైతుబజార్లలో కూరగాయల ధరలు

3-1-2018 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	38-00
టమాట	10-00
వంకాయలు(నలుపు)	18-00
తెల్ల వంకాయలు	20-00
దొమ్మేరు వంకాయలు	24-00
పచ్చిమిర్చి	22-00
బెండకాయలు	24-00
కాకరకాయలు	26-00
బీరకాయలు	30-00
కాలిఫ్లవర్	14-00
క్యాబేజీ	16-00
క్యారెట్	36-00
దొండకాయలు	24-00
బంగాళాదుంపలు	11-00
గోరుచిక్కుడు	24-00
దోసకాయలు	16-00
ఆనబకాయ	12-00
పొట్లకాయి	12-00
అరటికాయ	6-00
చిక్కుళ్లు	32-00
చేమదుంపలు	30-00
కంద	26-00
ములక్కాడ	9-00
బీట్‌రూట్	28-00
కీర దోస	18-00
బీన్స్ కాయలు	40-00
బీన్స్ గింజలు	52-00
అల్లం	34-00
క్యాప్సికమ్	40-00
బొబ్బర్లు	24-00
చిలకడదుంపలు	18-00
పెండలం	28-00
ఆకాకరకాయ	48-00
మామిడికాయ	12-00
కొత్తిమీరకట్ట	5-00
ఆకుకూరలు(కట్ట)	3-00

-రాజమహేంద్రవరం అర్బన్

మత్తుపానీయాలతో ఆరోగ్యంపై దుష్ప్రభావం

- **డీసీహెచ్‌ఎస్ రమేష్‌కిషోర్**
- **జన్మభూమిలో ఆరోగ్యంపై అవగాహనా సదస్సు**

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 3: మత్తుపానీయాలవల్ల ఆరోగ్యం చెడిపోతుందని, దీంతో ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై అవగాహన కల్గి ఉండాలని జిల్లా వైద్యసేవల సమన్వయాధికారి, రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి.రమేష్‌కిషోర్ అన్నారు. బుధవారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యం-ఆనందం పేరుతో రాజమహేంద్రవరం శ్రీఆనం కళాకేంద్రంలో అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పానీయాలు ఆరోగ్యానికి హానికరమన్నారు. పొగతాగడం ఆరోగ్యానికి మంచిది కాదని, పొగాకువల్ల కేన్సర్ వంటి ప్రాణాంతక రోగాలు ప్రబలుతాయని హెచ్చరించారు. మత్తుపానీయాలపై వైద్య సిబ్బంది ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా తగినచర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం రూపొందించిన వైద్య పథకాలైన ఎన్టీఆర్ ఉచిత వైద్య పరీక్షలు, ఎన్టీఆర్ వైద్యసేవ, 102 ఉచిత కాల్ సెంటర్, ఆసుపత్రి పరికరాల నిర్వహణ, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్, చంద్రన్న సంచారచికిత్స, ఉచిత డయాలసిస్ సేవలు, ఆరోగ్యరక్ష, జననీ సురక్షా యోజన, ప్రధానమంత్రి మాతృత్వ యోజన, పల్స్ పోలియో కార్యక్రమం వంటి అనేక పథకాలున్నాయి. 108అంబులెన్స్ గురించి, సేవగురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌వో కోమలి, ప్రభుత్వాసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ లక్ష్మీపతి, ఆశ వర్కర్లు, ఏఎన్‌ఎంలు, హెల్త్ విజిటర్లు, నర్సింగ్‌విద్యార్థులు, ఫార్మసీ, డెంటల్ విద్యార్థులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న డీసీహెచ్‌ఎస్ డాక్టర్ టి.రమేష్‌కిషోర్

పేదల కళ్లలో ఆనందం చూసేందుకే సీఎం కృషి

- **జన్మభూమి కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు**



చంద్రన్న సంక్రాంతి కానుకను అందిస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరంసిటీ, జనవరి3: రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నప్పటికీ పేద, బడుగు, బలహీన, వెనుకబడినవర్గాల అభ్యున్నతి కోసం వారి కళ్లలో ఆనందం చూడటం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు కృషిచేస్తున్నారని మేయర్ పంతం రజనీశేషసాయి, ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ, గుడా చైర్మన్ గన్నికృష్ణలు పేర్కొన్నారు. బుధవారం 5వ విడత జన్మభూమి-మాఊరి కార్యక్రమం 2వ రోజు 11వ డివిజన్‌లో గగ్గర సూర్యనారాయణ, 12వ డివిజన్‌లో సురేష్, 13వ డివిజన్‌లో పాలిక శ్రీను, 14వ డివిజన్‌లో ఈతకోట బాపనసుధారాణి, 15వ డివిజన్‌లో తంగేటి వెంకలక్ష్మి, 22వ డివిజన్‌లో మాటూరి రంగారావుల అధ్యక్షతన జన్మభూమి, మాఊరి సభలు జరిగాయి. ఈ సభలకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మేయర్, గుడా చైర్మన్‌లు, డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, కమిషనర్ విజయరామరాజులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఆయా సభలలో తొలుతగా స్థానిక ప్రజలకు చంద్రన్న సంక్రాంతి కానుక కిట్‌లను అందించారు. అనంతరం స్థానిక ప్రజలనుంచి పలు సమస్యలతో విజ్ఞాపనపత్రాలు స్వీకరించారు. డివిజన్లవారీగా జరిగిన అభివృద్ధిపై వివరించారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించేందుకు జన్మభూమి, మాఊరు కార్యక్రమం ఉపయోగపడుతుందని చెప్పారు. 11వ డివిజన్‌లో జరిగిన జన్మభూమి, మాఊరి సభలో ప్రజల సౌకార్యార్థ హోమియో వైద్యులను అందుబాటులో ఉంచాలని, డిస్పెన్సరీలు తెరవాలని డివిజన్‌లో మేజర్ డ్రెయిన్‌లు నిర్మించాలని స్థానికులు సభలో ప్రజా ప్రతినిధులకు విన్నవించారు. వీటన్నింటిపైనా మేయర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు మాట్లాడారు. సమస్యలన్నింటనీ పరిష్కరిస్తున్నామని చెప్పారు. అనంతరం 11, 15వ డివిజన్లలో సామూహిక సీమంతాలను నిర్వహించారు. ఇల్లు లేని నిరుపేదలకు తమకు ఇల్లు ఇప్పించాలని ఆయా సభల్లో కోరగా, అర్హులందరికీ ఇళ్లు ఇచ్చేందుకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయని ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ వారితో అన్నారు. ఈ సభలలో అదనపు కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ, డిప్యూటీ కమిషనర్ ఫణిరామ్, టీడీపీ నాయకులు కాశీనవీన్‌కుమార్, ఆదిరెడ్డివాసు పాల్గొన్నారు.

రాజ్యలక్ష్మి కళాశాలలో సంక్రాంతి సంబరాలు

- **ఉత్సాహంగా ప్రెషర్స్ డే వేడుకలు**

గోదావరి సిటీ, జనవరి 3: శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి డీఎడ్ కళాశాలలో పంతం సత్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతిసంబరాలు, తెలుగమ్మాయి పోటీలు, ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్థినులు ఎంతో ఉత్సాహంగా సంక్రాంతి సంబరాల్లో, పోటీలలో పాల్గొన్నారు. ముఖ్యఅతిథులుగా పంతం కొండలరావు, సీహెచ్ రజనీష్‌రెడ్డి, బిక్కిన రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ కాలాలు మారిన సంస్కృతి సంప్రదాయాలను గౌరవించాలని మొక్కలను నాటాలని, చెట్లను కాపాడాలని, పశు పక్ష్యాదులపై ప్రేమను చూపాలని, ప్లాస్టిక్ సంచులను నివారించాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్.ఉమాదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించాలన్నారు. అదే విధంగా కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ ఫ్రెషర్స్‌డే వేడుకలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ముఖ్యఅతిథిగా విచ్చేసిన వైసీపీ ఫ్లోర్‌లీడర్ మేడపాటి షర్మిళారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభించారు. విద్యార్థినులు డ్యాన్స్‌లతో అందరినీ అలరించారు. తెలుగమ్మాయి పోటీలలో లలిత, సంతోషి, తన్మయి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. ముగ్గులపోటీలలో దేవిక, నాగలక్ష్మి, ఝాన్సీలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా నిలిచారు. ముఖ్యఅతిథులు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.



వేడుకలలో పాల్గొన్న వైసీపీ ఫ్లోర్‌లీడర్ మేడపాటి షర్మిళారెడ్డి

రైల్వే సమాచారం



- రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్ నుంచి విజయవాడ వైపు.. ఎక్స్‌ప్రెస్ రైళ్లు: **ప్రతిరోజు..**

✓ విజయవాడ వైపు ఎక్స్‌ప్రెస్ రైళ్లు: ప్రతిరోజు

రైలునెంబరు	పేరు	నుంచి-వరకు	వెళ్లేసమయం
12703	ఫలక్‌నుమా	హౌరా-సికింద్రాబాద్	00.31
11020	కోణార్క్	భువనేశ్వర్-ముంబాయి	01.50
18519	ఎల్‌టీటీ	విశాఖపట్నం-ముంబాయి	02.27
12841	కోరమాండల్	హౌరా-చెన్నై	07.00
18645	ఈస్ట్‌కోస్ట్	హౌరా-హైదరాబాద్	08.02
12805	జన్మభూమి	విశాఖ-సికింద్రాబాద్	09.18
17240	సింహాద్రి	విశాఖ-గుంటూరు	10.40
22415	ఏపీ	విశాఖపట్నం-న్యూఢిల్లీ	10.52
18189	టాటాఅలెప్పీ	టాటానగర్-అలెప్పీ	13.16
13351	ధన్‌బాద్‌అళప్పుళ	ధన్‌బాద్-అలెప్పీ	13.16
12863	హౌరాయశ్వంతపూర్	హౌరా-యశ్వంతపూర్	13.57
12717	రత్నాచల్	విశాఖపట్నం-విజయవాడ	15.38
17644	సర్కార్	కాకినాడపోర్ట్-చెంగల్‌పట్టు	15.50
18463	ప్రశాంతి	భువనేశ్వర్-బెంగళూరు	16.10
17488	తిరుమల	విశాఖపట్నం-తిరుపతి	17.20
12839	మెయిల్	హౌరా-చెన్నైసెంట్రల్	17.34
12861	లింక్ దక్షిణ్	విశాఖ-హ.నిజాముద్దీన్	18.13
17210	శేషాద్రి	కాకినాడటౌన్-బెంగళూరు	18.41
17015	విశాఖ	భువనేశ్వర్-సికింద్రాబాద్	20.05
12727	గోదావరి	విశాఖ-హైదరాబాద్	20.39
12737	గౌతమి	కాకినాడపోర్ట్-సికింద్రాబాద్	21.40
12739	గరీబ్‌రథ్	విశాఖ-సికింద్రాబాద్	23.36

✓ విజయవాడ వైపు పాసింజర్ రైళ్లు: ప్రతిరోజు

- రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్ నుంచి..

రైలునెంబరు	నుంచి-వరకు	వెళ్లేసమయం
57272	రాయగడ-విజయవాడ	01.35
67262	రాజమండ్రి-విజయవాడ	03.45
77242	రాజమండ్రి-భీమవరం	04.25
57232	కాకినాడ-విజయవాడ	06.10
57260	రాజమండ్రి-నరసాపూర్	08.00
57258	కాకినాడ-తిరుపతి	09.13
77238	రాజమండ్రి-భీమవరం	12.15
57226	విశాఖ-విజయవాడ	13.40
67299	రాజమండ్రి-విజయవాడ	17.15
57265	విశాఖ -నర్సాపురం	23.35

✓ రాజమహేంద్రవరం నుంచి హైదరాబాద్ వెళ్లే బస్సులు



సర్వీస్ నెంబరు	మార్గం	సమయం
2781(సూపర్‌లగ్జరీ)	రాజమండ్రి-బీహెచ్ఈఎల్	రాత్రి 7:30
2827(సూపర్‌లగ్జరీ)	గోకవరం-బీహెచ్ఈఎల్	రాత్రి 8:07
2899(సూపర్‌లగ్జరీ)	తుని-జీడిమెట్ల	రాత్రి 8:14
3451(సూపర్‌లగ్జరీ)	మధురవాడ-బీహెచ్ఈఎల్	రాత్రి 8:46
2893(సూపర్‌లగ్జరీ)	తుని-బీహెచ్ఈఎల్	రాత్రి 9:15
3499(సూపర్‌లగ్జరీ)	నర్సీపట్నం-బీహెచ్ఈఎల్	రాత్రి 9:30
97021(గరుడ)	విశాఖ-హైదరాబాద్	రాత్రి 9:45
3369(సూపర్‌లగ్జరీ)	మధురవాడ-బీహెచ్ఈఎల్	రాత్రి 9:57
3355(అమరావతి ఏసీ)	మద్దిలపాలెం-అశోక్‌నగర్	రాత్రి 10:26
3377(సూపర్‌లగ్జరీ)	విశాఖ-హైదరాబాద్	రాత్రి 11:00
3357(గరుడప్లస్)	మద్దిలపాలెం-అశోక్‌నగర్	రాత్రి 11:00
3381(సూపర్‌లగ్జరీ)	మధురవాడ-బీహెచ్ఈఎల్	రాత్రి 11:55
3373(సూపర్‌లగ్జరీ)	మధురవాడ-హైదరాబాద్	రాత్రి 12:15
3447(సూపర్‌లగ్జరీ)	మధురవాడ-హైదరాబాద్	రాత్రి 1:15

నేడు, రేపు..

●నేడు స్థానిక సుబ్రహ్మణ్యమైదానంలో సీపీఎం మహాసభ నిర్వహించనున్నారు.

●స్థానిక 23, 24, 25,29,30,31,32, డివిజన్లలో గురువారం ఉదయం నుంచి జన్మభూమి-మాఊరి సభలు జరుగుతాయి. 33వ డివిజన్‌లో మధ్యాహ్నం 3గంటల నుంచి 5 గంటల వరకు సభ జరుగుతుంది.

రాజమహేంద్రవరం సిటీ

శ్యామలా సెంటర్, కోటిపల్లిబస్టాండ్, గోకవరం బస్టాండ్, పుష్కరాల రేవు, దేవీచౌక్, కంబాలచెరువు, రైల్వేస్టేషన్, వి.ఎల్.పురం, ఏవీ అప్పారావురోడ్డు, వైజంక్షన్, దానవాయిపేట, జెండాపంజారోడ్డు, సీటీఆర్ఐ

ఆంధ్రజ్యోతి 5

తూర్పుగోదావరి • గురువారం 4 జనవరి 2018

www.andhrajyothy.com

సమాచారం

టార్గెట్‌బాల్ పోటీల్లో రన్నర్‌గా ఏపీ మెన్ జట్టు

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 3: ఉత్తరప్రదేశ్‌లోని మాతూర్‌లో గతనెల 25 నుంచి 28వ తేదీవరకూ జరిగిన జాతీయ టార్గెట్‌బాల్ పురుషుల చాంపియన్‌షిప్‌లో ఏపీ స్టేట్‌మెన్ టీమ్ రన్నర్‌గా నిలిచిందని ఎన్‌సీఆర్ టార్గెట్‌బాల్ అసోసియేషన్ (యూపీ) తెలియజేసిందని స్థానిక ఎస్‌కేవీటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వేరయ్యనాయుడు తెలిపారు. ఏపీ నుంచి పాల్గొన్న ఈ జట్టులో తమ కళాశాలలో చదువుతున్న జి.మహేష్, వై.సతీష్ పాల్గొన్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వీరిని ప్రిన్సిపాల్‌తోపాటు స్పోర్ట్సు బోర్డు సభ్యులు డాక్టర్ డీవీ రమణమూర్తి, జి శరత్‌బాబు, డాక్టర్ జి.వెంకటరమణ, పీడీ పీపీ కిషోర్‌బాబు అభినందించారు.

ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 3: ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో పెట్టే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రతిపక్ష నేత జగన్మోహనరెడ్డి తమ ఎంపీలతో కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు వైరాల అప్పారావు డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ రాజమహేంద్రవరం డివిజన్, టౌన్ కమిటీ ఆధ్వర్యంలో సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలో బుధవారం ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ దీక్షలో డివిజన్ ఉపాధ్యక్షుడు అనంత వరపు గాంధీ, గోరింత భాగ్యరాజ్, వైరాల రమేష్, కుడెల్లి రత్నకిషోర్, ఉప్పాటి అప్పారావు, కొల్లి రాజు, కొడమంచిలి రాజు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రి బాయిపూలే జయంతి

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి: సావిత్రిబాయి పూలే 187వ జయంతి బుధవారం దానవాయిపేటలోని ప్రభుత్వ బీసీ బాలుర వసతిగృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎల్ఐసీ ఓబీసీ నాయకులు ధరణి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే చొరవతోనే పూర్వం సమాజంలో మహిళకు విద్య అందిందని కొనియాడారు. 10వ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ నాయకులు తాళ్లూరి బాబూరాజేంద్రప్రసాద్, కోరుకొండ చిరంజీవి, ఎస్.గన్నెయ్య, హాస్టల్ వార్డెన్ కృపావరం పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 3 : రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రి సమీపంలోని బస్‌షెల్టర్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. బస్ షెల్టర్ వద్ద ఉన్న స్థానికులు దీనిని గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలంకు చేరుకున్న పోలీసులు ఈ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడు సుమారు 35నుంచి 40 ఏళ్ల వయస్సు కలిగి ఉంటాడని వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెప్పారు.



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం



రూ.5 లక్షల చెక్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే ఆకుల, ప్రజాప్రతినిధులు

ప్రజల వద్దకు పాలనే జన్మభూమి

● రెండో రోజు జన్మభూమి-మా ఊరు

దేవీచౌక్(రాజమహేంద్రవరం), జనవరి 3: ప్రజల వద్దకు పాలనే జన్మభూమని, అభివృద్ధికి శ్రమించే ముఖ్యమంత్రి చంద్రబాబు తప్పా మరొకరు ఉండరని ప్రజాప్రతినిధులు అన్నారు. బుధవారం స్థానిక 9, 10 డివిజన్లలో కార్పొరేటర్ల ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు గ్రామసభలను నిర్వహించారు. మేయర్ పంతం రజనీశేషసాయి, ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, నగర ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ, గుడా చైర్మన్ గన్నికృష్ణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలవద్దకు పాలనే జన్మభూమని, అందువలన ప్రజలు వారి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలచుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. 9వ డివిజన్‌లో భౌగోళిక పరిస్థితుల వలన డ్రైనేజీ సమస్యగా మారిందని, దాని పరిష్కారంకోసం అధికారులతో కలిసి ఆలోచన చేస్తున్నామని చెప్పారు. పథకాలకు దరఖాస్తు చేసిన వెంటనే అర్హత సా ధించినట్లుకాదని, నిబంధనల ప్రకారం పరిశీలన అనంతరం లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. అర్హులైన అందరికీ కచ్చితంగా లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి అవ గాహన పెంచుకోవాలన్నారు. డ్వాక్రా మహిళల 9,10 తరగతుల పిల్లలకు స్కాలర్ షిప్పులు ఉన్నాయన్న విషయం ఎంత మందికి తెలుసని ప్రశ్నించారు. నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను, సంక్రాంతికి చంద్రన్న కానుకలను అందజేశారు. గృహాలు, పింఛన్లు, రేషన్‌కార్డులు, చంద్ర న్నబీమా, వివిధ రకాల సంక్షేమ పథకాల గురించి ప్రజా ప్రతినిధులు, అధికారులు వివరించారు. గృహాలకు, పింఛను, రేషను కార్డులకు దరఖాస్తు చేసుకున్న వారు తమకు మంజూరైందో లేదో తెలుసుకోవడానికి ఇబ్బందులు పడ్డారు. కొత్తగా అర్జీలు, దరఖాస్తులు సమర్పించడానికి వచ్చిన వృద్ధులు, చిరపల్లి సత్యవతి వంటి మహిళలు అవి ఎక్కడ ఇవ్వాలో కనీసం సమాచారం తెలిపే బోర్డులు కూడా పెట్టకపోవడంతో అయోమయానికి గురయ్యారు. సభకు దూరంగా తాగునీరు పెట్టడంతో సభ ముగిసిన తర్వాత పారబోయడం కనిపించింది. సభలకు ఇస్తున్న ప్రాధాన్యం ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి, మంజూరానవి చెప్పడానికి చొరవ చూపడం లేదని పలువురు అంటున్నారు. 9వ డివిజన్‌లో చంద్రన్న ప్రమాదబీమా కింద మంజూరైన ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, కార్పొరేటర్ కోసూరి చండీప్రియ, టీడీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

పక్షవాతం వచ్చి ఐదేళ్లయినా..



నా భర్త అంగర సీతయ్య డ్రైవర్‌గా పనిచేసేవారు. ఐదేళ్ళ క్రితం పక్షవాతం వచ్చింది. మంచం పట్టారు. నేను, నా కుమారుడు చిన్న చిన్న పనులు చేసుకుని కుటుంబాన్ని లాక్కొస్తున్నాం. వికలాంగ పింఛను కోసం మూడేళ్ల క్రితం నుంచి దరఖాస్తు చేస్తూనే ఉన్నాం. 30 ఏళ్ల నుంచి అద్దె ఇంట్లోనే ఉంటున్నాం. మా దీన స్థితిలో అద్దెలు భారంగా ఉన్నాయి. దయచేసి పింఛను, గృహం మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను.

-అంగర లక్ష్మి, 9వ డివిజన్

గృహం మంజూరు చేయండి

నా భర్త నరసింహమూర్తి పిల్లల చిన్నప్పుడే వదిలివేసి వెళ్ళిపోయారు. చిన్న హాస్టల్‌లో వంట చేసుకుంటూ జీవిస్తున్నాను. పిల్లలకు పెళ్ళిళ్ళ అయిపోయాయి. అద్దె కట్టుకోవడం భారంగాఉంది. గృహం మంజూరు చేయాలని జన్మభూమిలో అర్జీ ఇద్దామనివస్తే ఎక్కడ ఇవ్వాలో, ఎవరు రాస్తారో తెలియడం లేదు. నాకు చదువు రాదు.

- చిరపల్లి సత్యవతి, స్థానికురాలు

'సావిత్రి పూలే స్ఫూర్తితో మహిళలు విద్యావంతులు కావాలి'

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 3: సావిత్రి బాయిపూలే స్ఫూర్తితో మహిళలు విద్యావంతులు కావాలని టీడీపీ యువనాయకుడు ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు. స్థానిక పుష్కరాలరేవు వద్ద బీసీ ప్రజాసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే 187వ జయంతి నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యాచకులకు ఆహారపొట్లాలను పంపిణీ చేశారు. మహనీయురాలు జన్మదినం రోజు మంచి సేవాకార్యక్రమాలు చేసిన బీసీ ప్రజా సంక్షేమ సంఘం నగర అధ్యక్షుడు మేరపురెడ్డిరామకృష్ణను అభినందించారు. ఈకార్యక్రమంలో సంఘం యువజన విభాగం అధ్యక్షుడు మహ్మద్‌ఖాసీమ్, ఉపాధ్యక్షుడు ఆర్.మదువరప్రసాద్, నగర యువజన అధ్యక్షుడు లచ్చిరెడ్డి సురేష్, ఉపాధ్యక్షుడు పిల్లాడి రాజేష్, మహిళా అధ్యక్షురాలు పలివాడ రాజేశ్వరి, ఉపాధ్యక్షురాలు పడాల అనంతలక్ష్మి, కర్రి రవణమ్మ, మహ్మద్ గౌస్‌జానీ, అచ్యుతానంద్, పసన కృష్ణదేవి పాల్గొన్నారు.

మూల్‌నివాసీ సంఘ్ ఆధ్వర్యంలో..

మూల్‌నివాసీ సంఘ్ ఆధ్వర్యంలో స్థానిక గణేష్‌చౌక్ బీసీ బాలికల వసతి గృహంలో సావిత్రి బాయిపూలే జయంతిని ఆ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎన్.కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. సావిత్రిబాయిపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయిపూలే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా మహిళా విద్యను ప్రోత్సహించడం 1848లో పూణేలోని బుధ్వరపేటలో బాలికల కోసం స్కూల్‌ను స్థాపించడం తదితర సేవలను విద్యార్థులకు వివరించారు. మరో అతిథి డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ పి.కోమలి మాట్లాడుతూ విద్యార్థినులు సావిత్రిబాయిపూలేను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం కేక్‌కట్ చేసి సావిత్రిబాయిపూలే జీవితచరిత్ర లఘు పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బుద్దరాము, సంఘ్‌రాష్ట్ర ఉపాధ్యక్షుడు మార్గాని చంటిబాబు, ఆర్ అండ్‌బీ సూపరింటెండెంట్ కొంకి రమేష్ పాల్గొన్నారు.



యాచకుడికి ఆహారపొట్లాన్ని అందిస్తున్న వాసు

●బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

స్థానిక 31వ డివిజన్‌లో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు జరిగాయి. దీనికి బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ మార్గాని నాగేశ్వరరావు, మార్గాని రామకృష్ణగౌడ్, నరవా గోపాలకృష్ణలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. తొలుతగా సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. సంఘం నగర అధ్యక్షుడు మజ్జి అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి గోవిందరావు, గోలి రవి, దొమ్మేటి సోమశంకరం, బిల్డర్ చిన్నా, పొడుగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు చోట్ల సెల్‌ఫోను, నగదు దోపిడీ

రాజమహేంద్రవరంసిటీ, జనవరి3: రాజమహేంద్రవరంలో వేర్వేరుచోట్ల సెల్‌ఫోను, నగదును గుర్తు తెలియని దొంగలు అపహరించుకుపోయారు. వివరాల్లోకి వెళితే శాటిలైట్ సిటీకి చెందిన సాయిస్వామి అనే ఆటోడ్రైవర్ తన ఆటోతో మంగళవారం అర్ధరాత్రి దాటాక హుకుంపేట వెళుతుండగా అక్కడ నాయుడు, మరొక యువకుడు దాడిచేసి సాయిస్వామి వద్ద సెల్‌ఫోను, నగదును లాక్కుని పరారయ్యారు. ఈ దాడిలో గాయపడిన బాధితుడిని స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. స్థానిక బొబ్బిలివీధికి చెందిన యర్నాకుల ఆదినారాయణ అనే వ్యక్తి ఇంటిలో నిద్రించి ఉండగా కిటికీ వద్ద పెట్టిన సెల్‌ఫోను, నగదును గుర్తు తెలియని దొంగలు కిటికీ గుండా వాటిని లాక్కుని పరారయ్యారు. ఈ మేరకు బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో బొమ్మూరు, వన్‌టౌన్‌పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తడి, పొడి డస్టుబిన్‌లు ఏర్పాటు

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 3: రాజమహేంద్రవరం 36వ డివిజన్‌లో తడి, పొడి చెత్త సేకరణ కోసం ఏర్పాటు చేసిన డస్టుబిన్‌లను ఆ డివిజన్ కార్పొరేటర్ తంగెళ్ళ హరికిషోర్ (బాబి), శానిటరీ సూపర్ వైజర్ నారాయణరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ పరిసర ప్రాంతాల్లో తడి, పొడి చెత్త వేర్వేరుగా డంప్ చేసేందుకు ఈ డస్టుబిన్‌లు ఉపయోగపడతాయని స్థానిక ప్రజలు, వ్యాపారులు వీటిని ఉపయోగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో రాజమహేంద్రవరానికి మంచి ర్యాంక్ తీసుకొచ్చేందుకు ప్రజలు, వ్యాపారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్ ఏఎన్ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.



తడి, పొడి చెత్త డస్టుబిన్‌లను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ బాబి, ఎస్ఎస్ నారాయణ

అల్-అమీర్ విద్యార్థుల రక్తదానం

దేవీచౌక్(రాజమహేంద్రవరం), జనవరి 3: స్థానిక ప్రకాశంనగర్‌లోని అల్-అమీర్ డిగ్రీ, పీజీ కళాశాలలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో కళాశాలకు చెందిన విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి డాక్టరు ఆర్.మాధవి, ల్యాబ్ టెక్నీషియన్ నవీన్, రాజేష్, కళాశాల ప్రిన్సిపాల్ కె.రాంప్రసాద్‌బాబు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

సావిత్రిబాయి పూలే జయంతి

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 3: సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా స్థానిక భాస్కరనగర్‌లో బుధవారం సమావేశం నిర్వహించారు. దళిత మానవహక్కుల నాయకులు కొంకి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐ.రాంబాబు, వెంకటరత్నం, ఉమాకుమార్, ప్రసాద్, బాబూరావు పాల్గొన్నారు.

సమాచారం

● ముఖ్యమైన ఫోన్‌ నెంబర్లు

- మేయర్(రజనీశేషసాయి): 7680987601
- డిప్యూటీ మేయర్(వి.రాంబాబు): 9866612626
- కమిషనర్(విజయరామరాజు): 9866657600
- అదనపు కమిషనర్(సత్యనారాయణ): 9866657601
- డిప్యూటీ కమిషనర్(ఎంవీడీ ఫణిరామ్): 9849908358
- సూపరింటెండెంట్ ఇంజనీర్(ఓంప్రకాష్): 9866657627
- సిటీ ప్లానర్(రామ్‌కుమార్): 9866657604
- ఎంహెచ్‌ఓ(ఎంవీఆర్ మూర్తి): 9440176706
- వాటర్‌వర్క్స్ డీఈ(వీరభద్రరావు): 9866657606
- శానిటరీ సూపర్‌వైజర్(నారాయణరావు): 9849908325

● సినిమా గైడ్

అశోక	ఎంసీఏ
స్వామి	హలో
గీతా అప్సర	ఎంసీఏ
కుమారి	ఎంసీఏ
నాగదేవి	జవాన్
శ్రీ శివజ్యోతి	2 కంట్రీస్
రంభ	2 కంట్రీస్
ఊర్వశి	మళ్లీ రావా
మేనక	జ్యూమంజి
అనుశ్రీ(సాయికృష్ణ)	ఒక్కక్షణం
సూర్యప్యాలెస్	ఒక్కక్షణం
సూర్యమిని	జ్యూమంజి
శ్యామల	మళ్లీ రావా
రాజా	హలో

● రైతుబజార్లలో కూరగాయల ధరలు

3-1-2018 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	38-00
టమాట	10-00
వంకాయలు(నలుపు)	18-00
తెల్ల వంకాయలు	20-00
దొమ్మేరు వంకాయలు	24-00
పచ్చిమిర్చి	22-00
బెండకాయలు	24-00
కాకరకాయలు	26-00
బీరకాయలు	30-00
కాలిఫ్లవర్	14-00
క్యాబేజీ	16-00
క్యారెట్	36-00
దొండకాయలు	24-00
బంగాళాదుంపలు	11-00
గోరుచిక్కుడు	24-00
దోసకాయలు	16-00
ఆనబకాయ	12-00
పొట్లకాయి	12-00
అరటికాయ	6-00
చిక్కుళ్లు	32-00
చేమదుంపలు	30-00
కంద	26-00
ములక్కాడ	9-00
బీట్‌రూట్	28-00
కీర దోస	18-00
బీన్స్ కాయలు	40-00
బీన్స్ గింజలు	52-00
అల్లం	34-00
క్యాప్సికమ్	40-00
బొబ్బర్లు	24-00
చిలకడదుంపలు	18-00
పెండలం	28-00
ఆకాకరకాయ	48-00
మామిడికాయ	12-00
కొత్తిమీరకట్ట	5-00
ఆకుకూరలు(కట్ట)	3-00

-రాజమహేంద్రవరం అర్బన్

మత్తుపానీయాలతో ఆరోగ్యంపై దుష్ప్రభావం

- **డీసీహెచ్‌ఎస్ రమేష్‌కిషోర్**
- **జన్మభూమిలో ఆరోగ్యంపై అవగాహనా సదస్సు**

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 3: మత్తుపానీయాలవల్ల ఆరోగ్యం చెడిపోతుందని, దీంతో ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై అవగాహన కల్గి ఉండాలని జిల్లా వైద్యసేవల సమన్వయాధికారి, రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి.రమేష్‌కిషోర్ అన్నారు. బుధవారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యం-ఆనందం పేరుతో రాజమహేంద్రవరం శ్రీఆనం కళాకేంద్రంలో అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పానీయాలు ఆరోగ్యానికి హానికరమన్నారు. పొగతాగడం ఆరోగ్యానికి మంచిది కాదని, పొగాకువల్ల కేన్సర్ వంటి ప్రాణాంతక రోగాలు ప్రబలుతాయని హెచ్చరించారు. మత్తుపానీయాలపై వైద్య సిబ్బంది ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా తగినచర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం రూపొందించిన వైద్య పథకాలైన ఎన్టీఆర్ ఉచిత వైద్య పరీక్షలు, ఎన్టీఆర్ వైద్యసేవ, 102 ఉచిత కాల్ సెంటర్, ఆసుపత్రి పరికరాల నిర్వహణ, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్, చంద్రన్న సంచారచికిత్స, ఉచిత డయాలసిస్ సేవలు, ఆరోగ్యరక్ష,



సదస్సులో మాట్లాడుతున్న డీసీహెచ్‌ఎస్ డాక్టర్ టి.రమేష్‌కిషోర్

జననీ సురక్షా యోజన, ప్రధానమంత్రి మాతృత్వ యోజన, పల్స్ పోలియో కార్యక్రమం వంటి అనేక పథకాలున్నాయి. 108అంబులెన్స్ గురించి, సేవగురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌వో కోమలి, ప్రభుత్వాసుపత్రి ఆర్‌ఎంవో డాక్టర్ లక్ష్మీపతి, ఆశ వర్కర్లు, ఏఎన్‌ఎంలు, హెల్త్ విజిటర్లు, నర్సింగ్‌విద్యార్థులు, ఫార్మసీ, డెంటల్ విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల కళ్లలో ఆనందం చూసేందుకే సీఎం కృషి

- **జన్మభూమి కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు**



చంద్రన్న సంక్రాంతి కానుకను అందిస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరంసిటీ, జనవరి3: రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నప్పటికీ పేద, బడుగు, బలహీన, వెనుకబడినవర్గాల అభ్యున్నతి కోసం వారి కళ్లలో ఆనందం చూడటం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు కృషిచేస్తున్నారని మేయర్ పంతం రజనీశేషసాయి, ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ, గుడా చైర్మన్ గన్నికృష్ణలు పేర్కొన్నారు. బుధవారం 5వ విడత జన్మభూమి-మాఊరి కార్యక్రమం 2వ రోజు 11వ డివిజన్‌లో గగ్గర సూర్యనారాయణ, 12వ డివిజన్‌లో సురేష్, 13వ డివిజన్‌లో పాలిక శ్రీను, 14వ డివిజన్‌లో ఈతకోట బాపనసుధారాణి, 15వ డివిజన్‌లో తంగేటి వెంకలక్ష్మీ, 22వ డివిజన్‌లో మాటూరి రంగారావుల అధ్యక్షతన జన్మభూమి, మాఊరి సభలు జరిగాయి. ఈ సభలకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మేయర్, గుడా చైర్మన్‌లు, డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, కమిషనర్ విజయరామరాజులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఆయా సభలలో తొలుతగా స్థానిక ప్రజలకు చంద్రన్న సంక్రాంతి కానుక కిట్‌లను అందించారు. అనంతరం స్థానిక ప్రజలనుంచి పలు సమస్యలతో విజ్ఞాపనపత్రాలు స్వీకరించారు. డివిజన్లవారీగా జరిగిన అభివృద్ధిపై విసదీకరించారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించేందుకు జన్మభూమి, మాఊరు కార్యక్రమం ఉపయోగపడుతుందని చెప్పారు. 11వ డివిజన్‌లో జరిగిన జన్మభూమి, మాఊరి సభలో ప్రజల సౌకార్యార్థ హోమియో వైద్యులను అందుబాటులో ఉంచాలని, డిస్పెన్సరీలు తెరవాలని డివిజన్‌లో మేజర్ డ్రైయిన్‌లు నిర్మించాలని స్థానికులు సభలో ప్రజా ప్రతినిధులకు విన్నవించారు. వీటన్నింటిపైనా మేయర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు మాట్లాడారు. సమస్యలన్నింటనీ పరిష్కరిస్తున్నామని చెప్పారు. అనంతరం 11, 15వ డివిజన్లలో సామూహిక సీమంతాలను నిర్వహించారు. ఇల్లు లేని నిరుపేదలకు తమకు ఇల్లు ఇప్పించాలని ఆయా సభల్లో కోరగా, అర్హులందరికీ ఇళ్లు ఇచ్చేందుకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయని ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ వారితో అన్నారు. ఈ సభలలో అదనపు కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ, డిప్యూటీ కమిషనర్ ఫణిరామ్, టీడీపీ నాయకులు కాశీనవీన్‌కుమార్, ఆదిరెడ్డివాసు పాల్గొన్నారు.

రాజ్యలక్ష్మి కళాశాలలో సంక్రాంతి సంబరాలు

- **ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే వేడుకలు**

గోదావరి సిటీ, జనవరి 3: శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి డీఎడ్ కళాశాలలో పంతం సత్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతిసంబరాలు, తెలుగమ్మాయి పోటీలు, ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్థినులు ఎంతో ఉత్సాహంగా సంక్రాంతి సంబరాల్లో, పోటీలలో పాల్గొన్నారు. ముఖ్యఅతిథులుగా పంతం కొండలరావు, సీహెచ్ రజనీష్‌రెడ్డి, బిక్కిన రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ కాలాలు మారిన సంస్కృతి సంప్రదాయాలను గౌరవించాలని మొక్కలను నాటాలని, చెట్లను కాపాడాలని, పశు పక్ష్యాదులపై ప్రేమను చూపాలని, ప్లాస్టిక్ సంచులను నివారించాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్.ఉమాదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించాలన్నారు. అదే విధంగా కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ ఫ్రెషర్స్‌డే వేడుకలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ముఖ్యఅతిథిగా విచ్చేసిన వైసీపీ ఫ్లోర్‌లీడర్ మేడపాటి షర్మిళారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభించారు. విద్యార్థినులు డ్యాన్స్‌లతో అందరినీ అలరించారు. తెలుగమ్మాయి పోటీలలో లలిత, సంతోషి, తన్మయి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. ముగ్గులపోటీలలో దేవిక, నాగలక్ష్మి, ఝాన్సీలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా నిలిచారు. ముఖ్యఅతిథులు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.



వేడుకలలో పాల్గొన్న వైసీపీ ఫ్లోర్‌లీడర్ మేడపాటి షర్మిళారెడ్డి

రైల్వే సమాచారం



● రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్ నుంచి విజయవాడ వైపు.. ఎక్స్‌ప్రెస్ రైళ్లు: **ప్రతిరోజు..**

✓ విజయవాడ వైపు ఎక్స్‌ప్రెస్ రైళ్లు: ప్రతిరోజు

రైలునెంబరు	పేరు	నుంచి-వరకు	వెళ్లేసమయం
12703	ఫలక్‌నుమా	హౌరా-సికింద్రాబాద్	00.31
11020	కోణార్క్	భువనేశ్వర్-ముంబాయి	01.50
18519	ఎల్‌టీటీ	విశాఖపట్నం-ముంబాయి	02.27
12841	కోరమాండల్	హౌరా-చెన్నై	07.00
18645	ఈస్ట్‌కోస్ట్	హౌరా-హైదరాబాద్	08.02
12805	జన్మభూమి	విశాఖ-సికింద్రాబాద్	09.18
17240	సింహాద్రి	విశాఖ-గుంటూరు	10.40
22415	ఏపీ	విశాఖపట్నం-న్యూఢిల్లీ	10.52
18189	టాటాఅలెప్పీ	టాటానగర్-అలెప్పీ	13.16
13351	ధన్‌బాద్‌అళప్పుళ	ధన్‌బాద్-అలెప్పీ	13.16
12863	హౌరాయశ్వంతపూర్	హౌరా-యశ్వంతపూర్	13.57
12717	రత్నాచల్	విశాఖపట్నం-విజయవాడ	15.38
17644	సర్కార్	కాకినాడపోర్ట్-చెంగల్‌పట్టు	15.50
18463	ప్రశాంతి	భువనేశ్వర్-బెంగళూరు	16.10
17488	తిరుమల	విశాఖపట్నం-తిరుపతి	17.20
12839	మెయిల్	హౌరా-చెన్నైసెంట్రల్	17.34
12861	లింక్ దక్షిణ్	విశాఖ-హ.నిజాముద్దీన్	18.13
17210	శేషాద్రి	కాకినాడటౌన్-బెంగళూరు	18.41
17015	విశాఖ	భువనేశ్వర్-సికింద్రాబాద్	20.05
12727	గోదావరి	విశాఖ-హైదరాబాద్	20.39
12737	గౌతమి	కాకినాడపోర్ట్-సికింద్రాబాద్	21.40
12739	గరీబ్‌రథ్	విశాఖ-సికింద్రాబాద్	23.36

✓ విజయవాడ వైపు పాసింజర్ రైళ్లు: ప్రతిరోజు

● రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్ నుంచి..

రైలునెంబరు	నుంచి-వరకు	వెళ్లేసమయం
57272	రాయగడ-విజయవాడ	01.35
67262	రాజమండ్రి-విజయవాడ	03.45
77242	రాజమండ్రి-భీమవరం	04.25
57232	కాకినాడ-విజయవాడ	06.10
57260	రాజమండ్రి-నరసాపూర్	08.00
57258	కాకినాడ-తిరుపతి	09.13
77238	రాజమండ్రి-భీమవరం	12.15
57226	విశాఖ-విజయవాడ	13.40
67299	రాజమండ్రి-విజయవాడ	17.15
57265	విశాఖ -నర్సాపురం	23.35

✓ రాజమహేంద్రవరం నుంచి హైదరాబాద్ వెళ్లే బస్సులు



సర్వీస్ నెంబరు	మార్గం	సమయం
2781(సూపర్‌లగ్జరీ)	రాజమండ్రి-బీహెచ్‌ఈఎల్	రాత్రి 7:30
2827(సూపర్‌లగ్జరీ)	గోకవరం-బీహెచ్‌ఈఎల్	రాత్రి 8:07
2899(సూపర్‌లగ్జరీ)	తుని-జీడిమెట్ల	రాత్రి 8:14
3451(సూపర్‌లగ్జరీ)	మధురవాడ-బీహెచ్‌ఈఎల్	రాత్రి 8:46
2893(సూపర్‌లగ్జరీ)	తుని-బీహెచ్‌ఈఎల్	రాత్రి 9:15
3499(సూపర్‌లగ్జరీ)	నర్సీపట్నం-బీహెచ్‌ఈఎల్	రాత్రి 9:30
97021(గరుడ)	విశాఖ-హైదరాబాద్	రాత్రి 9:45
3369(సూపర్‌లగ్జరీ)	మధురవాడ-బీహెచ్‌ఈఎల్	రాత్రి 9:57
3355(అమరావతి ఏసీ)	మద్దిలపాలెం-అశోక్‌నగర్	రాత్రి 10:26
3377(సూపర్‌లగ్జరీ)	విశాఖ-హైదరాబాద్	రాత్రి 11:00
3357(గరుడప్లస్)	మద్దిలపాలెం-అశోక్‌నగర్	రాత్రి 11:00
3381(సూపర్‌లగ్జరీ)	మధురవాడ-బీహెచ్‌ఈఎల్	రాత్రి 11:55
3373(సూపర్‌లగ్జరీ)	మధురవాడ-హైదరాబాద్	రాత్రి 12:15
3447(సూపర్‌లగ్జరీ)	మధురవాడ-హైదరాబాద్	రాత్రి 1:15

కొనసాగుతున్న తెర చిత్రాల ప్రదర్శన

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 3 : స్థానిక కొటిలింగాల రేవు చింతాలమ్మ ఘాట్‌వద్ద పాత చిత్రాల ప్రదర్శన కొనసాగుతుంది. సంక్రాంతి పండుగవరకు ప్రతిరోజు సాయంత్రం 6గంటలకు పాత చిత్రాలను ప్రదర్శిస్తున్నారు. ఈచిత్రాల ప్రదర్శన ఉంటుందని అధికారులు తెలిపారు.

సమాచారం

పొగాకు రైతులకు శిక్షణా కార్యక్రమం

రాజమహేంద్రవరంరూరల్, జనవరి 3: రాజమహేంద్రవరం రూరల్ మండలం తొర్రేడు పొగాకు వేలం నిర్వహణాధికారి వై.సుబ్రహ్మణ్యం మిర్తిపాడు గ్రామంలో సొసైటీవద్ద పొగాకు రైతులకు సస్యరక్షణ చర్యలపై అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో పొగాకు మొక్కల వరుసల మధ్య సన్న నాగళ్ల దున్ని మొక్క గాలిపోసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఆ తరువాత గొర్రు, గుంటలు తవ్వాలన్నారు. దీనివల్ల కలుపు తీసేందుకు తేలిగ్గా ఉంటుందన్నారు. దీంతోపాటు మొక్క కొత్తవేరు పోసుకుని పెరుగుదలకు వీలుంటుందన్నారు. కార్యక్రమంలో క్షేత్ర సిబ్బంది జే.సురేంద్రకుమార్, రంగ నేతాజీ, క్షేత్ర సహాయకులు వెంకయ్య అరుణ్‌దాస్, ఆదినారాయణ, రైతులు వాకలపూడి సత్యనారాయణ, రాంబాబు, వీర్రాజు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న వేలం నిర్వహణాధికారి

అపస్మారక స్థితిలో గుర్తు తెలియని వ్యక్తి

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 3: స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద బుధవారం అపస్మారక స్థితిలో పడిఉన్న ఒక గుర్తు తెలియని వ్యక్తిని స్థానికులు 108 వాహనంలో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆ వ్యక్తి వయస్సు సుమారు 45 ఏళ్లు ఉంటుందని వివరాలు తెలియలేదని త్రీటౌన్ పోలీసులు తెలిపారు.

• సినిమా గైడ్

వీఎస్ మహాల్	ఎంసీఏ మిడిల్ క్లాస్..
శ్రీవిజయాటాకీస్	ఒక్కక్షణం
శ్రీవెంకటసూర్య	ఎంసీఏ మిడిల్ క్లాస్..
మురళీకృష్ణ	2కంట్రీస్

• కడియం పూల మార్కెట్ ధరలు

కిలో	రూపాయలు
చామంతి	80
కుంకుమ చామంతి	80
ఎల్లో క్రీం చామంతి	60
ఎల్లో చందమామ చామంతి	40
వైట్ చందమామ చామంతి	70
జూలు చామంతి	50
నీలం చామంతి	50
ఎల్లో బంతి	30
కలకత్తా బంతి	40
క్రిష్ణబంతి	50
జాజులు	600
కాగడాలు	300
లిల్లీ	40
కనకంబరం(బారు-1)	80
దేశవాళీ గులాబీలు(100పూలు)	50
హైబ్రీడ్ గులాబీలు(20పూలు)	150
స్టార్ గులాబీలు(కిలో)	200

ఊరు కోసం పని చేయండి

- తొర్రేడులో పారిశుధ్య పనుల ఆకస్మిక తనిఖీ
- విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉంటే తక్షణ చర్యలు తప్పవు
- సబ్ కలెక్టర్ సాయికాంత్ వర్మ



తొర్రేడులో పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

రాజమహేంద్రవరం రూరల్, జనవరి 3: పంచాయతీ అధికారులు, సిబ్బంది ఊరుకోసం పనిచేయండి, నాయకుల ఇళ్లలో కాదు అని రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్, రూరల్ మండల పరిధిలోని 10గ్రామాల ప్రత్యేకాధికారి సాయికాంత్ వర్మ అన్నారు. రాజమహేంద్రవరంరూరల్ మండలం తొర్రేడు గ్రామాన్ని ఉదయం 6గంటలకు వచ్చి పారిశుధ్య పనులను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఉదయం 5.30కే తొర్రేడు సెంటరులో డీఎల్‌పీవో వరప్రసాద్ వచ్చారు. ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి స్టీఫెన్ మాత్రం 5.50కు వచ్చారు. పై అధికారులు గ్రామంలో సందర్శించినప్పుడు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సమయపాలన పాటించకపోవడంపై పంచాయతీ కార్యదర్శి స్టీఫెన్‌పై మండిపడ్డారు. పంచాయతీ అధికారులు, పారిశుధ్య సిబ్బంది గ్రామ పంచాయతీకి సంబంధించిన పనులే నిర్వహించాలని, ఆ నాయకుడు చెప్పాడు, ఈ నాయకుడు చెప్పాడు అంటూ కుంటిసాకులు చెబుతూ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని తక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రతిరోజు ఉదయమే అన్ని గ్రామాలు సందర్శిస్తానని, పారిశుధ్య నిర్వహణపై ఎలాంటి లోటుపాట్లు కనిపించిన సహించేది లేదన్నారు.

అదేవిధంగా కాతేరు పంచాయతీ పరిధిలోని మల్లయ్యపేటనుంచి తొర్రేడు వెళ్లే ప్రధాన రహదారి, శ్యామలాంబ చెరువువద్ద అధ్వానంగా తయారైంది. దీనిపై 48గంటల్లో పారిశుధ్యం మెరుగుపరచాలని కాతేరు పంచాయతీ కార్యదర్శిని ఆదేశించినట్టు డీఎల్‌పీవో వరప్రసాద్ తెలిపారు. విలీన ప్రతిపాదిత 21గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, పారిశుధ్య సిబ్బంది గురువారం ఉదయం 6.30 గంటలకు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద పారిశుధ్య నిర్వహణపై సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు.

అర్హులందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు: ఎమ్మెల్యే గోరంట్ల

రాజమహేంద్రవరంరూరల్, జనవరి 3: మండలంలో అర్హులందరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇళ్లు మంజూరు చేస్తామని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. రాజమహేంద్రవరంరూరల్ మండల పరిధిలోని కాతేరు, వెంకటనగరం గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. కాతేరు గ్రామంలో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి పాల్గొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ప్రజలవద్దకు ప్రభుత్వ అధికారులు వచ్చేలా ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మండల పరిధిలో అర్హులైన నిరుపేదలందరికీ దశలవారీగా ఎన్టీఆర్ హౌసింగ్, హౌసింగ్ ఫర్ ఆల్ తదితర పథకాలవారీగా అందజేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉన్నత చదువులకై విదేశాలకు వెళ్లే వారికి రూ.10లక్షల వరకు ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. గ్రామాల్లో మంచినీటి ఎద్దడి రాకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామన్నారు. వెంకటనగరంలో ఇన్‌చార్జి ఎంపీడీవో సుబ్బారావు అధ్యక్షతన జన్మభూమి నిర్వహించారు. ఈ సందర్భంగా పలుశాఖలకు చెందిన అధికారులు శాఖాపరంగా చేసిన ప్రగతిని వివరించారు. ముందుగా జానపద గేయాలతో ప్రారంభించి ఆ తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందేశాన్ని ఎంఈవో నరసింహారెడ్డి చదివి వినిపించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో కొత్తగా మంజూరయిన రేషన్‌కార్డులు, పింఛన్లు చంద్రన్న బీమా, చంద్రన్న సంక్రాంతి కానుకలు విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఎమ్మెల్యే గోరంట్ల, అధికారులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి ప్రత్యేకాధికారి అనితశేఖర్, రూరల్ మండల ప్రత్యేకాధికారి ఎన్‌వీవీ రామసాయి, హౌసింగ్ డీఈ సోములు, తహసీల్దార్ పోసియ్య, ఇన్‌చార్జి పంచాయతీరాజ్ ఏఈ సూర్యనారాయణ, వ్యవసాయాధికారి కే.శ్రీనివాస్, వెలుగు ఏపీఎం పద్మావతి, ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు, హౌసింగ్ ఏఈ శ్రీకాంత్, మార్ని వాసుదేవరావు, గంగిన వీర హనుమంతరావు, ఎలిపే బాబూరావు, నున్న కృష్ణ, బిక్కిన సాంబశివరావు, వివిధ శాఖల అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



కాతేరులో పింఛన్లు పంపిణీ చేస్తున్న గోరంట్ల

పూలే ఆశయసాధనకు అందరూ పాటుపడాలి

- ఎంపీపీ మార్గాని లక్ష్మి

కడియం, జనవరి 3: నిమ్నవర్గాలు, మహిళలు అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషిచేసిన సావిత్రిభాయ్‌పూలే నేటి తరం అందరికీ ఆదర్శం అని ఎంపీపీ మార్గాని లక్ష్మి తెలిపారు. బుధవారం వేమగిరి బుద్ధవిహార్‌లో వ్యవస్థాపకుడు మహోదయ యాజరా అధ్యక్షతన సావిత్రిభాయ్ పూలే జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. పూలే దంపతులు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు మార్గాని సత్యనారాయణ, సర్పంచ్ గుత్తుల హరిప్రసాద్, చిలుకూరి శ్రీనివాసరావు, మహోదయ యాజరా, యనమదల వెంకటేశ్వరరావు, సత్తెమ్మమాట్లాడారు.



సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎంపీపీ

కడియంలో..

స్థానిక ఉన్నతపాఠశాలలో సావిత్రిబాయ్ పూలే జయంతి కార్యక్రమం పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం వై.సూర్యనారాయణ అధ్యక్షతన ఘనంగా జరిగింది. సావిత్రిబాయ్‌పూలే చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. పాఠశాలలో హిందీలో పీహెచ్‌డీ ఉన్నత చదువు చదివి విద్యార్థులకు బోధన చేస్తున్న ఉపాధ్యాయురాలు పి.జయలక్ష్మిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ కార్యదర్శి వెంకట్రావు, జి.సత్యనారాయణ, సాయిబాబా, పద్మశ్రీ పాల్గొన్నారు.

న్యాయవాది బైండోవర్‌ను ఖండిస్తున్నాం

- బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ముప్పాళ్ల

దేవీచౌక్(రాజమహేంద్రవరం), జనవరి 3: గతనెల 20వ తేదీన సీనియర్ న్యాయవాది డాక్టర్ పల్లా త్రినాథరావు విశాఖ జిల్లా వాకపల్లి గ్రామం వెళుతుండగా జీ.మాడుగుల పోలీసులు అదుపులోకి తీసుకొని బైండోవర్ కేసు నమోదు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ముప్పాళ్ల సుబ్బారావు తెలిపారు. విశాఖ జిల్లా పోలీసు ఉన్నతాధికారులు వాస్తవాలను గ్రహించి కేసును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

రైల్వే సమాచారం

- రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్ నుంచి విజయవాడ వైపు ఎక్స్‌ప్రెస్ రైళ్లు: **వీక్లీ స్పెషల్స్..**



✓ విజయవాడ వైపు ఎక్స్‌ప్రెస్ రైళ్లు: వీక్లీ

రైలునెంబరు	నుంచి-వరకు	ఏవారం	వెళ్లేసమయం
17479	పూరి-తిరుపతి	సోమ,మంగళ,గురు,శుక్ర,శని	03.25
17481	బిలాస్‌పూర్-తిరుపతి	బుధ, ఆది	03.25
22859	పూరి-చెన్నై	సోమ	04.22
15906	దిబ్రూగర్-కన్యాకుమారి	మంగళ	04.38
17204	కాకినాడ-భావనగర్	గురు	05.01
22614	హల్దీయా-చెన్నై	ఆది	05.12
22603	ఖరగ్‌పూర్-విల్లుపురం	శుక్ర,శని	05.12
22605	పురూలియా-విల్లుపురం	మంగళ	05.12
22825	షాలీమార్-చెన్నై	బుధ	05.12
02841	సత్రాగచి-చెన్నై	సోమ	05.24
22849	షాలీమార్-సికింద్రాబాద్	గురు	05.54
17206	కాకినాడ-షిరిడి	సోమ,బుధ,శని	07.16
22855	సత్రాగచి-తిరుపతి	సోమ	07.42
22851	సత్రాగచ్చి-మంగుళూరు	శుక్ర	07.42
22817	హౌరా-మైసూర్	శని	08.52
15930	దిబ్రూగర్-చెన్నై	బుధ	08.52
15630	గౌహతీ-చెన్నై	ఆది	08.52
12665	హౌరా-కన్యాకుమారి	మంగళ	08.52
12663	హౌరా-తిరుచురాపల్లి	సోమ,శుక్ర	08.52
12773	షాలీమార్-సికింద్రాబాద్‌ఏసీ	గురు	08.54
17221	కాకినాడ-ముంబై	బుధ, శని	09.57
12803	విశాఖ-హ.నిజాముద్దీన్(స్వర్ణజయంతి)	సోమ,శుక్ర	11.22
22807	సత్రాగచ్చి-చెన్నైఏసీ	బుధ,శని	11.22
18567	విశాఖ-కొల్లాం	గురు	11.22
18503	విశాఖ-షిరిడీ	గురు	12.13
18637	హతియా-బెంగళూరు	ఆది	12.57
12889	టాటానగర్-యశ్వంతపూర్	శని	12.57
12835	హతియా-యశ్వంతపూర్	సోమ,బుధ	12.57
12376	అసామ్‌సోల్-చెన్నై	గురు	12.57
18047	హౌరా-వాస్కోడిగామా	ఆది,మంగళ,బుధ,శుక్ర	15.53
12254	భాగల్‌పూర్-యశ్వంత్‌పూర్	గురు	15.53
12660	షాలీమార్-నాగర్‌కోయిల్	గురు	17.50
22642	షాలీమార్ - త్రివేండ్రమ్	సోమ,బుధ	17.50
12845	భవనేశ్వర్-యశ్వంతపూర్	ఆది	17.50
22644	పాట్నా - యర్నాకుళం	శుక్ర,శని	17.50
15228	ముజఫర్‌పూర్-యశ్వంత్‌పూర్	మంగళ	17.50
12510	గౌహతి-బెంగళూరు	సోమ,మంగళ,బుధ	18.55
12514	గౌహతి-సికింద్రాబాద్	శుక్ర	18.55
15902	దిబ్రూగర్-యశ్వంత్‌పూర్	ఆది	18.55
06532	హౌరా-బెంగళూరు	సోమ	18.55
18401	పూరీ-ఓఖా	ఆది	21.00
18501	విశాఖ-గండిగామ్	గురు	21.00
12775	కాకినాడ-సికింద్రాబాద్‌ఏసీ	ఆది,మంగళ,గురు	21.08
22801	విశాఖ -చెన్నై	శుక్ర	21.55
22833	భువనేశ్వర్-కృష్ణరాజపురం (హమ్‌సఫర్)	సోమ	21.57
22869	విశాఖపట్నం-చెన్నై	సోమ	22.07
12898	భువనేశ్వర్-పుదుచ్చేరి	మంగళ	22.13
12830	భువనేశ్వర్- చెన్నై	గురు	22.28
22869	విశాఖ-చెన్నై	సోమ	22.28
22879	భువనేశ్వర్-తిరుపతి	శని	22.28
18309	సంబల్‌పూర్-నాందేడ్ (నాగావళి)	సోమ,శుక్ర,ఆది	22.42
18509	విశాఖ-నాందేడ్	మంగళ,బుధ,శని	22.42

ఆంధ్రజ్యోతి 13
తూర్పుగోదావరి • గురువారం
4 జనవరి 2018
www.andhrajyothy.com

రాజమహేంద్రవరం రూరల్

ఎస్సీ వర్గీకరణ బిల్లు కోసం ధర్నా

గోకవరం, జనవరి 3: పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరసన కార్యక్రమం గోకవరంలో బుధవారం కూడా కొనసాగింది. స్థానిక బాబూ జగజ్జీవన్‌రామ్ కమ్యూనిటీ హాల్ సమీపంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు శ్రీను ఆధ్వర్యంలో నిరసన శిభిరాన్ని ఏర్పాటుచేశారు.

సమస్యల పరిష్కార దిశగా జన్మభూమి

● ఎంపీపీ మార్గాని లక్ష్మి



ఎంఆర్‌పాలెంలో చంద్రన్న బీమాబాండ్లు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

కడియం, జనవరి 3: సమస్యల పరిష్కారానికి జన్మభూమి-మాఊరు కార్యక్రమం చక్కని వేదిక అని ఎంపీపీ మార్గాని లక్ష్మిసత్యనారాయణ అన్నారు. బుధవారం ఉదయం జేగురుపాడులో సర్పంచ్ రావూరి నాగమణి, ఉపసర్పంచ్ గారపాటి శ్రీఅమరనాద్ అధ్యక్షతన మధ్యాహ్నం మాధవరాయుడుపాలెంలో సర్పంచ్ గొల్లపల్లి కళ్యాణి అధ్యక్షతన జన్మభూ మి-మాఊరు గ్రామసభల కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్గాని లక్ష్మిసత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రం లోటుబడ్జెట్‌లో ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. పేద ప్రజల సంక్షేమానికి ఎన్టీఆర్ భరోసా, ఎన్టీఆర్ హౌసింగ్, ఎన్టీఆర్ వైద్య సేవలు వంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. రాజమహేంద్రవరంరూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి నియోజకవర్గానికి కోట్లాది రూపాయల నిధులు తీసుకువచ్చి సుందరంగా తీర్చిదిద్దారన్నారు. మండలాభివృద్ధికి వంద కోట్లకుపైగా నిధులు తీసుకువచ్చి మండలంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. గ్రామసభలకు ముందుగా తెలుగుతల్లి ప్రార్ధనా గీతాన్ని ఆల పించారు. జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో పాఠశాల విద్యార్థులు పలు నాటికలు, గ్రామాల పరిశుభ్రత, వరకట్న దురాచారం వంటి అంశాలపై నాటికలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. మహిళలకు సీమంతాలు కార్యక్రమాలు నిర్వహించారు. చంద్రన్నబీమాబాండ్లు, చంద్రన్నసంక్రాంతి ఉచిత సరుకులు పంపిణీ చేశారు. రెవెన్యూ శాఖ ఏర్పాటు చేసిన స్టాల్‌వద్ద పలువురు నుంచి ఆర్జీలు స్వీకరించారు. వైద్య, వ్యవసాయ, ఉద్యానవనశాఖలు ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను సందర్శించారు. ఆయా స్టాల్స్ వద్ద ఆయా శాఖలు చేపడుతున్న పథకాలు గురించి వివరించారు. జేగురుపాడు, పాలెం గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో రావూరి నాగమణి, గారపాటి శ్రీఅమరనాద్, ఎంపీపీ మార్గాని లక్ష్మిసత్యనారాయణ, జెడ్పీటీసీ పాలపర్తి రోజా, అన్నందేవుల చంటి, వైస్ ఎంపీపీ వెలుగుబంటి నాని, ఎంపీటీసీలు నాగిరెడ్డి వీరశివాజీ, అన్నందేవుల సత్యవేణి, కొల్లిమల్ల వెంకటలక్ష్మి, సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు గుత్తుల హరిప్రసాద్, పాతూరి సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు దొంతంశెట్టి భద్రయ్య, పాలపర్తి ప్రకాష్, వరగోగుల రుద్రయ్య, ప్రత్యేకాధికారి సీహెచ్ కాశీవిశ్వనాద్‌చౌదరి, తహసీల్దారు కె.రాజ్యలక్ష్మి, ఎంపీ డీవో కె.రత్నకుమారి ఎంఈవో వి.లజపతిరాయ్, హౌసింగ్ ఏఈ సత్యనారాయణమూర్తి, ఏవో డాక్టర్ కళ్యాణసూర్యకుమార్, అధికారులు పాల్గొన్నారు.



జేగురుపాడులో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



గర్భిణులకు సీమంతం చేస్తున్న ఎంపీపీ మార్గాని లక్ష్మి, ఉపసర్పంచ్ అమరనాథ్

సమాచారం

స్త్రీ నిధికి రూ.100 కోట్ల రుణాలు

● డీఆర్‌డీఏ ఏజీఎం ధర్మేంద్ర

సీతానగరం, జనవరి 3 : స్త్రీనిధికి రూ.100 కోట్ల రుణాలు లక్ష్యంగా పనిచేస్తున్నామని డీఆర్‌డీఏ ఏజీఎం ధర్మేంద్ర తెలిపారు. సీతానగరంలో స్త్రీశక్తి భవనాన్ని బుధవారం ఆయన సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.100 కోట్ల రుణాల లక్ష్యానికి గాను ఇప్పటి వరకు 50 కోట్లు రుణాలుగా అందించామని, మార్చి31నాటికి మిగిలిన రూ.50కోట్ల రుణాలు ఇవ్వనున్నా మన్నారు .రైతు గ్రూపులను ఏర్పాటుచేసి పాడి పశువుల నిమిత్తం రూ.10కోట్లు రుణాలు ఇవ్వడానికి కృషి చేస్తున్నామన్నారు.

శంఖవరంలో పిచ్చికుక్క స్వైరవిహారం

● 16 మందికి గాయాలు

శంఖవరం, జనవరి3: స్థానిక వైష్ణవమాన్యం కాలనీలో పిచ్చికుక్క స్వైర విహారంచేసి 16 మందిని గాయపరిచింది. స్థానికంగా ఉండే కుక్క ఒక్కసారిగా గ్రామస్థులపై దాడి చెయ్యడం ప్రారంభించిందని దీంతో గ్రామస్థులు పరుగులు తీసినట్లు తెలిపారు. గ్రామానికి చెందిన గాది కృష్ణ, పర్వత అశ్విక, అనపర్తి బాలు, గాది సత్యనారాయణ, చామంటి వీరకనకలక్ష్మి, మడిక సతీష్, పర్వత హర్షికలతోపాటు మరో 9మందిని పిచ్చికుక్క గాయపరచినట్లు స్థానికులు తెలిపారు. గ్రామస్థులు కుక్కను వెంటాడి హతమార్చారని వారన్నారు. ఆసుపత్రికి నలుగురే కుక్క గాటుతో గాయపడిన వారు వచ్చారని వీరికి ప్రాథమిక చికిత్సనిర్వాహించామని ఆసుపత్రి వైద్యురాలు రాజకుమారి తెలిపారు.

జన్మభూమి సభ ఆలస్యంపై ఎమ్మెల్యే ఆగ్రహం

కోరుకొండ, జనవరి 3: కోరుకొండ మం డలం దోసకాయలపల్లి గ్రామ పంచాయితీ వద్ద ఈరోజు ఉదయం 10గంటలకు ప్రారంభం కావాల్సిన జన్మభూమి గ్రామ సభ షెడ్యూల్ ప్రకారం ప్రారంభం కాకపోవడంతో ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు అధికారుల బాధ్యతారాహిత్యాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. దీంతో సంబంధిత అధికారులందరికీ రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ నుంచి చోకాజ్‌నోటీసులు వచ్చాయి. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఉదయం 10.15 సమయంలో గ్రామ సభలో పాల్గొనేందుకు ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ దోసకాయలపల్లి పంచాయితీకి వచ్చారు. ఆ సమయానికి అధికారుల బృందం గ్రామ సభనుప్రారంభించకపోగా కుర్చీలు, బెంచీలు సర్దుతున్నారు. దీంతో అక్కడున్న పంచాయితీ కార్యదర్శి ఇతర అధికారులను ఎమ్మెల్యే ప్రశ్నించారు. అక్కడి నుంచి ఆయన వేరే గ్రామ సభకు వెళ్ళిపోయారు. ఈ విషయాన్ని ఆయన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళడంతో మధ్యాహ్నం గ్రామ సభ ముగిసేలోపల సంబంధిత అధికారులందరికీ రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ నుంచి ఆన్‌లైన్‌లో షోకాజ్‌నోటీసులు వచ్చాయి.

ధవళేశ్వరం గ్రామపంచాయతీని సందర్శించిన సబ్‌కలెక్టర్

ధవళేశ్వరం, జనవరి 3: ధవళేశ్వరం గ్రామపంచాయతీని బుధవారం సబ్‌కలెక్టర్ సాయికాంత్‌వర్మ సందర్శించారు. జన్మభూమి, మాఊరు కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని జన్మభూమికమిటీ సభ్యులు స్థానిక నాయకులతో కలిసి పంచాయతీ కార్యాలయంలో టెలివిజన్ ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి కార్యాలయం వెనుక ఉన్న విశాలమైన ప్రాంగణంలో ఆకు కూరలు, కూరగాయలు పండించాలని, కార్యదర్శి ఏవీవీ రమణకు సూచించారు. గ్రామంలోని ప్రధాన మురుగుడ్రైయిన్ ఊరాకాలువ నిర్మాణం పనులు నత్తనడకన సాగుతున్నాయని, డ్రైయిన్‌ల నిర్మాణంపూర్తి కాకపోవడంతో మురుగునీటితో వీధుల్లోకి కాలువలు పొంగిపొర్లుతున్నాయని, చిన్నపాటి వర్షంవస్తే మరింత ఇబ్బంది ఎదుర్కొంటున్నామని, టీఎన్‌టీయూసీ నాయకుడు ఎర్రమోతు ధర్మరాజు, సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. డ్రైయిన్ పనుల గురించి పంచాయతీ కార్యదర్శిని అడిగి సబ్‌కలెక్టర్ అడిగి తెలుసుకున్న సబ్‌కలెక్టర్ నిర్మాణ పనులు పూర్తి అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్‌చైర్మన్ శీలంశెట్టి శ్రీనివారావు, పార్టీ పట్టణాధ్యక్షుడు పుకెళ్ళ సత్తిబాబు,జన్మభూమి కమిటీ సభ్యులు ఆళ్ళ ఆనందరావు, నాయకులు కట్టా శ్రీనివాసరావు, బర్రి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబు సందేశాన్ని టీవీ ద్వారా వీక్షిస్తున్న సబ్‌కలెక్టర్, టీడీపీ నాయకులు

సత్యదేవ నర్సరీని సందర్శించిన ఎమ్మెల్యే ఆకుల



సత్యదేవ నర్సరీలో మొక్కలను తిలకిస్తున్న ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ

కడియం, జనవరి 3: కడియపులంక సత్యదేవ నర్సరీని బుధవారం రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ తన కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. నర్సరీలో ఇటీవల ఏర్పాటుచేసిన విరివనాల కూర్పును, నర్సరీలో వివిధ రకాల మొక్కలను తిలకించారు. పర్యావరణ పరిరక్షణలో కడియం నర్సరీలు కీలకపాత్ర పోషిస్తున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల తెలిపారు. ఈకార్యక్రమంలో సత్యదేవనర్సరీ యాజమాన్యం పుల్లా సత్యనారాయణ, పుల్లా ఆంజనేయులు, పుల్లా వీరవెంకట్రావులు మొక్కల గురించి డాక్టర్ ఆకుల సత్యనారాయణకు వివరించారు. ఈ కార్యక్రమంలో వెలుగుబంటి సత్యప్రసాద్, వారా రాము, వెలుగుబంటి వెంకటాచలం, పుల్లా పెద సత్యనారాయణ, చినసత్యనారాయణ, వీర్రాజు ఉన్నారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జన్మభూమి - మాఊరు

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 3: రాజమహేంద్రవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2వ రోజు బుధవారం జన్మభూమి, మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రిన్సిపాల్ కొత్తపల్లి వీర్రాజు అధ్యక్షత వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలని, తరచూ వ్యాయాయం చేయాలని పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని తెలిపారు. అనంతరం ఎన్‌ఎస్‌ఎస్ పీవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవడ ద్వారా వ్యాధులకు దూరంగా ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అధ్యాపకుల సంఘం కార్యదర్శి వి.శ్రీనివాసరావు, అధ్యాపకులు పీవీ రమణ, ఎన్‌ఎస్ యూఎల్ నరసింహం, వెయ్యిమంది విద్యార్థులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ వీర్రాజు

దీక్షా శిబిరం ధ్వంసంపై పోలీసులకు ఫిర్యాదు

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 3: స్థానిక 44, 47 డివిజన్ల పరిధిలోని ఇందిరా సత్యనగర్ పుంతరోడ్డు వాసులు వారివారి ఇళ్ల పరిరక్షణకోసం చేపట్టిన దీక్షను భగ్నం చేసేందుకు కొంతమంది గుర్తు తెలియని వ్యక్తు లు మంగళవారం అర్ధరాత్రి దాటాక శిబిరాన్ని ధ్వంసం చేశారు. ఈ చర్యను నిరసిస్తూ బీసీ సంఘం మహిళా విభాగం జాతీయ కార్యదర్శి బుధవారం త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమైక్యాంధ్ర ఉద్యమకారుడు దేశిరెడ్డి బలరామ నాయుడు, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్‌వీ శ్రీనివాస్, లోక్‌సత్తా కన్వీనర్ ఎంవీ రాజగోపాల్‌లతో కలిసి త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీక్షను పాడుచేయడంకోసం ప్రయత్నించిన వారిపై చర్యతీసుకోవాలని డిమాండ్ చేశారు.



త్రీటౌన్‌లో ఫిర్యాదు చేస్తున్న బీసీ మహిళా సంఘం కార్యదర్శి హారిక

క్రీస్టియన్ యూత్‌లీగ్ ఆధ్వర్యంలో ప్రేమ విందు

ధవళేశ్వరం, జనవరి 3: ధవళేశ్వరంలోని ఇందిరా కాలనీలో క్రీస్టియన్ యూత్‌లీగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్‌మస్ వేడుకలను పురస్కరించుకుని బుధవారం ప్రేమ విందును ఏర్పాటుచేశారు. 2వేల మంది ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాతపూడి సత్యనారాయణ, టీ.ఆనంద్, నాగేంద్ర, మోరంపూడి రమేష్, పసలపూడి పాపారావు, పౌరోజు ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

కల్యాణోత్సవాలపై నేడు కలెక్టర్ సమీక్ష

అంతర్వేది, జనవరి 3: ఈనెల 24 నుంచి ప్రారంభమయ్యే అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాలపై కలెక్టర్ కార్తికేయమిశ్రా ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం గురువారం ఉదయం నిర్వహించ నున్నట్టు ఆలయ ఏసీ మాచిరాజు లక్ష్మీనారాయణ తెలిపారు. కల్యాణోత్సవాల ఏర్పాట్లు, ఉత్సవాలు నిర్వహించే దుకు అధికారులతో సమావేశమై చర్చిస్తారన్నారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని లక్ష్మీనారాయణ కోరారు.

సంక్షిప్తం..

ఎమ్మెల్యేకు సత్కారం



గొల్లపల్లిని గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

మలికిపురం, జనవరి 3: మోరి పట్ట తనకు ఎనలేని అభిమానం ఉందని ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు అన్నారు. ఎంపీపీ లక్ష్మీ సరస్వతి, రమేష్ దంపతులు ఎమ్మెల్యేను గజ మాల, దుశ్శాలువాలతో సన్మానించారు. కార్య మంలో చింతా వీరభద్రేశ్వరరావు, సర్పంచ్ కొల్లాబత్తుల రూన్సీలక్ష్మీబాయి పాల్గొన్నారు.

నేడు లలితా ప్రవచనాలు

రాజోలు, జనవరి 3: కడలిలో జిల్లా ప్రజాపరిషత్ పాఠశాల ఆవరణలో ఈనెల 4 నుంచి 6వ తేదీవరకు సామవేద షణ్ముక శర్మచే లలితాదేవి మహత్యం అనే అంశంపై ప్రవచనాలు జరగనున్నాయని డాక్టర్ కాశీ భట్ల సీతారామారావు తెలిపారు. సాయంత్రం 6 గంటల నుంచి ప్రవచనాలు ప్రారంభమవు తాయని చెప్పారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పర్యాటక భవనం అప్పగింత

అంతర్వేది, జనవరి 3: అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ కల్యాణమండ పానికి ఆనుకుని ఉన్న పర్యాటక భవనాన్ని ఆలయ అధికారులకు బుధవారం అప్పగించి నట్టు ఆలయ ఏసీ మాచిరాజు లక్ష్మీనారా యణ తెలిపారు. అమలాపురం ఆర్డీవో బీవీ రమణ పర్యాటక శాఖ అధికారులతో మాట్లాడి భక్తుల రద్దీ మేరకు భవనం అవస రమవుతుందని అడగగా వారు సాను కూలంగా స్పందించి రెవెన్యూ అధికారులచే భవనాన్ని తెరిచి శుభ్రం చేయించినట్టు తెలి పారు. రానున్న రోజుల్లో ఈభవనం భక్తులకు ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.

రైల్వేలైన్ సర్వే

మలికిపురం, జనవరి 3: కోటిపల్లి-నర సాపురం రైల్వేలైన్ ఎలైన్‌మెంట్ మార్పుకోసం రైల్వే, రెవెన్యూ, సర్వే శాఖ అధికారులు బుధ వారం దిండిలో పరిశీలన చేశారు. కోటిపల్లి-నరసాపురం పాతలైన్ నివాసాలమధ్య నుంచి వెళుతుందని, దీంతో కొత్తగా సర్వే చేశారు. కార్యక్రమంలో రైల్వే డీఈ రాజేంద్రప్రసాద్, ఎస్ఎస్‌వీకేవీ ప్రతాప్‌రెడ్డి, సర్వేశాఖ ఎస్.నాగే శ్వరరావు, కేవీ ప్రసాద్ పాల్గొన్నారు.

పింఛన్ల అందజేత

మలికిపురం: జన్మభూమి సభలో ఉయ్యూరివారిమెరక సర్పంచ్ చొప్పల విజయ కుమారి సర్పంచ్ నూతనంగా పింఛన్లు, విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించారు.

● సినిమా గైడ్

మలికిపురం:	
వెంకటనారాయణ	ఎంసీపీ
శంకర్	---------------
పద్మజ	హలో
సత్యజ్యోతి	గృహం
లక్కవరం:	
వేణుగోపాల	ఎంసీపీ

రాజస్థాన్ పనితనం!

మలికిపురం, జనవరి 3: రాజస్థాన్‌కు చెందిన పలువురు ఏటా మాదిరిగానే బృందా లుగా వచ్చి కమ్మరి పనిని మండలంలో చేస్తున్నారు. వ్యవసాయ పనిముట్లు, కత్తులు, గొడ్డళ్ల వంటి వస్తువుల తయారీ, సంబంధిత పనులు కూడా చేస్తున్నారు. మహిళలు కూడా ఈ పనుల్లో పాల్గొ ంటున్నారు. నాణ్యమైన వస్తువులను తయారుచేసే కమ్మరులు అందుబాటులో లేక మండల రైతాంగం నానా ఇబ్బందులు పడు తున్నారు. ఇటువంటి తరుణంలో రెండేళ్ల నుంచి సంక్రాంతికి ముందు రాజస్థాన్ ప్రజలు బృందాలుగా వచ్చి ఈ వ్యవసాయ పనిముట్లు, పనులను తక్కువ రేటుకే



పనులు చేస్తోన్న రాజస్థాన్ ప్రజలు

చేయడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తు న్నారు. సాధారణంగా ఒక గునపానికి ఆరు వేయడానికి స్థానిక కమ్మరులు రూ.300 నుంచి రూ.500 వరకు డిమాండ్ చేస్తుం డగా, రాజస్థాన్ బృందం కేవలం రూ.100కే ఆ పనిని చేస్తున్నారని పలువురు తెలియజేస్తున్నారు.

చేనేత సంక్షేమానికి ఎనలేని ప్రాధాన్యత

▸▸ రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు

మలికిపురం, జనవరి 3: చేనేత కార్మికు ల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం ఎనలేని ప్రాధా న్యత ఇస్తుందని రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు అన్నారు. మోరి చేనేత సహకార సంఘం వద్ద సొసైటీ అధ్యక్షుడు చింతా వీరభ ద్రేశ్వరరావు సమకూర్చిన 400 దుప్పట్లను వృద్ధులకు ఎమ్మెల్యే అందజేశారు. నూతనంగా మంజూరైన 68 పింఛన్లు, త్రిఫ్టండ్ పథకంలో మంజూరైన రూ.1.33 లక్షల సహాయాన్ని విద్యా ర్థులకు అందజేశారు. గొల్లపల్లి మాట్లాడుతూ చేనేత సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రుణమాఫీ జరిగిందని, 50 సంవత్స రాలు నిండినవారికి పింఛన్లు కూడా అందజేస్తు న్నామని పేర్కొన్నారు. చేనేత కార్మికులు తెలివై నవారని, మంచిచెడులను నిశితంగా గమనిస్తా రని, రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతున్న ముఖ్య మంత్రికి, సంఘం కోసం నిరంతరం శ్రమిస్తున్న అధ్యక్షుడు వీరభద్రేశ్వరరావుకు చేయూతనివ్వా లని కోరారు. సమావేశంలో చింతా వీరభద్రేశ్వర రావు, సెంట్రల్ డెల్టా చైర్మన్ సాయిబాబురాజు, ఎంపీపీ లక్ష్మీసరస్వతి, డెవలప్‌మెంట్ అధికారి సూరిబాబు, సర్పంచ్‌లు రూన్సీలక్ష్మీబాయి, చింతా వెంకటరమణి, ఆత్మచైర్మన్ సాయిబాబు, చేనేత అధికారి సూరిబాబు పాల్గొన్నారు.

పండుగ వాతావరణంలో జన్మభూమి :ఎమ్మెల్యే గొల్లపల్లి

మలికిపురం, జనవరి 3: జన్మభూమి కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిపించా లని ముఖ్యమంత్రి ఆశించారని, దానికంటే రెట్టించిన ఆనందంతో ప్రజలు పాల్గొంటున్నా రని రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు అన్నారు. మోరిలో సర్పంచ్ కొల్లాబత్తుల రూన్సీలక్ష్మీబాయి అధ్యక్షతన జరిగిన జన్మ భూమి- మా ఊరు కార్యక్రమంలో ముఖ్యఅతి థిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు ఒక భరోసా కల్పించారని, ఆయనపై రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు నమ్మకం ఏర్పడిందన్నారు. మూడున్నర సంవ త్సరాల పాలనలో రాష్ట్రాన్ని అన్నిరంగాల్లోను అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రికే ద క్కుతుందన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీకీ ఏ వర్గానికి ఇబ్బంది లేకుండా ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారన్నారని ఎమ్మెల్యే చెప్పారు. చదువుతోనే అభివృద్ధి ముడిపడి ఉందని, ప్రతి ఒక్కరూ పిల్లలను మంచి చదువులు చదివించాలని కోరారు. గృహ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని అధికారు లకు, ప్రజాప్రతినిధులకు ఆయన సూచించారు. సమావేశంలో నూతన గృహాలు నిర్మించుకునే వారికి మంజూరు పత్రాలు, చంద్రన్న బీమా ప త్రాలు, విద్యార్థులకు ఉపకార వేతనాలను అందచేశారు. ఈ సందర్భంగా మోరి హైస్కూల్ విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు ని ర్వహించారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ స్పీకర్ ఏవీ సూర్యనారాయణరాజు, ఎంపీపీ పప్పుల లక్ష్మీసరస్వతి, సెంట్రల్ డెల్టా చైర్మన్ భూపతిరాజు ఈశ్వరరాజువర్మ, సొసైటీ అధ్యక్షు డు చింతా వీరభద్రేశ్వరరావు, ఓగూరి విజయకు మార్, గుబ్బల నాగేశ్వరరావు, పిండి వెంకటమో హనరావు, ఎంపీడీవో త్రిశూలపాణి. మలికి పురం మండలంలో కత్తిమండ, బట్టేలంక, చింత లమోరి, శంకరగుప్తం గ్రామాల్లో జరిగిన జన్మ



మోరిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొల్లపల్లి

భూమి సభల్లో గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీడీవో, తహసీల్దార్ పాల్గొన్నారు.

ఐసీడీఎస్ పాత్ర మరువలేము

ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనలో ఐసీడీఎస్ పాత్ర మరువలేమని రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తల్లీబిడ్డల సంక్షేమా నికి ఎనలేని ప్రాధాన్యతను ఇస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ అంగన్‌వాడీల బలోపేతానికి ముందుకు రావాలన్నారు. గర్భిణులకు సీమం తాలు, చిన్నపిల్లలకు అన్నప్రాసనలు ఎమ్మెల్యే చేశారు. కార్యక్రమంలో సీడీపీవో శైలజ, ఎంపీపీ లక్ష్మీసరస్వతి, సర్పంచ్ రూన్సీలక్ష్మీబాయి, అంగ న్‌వాడీ వర్కర్లు పద్మావతి, జ్యోతి, శేషవేణి, సునీత, వరలక్ష్మి పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

రాజోలు: జన్మభూమి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోం దని, దానిని ప్రజలందరూ సద్వినియోగం చేసు కోవాలని పాలగుమ్మి, బి.సావరం సర్పంచ్‌లు కడలి మంగాదేవి, కుంపట్ల మంజులతాదేవి కోరారు. పాలగుమ్మి, బి.సావరంలలో గ్రామపం చాయతీ కార్యాలయాల వద్ద జన్మభూమి మా ఊరు కార్యక్రమం వారి అధ్యక్షతన బుధవారం జరిగాయి. గతంలో ప్రజల వద్దకు ప్రభుత్వం త రహాలో ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజల చెంతనే పంపి ప్రజాసమస్యలను సత్వరం పరి ష్కరించేందుకే చంద్రబాబునాయుడు ఈ కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మూడు న్నర సంవత్సరాలకాలంలో పాలగుమ్మి, బి.సా వరం గ్రామాల్లో ఎమ్మెల్యే సహకారంతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి నట్టు తెలిపారు. వేగివారిపాలెం, చెన్నడం గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద సర్పం చ్‌లు యాండ్ర సీతామహాలక్ష్మి, మట్టా బాల ఈశ్వరప్రసాద్ అధ్యక్షతన జన్మభూమి మా ఊరు కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమాల్లో ఎంపీడీవో ఎల్‌వీ ప్రసాద్, తహసీల్దార్ జి.లక్ష్మీ పతి, రాష్ట్రమాలమహానాడు అధ్యక్షుడు జగదం సత్యనారాయణ పాల్గొన్నారు.

జన్మభూమి-మా ఊరు

అంతర్వేది: జన్మభూమి కార్యక్రమంతో అధికారులు వచ్చి సమస్యలు అడిగి తెలుసుకో వడం ప్రభుత్వం తీసుకున్న గొప్ప నిర్ణయమని తహసీల్దార్ సుధాకర్‌రాజు అన్నారు. అంతర్వేది, కేశవదాసుపాలెం గ్రామాల్లో జరిగిన జన్మ భూమి మా ఊరు కార్యక్రమాల్లో ప్రజలకు 182 రేషన్‌కార్డులు వచ్చాయని, వాటిలో 32 ప్రస్తుతం అందిస్తున్నామన్నారు. 1480 చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్నామన్నారు. 50మంది లబ్ధిదారులకు పెన్షన్లు మంజూరయ్యాయని, మార్చి 1వ తేదీనుంచి వారు సొమ్ములు తీసుకో వచ్చునన్నారు. జన్మభూమి కార్యక్రమానికి ఇరిగే షన్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు రాకపోవడంతో తీరప్రాంత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పోతురాజు నాగేంద్ర కుమార్, మట్టపర్తి గంగాభవాని, జడ్పీటీసీ రావి ఆలేంద్రమణి, టీడీపీ నాయకులు పోతురాజు నానాజీ, లక్కు సత్యనారాయణ పాల్గొన్నారు.

గ్యాస్ లీకేజీ అరికట్టాలని వినతి

అంతర్వేది, జనవరి 3: ఇటీవల తీ రప్రాంతంలో గ్యాస్ లీకేజీలపై రాజోలు నియోజకవర్గ జనసేన సేవాదళ్ సఖినేటిపల్లి మండల అధికారులకు బుధవారం వినతిపత్రం అందించారు. నియోజకవర్గ వ్యాప్తంగా గ్యాస్ లీకేజీలు తరచూ జరుగుతున్నా ఓఎన్జీసీ అధికా రులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమని జనసేన నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, నిర్లక్ష్యం వహిస్తే నగరం లాంటి దుర్ఘటన మరలా జరిగే అవకాశముందన్నారు. అంతర్వేదిలో స్వామివారి ఉత్సవాలు జర గబోతున్న సమయాల్లో గ్యాస్ లీకేజీలు జర గడం శోచనీయమన్నారు. వెంటనే చర్యలు చే పట్టి తీరప్రాంత గ్రామాలను కాపాడేందుకు ఓఎన్జీసీ అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ సీహెచ్ భాస్కర్‌కు వినతి పత్రం అందించారు.

చిత్రకళా పోటీల్లో ప్రతిభ



చిత్రాలను పరిశీలిస్తోన్న తహసీల్దార్

అంతర్వేది, జనవరి 3: కేశవదాసు పాలెం హైస్కూల్‌లో 23మంది విద్యార్థులు కోన సీమ చిత్రకళా పోటీల్లో స్వర్ణపతకాలు సాధించారని ప్రధానోపాధ్యాయుడు ఎం.వెంకటే శ్వరరావు అభినందనలు తెలియజేశారు. తహ సీల్దార్ సుధాకర్‌రాజు వారికి స్వర్ణపతకాలు, ప్రశంసాపత్రాలను బుధవారం అందించారు. అనంతరం ఆచార్యపురస్కార గ్రహీత,హెచ్ఎం ఎం.వెంకటేశ్వరరావును ఉపాధ్యాయులు, సర్పంచ్ గంగాభవాని అభినందించారు.

ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి



తాటిపాకలో ఉపాధ్యాయులకు సన్మాన దృశ్యం

రాజోలు, జనవరి 3: తాటిపాక జిల్లాప్ర జాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సావిత్రిబాయిపూలే జయంతిని పురస్కరించు కుని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ప్రధానోపాధ్యాయుడు కె.హనుమంతరావు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహిం చారు. ఉపాధ్యాయులు జీవీ రమణ, ఆర్.నిఖిత, బి.వినయకుమారి, పద్మజ, సౌజన్య, సు బ్బలక్ష్మిలను దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విద్యాక మిటీ చైర్మన్ వై.సుబ్రహ్మణ్యం, సుబ్బారావు, శ్రీని వాసరావు, శ్రీనివాస్, హెనిబాబు పాల్గొన్నారు.

మలికిపురంలో...

మలికిపురం: సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను మలికిపురం పూలేఅంబేద్కర్ భవ నంలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రప టానికి రాజోలు మాజీ ఎమ్మెల్యే రాపాక వరప్ర సాదరావు పూలమాలలు వేశారు. కార్యక్ర మంలో గెడ్డం తులసీబాస్కర్, బత్తుల లక్ష్మణ రావు, అశోక్, బాబ్జి, కుమార్, వేణు పాల్గొన్నారు.

పదవీ విరమణ సన్మానం

రాజోలు, జనవరి 3: రాజోలు జిల్లా ప్రజాపరి షత్ బాలుర ఉన్నత పాఠశాలలో రాజోలు పంచాయ తీరాజ్ శాఖలో వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసి పదవీ వి రమణ చేసిన వేగుళ్ల అప్పారావుచౌదరి దంపతులను దుశ్శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మా నించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న పంచా యతీరాజ్‌శాఖ అమలాపురం ఈఈ సత్యనారాయణ రాజు మాట్లాడుతూ అంకితభావంతో ఉద్యోగులు పని చేసినప్పుడే ప్రజల్లో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో రాజోలు సబ్‌డివిజన్ కాంట్రాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు ఉండవల్లి బ్రహ్మాజీరావు, పంచాయతీరాజ్ డీఈలు వి.చంద్రశేఖరరావు, జె.ము రళీకృష్ణ, రమాకాంతరావు, వంటిబాబు, సర్పంచ్‌లు శ్యాంబాబు, షణ్ముకేశ్వరరావు, భాను పాల్గొన్నారు.

పెట్రోల్ లీడర్స్ శిక్షణ శిబిరం ప్రారంభం



తునిరూరల్, జనవరి 3: పెట్రోల్ లీడర్స్ శిబిరం హంసవరం మోడల్ స్కూల్‌లో బుధవారం ప్రారంభమయ్యాయి. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలనుసారం ఈనెల 3నుంచి 7వరకు నిర్వహించనున్నట్టు శిక్షణ శిబిరం క్యాంప్ ఆఫీసర్ డీఎల్ నారాయణ అన్నారు. కార్యక్రమాన్ని జిల్లా స్కౌట్ కార్యదర్శి ఎన్. కృష్ణమూర్తి ప్రార ంభించగా 198మంది విద్యార్థులు హాజరయ్యారు.

తూకాల్లో మోసం

- నష్టపోతున్న వినియోగదారులు
- పట్టించుకోని అధికారులు

తుని, జనవరి 3: మున్సిపాలిటీ పరిధిలో వ్యాపారులు తూకాల్లో తికమక చేస్తున్నారు. ఫలితంగా వినియోగదారులు నష్టపోవాల్సి వస్తోంది. పట్టణంలో అధికారులు లెక్కల ప్రకారం 6వేలకు పైగా తూనికల కాటాలున్నాయి. ఎలక్ట్రానిక్ తూకాలతో పాటు తక్కెడలు ఎక్కడి పడితే అక్కడ దర్శనమిస్తున్నాయి. కూరగా యలు, మాంసం దుకాణాలు, కిరణాదుకాణాలు, పండ్ల వ్యాపారులు ఎక్కువగా తూకాల్లో మో సాలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపి స్తున్నాయి. ఆదివారం మాంసం దుకాణాల్లో కేజీ మీద 100 నుంచి 150 గ్రాములు తక్కువగా వస్తుండడంతో వినియోగదారులు నష్టపోతు న్నారు. అలాగే కూరగాయల మార్కెట్‌లో తూకాలు సరిగా లేక నిత్యం వ్యాపారులతో విని యోగదారుల గొడవ పడుతున్నారు. కూరగా యలు కొనుగోలు చేసేటప్పుడు వ్యాపారులు చాకచక ్యంగా డబ్బులు జేబులోంచి తీసేలోపే తుకాలను వేసి కూరగాయలు అందిస్తున్నారు. ఖాళీగా ఉన్న



పాత తూనికల రాళ్లతో కాటా

తక్కెడలో చూస్తే సమాంతరంగా ఉంటాయని కూరగాయలు వాపోతున్నారు. ఇప్పటికే పాత కాలపు తూనిక రాళ్లతోనే వ్యాపారులు వ్యాపారాలు చేస్తున్నారు. కిరాణాషాపులో ఎలక్ట్రికల్ కాటాల మాయజాలం వలన వినియోగదారులు మోసపోతున్నారు. ఈవిష యంపై తూనికల అధికారులు చూసీచూ డనట్లుగా వ్యవహరించడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా తూనికల అధికారులు తూకాలపై తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కొనుగోలు చేసిన తర్వాత బరువు తగ్గుతున్నాయి



ఏవస్తువు కొనుగోలు చేసిన అనుమానంతో వేరే కాటాల్లో తూకం వేసుకుంటే బరువు తగ్గుతున్నాయి. వ్యాపారులను తిరిగి అడిగితే కొసరువేసి పంపిస్తారు. చాలామంది తిరిగి వ్యాపారులను అడగలేక నష్టపోతున్నారు. ధరలను నిర్ణయించి వ్యాపారులు తూకాల్లో కోత విధించకుండా వేయాలి. తూనికల అధికారులు మోసాలపై చర్యలు చేపట్టాలి.

గోపిశెట్టి కృష్ణసుధీర్, ప్రైవేటు ఉద్యోగి, తుని

అట్టహాసంగా సంక్రాంతి సంబరాలు



తునిరూరల్, జనవరి 3: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలనుసారం మండలంలో వి.కొత్తూరు ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల లో మినీ సంక్రాంతి సంబరాలు అట్టహాసంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు ప్రసన్నరాణి అధ్యక్షతన నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో పండగా సంప్రదా యాలను అనుసరిస్తు విద్యార్థినులు రంగ వల్లికలు, బోగిమంటలు, గాలి పటాలు ఎగుర వేస్తూ సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ప్రసన్న రాణి మాట్లాడుతూ సాంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తు విద్యార్థులు కలగాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'వాసవీ, వనితా క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు విస్తృతం'

అన్నవరం, జనవరి 3: వాసవీక్లబ్ వనితాక్లబ్ అన్నవరంశాఖ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేయాలని వాసవీక్లబ్ జిల్లా గవర్నర్ సీసీ వీఎస్ఎన్ మూర్తి తెలిపారు. 2018కి గాను నూతన కమి టీ సభ్యులు ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నవరం వాసవీక్లబ్ అధ్యక్షుడి గా బొలిశెట్టి రమేష్, కార్యదర్శిగా జొన్నాడ రాజేష్ కోశాధికారిగా బోనగిరి శ్రీనివాస్ ఎంపిక య్యారు. వనితాక్లబ్ ఆఫ్ అన్నవరం అధ్యక్షురాలిగా నేతి మమత కార్యదర్శిగా గ్రంధి అనూరాధ కోశాధికారిగా వుద్దగిరి వరలక్ష్మిలను నియమించారు. మరోముఖ్య అతిథి వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ అదనపు కోశాధికారి వెలగా వెంకట నగేష్ మాట్లాడుతూ అన్నవరం క్లబ్ 8వసంతాలు పూర్తిచేసుకుని 9వ సంవత్సరం లోకి అడుగు పెట్టిన సేవా కార్యక్రమాల్లో టాప్5 స్థానంలో ఉందని ఇదేస్ఫూర్తితో టాప్ 1కు చేరాలన్నారు. కార్యక్రమంలో వాసవీక్లబ్, వనితాక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

కోడిపందేలపై దాడి ఆరుగురి అరెస్టు

ఐ.పోలవరం, జనవరి 3: టి.కొత్తపల్లి పంట కాల్వగట్టుపై జరుగుతున్న కోడిపందేలపై ఐ.పోలవరం ఎస్‌ఐ టి.క్రాంతికుమార్ బుధ వారం దాడి చేశారు. కోడిపందేలు ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వా రివద్దనుంచి రెండు పందెంకోళ్లు, రూ.7200 నగదు స్వాధీనం చేసుకున్నారు. సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ క్రాంతికుమార్ హెచ్చ రించారు.

• కూరగాయల ధరలు

ఉల్లి	30-40
అల్లం	45
బంగాళాదుంప	15
వంకాయలు	24
బెండకాయ	40
బీరకాయ	40
దొండకాయ	30
కాకరకాయ	40
చిక్కుళ్లు	40
బొబ్బర్లు	40
గోరుచిక్కుళ్లు	60
దోస	20
క్యారెట్	60
బీట్‌రూట్	60
కంద	30
చేమ	40
క్యాబేజి	40
టమాటా	30
అనబ (ఒకటి)	20
అరటి (ఒకటి)	5
మిర్చి	32
క్యాప్సికమ్	80

• సినిమా గైడ్

తుని:

శ్రీరామ	---
వీర్రాజు	2కంట్రీస్
శ్రీనివాస	ఎంసీఏ

పాయకరావుపేట:

గౌతమ్	2కంట్రీస్
చిత్రమందిర్	
సాయిమహల్	హలో
సూర్యమహల్	ఒక్కక్షణం
శ్రీ శ్రీలక్ష్మి	ఎంసీఏ

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించేందుకే 'జన్మభూమి'

తొండంగి రూరల్, జనవరి 3: ప్రజలందరికి ప్రభుత్వ పథకాలు తెలిపివారు లబ్ధిపొందేందుకే జన్మభూమి కార్యక్రమం అమలు చేస్తున్నట్లు మార్కెట్‌యార్డు ఛైర్మన్ యనమల కృష్ణుడు పేర్కొన్నారు. బుధవారం గ్లొల ముసలయ్యపేటలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజా ప్రతినిధులు, అధికార్లు గ్రామాలకు తరలివెళ్లి ప్రజలకు ప్రభుత్వ పథకాలు తెలపడం తద్వారా వారు లబ్ధిపొందేందుకు వీలు కల్పించడం కార్యక్రమ లక్ష్యమన్నారు. అన్ని పథకాలు అందరికి చేరే విధంగా చూడాలన్నదే చంద్రబాబు ఆలోచనన్నారు. అర్హతగల ప్రతి ఒక్కరికి పింఛను, రేషన్ కార్డులు అందుతా యన్నారు. ప్రభుత్వ పథకాలను దిగువ స్థాయిలో పక్కాగా అమలు పరిచే నిమిత్తం ప్రభుత్వం సాధికార మిత్రలను ఏర్పాటు చేసిందన్నారు. సర్పంచ్ తాటిపర్తి శ్రీనివాసరావు, జాతీయ మత్స్యకార సంఘం డైరెక్టర్ కోడ వెంకటరమణ, టి. సత్తిబాబు, వివిధ శాఖల అధికార్లు పాల్గొన్నారు. ఈసందర్భంగా కృష్ణుడు పలు పథకాలను పంపిణీ చేశారు.



జీఎం పేట గ్రామ సభలో మాట్లాడుతున్న కృష్ణుడు

జన్మభూమి ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం

తొండంగి రూరల్, జనవరి 3: జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రేజా సమస్యలు పరిష్కరింపబడి వారికి అవసరమైన లబ్ధి చేకూరుతుందని మండలాభివృద్ధి కమిటీ ఛైర్మన్ యడ్ల బేతాళుడు పేర్కొన్నారు. బుధవారం ఎ.కొత్తపల్లిలో జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వంపేదల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. వీటిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమానికి హాజరైన వివిధ శాఖల అధికారులు శాఖాపరంగా సాధించిన ప్రగతిని వివరించారు. ప్రజలకు అందుబాటులో ఉన్న పథకాల వివరాలు తెలిపారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ ఆకర్షించింది. కార్యక్రమంలో తహసీల్దార్ అప్పారావు, ఎంఈవో షేక్ బాబ్జి, సర్పంచ్ మొయ్యేటి తారకేశ్వరరావు, వనపర్తి సత్యన్నారాయణ, కామిరెడ్డి సింహాద్రి, చీకట్ల చక్రరావు, రమణ వివిధ శాఖల అధికార్లు పాల్గొన్నారు. కొమ్మనాపల్లిలో కూడా గ్రామసభ నిర్వహించారు.



ఎ.కొత్తపల్లిగ్రామ సభవద్ద ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలిస్తున్న బేతాళుడు, ఎంఈవో బాబ్జి

నిరుపేదలకు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

కోటనందూరు, జనవరి 3: సంక్షేమ కార్యక్రమాలన్ని నిరుపేదలకు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం ఏర్పాటు చేసిందని ప్రత్యేకాధికారి డీఈ శ్రీనువాస్ అన్నారు. బుధవారం మండలంలో టీజే నగరం, బొద్దవరం, అల్లిపూడి జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల కళ్ళలో వెలుగులు నింపాలనే లక్ష్యంతో అర్హులైన వారందదరికి పింఛన్లు గృహ నిర్మాణం, రేషన్ కార్డులు వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అందించే ఉద్దేశ్యంతో కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు. ఎంపీడీవో మధుసూదన్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వ కార్యక్రమాలన్ని సద్విని యోగపర్చు కోవాలని కోరారు. అనంతరం రేషన్ కార్డులను పంపిణీ చేశారు. తహసీల్దార్ వర ప్రసాద్, ఏవో వాణి, ఎంఈవో శ్రీనువాస్, ఏఈలు రామాంజనేయ, కృష్ణ, దొర, డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని, ఏపీవో సత్యనారాయణ, ఏపీఎం సూర్యకుమారి, సీసీ భవాని, సర్పంచ్ అంకంరెడ్డి సత్యమూర్తి, రుత్తల శ్రీనువాస్, సుర్ల అప్పలనాయుడు పాల్గొన్నారు.



టీజే నగరం సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి శ్రీనువాస్

'క్రీడలతో మానసికోల్లాసం'



అన్నవరం, జనవరి 3: క్రీడలు ద్వారా మానసిక ఉల్లాసం పెంపొందించుకోవచ్చునని దేవస్థానం హై స్కూలు హెచ్ఎం అల్లాడ వెంకటేశ్వరరావు అన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా గ్రామీణ క్రీడలు ప్రోత్సాహించాలనే ఆదేశాలతో బుధవారం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు హై స్కూల్‌లో క బడ్డీ పోటీలు నిర్వహించారు. పోటీలకు దేవస్థానం హైస్కూలు పీఈటీలు మొగలి చక్రరావు, పర్వత వీరేష్‌లు ఆధ్వర్యంలో నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి బి.రాంశ్రీనివాస్, జడ్పీటీసీ హై స్కూలు హెచ్ఎం నిర్మలాదేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డొంకాడ గిరి తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలందించండి



కోటనందూరు, జనవరి 3: రోగులకు మెరుగైన వైద్యసేవలందించేందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలని పెద్దాపురం డివిజన్, జిల్లా క్షయ నివారణ అధికారి వి. వెంకంట్రావు అన్నారు. బుధవారం కోటనందూరు, ఎన్. సూరవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేయడంతో పాటు జన్మభూమిలో మెడికల్ క్యాంపును పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్ని వసతులు కల్పించడంతోపాటు మందులు అందిస్తున్నామన్నారు. ప్రతి రోగి సద్వినియోగ పర్చుకోవాలన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా నేడు ప్రభుత్వ ఆసుపత్రులు పని చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని, రాజ్‌గోపాల్, అప్పారావు, ఎం.రాంబాబు పాల్గొన్నారు.

యూత్ లీడర్‌షిప్ వర్క్‌షాప్‌కి ఎంపికైన 'శ్రీప్రకాష్' విద్యార్థినులు



తుని,జనవరి 3: స్థానిక శ్రీప్రకాష్ విద్యాసంస్థల అనుబంధ సంస్థ అయిన స్పేసెస్ డిగ్రీ కళాశాల విద్యార్థినులు జన విజ్ఞాన వేదిక యూత్ లీడర్ వర్క్‌షాపుకి ఎంపికైనట్లు కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వీర్రాజు బుధవారం తెలిపారు. జనవిజ్ఞాన వేదికలో భాగమైన ఇండియా సైన్సు నెట్‌వర్క్ ద్వారా కర్నూలులో జనవరి 6నుంచి 8వ తేది వరకూ జరగనున్న యూత్ లీడర్ షిప్‌వర్క్‌షాపులో ఎంపికైన బి.మహేశ్వరి, సీహెచ్ ధనలక్ష్మి పాల్గొంటార న్నారు. ఈవర్క్‌షాపులో సైన్సు విభాగంలో నిష్టాతులైన అనేకమంది శాస్త్రవేత్తలతో చర్చా సమావేశాలలో పాల్గొననున్నారన్నారు.

పాఠశాలలు తనిఖీ చేసిన డీఈవో అబ్రహం

తొండంగి రూరల్, జనవరి 3: జిల్లా విద్యాశాఖాధికారి అబ్రహం బుధవారం కొమ్మనాపల్లిలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో పలు పాఠ్యాంశాలు చదివించారు. గణితంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ప్రణాళికాబద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఉపాధ్యాయులు వెనుక బడిన విద్యా ర్థులపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం ఆయన ప్రాథమిక పాఠశాలలో రికార్డులు తనిఖీ చేశారు. ఆయన వెంట ఎంఈవో షేక్ బాబ్జి తదితరులున్నారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన సదస్సు



తునిరూరల్, జనవరి 3: వినియోగ దారుల హక్కుల సంస్థ ఆధ్వర్యంలో మండలంలో రాజుపేట శ్రీప్రకాష్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవ గాహన కార్య క్రమం బుధవారం నిర్వహిం చారు. కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా వీఎస్ఎన్ మూర్తి, రూరల్ సీఐ చెన్నకేశవరావు హాజరై వినియోగదారులు సమాజంలో పొంద వలిసిన హక్కులు అవలంభించాల్సిన విధానాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పీవీ రవికుమార్, బ్యాంక్ మేనేజర్ కీర్తి సుబ్బారావు, పీఎస్ ప్రసాద్‌రాజు, ఎన్.బాలకృష్ణ, ఎన్ఎస్ఎస్ పీవో వి. శ్రీనివాస రావు, జి.వెంకట్‌రావు, రవికిరణ్ తదితరు లున్నారు.

మహిళా సదస్సుకు తరలివెళ్లిన ఉపాధ్యాయులు



తొండంగి రూరల్, జనవరి 3: సర్వశిక్షాభియాన్ ఆధ్వర్యంలో విశాఖలో జరుగుతున్న మహిళా విద్య సదస్సుకు మండలం నుంచి భారీ సంఖ్యలో మహిళా ఉపాధ్యాయులు హాజరయ్యారు.సావిత్రిభాయి పూలే జన్మదినం సందర్భంగా జరుగుతున్న కార్యక్రమంలో పాల్గొనేందుకు విజయలక్ష్మి భవాని, పావని, సత్యవతి, శ్రీదేవి, విజయకుమారి తదితరులు బుధవారం బస్‌లో బయలుదేరి వెళ్ళారు.

జన్మభూమిలో హోమియో వైద్య శిబిరం

తొండంగి రూరల్, జనవరి 3: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా బుధవారం పెరుమాళ్లపురం హోమియో వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ కెజియో రోగుల్ని పరీక్షించి ఉచితంగా మందులు అందించారు. ఎక్కువమంది జ్వరం, తలనొప్పి, కీళ్ళవాతంతో బాధపడుతున్నారన్నారు. హోమియోలో సరైన వైద్యం అందుబాటులో ఉన్నట్లు ఆమె తెలిపారు. 100మంది రోగుల్ని పరీక్షించారు.

క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కారానికే జన్మభూమి

● మున్సిపల్ చైర్మన్ యినుగంటి సత్యనారాయణ

తుని,జనవరి 3: ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకు జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ యినుగంటి సత్యనారాయణ అన్నారు. పట్టణంలో గల 5,6,7,8,9,10 వార్డులకు సంబందించిన ఏర్పాటు చేసిన జన్మభూమి కార్యక్రమాన్ని బుధవారం హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ పక్కా ఇళ్లు, సామాజిక భద్రతా పింఛన్లు, బీసీ, ఎస్సీ, కాపు



జన్మభూమిసభలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ యినుగంటి సత్యనారాయణ

కార్పొరేషన్‌ల రుణాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రతి వార్డుకి పరిశుభ్రంగా ఉంచేందుకు వ్యక్తిగత మరుగుదొడ్లను అడిగినవారిక లేదనకుండా నిర్మించారన్నారు. అభివృద్ధి సంక్షేమం టీడీపీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎ. వెంకట్రావు, డీఈ కనకారావులు ప్రసంగించారు. అనంతరం 8వ వార్డులో అంగన్‌వాడీ సెంటర్‌లో గల బరువు తక్కువగా ఉన్న చిన్నారులకు అదనంగా ఆహారం పెట్టేందుకు మున్సిపల్ చైర్మన్ యినుగంటి సత్యనారాయణ 3వేల రూపాయలను అంగన్‌వాడీ కార్యకర్తలకు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు టీడీపీ కార్యకర్తలు, ప్రజలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

చంద్రన్న కానుకల పంపిణీ:

ముఖ్యమంత్రి చంద్రబాబు పేదలకు అందజేస్తున్నచంద్రన్న సంక్రాంతి కానుకలను బుధవారం మున్సిపల్ చైర్మన్ యినుగంటి సత్యనారాయణ అందించారు. పండుగను పేదలంత సుఖసంతోషాలతో చేసుకుని ఆనందంగా గడపాలన్న ఉద్దేశ్యంతో సంక్రాంతి కానుకలు ప్రభుత్వం అందిస్తుందన్నారు.

సుపరిపాలన ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యం

తునిరూరల్, జనవరి 3: సుపరిపాలన ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని తాండవ షుగర్స్ చైర్మన్ సుర్లలోవరాజు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి, మా ఊరు కార్యక్రమం మండలంలో రేఖవానిపాలెం, తాళ్లూరు, వల్లూరు, కొలిమేరు గ్రామాల్లో



రేఖవానిపాలెం జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న లోవరాజు

బుధవారం అట్టహాసంగా నిర్వహించారు. రేఖవానిపాలెంలో ఎంపీడీవో భీమేశ్వర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమాన్ని తాండవ షుగర్స్ చైర్మన్ సుర్ల లోవరాజు ప్రారంభించగా వల్లూరు గ్రామంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు పోల్నాటి శేషగిరిరావు ప్రారంభించారు. ఈసందర్భంగా హాజరైన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ప్రజల వద్దకే పాలన అనేనినాదంతో ప్రజా అభిప్రాయాలు కనుగుణంగా ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ఏర్పాటు చేసిన జన్మభూమి - మా ఊరుతో ప్రజలకు ఎంతో మేలు అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలు సద్వినియోగ పర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి సిటీ కేబుల్ ఎండీ చోడిశెట్టి త్రిమూర్తులస్వామి, గాది వరహాలబాబు, నడిగట్ల సూరిబాబు, తమరాన కృష్ణ, తమరాన రామకృష్ణ తదితరులున్నారు.

చేనేత అభివృద్ధికి పూర్తి సహకారం: శివరామకృష్ణన్

తొండంగి అర్బన్: చేనేతకారులకు మరింత సహకారం అందజేస్తామని తెలుగుయువత జిల్లా ప్రధానకార్యదర్శి యనమల శివరామకృష్ణన్ అన్నారు. బుధవారం ఆయన పైడికొండ గ్రామంలోని చేనేత సహకార సంఘం సభ్యులకు ప్రభుత్వం మంజూరు చేసిన పించన్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కారులకు ప్రభుత్వం తగిన విధంగా ప్రోత్సహించి రుణాలను మాఫీచేయడంతోపాటు వెనుకబడిన వర్గాలకు చెందిన వారిగా వ్యక్తిగత పింఛన్లను మంజూరు చేసి ఆదుకుంటున్నదన్నారు. సొసైటీల ద్వారా త్వరలో మిగిలినవారికీ పింఛన్లు, రాయితీ రుణాలు అందిస్తుందని భరోసా ఇచ్చారు. జాగు గోవిందు మాట్లాడుతూ పైడికొండ గ్రామంలోని



చేనేతకార్మికులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న యనమల శివరామకృష్ణన్

చేనేతకారులకు ప్రభుత్వం ఇప్పటికే పలు ప్రయోజనాలను అందించిందన్నారు. మిగిలిన వారికి త్వరితగతిన రుణాలు ఇతర ప్రయోజనాలకు సమకూరుస్తామన్నారు. గోపి అబ్బు, బత్తుల అబ్బు, కాకి సత్తిబాబు, పొన్నగంటి శ్రీను, బండారి సోమరాజు పాల్గొన్నారు.

తొండంగి జడ్పీ హైస్కూల్ అభివృద్ధికి పూర్వవిద్యార్థుల మనబడి బృందం

తొండంగి అర్బన్, జనవరి 3: తొండంగి జడ్పీహైస్కూల్ అభివృద్ధిలో భాగంగా మనబడి బృందం మరోమైలు రాయిని అధిగమించింది. తమ నాలుగో ప్రాజెక్టుగా క్రీడాభివృద్ధికి చేస్తున్న కృషి కీలక దశకు చేరింది. విద్యార్థులకు అవసరమైన క్రికెట్ మైదానాన్ని తయారు చేసి విద్యార్దులకు అప్పగించింది. స్కూల్లో గతంలో విద్యనభ్యసించిన పూర్వవిద్యార్థులంతా మనబడి బృందంగా ఏర్పడి హైస్కూల్ అలభివృద్ధికి, ముఖ్యంగా క్రీడాభివృద్ధికి నడుం బిగించిన విషయం విదితమే. అందులో భాగంగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంటూ అవసరమైన ఉపకరణాలు సమకూరుస్తున్నారు. ఆదిశగా వీరంతా రూ.45వేల వ్యయంతో క్రికెట్ మైదానాన్ని తయారు చేసి విద్యార్థులకు అప్పగించారు. జవహర్ జగ్గరాజు (జెజె)గా నామకరణం చేసి టెంకాయ కొట్టి ప్రారంభించారు. నూతన విద్యా కమిటీ చైర్మన్ గాది బ్రహ్మయ్య, మనబడి బృందం సభ్యులు మార్నీడి నాగసత్యనారాయణ, మానం భద్రరావు మాట్లాడుతూ త్వరలోనేమిగిలిన నాలుగు పనులు పూర్తిచేసి ఇస్తామన్నారు. నారాయణ, దాలినాయుడు, బత్తుల విజయ్, తొగర కాశీ, మడికి నాగు, ఇబ్రహీం, రవి, బస్సా సత్యనారాయణ, గాది వెంకటగిరి రోకళ్ల నాగమోహనరావు తెలిపారు. గోసుల శ్రీనివాసరావు, కొంజర్ల అప్పారావు, మరికి నాగు, కుమ్మరి నాగేశ్వరరావు, జగ్గరాజు, డాక్టర్ జవహర్, ఇబ్రహీం, రామిశెట్టి వెంకట్రావు, గాది వెంకటగిరి తదితరులు పాల్గొన్నారు.



తొండంగి హైస్కూల్లో మనబడి బృందం క్రికెట్ పిచ్‌ను తయారు చేసి అప్పగిస్తున్న దృశ్యం

'సేంద్రీయ ఎరువులతో కూరగాయలు పండించండి'

కోటనందూరు, జనవరి 3: సేంద్రియ ఎరువులతో కూరగాయల పంటలు పండించాలని ట్రైనీ కలెక్టర్ ఓ.ఆనంద్ అన్నారు. బుధవారం ఇండుగపల్లి గ్రామంలో సేంద్రియ ఎరువులతో పండిస్తున్న కూరగాయల పంట లను నాగయ్యమ్మ పొలంలోకి వెళ్లి పరిశీలిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సేంద్రియ ఎరువులతో పండించే పంటలకు అనేక రాయితీలు ఇచ్చి ఆదుకుం టుందన్నారు. ప్రతి రైతు సద్వినియోగ పర్చుకో వాలన్నారు. రైతులు రసాయన ఎరువులు ఎక్కువగా వాడటం వలన తీవ్ర దుష్ప్రభావం చూపి ప్రజలు ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. టీడీపీనేత గాది రాము, హెచ్‌డీ డీపీఎం అన్నపూర్ణమ్మ, ఎన్‌పీ డీపీఎం శ్రీనువాస్, స్త్రీనిధి మేనేజర్ సుచి, ఏసీ హేమంత్, ఏపీఎం సూర్యకుమారి, ఎండీ సీసీలు నాగమణి, దేవుడుబాబు పాల్గొన్నారు.

రైతు సొసైటీలతో సమీక్ష:



ఇండుగపల్లిలో కూరగాయల పంటలను పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్ ఆనంద్

మండలంలోని రైతు సొసైటీలు పనితీరును ట్రైనీ కలెక్టర్ ఆనంద్ అడిగి తెలుసుకున్నారు. బుధవారం వెలుగు కార్యాలయంలో రైతు ఉత్పత్తి దారుల సదస్సు జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను రైతు సొసైటీలు పనితీరును అడిగి రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పొదుపు సక్రమంగా కట్టుకొని రుణాలు పొంది ఆర్థికంగా బలపడాలని సూచించారు.

ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి

తుని, జనవరి 3: సావిత్రీభాయి పూలే జయంతి వేడుకలను స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. యూటీఎఫ్ మండల పట్టణశాఖల ఆధ్వర్యంలో ఈవేడుకలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా సంఘం అధ్యక్షురాలు జి.అమ్మతల్లి మాట్లాడుతూ ఆనాటి సమాజంలో దురాచారాలను స్త్రీ విద్య పట్ల వివక్షత, కుల ఆధిపత్యంపై ఉదయం చేసిన గొప్ప మహిళ సావిత్రిభాయి పూలే అన్నారు. అంతే కాకుండా ఆమె స్ఫూర్తిదాయకంగా ఎదిగిన ఉపాధ్యాయురాలు, నాయకురాలు, రచయిత్రి అని కొనియాడారు. ఆమెపై కవిత్వం, పాటలు పాడి వినిపించారు. ఐద్వా అధ్యక్షురాలు పి.కృష్ణవేణి, జి. ధనలక్ష్మి, సీఐటీయూ అధ్యక్షురాలు వై.ధనలక్ష్మి, కమలప్రియ, జి. సత్యనారాయణ భరతలక్ష్మి పాల్గొన్నారు.



తునిలోసావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి

తొండంగి రూరల్, జనవరి 3: ప్రముఖసంఘ సంస్కర్త సావిత్రిభాయి పూలే జన్మదిన వేడుకల్ని బుధవారం మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకొన్నారు. బెండపూడి ఉన్నత పాఠశాలలో జరిగిన కార్య క్రమంలో హెచ్‌ఎం భారతి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. మహిళా విద్యకు ఆమె చేసిన సేవ అజరా మరమన్నారు. ఆమె చూపిన బాటలో పయనిస్తూ మహిళలంతా విద్యావంతులు కావడమే ఆమెకు ఇచ్చే నిజమైన నివాళిఅనిఅన్నారు.

‘స్త్రీ’ సదనం తెలుసా?

చరిత్ర



దేవీచౌక్(రాజమహేంద్రవరం): సమాజ శ్రేయస్సుకోసం తన యావదాస్థిని ధారాదత్తం చేసిన మహనీయుడు కందుకూరి వీరేశలింగం పంతులు. స్త్రీ జనోద్ధరణలో భాగంగా 1907లో స్త్రీసదనం స్థాపించారు. రాజమహేంద్రవరంలోని ఉమెన్స్‌కాలేజీ సమీపంలో ఇది ఉంది. 1957లో స్త్రీ శిశుసంక్షేమ శాఖ అధీనంలోకి స్త్రీ సదనం వచ్చింది. అనాధ మహిళలతోపాటు బాలికలకు ఇక్కడ వసతి, భోజనం కల్పిస్తున్నారు.

ఆఫర్ల వెల్లువ

- రెడీమేడ్ వస్త్ర మార్కెట్లో డిస్కౌంట్లు, ఆఫర్ల మోత
- పెద్ద షాపులకే వ్యాపారాలు, చిన్నవ్యాపారుల డీలా
- జోరుగా ఫుట్‌పాత్ వ్యాపారం

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 3: రాజమహేంద్రవరం రెడీమేడ్ వస్త్రమార్కెట్లో డిస్కౌంట్లు, ఆఫర్ల మోత మోగుతోంది. పెద్ద పండగ సంక్రాంతికి మరో పది రోజుల సమయం ఉన్నా వస్త్ర మార్కెట్లో మాత్రం ఇప్పటినుంచే సందడి వాతావరణం కనిపిస్తోంది. ఒకటి కొంటే ఒకటి ఉచితం, మూడు జీన్స్ ఫ్యాంట్లు లేదా మూడు కాజువల్ షర్టులు రూ.999, ఫ్యాన్సీ కాటన్ షర్టు రూ.300.. ఇలా పెద్ద పెద్ద షాపులతోపాటు కొన్ని చిన్నషాపుల్లోను ఆఫర్లు, డిస్కౌంట్లు ఆకర్షణీయంగా కొనుగోలుదారులను ఆకర్షిస్తున్నాయి. కోటగుమ్మం సెంటర్‌లోని ఒక షాపులో రూ.1295, రూ.1595 పట్టుచీర కొనుగోలుపై వడ్డాణం ఉచితం అంటూ ఆకర్షణీయమైన ప్రకటనతో మహిళలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతం షాపింగ్‌కోసం మహిళలు, యువతులు పెద్దఎత్తున తరలివస్తున్నారు. పురుషుల సంఖ్య చాలా తక్కువగానే ఉంటోంది. ఏ షాపులో చూసినా మహిళామణులదే హడావిడి. దీంతో మెయిన్‌రోడ్డుతోపాటు తాడితోట వస్త్రదుకాణ సముదాయంలోనూ షాపులన్నీ పండుగ కళను సంతరించుకుంటున్నాయి.

● కళకళలాడుతున్న పెద్ద షాపులు...

పెద్దపండగ నేపథ్యంలో పెద్దషాపులన్నీ కొనుగోలుదారులతో రద్దీగా మారుతున్నాయి. కోటగుమ్మం సెంటర్‌లో రెడీమేడ్ వస్త్రాలు, చీరలు విక్రయించే ఒకటి, రెండు పెద్ద షాపులు, పుష్కరఘాట్ సమీపంలోని మరికొన్ని షాపులు ఈ ఆఫర్ల కారణంగా రద్దీగా కనిపిస్తున్నాయి. ఇక్కడి పెద్ద షాపు ల్లో ఒకటి కొంటే ఒకటి ఉచితం(1 ప్లస్ 1) ఆఫర్ తారకమంత్రంలా మహిళలను ఆకర్షిస్తోంది. సూరత్‌శారీస్, కుర్తీలు, చుడీదార్లపై ఈ ప్రత్యేక ఆఫర్ పెట్టడంతో యువతులు పెద్ద సంఖ్యలో అటు వెళ్తున్నారు. ఒకటి, రెండు రెడీమేడ్ షాపుల్లో 20శాతం నుంచి 30శాతం డిస్కౌంట్లు కూడా పెట్టేశారు. అన్ని రకాల వస్త్రాలపై 10శాతం డిస్కౌంట్, పట్టుచీరల కొనుగోలుపై వడ్డాణం ఉచితం, రూ.1,000, రూ.3,000, రూ.5,000 కొనుగోలుపై బకెట్లు, బ్యాగ్‌లు, కుర్చీలు ఉచితం అంటూ ఆకట్టుకునే ప్రకటనలు గుప్పిస్తున్నారు. సంపన్నులతోపాటు మధ్యతరగతి వర్గాలు, దిగువ మధ్య తరగతి కూడా ఈ పెద్దపెద్ద షాపులకే మళ్లుతుండడం గమనార్హం. దీంతో చిన్నవ్యాపారులకు బేరాల్లేకుండా పోతున్నాయి. రాజమహేంద్రవరం మెయిన్‌రోడ్డులో రెడీమేడ్ షాపులు పెద్దవి పది నుంచి పదిహేను వరకూ ఉంటే చిన్న షాపులు వందల్లో ఉన్నాయి. ఇక తాడితోటలో మధ్య, చిన్నవ్యాపారులే ఎక్కువ. కాగా, తాము పండగ ఆఫర్లు పెడుతున్నా దిగువ మధ్య తరగతి వర్గాలను సైతం ఆకట్టుకోలేకపోతున్నాయని చిన్న వ్యాపారులు కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చీరలకు సంబంధించి ఫిక్స్‌డ్ రేట్లు పెట్టి విక్రయాలు చేస్తున్నారు. రూ.250, రూ.350 ఇలా ధర పెట్టి కొనుగోలుదారుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్లో బాహుబలి చీరలు, పండగచేస్కో చీరలు ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. ఇన్ని ఆఫర్లు, డిస్కౌంట్లు పెట్టినా ప్రస్తుతం చిన్నవ్యాపారుల వైపు మహిళలు చూడడంలేదు. పెద్ద షాపింగ్‌మాల్స్‌వల్ల చిన్న వ్యాపారాలు దెబ్బతీస్తున్నాయని, పెద్దనోట్ల రద్దుప్రభావం మార్కెట్‌పై ఇంకా కనిపిస్తోందని మోహనరావు అనే వస్త్రవ్యాపారి తెలిపాడు.



మార్కెట్‌లో వస్త్రదుకాణాల వద్ద ప్రజలు







నగర మార్కెట్లో చీరల ఆఫర్లు

● జోరుగా ఫుట్‌పాత్ వ్యాపారం...

ఈ పరిస్థితుల్లో ఫుట్‌పాత్ రెడీమేడ్ వస్త్ర వ్యాపారం ఇక్కడ జోరుగా సాగుతోంది. రోడ్డుపైన గుట్టలుగా పోసి విక్రయాలు చేస్తున్నారు. రూ.100, రూ.150కే చుడీదార్లు, షర్టులు, జీన్ ఫ్యాంటులు విక్రయించేస్తున్నారు. యువతుల పంజాబీ డ్రెస్సు రూ.100, బాక్సు ఐటమ్‌గా పెద్దవాళ్ల ఫుల్‌హ్యాండ్ షర్టు రూ.150, చిన్నపిల్లలకు టీ షర్టు, ఫ్యాంటు కలిపి రూ.150కే విక్రయిస్తున్నారు. దీంతో వీటి అమ్మకాలు హాట్‌హాట్‌గా జరుగుతున్నాయి. దీనివల్ల కూడా చిన్నవ్యాపారులకు బేరాల్లేకుండా పోతున్నాయని చెబుతున్నారు.

● పండగ రోజులపైనే ఆశలన్నీ...

వస్త్ర వ్యాపారాలు అంతంతమాత్రంగానే ఉన్నా భోగి పండక్కి రెండురోజుల ముందునుంచైనా వ్యాపారాలు ఊపందుకుంటాయనే ఆశతో చిన్నవ్యాపారులున్నారు. ఆ నాలుగైదు రోజులు పూర్తిగా వ్యాపారం సాగితే తాము తేరుకోగలమని, లేకుంటే నష్టాలు చవిచూడాల్సి వస్తుందని వాపోతున్నారు. పెద్దవ్యాపారులకు వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయి. పండక్కి మరింత రద్దీ పెరిగే అవకాశం ఉంది.

చరిత్రకు సాక్ష్యాలు.. ఈ చిత్రాలు

- నగర వైభవాన్ని చాటిచెపుతున్న వైనం
- కార్పొరేషన్ లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న పెయింటింగ్‌లు







రాజమహేంద్రవరం సిటీ, జనవరి 3: రాజమహేంద్రవరం నగర వైభవాన్ని చాటిచెపుతూ అద్భుతంగా రూపొందించిన చిత్రాలు నగరపాలకసంస్థ కార్యాలయంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆదికవి నన్నయ నుంచి యుగపురుషుడు కందుకూరి వీరేంశలింగం పంతుల వరకు వారి జీవిత అంశాలు సమాజానికి చేసిన సేవలను వెలుగెత్తి చాటుతూ రూపొందించిన పెయింటింగ్‌లను కార్పొరేషన్ నూతన కార్యాలయం మూడో అంతస్థు భవనంలో కమిషనర్ విజయరామరాజు ఏర్పాటు చేయించారు. ఇవి నగర ప్రాశస్త్యాన్ని ఇనుమడింప చేస్తున్నాయి. రాజారాజనరేంద్రుని సభా కొలువు, గోదావరి బ్రిడ్జి, ఇసుక ర్యాంపులు, పుష్కరాల రేవు అలనాటి సామాన్య జన జీవనం గృహాలు బ్రిటీష్ హయాంలో గవర్నర్ కార్యాలయం(పాత కార్పొరేషన్ కార్యాలయం), ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, వీరేశలింగం పురమందిరం, తొలి వితంతువు వివాహం, ఆలనాటి క్వారీ గోతుల నడుమ శివాలయం వంటి పాత చిత్రాలు అద్భుతంగా ఉన్నాయి. స్థానిక చిత్రకారుల ప్రతిభకు నిదర్శనంగా నిలిచాయి.









7న అమలాపురంలో కళోత్సవాలు

అమలాపురం టౌన్, జనవరి 3: రసవాహిని సాంస్కృతిక కళావేదిక అమలాపురం శాఖ ఆధ్వర్యంలో ఈనెల 7న స్థానిక రోటరీ కల్యాణ మండపంలో కళోత్సవాలు నిర్వహించనున్నట్టు అధ్యక్షుడు మహ్మద్ షెహన్‌షా తెలిపారు. 7వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుంచి కళోత్సవాలు ప్రారంభమవుతాయని, సాయంత్రం 6.30 గంటలకు మార్గశీర్ష రచించిన ప్రస్థానం నాటక ప్రదర్శన జరుగుతుందని షెహన్‌షా తెలిపారు. కళోత్సవాల వివరాలు తెలుసుకునేందుకు సెల్: 9949133016ను సంప్రదించాలని కోరారు.

సంక్షిప్తం

మహిళా సాధికారతకు ప్రధాని మోదీ కృషి

అమలాపురం టౌన్, జనవరి 3: మహిళా సాధికారత కోసం మోదీ నిరంతరాయంగా కృషి చేస్తున్నారని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్టూరి రాజేశ్వరి అన్నారు. దొమ్మేటివారివీధిలో దొంగ నాగజ్యోతి అధ్యక్షతన బుధవారం మహిళామోర్చా సమావేశం నిర్వహించారు. బేటీబచావో, బేటీ పడావో పథకం ద్వారా ఆడపిల్లల సంరక్షణకు కేంద్రం తీసుకున్న చొరవను అభినందించారు. జిల్లా ఉపాధ్యక్షురాలు దొంగ రామలక్ష్మి, బొక్కా బాలామణి, కొప్పిశెట్టి కనకదుర్గాభవాని, చప్పిడి హైమావతి, కడలి తులసి, గుత్తుల నాగలక్ష్మి పాల్గొన్నారు.

పిచ్చికుక్క స్వైరవిహారం

16 మందికి గాయాలు

శంఖవరం, జనవరి3: స్థానిక వైష్ణవ మాన్యం కాలనీలో పిచ్చికుక్క 16 మందిని గాయపరిచింది. కుక్క ఒక్కసారిగా గ్రామస్థులపై దాడి చేయడంతో పరుగులు తీశారు. గ్రామానికి చెందిన గాది కృష్ణ, పర్వత అశ్విక, అనపర్తి బాలు, గాది సత్యనారాయణ, చామంతి వీరకనకలక్ష్మి, మడికి సతీష్, పర్వత హర్షికతోపాటు మరో 9 మందిని పిచ్చికుక్క గాయపరచినట్టు స్థానికులు తెలిపారు. గ్రామస్థులు కుక్కను వెంటాడి హతమార్చారు. ఆస్పత్రికి వచ్చిన వారికి ప్రాథమిక చికిత్స చేశామని స్థానిక వైద్యురాలు రాజకుమారి తెలిపారు. గ్రామంలో పలుచోట్ల కుక్కలు ప్రమాదకరంగా సంచరిస్తున్నాయని అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

● అరటిమార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ట రూ.	గరిష్ట రూ.
కర్పూర	150	350
చక్రకేళి (తెలుపు)	150	300
ఎర్రచక్కర కేళి	300	400
అమృతపాణి	250	320
బుషావళి	140	300
అరటి (బొంత)	100	300

- రావులపాలెం

● కొబ్బరి మార్కెట్ ధరలు

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	11000-11500
కొత్తకొబ్బరి (రెండవరకం)	10000
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	12500
గటగట (వెయ్యి)	8000
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	12500
గటగట (వెయ్యి)	7,500
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	12000-13000
కొత్త(పచ్చి) (వెయ్యి)	11500-12500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

చంద్రన్న పెళ్లి కానుకలకు రంగం సిద్ధం

ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు

అమలాపురంటౌన్, జనవరి 3: నిరుపేద కుటుంబంలోని ఆడపిల్లల పెళ్లిళ్లకు కానుకలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. ఈనెల నుంచే చంద్రన్న పెళ్లికానుకల పథకానికి ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారని వివరించారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు బుధవారం ఇందుపల్లిలో సర్పంచ్ బొంతు విజయకుమారి, బండారులంకలో సర్పంచ్ బడుగు సత్యనారాయణ అధ్యక్షతన జరిగాయి. సభలకు సీనియర్ ఐఏఎస్ అధికారి, పరిశీలకుడు పాండాతో పాటు ఎమ్మెల్యే ఆనందరావు హాజరయ్యారు. బండారులంక జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఎమ్మెల్యే ఆనందరావు కబడ్డీ ఆడి అందరినీ ఆకట్టుకున్నారు. జడ్పీటీసీ సభ్యురాలు అధికారి జయవెంకటలక్ష్మి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పెచ్చెట్టి చంద్రమౌళి, ఆర్డీవో బీవీ రమణ, ప్రత్యేకాధికారి డాక్టర్ అడబాల విశ్వేశ్వరరావు, ఎంపీడీవో ఎ.శారారాణి, తహసీల్దార్ బండి బేబిజ్ఞానాంబ, ఉపసర్పంచ్‌లు బొంతు గోవిందుశెట్టి, పిచ్చిక శ్యామ్, మల్లుల పోలయ్య, చింత శంకరమూర్తి, పుత్సల వరదరాజులు, కార్యదర్శులు జీవీస్ నారాయణ, రుద్రరాజు ఎస్‌ఎస్ సూరపరాజు పాల్గొన్నారు.



చంద్రన్న సంక్రాంతి కిట్లను అందిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు

అమలాపురం టౌన్‌లో..

పట్టణ పరిధిలోని 7, 8 వార్డుల్లో జరిగిన గ్రామసభల్లో ఎమ్మెల్యే ఆనందరావు పాల్గొని లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందించారు. మున్సిపల్ ఛైర్మన్ చిక్కాల గణేష్, వైస్‌ఛైర్మన్ పెచ్చెట్టి విజయలక్ష్మి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ మెట్ల రమణబాబు, మున్సిపల్ కమిషనర్ సీహెచ్‌వీవీఎస్ బాపిరాజు, తిక్కిరెడ్డి నేతాజీ, కౌన్సిలర్ సరిదే నాగరాజకుమారి పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య భద్రతకు చంద్రబాబు కృషి

ఉప్పలగుప్తం, జనవరి 3: ప్రజల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. నంగవరంలో బుధవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లీబిడ్డలకు పౌష్టికాహారం, పాఠశాలల్లో చిన్నారులకు మధ్యాహ్న భోజనం సరఫరా చేస్తూ ఆరోగ్య పరిరక్షణకు ఏర్పాట్లు చేశారన్నారు. జన్మభూమిలో దరఖాస్తు చేసుకున్నవారందరికీ పెన్షన్లు మంజూరు చేస్తామన్నారు. గ్రామంలో అర్హులకు పెన్షన్లు, గృహరుణాలు మంజూరు కావడం లేదని సర్పంచ్ జున్నూరి వెంకటేశ్వరరావు ఎమ్మెల్యేకు విన్నవించారు. అనంతరం వివిధ సంక్షేమ ఫలాలను పంపిణీ చేశారు. ప్రత్యేకాధికారి సీహెచ్ శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆర్డీవో బీవీ రమణ, ఏఎంసీ ఛైర్మన్ నిమ్మకాయల సూర్యనారాయణమూర్తి, జడ్పీటీసీ సభ్యుడు దేశంశెట్టి వెంకట లక్ష్మీనారాయణ, గుర్గింక చిన్నా, గొలకోటి చిన్నా, గుర్గింక వెంకన్నబాబు, తహసీల్దార్ సలాది సుబ్బారావు, ఎంపీడీవో జేఎల్ఎన్ దీక్షితులు, పంచాయతీ కార్యదర్శి గోవర్ధనరావు, సతీష్, చీకట్ల నాని పాల్గొన్నారు. సన్నవిల్లిలో జరిగిన కార్యక్రమంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. సర్పంచ్ బి. నాగమణి, టీడీపీ నాయకులు చిక్కం పెదబాబు, గనిశెట్టి గణపతి, మాజీ సర్పంచ్ తొత్తరమూడి నరసింహారావు పాల్గొన్నారు.

అల్లవరంలో

అల్లవరం, జనవరి 3: దేవగుప్తం విద్యుత్ సబ్‌స్టేషన్ ద్వారా ఆరు గ్రామాలకు విద్యుత్ సరఫరాయం కల్పిస్తున్నామని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. దేవగుప్తం, సామంతకుర్రు, ఎస్.పల్లిపాలెం గ్రామాల్లో సర్పంచ్‌లు బూల వెంకటరమణి, చెదళ్ల సుధాకర్, చింతా నాగమణి అధ్యక్షతన బుధవారం జన్మభూమి-మాఊరు సభలు నిర్వహించారు. సీనియర్ ఐఏఎస్ అధికారి, జన్మభూమి పరిశీలకుడు ఎం.పాండా, ఎంపీపీ చింతా ఝాన్సీలక్ష్మీగౌరి, జడ్పీటీసీ సభ్యురాలు వేగిరాజు వెంకటసత్యవీణ, టీడీపీ ప్రముఖులు గునిశెట్టి చినబాబు, దాట్ల గోపీరాజు, సాధనాల వెంకటరావు, వేగిరాజు వెంకట్రాజు, చింతా శ్రీను, తోలేటి నానాజీ, ఎంపీటీసీ సాధనాల మాణిక్యం, ఆకుల లక్ష్మణరావు, కాకిలేటి సూరిబాబు, కొపనాతి తాతాజీ, చిట్టూరి శ్రీను, గుబ్బల నాగేశ్వరరావు, లోక్‌నాథ్, తహసీల్దార్ వి.సత్యవతి, ఎంపీడీవో వి.శాంతామణి పాల్గొన్నారు.



అల్లవరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనందరావు

రైతులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు

అంతర్వేది, జనవరి 3 : సఖినేటిపల్లి మండలంలో రైతులకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేలా చూస్తామని అగ్రికల్చర్ జేడీ కేవీఎస్ ప్రసాద్ అన్నారు. గుడిమూల గ్రామంలో ఉన్న వైర్ కెనాల్‌ను బుధవారం ఆయన పరిశీలించి రైతులతో భేటీ అయ్యారు. అగ్రికల్చర్ అధికారి డీడీ మాధవరావు, ఏడీ హరిప్రసాద్ దాళ్వా పరినాట్లకు సంబంధించి రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాల్వ నీరు సక్రమంగా రావడం లేదని ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి పూర్తిస్థాయిలో నీరందించాలని కోరారు. అనంతరం పంట దిగుబడులపై, మందుల వాడకంపై రైతులకు పలు సూచనలు అందించారు. కార్యక్రమంలో ఏవో ఎస్.రాకేష్, సర్పంచ్ కందుల సూర్యప్రకాశరావు, రైతులు తాతరాజు, గుబ్బల శ్రీను, యు.రామకృష్ణంరాజు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న ప్రసాద్

ఎస్టీయూ కౌన్సిల్ సమావేశాల విజయవంతానికి పిలుపు



సావిత్రిభాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సంఘం సభ్యులు

అల్లవరం, జనవరి 3: రాజానగరంలో జనవరి 7న జరిగే జిల్లా ఎస్టీయూ కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని మండలశాఖ అధ్యక్షుడు మోసుగంటి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆయన అధ్యక్షతన మండల శాఖ నూతన కార్యవర్గ సమావేశం జరిగింది. సంఘ పురోభివృద్ధికి అందరూ ఐక్యతతో కృషిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎస్టీయూ నాయకులు యాళ్ల జ్యోతికుమార్, కేవీవీఎస్ శివకుమార్, జిల్లా అభయ కన్వీనర్ ఎన్.శివప్రసాద్, ఎస్ఎస్ పల్లంరాజు, ఎస్ఎన్ఎకెహెచ్ శివకుమార్, తోట బాలకృష్ణ, కుసుమ రమేష్‌బాబు, కేపీ విశ్వనాథ్ పాల్గొన్నారు.

విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల ఆందోళన



ఆందోళన చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు

అమలాపురం రూరల్, జనవరి 3: విద్యుత్‌సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరినీ దశలవారీగా రెగ్యులర్ చేయాలనే డిమాండ్‌తో ఈదరపల్లిలోని విద్యుత్‌శాఖ కార్యాలయం వద్ద బుధవారం రాష్ట్ర విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. డివిజన్ సంఘం అధ్యక్షుడు పీవీఆర్ నాయుడు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామసమయంలో కాంట్రాక్టు కార్మికులు నిరసన తెలిపారు. కాంట్రాక్టు కార్మికులను సంస్థలో విలీనం చేసి డిపార్టుమెంట్ ఉద్యోగులుగా గుర్తించి నేరుగా జీతాలు చెల్లించాలని కోరారు.

అనంతరం డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం దిగిరాకుంటే ఈనెల 27నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. సంఘం కోశాధికారి వి.రాజాబాబు, ఏవీవీ దుర్గాప్రసాద్, ఎంవీ బ్రహ్మం, ఎస్కే మున్వర్, కె.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు

అమలాపురం రూరల్, జనవరి 3: జనుపల్లి మన్నాకాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో దళితసేన ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. సర్పంచ్‌లు చుట్టుగుళ్ల జ్యోతి, నక్కా సంపత్‌కుమార్, ఎంపీటీసీ ఈతకోట సత్యవతి, పోతుల సుభాష్‌చంద్రబోస్, బూల విజయబాబు, కారెం సిద్ధయ్య, చుట్టుగుళ్ల సత్తిబాబు పాల్గొన్నారు.

లారీ ఢీకొనడంతో ఉపాధి కూలీ మృతి

ప్రత్తిపాడు, జనవరి 3: రాచపల్లి అడ్డరోడ్డు వద్ద బుధవారం లారీ ఢీకొనడంతో ఉపాధి కూలీ బాతుకూరి సత్యనారాయణ మృతిచెందాడు. రాచపల్లి గ్రామానికి చెందిన సత్యనారాయణ ఉపాధి పనుల్లో పాల్గొని అడ్డరోడ్డు సెంటర్‌కు సైకిల్‌పై వస్తుండగా అతనిని రాజమహేంద్రవరం నుంచి తునివైపు వెళుతున్న లారీ ఢీకొంది ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సత్యనారాయణను ముందుగా స్థానిక ఆస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం కాకినాడ తరలిస్తుండగా మార్గమధ్యంలో సత్యనారాయణ మృతిచెందినట్టు పోలీసులు తెలిపారు.

సత్యనారాయణకు ఇద్దరు కుమారులు ఉన్నారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

7న అమలాపురంలో కళోత్సవాలు

అమలాపురం టౌన్, జనవరి 3: రసవాహిని సాంస్కృతిక కళావేదిక అమలాపురం శాఖ ఆధ్వర్యంలో ఈనెల 7న స్థానిక రోటరీ కల్యాణ మండపంలో కళోత్సవాలు నిర్వహించనున్నట్టు అధ్యక్షుడు మహ్మద్ షెహన్‌షా తెలిపారు. 7వ తేదీ మ ధ్యాహ్నం 2 గంటల నుంచి కళోత్సవాలు ప్రారంభమవు తాయని, సాయంత్రం 6.30 గంటలకు మార్గశిర్ష రచిం చిన ప్రస్థానం నాటక ప్రదర్శన జరుగుతుందని షెహ న్‌షా తెలిపారు. కళోత్సవాల వివరాలు తెలుసుకునేం దుకు సెల్: 9949133016ను సంప్రదించాలని కోరారు.

సంక్షిప్తం

మహిళా సాధికారతకు ప్రధాని మోదీ కృషి

అమలాపురం టౌన్, జనవరి 3: మహిళా సాధికారత కోసం మోదీ నిరంతరా యంగా కృషి చేస్తున్నారని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్టూరి రాజేశ్వరి అన్నారు. దొమ్మేటివారివీధిలో దొంగ నాగజ్యోతి అధ్యక్షతన బుధవారం మహిళామో ర్చా సమావేశం నిర్వహించారు. బేటీబచావో, బేటీ పడావో పథకం ద్వారా ఆడపిల్లల సంరక్ష ణకు కేంద్రం తీసుకున్న చొరవను అభినందిం చారు. జిల్లా ఉపాధ్యక్షురాలు దొంగ రామలక్ష్మి, బొక్కా బాలామణి, కొప్పిశెట్టి కనకదుర్గాభవాని, చప్పిడి హైమావతి, కడలి తులసి, గుత్తుల నాగలక్ష్మి పాల్గొన్నారు.

పిచ్చికుక్క స్వైరవిహారం

16 మందికి గాయాలు

శంఖవరం, జనవరి3: స్థానిక వైష్ణవ మాన్యం కాలనీలో పిచ్చికుక్క 16 మందిని గాయపరిచింది. కుక్క ఒక్కసారిగా గ్రామస్థు లపై దాడి చేయడంతో పరుగులు తీశారు. గ్రామానికి చెందిన గాది కృష్ణ, పర్వత అశ్విక, అనపర్తి బాలు, గాది సత్యనారాయణ, చామంతి వీరకనకలక్ష్మి, మడికి సతీష్, పర్వత హర్షికతోపాటు మరో 9 మందిని పిచ్చికుక్క గాయపరిచినట్టు స్థానికులు తెలిపారు. గ్రామ స్థులు కుక్కను వెంటాడి హతమార్చారు. ఆస్పత్రికి వచ్చిన వారికి ప్రాథమిక చికిత్స చేశామని స్థానిక వైద్యురాలు రాజకుమారి తెలి పారు. గ్రామంలో పలుచోట్ల కుక్కలు ప్రమాదక రంగా సంచరిస్తున్నాయని అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

● అరటిమార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ట రూ.	గరిష్ట రూ.
కర్పూర	150	350
చక్రకేళి (తెలుపు)	150	300
ఎర్రచక్కర కేళి	300	400
అమృతపాణి	250	320
బుషావళి	140	300
అరటి (బొంత)	100	300

- రావులపాలెం

● కొబ్బరి మార్కెట్ ధరలు

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	11000-11500
కొత్తకొబ్బరి (రెండవరకం)	10000
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	12500
గటగట (వెయ్యి)	8000
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	12500
గటగట (వెయ్యి)	7,500
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	12000-13000
కొత్త(పచ్చి) (వెయ్యి)	11500-12500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

చంద్రన్న పెళ్లి కానుకలకు రంగం సిద్ధం

ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు


చంద్రన్న సంక్రాంతి కిట్లను అందిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు

అమలాపురంటౌన్, జనవరి 3: నిరుపేద కుటుంబంలోని ఆడపిల్లల పెళ్లిళ్లకు కానుకలు అం దించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. ఈనెల నుంచే చంద్రన్న పెళ్లికానుకల పథకానికి ముఖ్య మంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారని వివరించారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు బుధవారం ఇందుపల్లిలో సర్పంచ్ బొంతు విజయకుమారి, బండారులంకలో సర్పంచ్ బడుగు సత్యనారాయణ అధ్యక్షతన జరిగాయి. సభలకు సీనియర్ ఐఏఎస్ అధికారి, పరిశీలకుడు పాండాతో పాటు ఎమ్మెల్యే ఆనందరావు హాజరయ్యారు. బండారులంక జడ్పీ ఉన్నత పాఠశా ల ప్రాంగణంలో ఎమ్మెల్యే ఆనందరావు కబడ్డీ ఆడి అందరినీ ఆక ట్టుకున్నారు. జడ్పీటీసీ సభ్యురాలు అధికారి జయవెంకటలక్ష్మి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పెచ్చెట్టి చంద్రమౌళి, ఆర్డీవో బీవీ ర మణ, ప్రత్యేకాధికారి డాక్టర్ అడబాల విశ్వేశ్వరరావు, ఎంపీడీవో ఎ.శారారాణి, తహసీల్దార్ బండి బేబీజ్ఞానాంబ, ఉపసర్పంచ్‌లు బొంతు గోవిందుశెట్టి, పిచ్చిక శ్యామ్, మల్లుల పోలయ్య, చింతా శంకరమూర్తి, పుత్సల వరదరాజులు, కార్యదర్శులు జీవీస్ నారా యణ, రుద్రరాజు ఎస్ఎస్ సూరపరాజు పాల్గొన్నారు.

అమలాపురం టౌన్‌లో..

పట్టణ పరిధిలోని 7, 8 వార్డుల్లో జరిగిన గ్రామసభల్లో ఎమ్మెల్యే ఆనందరావు పాల్గొని లబ్దిదారులకు సంక్షేమ ఫలాలు అందించారు. మున్సిపల్ ఛైర్మన్ చిక్కాల గణేష్, వైస్‌ఛైర్మన్ పె చ్చెట్టి విజయలక్ష్మి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ మెట్ల రమణబా బు, మున్సిపల్ కమిషనర్ సీహెచ్‌వీవీఎస్ బాపిరాజు, తిక్కిరెడ్డి నే తాజీ, కౌన్సిలర్ సరిదే నాగరాజకుమారి పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య భద్రతకు చంద్రబాబు కృషి

ఉప్పలగుప్తం, జనవరి 3: ప్రజల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తు న్నారని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. నంగవ రంలో బుధవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లీబిడ్డలకు పౌష్టికాహారం, పాఠశాలల్లో చిన్నారులకు మధ్యాహ్న భోజనం సర ఫరా చేస్తూ ఆరోగ్య పరిరక్షణకు ఏర్పాట్లు చేశారన్నారు. జన్మ భూమిలో దరఖాస్తు చేసుకున్నవారందరికీ పెన్షన్లు మంజూరు చేస్తామన్నారు. గ్రామంలో అర్హులకు పెన్షన్లు, గృహరుణాలు మంజూరు కావడం లేదని సర్పంచ్ జున్నూరి వెంకటేశ్వరరావు ఎమ్మెల్యేకు విన్నవించారు. అనంతరం వివిధ సంక్షేమ ఫలాలను పంపిణీ చేశారు. ప్రత్యేకాధికారి సీహెచ్ శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆర్డీవో బీవీ రమణ, ఏఎంసీ ఛైర్మన్ నిమ్మ కాయల సూర్యనారాయణమూర్తి, జడ్పీటీసీ సభ్యుడు దేశంశెట్టి వెంకట లక్ష్మీనారాయణ, గుర్రింక చిన్నా, గొలకోటి చిన్నా, గుర్రింక వెంకన్నబాబు, తహసీల్దార్ సలాది సుబ్బారావు, ఎంపీడీవో జేఎల్ఎన్ దీక్షితులు, పంచాయతీ కార్యదర్శి గోవర్ధనరావు, సతీష్, చీకట్ల నాని పాల్గొన్నారు. సన్నవిల్లిలో జరిగిన కార్యక్రమంలో గ ర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. సర్పంచ్ బి. నాగమణి, టీడీపీ నాయకులు చిక్కం పెదబాబు, గనిశెట్టి గణపతి, మాజీ సర్పంచ్ తొత్తరమూడి నరసింహారావు పాల్గొన్నారు.

అల్లవరంలో

అల్లవరం, జనవరి 3: దేవగుప్తం విద్యుత్ సబ్‌స్టేషన్ ద్వారా ఆరు గ్రామాలకు విద్యుత్ సదుపాయం కల్పిస్తున్నామని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. దేవగుప్తం, సా మంతకుర్రు, ఎస్.పల్లిపాలెం గ్రామాల్లో సర్పంచ్‌లు బూల వెంక టరమణి, చెదళ్ల సుధాకర్, చింతా నాగమణి అధ్యక్షతన బుధ వారం జన్మభూమి-మాఊరు సభలు నిర్వహించారు. సీనియర్ ఐఏఎస్ అధికారి, జన్మభూమి పరిశీలకుడు ఎం.పాండా, ఎంపీపీ చింతా ఝాన్సీలక్ష్మీగౌరి, జడ్పీటీసీ సభ్యురాలు వేగిరాజు వెంకటస త్యవీణ, టీడీపీ ప్రముఖులు గునిశెట్టి చినబాబు, దాట్ల గోపీ రాజు, సాధనాల వెంకటావు, వేగిరాజు వెంకట్రాజు, చింతా శ్రీను, తోలేటి నానాజీ, ఎంపీటీసీ సాధనాల మాణిక్యం, ఆకుల లక్ష్మణ రావు, కాకిలేటి సూరిబాబు, కొపనాతి తాతాజీ, చిట్టూరి శ్రీను, గుబ్బల నాగేశ్వరరావు, లోక్‌నాథ్, తహసీల్దార్ వి.సత్యవతి, ఎంపీడీవో వి.శాంతామణి పాల్గొన్నారు.


అల్లవరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనందరావు

రైతులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు


రైతులతో మాట్లాడుతున్న ప్రసాద్

అంతర్వేది, జనవరి 3 : సఖినే టిపల్లి మండలంలో రైతులకు ప్రభు త్వ పథకాలు సక్రమంగా అందేలా చూస్తామని అగ్రికల్చర్ జేడీ కేవీఎస్వీ ప్రసాద్ అన్నారు. గుడిమూల గ్రామంలో ఉన్న వైర్ కెనాల్‌ను బుధ వారం ఆయన పరిశీలించి రైతులతో భేటీ అయ్యారు. అగ్రికల్చర్ అధికారి డీడీ మాధవరావు, ఏడీ హరిప్రసాద్ దాళ్వా పరినాట్లకు సంబంధించి రైతు లతో మాట్లాడి సమస్యలు అడిగి తె లుసుకున్నారు. కాల్వ నీరు సక్రమంగా రావడం లేదని ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి పూర్తిస్థా యిలో నీరందించాలని కోరారు. అనంతరం పంట దిగుబడులపై, మందుల వాడకంపై రైతులకు పలు సూచనలు అందించారు. కార్యక్రమంలో ఏవో ఎస్.రాకేష్, సర్పంచ్ కందుల సూర్యప్రకాశరావు, రైతులు తాతరాజు, గుబ్బల శ్రీను, యు.రామకృష్ణంరాజు పాల్గొన్నారు.

విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల ఆందోళన


ఆందోళన చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు

అమలాపురం రూరల్, జనవరి 3: విద్యుత్‌సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మి కులందరినీ దశలవారీగా రెగ్యులర్ చేయాలనే డిమాండ్‌తో ఈదరపల్లిలోని విద్యుత్‌శాఖ కా ర్యాలయం వద్ద బుధవారం రాష్ట్ర విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో నిరస న తెలిపారు. డివిజన్ సంఘం అధ్యక్షుడు పీ వీఆర్ నాయుడు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజ న విరామసమయంలో కాంట్రాక్టు కార్మికులు నిరసన తెలిపారు. కాంట్రాక్టు కార్మికులను సంస్థలో విలీనం చేసి డిపార్టుమెంట్ ఉద్యోగు లుగా గుర్తించి నేరుగా జీతాలు చెల్లించాలని కోరారు.

అనంతరం డివిజనల్ ఇంజనీర్ కార్యాల యంలో వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం దిగిరాకుంటే ఈనెల 27నుంచి నిరవధిక సమ్మె కు దిగుతామని హెచ్చరించారు. సంఘం కోశాధికారి వి.రాజాబాబు, ఏవీవీ దుర్గాప్రసాద్, ఎంవీ బ్రహ్మం, ఎస్‌కే మున్వర్, కె.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ఎస్టీయూ కౌన్సిల్ సమావేశాల విజయవంతానికి పిలుపు


సావిత్రిభాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సంఘం సభ్యులు

అల్లవరం, జనవరి 3: రాజానగరంలో జనవరి 7న జరిగే జిల్లా ఎస్టీయూ కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని మండ లశాఖ అధ్యక్షుడు మోసుగంటి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆయన అధ్యక్షతన మండల శాఖ నూతన కార్యవర్గ సమావేశం జరిగింది. సంఘ పురోభివృద్ధికి అందరూ ఐక్యతతో కృషిచే యాలని నాయకులు పిలుపునిచ్చారు. సావి త్రిభాయి పూలే జయంతి సందర్భంగా చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఎస్టీయూ నాయకులు యాళ్ల జ్యో తికుమార్, కేవీవీఎస్ శివకుమార్, జిల్లా అభయ కన్వీనర్ ఎన్.శివప్రసాద్, ఎస్ఎస్ ప ల్లంరాజు, ఎస్ఎస్ఎన్‌కేహెచ్ శివకుమార్, తోట బాలకృష్ణ, కుసుమ రమేష్‌బాబు, కేపీ విశ్వనాథ్ పాల్గొన్నారు.

సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు

అమలాపురం రూరల్, జనవరి 3: జనుపల్లి మన్నాకాలనీలోని ప్రభుత్వ పాఠశా లలో దళితసేన ఆధ్వర్యంలో సావిత్రిభాయి పూలే జయంతిని నిర్వహించారు. కార్యక్ర మంలో భాగంగా విద్యార్థులకు పుస్తకాలు, పె న్నులు పంపిణీ చేశారు. సర్పంచ్‌లు చుట్టుగుళ్ల జ్యోతి, నక్కా సంపత్‌కుమార్, ఎంపీటీసీ ఈతకోట సత్యవతి, పోతుల సుభాష్‌చంద్ర బోస్, బూల విజయబాబు, కారెం సిద్దయ్య, చుట్టుగుళ్ల సత్తిబాబు పాల్గొన్నారు.

లారీ ఢీకొనడంతో ఉపాధి కూలీ మృతి

ప్రత్తిపాడు,జనవరి 3: రాచపల్లి అడ్డరోడ్డు వద్ద బుధవారం లారీ ఢీకొనడంతో ఉపాధి కూలీ బాతుకూరి సత్యనారాయణ మృతిచెందాడు. రాచపల్లి గ్రామానికి చెందిన సత్యనారాయణ ఉపాధి పనుల్లో పాల్గొని అడ్డరోడ్డు సెంటర్‌కు సైకిల్‌పై వస్తుండగా అతనిని రాజమహేంద్రవరం నుంచి తునివైపు వెళుతున్న లారీ ఢీకొంది ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సత్యనారాయణను ముందుగా స్థానిక ఆస్పత్రికి తరలించి ప్రాథ మిక చికిత్స అనంతరం కాకినాడ తరలిస్తుం డగా మార్గమధ్యంలో సత్యనారాయణ మృతిచెం దినట్లు పోలీసులు తెలిపారు.

సత్యనారాయణకు ఇద్దరు కుమారులు ఉన్నారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నా మని పోలీసులు తెలిపారు.

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

అనపర్తి, జనవరి 3: అనపర్తి మండలంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులను సత్కరించి వారిని గౌరవించారు. ఉపాధ్యాయ సంఘ నాయకుడు పోలిరామారెడ్డి ప్రతి పాఠశాలకు వెళ్లి మహిళా ఉపాధ్యాయులకు చిరు కానుకలు అందజేస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. మహేంద్రవాడలోని ఎంపీయూపీ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.

సమాచారం

మట్టి తవ్వకాలు: జేసీబీ, టిప్పర్ల సీజ్

రంగంపేట, జనవరి 3: మండల పరిధిలోని దొడ్డిగుంట గ్రామంలోని 301-1 సర్వేనెంబర్‌లోని ఎ 5-48 సెంట్లలో అక్రమంగా మట్టి తవ్వుకుని తోలుకుంటున్న ప్రొక్లెయిన్, 5 టిప్పర్లను విజిలెన్సు, రెవెన్యూ అధికారులు సీజ్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు బుధవారం రాత్రి తరలించారు. ఈసర్వేనెంబర్ మట్టి తవ్వకాలకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని తహసీల్దార్ తెలిపారు. ఈపొలంలో మట్టి తవ్వి అక్రమంగా తరలిస్తున్నారంటూ విజిలెన్సు అధికారులకు ఫిర్యాదురావటంతో విజిలెన్సు అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇరువురు ఎస్ఐలతో కలిపి సిబ్బంది దాడులు నిర్వహించారు. మైనింగ్ అధికారులు కూడా బుధవారం సాయంత్రం పొలానికి చేరుకున్నారు. ఈమేరకు ప్రొక్లెయినర్‌ను, 5టిప్పర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించారని సర్వేయర్ రమణమూర్తి తెలిపారు. ఈమేరకు నివేదిక తమ ఉన్నతాధికారులకు పంపుతామని తహసీల్దార్ తెలిపారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

అనపర్తి, జనవరి 3: అనపర్తిలోని ఎఫ్‌సిఐ గొడౌన్స్ సమీపంలో బుధవారం రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. సామర్లకోట రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పడాల శ్రీనివాసరెడ్డి(43) బుధవారం పొలంలో పనిచేస్తున్న తన తండ్రికి భోజనం తీసుకువెళ్లే క్రమంలో రైలు పట్టాలు దాటుతున్నాడు. దీనితో విశాఖపట్నం వెళ్లే రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకుని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

బిక్కవోలులో బైక్ చోరీ

బిక్కవోలు, జనవరి 3: బిక్కవోలులో బుధవారం తన బైక్ చోరీకి గురైందని రాజమండ్రికి చెందిన కేతా బాలఏసు ప్రశాంతకుమార్ నుంచి ఫిర్యాదు అందిందని బిక్కవోలు ఎస్ఐ బి.వినయ్‌ప్రతాప్ తెలిపారు. బిక్కవోలు ప్రాచీన ఆలయాల దర్శనానికి వచ్చి ఆలయం ముందు బండి వుంచి స్వామిని దర్శనం చేసుకుని వచ్చేటప్పటికి తన బండి కనబడక పోవడంతో అతను తమకు ఫిర్యాదు చేసాడన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్ఎస్ఎస్ శిబిరం

అనపర్తి, జనవరి 3: అనపర్తిలోని జీబీఆర్ బీఈడీ, డీఈడీ కళాశాలలో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా బుధవారం విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్యామల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు విరివిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా విద్యార్థులు గ్రామంలో అనేక చోట్ల మొక్కలు నాటి వాటి ప్రయోజనాలకు సంరక్షించాల్సిన ఆవశ్యకతను ప్రజలకు వివరించారు.

● సినిమా గైడ్

అనపర్తి:

సూర్యశ్రీ	అదిరింది
సత్యగౌరి	ఒక్కడు మిగిలాడు

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి



అనపర్తి మండలం దుప్పలపూడి జన్మభూమిలో చంద్రన్న భీమా మంజూరు పత్రం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

అనపర్తి, జనవరి 3: 2029 నాటికి దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను అత్యుత్తమ రాష్ట్రంగా తీర్చి దిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఐదవ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా బుధవారం అనపర్తి మండలం కొప్పవరం గ్రామంలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశంలోనే బడ్జెట్‌లో సగ భాగం సంక్షేమ పథకాలకే కేటాయిస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈసందర్భంగా గ్రామంలో ఇటీవల మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి చంద్రన్నబీమా పథకం ద్వారా రూ.2లక్షల విలువైన బీమా మంజూరు పత్రాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తేతలి ఉమామహేశ్వరి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ సిరసపల్లి నాగేశ్వరరావు, అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యుడు సత్తి దేవదానరెడ్డి, ఉప సర్పంచ్ సూరారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కర్రి వెంకటరామారెడ్డి, మండల ప్రత్యేకాధికారి కాకి నాగేశ్వరరావు, నియోజకవర్గ ప్రత్యేకాధికారిణి సీతామహాలక్ష్మి, తహసీల్దార్ ఆదినారాయణ, ఎంపీడీవో మాలతి, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం

అనపర్తి, (పెదపూడి), జనవరి 3: పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు అన్నారు. పెదపూడి మండలం అచ్యుతాపురంలో బుధవారం జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. లోటు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింప జేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కృషిని ప్రజలు గుర్తించాలన్నారు. తెలుగుదేశం ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలన్నారు. ఈసందర్భంగా మండలంలో చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీని ఎమ్మెల్సీ చిక్కాల ప్రారంభించారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి పేద వాడికి వైద్యం అందుబాటులోకి తీసుకురావాలని, ప్రభుత్వం అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తుందన్నారు. గర్భిణి నుంచి పుట్టిన చిన్నారి పెరిగే వరకూ వారికి అవసరమైన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జుత్తుగ సూర్యకుమారి, జడ్పీటీసీ చిర్రా వరప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు శివరామారెడ్డి, జుత్తుగ కృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోండి

బిక్కవోలు, జనవరి 3: ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు పేర్కొన్నారు. మెళ్లూరులో బుధవారం సర్పంచ్ పెదిరెడ్డి వీరన్న అధ్యక్షతన జన్మభూమి-మాఊరు గ్రామసభ జరిగింది. సభలో ఎంఎల్‌సీ మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులందరూ మీసమక్షంలో వున్నారు, కనుక మీసమస్యలను వారి ద్వారా నెరవేర్చుకునేందుకే ప్రభుత్వం ఈకార్యక్రమం చేపట్టిందన్నారు. ప్రభుత్వం ఆర్థిలోటుతో వున్నా సంక్షేమ పథకాలను అమలుకు వెనుకాడడం లేదన్నారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం ఈకార్యక్రమం చేపట్టిందన్నారు. అధికారులందరూ మీదగ్గరకు వచ్చి సమస్యలు తెల్సుకుని వాటిని వెంటనే పరిష్కరిస్తారన్నారు. అనంతరం రూ.75వేలు సబ్సిడీతో కూడిన పవర్‌టిల్లర్‌ను ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే కలిసి అందజేశారు. చంద్రన్న ఉపకారవేతనాలను, సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. సభలో 62 ఫిర్యాదులు వచ్చినట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ అశోక్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బేరా వేణమ్మ, అన్నవరం దేవస్థాన పాలకమండలి సభ్యుడు సత్తి దేవానందరెడ్డి, మండల ప్రత్యేకాధికారి బి.సురేష్, ఇన్‌చార్జి తహసీల్దార్ టి.తేజోమణి, ఏవో సీహెచ్. శివశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆరికరేవులలో జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో 79 ఫిర్యాదులు అందినట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో బి.అశోకుమార్ తెలిపారు.

చంద్రబాబుకు ప్రజల మద్దతు కావాలి

కోటపాడు(రంగంపేట), జనవరి 3: ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశయాల మేరకు రాష్ట్ర దశ, దిశ మార్చే ప్రయత్నాలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజల మద్దతు ఆశీర్వచనాలు అందించాలని అనపర్తి ఎమ్మెల్యే ఎన్.రామకృష్ణారెడ్డి కోరారు. కోటపాడు సర్పంచ్ బి.వీరమ్మ అధ్యక్షతన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా ప్రతినెలా 50 వేల మందికి సుమారు రూ.600కోట్లు పింఛన్లు అందిస్తున్న ఘనత చంద్రబాబుదే అన్నారు. చంద్రన్న బీమా పథకం దేశంలో ఎక్కడా లేదని, రాష్ట్రంలోనే ఉందని, ఈపథకం వల్ల ఎన్నో కుటుంబాలకు భరోసా ఇస్తున్నారన్నారు. గ్రామంలో దేవాదాయ శాఖ భూమిలో పాకలు వేసుకున్నవారు తమకు పట్టాలు అందించాలని ఎమ్మెల్యేను అభ్యర్థించారు. యూపీ పాఠశాలను ఉన్నత పాఠశాలకు అప్‌గ్రేడ్ చేయాలని ఎస్ఎమ్‌సీ ఛైర్మన్ ఎ సత్యనారాయణ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. అనంతరం చంద్రన్న కానుకలు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. బుధవారం వెంకటాపురం, కోటపాడు గ్రామసభలలో 182 వినతిపత్రాలు అందజేశారు. 89 వినతులు పింఛన్ల కోసం, 32 రేషన్‌కార్డులకోసం, 35 ఇళ్లస్థలాల కోసం, 8 మంది గృహనిర్మాణాల కోసం దరఖాస్తు చేసుకున్నారని అధికారులు తెలిపారు. జన్మభూమి కార్యక్రమంలో యూపీస్కూల్ విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించగా, ప్రథమ బహుమతి పొందిన బాలికను అభినందించిన ఎమ్మెల్యే ఆమెకు జ్ఞాపికను అందించారు. జడ్పీవైస్‌ఛైర్మన్ పి.నళినీకాంత్, ఎంపీపీ ఎన్.వీరవేణి, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎన్ త్రిమూర్తులు, నియోజకవర్గ ప్రత్యేకాధికారి, ఐసీడీఎస్ పీడీ సీతారామలక్ష్మి, ఐసీడీఎస్ పీవో లక్ష్మీ,ఉపాధి ఏపీడీ రంగనాయకులు,ఏపీవో రమణకుమార్, ఎంపీడీవో విజయబాస్కర్, తహసీల్దార్ కృష్ణమూర్తి, ఎంఈవో శ్రీనివాసరావు, హెచ్ ఎమ్ ఎం వెంకట్రావ పాల్గొన్నారు.

ఆర్థిక, ఆరోగ్యపరిస్థితులపై చర్యలు తీసుకోవాలి

వెంకటాపురం (రంగంపేట), జనవరి 3: ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజల సామాజిక, ఆర్థిక, ఆరోగ్యపరిస్థితులపై ముఖ్యమంత్రి చంద్రబాబు పలు పథకాలను ప్రవేశపెట్టారని, వీటిని సక్రమంగా అధికారులు అమలు జరపాలని జడ్పీ వైస్ ఛైర్మన్ పి.నళినీకాంత్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎన్.త్రిమూర్తులు కోరారు. వెంకటాపురంలో జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ వాసంశెట్టి సత్యవతి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో వారు మాట్లాడారు. ప్రజలు పథకాలు గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. పలువురు అధికారులు తమ శాఖల పనితీరును, అభివృద్ధిని వివరించారు. పీహెచ్‌సీ వైద్యాధికారిణి లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఉచితవైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం చంద్రన్నసంక్రాంతి కానుకలు, దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌లు అందించారు. ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక అంగన్‌వాడీ కార్యకర్త శ్రీదేవి ఏర్పాటుచేసిన సామూహిక సీమంతాల్లో గర్భిణులకు చీరలు,స్వీట్లు అందించి ఆశీర్వదించారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మావతి, ఎంపీటీసీ నాగేశ్వరరావు, డివిజన్ ప్రత్యేకాధికారి సురేష్‌కుమార్, ఎంపీడీవో విజయబాస్కర్, తహసీల్దార్ కృష్ణమూర్తి, మండల కోఆప్షన్‌సభ్యుడువరప్రసాద్, బోడెం రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.



రంగంపేట మండలం కోటపాడు గ్రామసభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే



పెదపూడి మండలం అచ్యుతాపురం జన్మభూమిలో చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ చిక్కాల, ఎమ్మెల్యే



బిక్కవోలు మెళ్లూరులో పవర్‌టిల్లర్‌ను రైతుకు అందిస్తున్న ఎంఎల్‌సి చిక్కాల, ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

ఎస్‌టీయూ మండల అధ్యక్షుడిగా రమేష్



బిక్కవోలు, జనవరి 3: బిక్కవోలు మండల ఎస్‌టీయూ అధ్యక్షుడిగా సబ్బారావు రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం బిక్కవోలులో ఎస్‌టీయూ కౌన్సిల్ సమావేశం జరిగింది. సమావేశంలో గౌరవ అధ్యక్షుడిగా జి.మహాలక్ష్మి, ప్రధానకార్యదర్శిగా జేఎస్. ప్రసాద్, అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్‌వివి. సుబ్బారెడ్డి, టివిబిఎస్. ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా ఎంవి. సుబ్బారావు, వై.సుభాషిణి, వైవి. రమణ, బి.సీతారామ్, ఆర్థిక కార్యదర్శిగా కె.సత్యనారాయణ, జిల్లా కౌన్సిలర్స్‌గా వి.భామిరెడ్డి, కెవి.రాఘవరెడ్డి, బి.శ్రీనివాసరావు, జి. సత్తిరెడ్డి, ఎన్. సత్యానందం, కె.ఆదిరెడ్డి, పి.శ్రీనివాస్‌లు ఎన్నికయ్యారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు పి.సుబ్బరాజు హాజరయ్యారు.

27 నుంచి విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమ్మె

విద్యుత్ డీఈ, ఏడీఈలకు సమ్మెనోటీసులు అందజేత.

రంగంపేట. జనవరి 3: 20ఏళ్లుగా విద్యుత్‌సంస్థలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు 23వేల మందిని విద్యుత్‌సంస్థలో విలీనంచేసుకుని సంస్థ నేరుగా జీతాలు ఇవ్వాలంటూ ఏపీ విద్యుత్‌కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం నేతలు కోరుతున్నారు. రాష్ట్రకమిటీ పిలుపుమేరకు భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేస్తూ ఈనెల 27 నుంచి తాము నిరవధిక సమ్మెకు దిగుతున్నామంటూ జగ్గంపేట డివిజన్ కమిటీ అధ్యక్షకార్యదర్శులు డిడ్డి సుబ్బారావు, గారపాటి నరసింహారావుల ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ ఉద్యోగులు జగ్గంపేట విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ ఎస్.రమణమూర్తి, ఏడీఈ మీన కేతనరావులకు సమ్మె నోటీసును అందించారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను విలీనం చేసుకుని సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం జీతం ఇవ్వాలని, అనుభవాన్ని, వయస్సును పరిగణలోకి తీసుకుని దశలవారీగా వీరిని క్రమబద్ధీకరించాలని, విధినిర్వహణలో మరణించిన ఉద్యోగి కుటుంబానికి రూ.20లక్షలు ఇచ్చి, వారికుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలనే డిమాండ్లతో వినతి పత్రాన్ని అందించారు. డివిజన్‌లోని పలు సబ్‌స్టేషన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

కొంకుదురులో కబడ్డీ పోటీలు

బిక్కవోలు, జనవరి 3: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం కొంకుదురు ఉన్నతపాఠశాలలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా హెచ్ఎం కె.అమ్మిరెడ్డి మాట్లాడుతూ శారీరధారుఢ్యానికి క్రీడలు దోహదపడతాయన్నారు. పీఈటీ వీవీ విశ్వనాథం క్రీడలను పర్యవేక్షిస్తున్నారు. మండలంలోని అన్ని పాఠశాలలోను క్రీడలను జరుపుతున్నారని మండల విద్యాశాఖాధికారి వై.శివ రామకృష్ణయ్య తెలిపారు.

కళాజాతలను విజయవంతం చేయాలి: మేయర్

కాకినాడ అర్బన్, జనవరి 3: జన్మభూమి కార్యక్రమాల్లో భాగంగా కాకినాడ రాజా ట్యాంక్ ఆవరణలో ప్రతిరోజు సాయంత్రం ప్రదర్శించనున్న కళాజాతాలను పెద్ద సంఖ్యలో ప్రజలు తిలకించాలని నగర మేయర్ సుంకర పావని పేర్కొన్నారు. ఈ మేరకు రాజాట్యాంక్‌లోని జన్మభూమి స్ఫూర్తి కేంద్రంలో ఏర్పాటు చేసిన కళాజాతాలను మేయర్ ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ కె.శివ పార్వతి, అదనపు కమి షనర్ వై.శ్రీనివాసరావు, కార్పొరేటర్లు, అధి కారులు పాల్గొన్నారు. కాకినాడకు చెందిన కూచిపూడి కళాకారులు బి.సత్యనారాయణ బృందం, తోలు బొమ్మలాట కళాకారులు టీఎస్ మూర్తి బృందం కళాజాతాలను ప్రదర్శించారు.

'పండూరు' పనుల పరిశీలన

కాకినాడరూరల్, జనవరి3: ఈ నెల 6న కాకినాడ రూరల్ మండలం పండూరు మంచినీటి పథకాన్ని ఐటీ, పంచాయతీరాజ్ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభిస్తున్నారు. ఈ సందర్భంగా సీపీడబ్ల్యూఎస్ పథకం పనులను రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, జేసీ2 రాధాకృష్ణ మూర్తి బుధవారం పరిశీలించారు.

సినిమాలు

ఆనంద్	2 కంట్రీస్
అంజని	ప్రాజెక్టు డెడ్
గీత్	జ్యూమాంజి వెల్‌కమ్ టు ద జంగల్
సంగీత్	ఒక్క క్షణం
దేవీస్క్రీన్1	ఎంసీఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి
దేవీస్క్రీన్ 2	ఒక్క క్షణం
దేవీస్క్రీన్ 3	2 కంట్రీస్
శ్రీప్రియ	హలో
పద్మప్రియ	ఎంసీఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి
సీ1	ఎంసీఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి
సీ2	హలో
మయూరి	....
సత్యగౌరి	గృహం
తిరుమల	జ్యూమాంజి వెల్‌కమ్ టు ద జంగల్
వీర్‌కమల్	2 కంట్రీస్
లక్ష్మి	2 కంట్రీస్

రైతుబజారు ధరలు

ఉల్లి	38-40
అల్లం	48
బంగాళాదుంప	11-15
నీటి వంకాయ	20
తెల్ల వంగ	24
ముచ్చ వంకాయ	20
మెట్ట వంకాయ	24
బెండకాయ	26
బీరకాయ	44
దొండకాయ	30
కాకరకాయ	28
ఆకాకరకాయ	60
చిక్కుళ్లు	20
బొబ్బర్లు	20
గోరుచిక్కుళ్లు	24
దోస	14
క్యారెట్	46
బీట్‌రూట్	30
కంద	30
చేమ	32
చిలగడదుంప	30
క్యాబేజి	24
టమాటా	10
అనబ (ఒకటి)	18-20
అరటి (ఒకటి)	3-5
మునగ (ఒకటి)	5-8
మామిడి (ఒకటి)	20
పొట్లకాయ (ఒకటి)	12-14
కాలిఫ్లవర్ (ఒకటి)	15-18
బరంపురం మిర్చి	34
సన్నాలు మిర్చి	28
బజ్జి మిర్చి	40
క్యాప్సికమ్	40
కీరదోస	20
బీన్స్	74
ముల్లంగి	20
కొత్తిమీర	20
పుదీనా	50
కరివేపాకు	55
దబ్బకాయ	12-14

భానుగుడి

సమస్యలు లేని డివిజన్‌లుగా తీర్చిదిద్దుతాం

సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

కాకినాడ అర్బన్; జనవరి 3: వచ్చే జన్మభూమి నాటికి సమస్యలు లేని డివిజన్‌లుగా తయారు చేయడమే లక్ష్యమని సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. స్థానిక గొడారి గుంట రామాలయం వద్ద బుధవారం నిర్వహించిన 9వ డివిజన్ జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ప్రజలు సమస్యలను కార్యాలయాలకు వెళ్లి చెప్పుకోవడానికి సమయం పడుతున్నందున ప్రభుత్వం ప్రజల వద్దకే అధికారులను ఈ కార్యక్రమం ద్వారా పంపుతోందన్నారు. ఇప్పటికే నాలుగు విడతల జన్మభూమి కార్యక్రమాల ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేసిందన్నారు. జన్మభూమి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమస్యలు పరిష్కరించడానికి జన్మభూమి కార్యక్రమం పండుగ వంటిదన్నారు. ఎన్‌టీఆర్ వైద్య సేవలతో 108 రకాల మందులు ఉచితంగా అందజేస్తుందన్నారు. గుండె, కిడ్నీ వంటి జబ్బులకు రెండున్నర లక్షలు వరకు సహాయం అందజేస్తుందన్నారు. పార్టీవేరైనా ప్రజా ప్రతినిధులందరూ కలిసి పనిచేసి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మేయర్ సుంకర పావని, డిప్యూటీ మేయర్ కాలా సత్తిబాబు, డివిజన్ కార్పొరేటర్ కంపర రమేష్, కమిషనర్ కె.శివపార్వతి, అదనపు కమిషనర్ వై.శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ ఇంజనీర్ విజయ్ కుమార్, రెవిన్యూ అధికారి ఆకుమర్తి శామ్యూల్, ఐసీడీఎస్ సీడీపీవో పంతం సావిత్రి, టీడీపీ నగర అధ్యక్షుడు సుంకర తిరుమలకుమార్, కార్పొరేటర్ గుత్తుల అచ్చియమ్మ, టీడీపీ నాయకులు సీకోటి అప్పలకొండ, వాసం శెట్టి చిట్టప్ప, అంబటి చిన్న, సీహెచ్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండబాబు



సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న బీసీ నాయకులు

సావిత్రిబాయి పూలే సేవలు ప్రశంసనీయం

కార్పొరేషన్, జనవరి 3: మహిళలు చదువుకుంటేనే అన్నింటా రాణించవచ్చనే చైతన్యం తీసుకువచ్చిన బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి సావిత్రీబాయి పూలే అని బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చొల్లంగి వేణుగోపాల్ కొనియాడారు. బుధవారం కాకినాడ ఆర్ అండ్‌బి అతిథి గృహంలో మహాత్మజ్యోతిరావుపూలే సతీమణి సావిత్రీబాయి పూలే 185వ జయంతిని ఘనంగా నిర్వహించారు. సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ సావిత్రీ బాయి పూలే జయంతి అయిన జనవరి 3వ తేదీని జాతీయ మహిళా ఉపాధ్యాయ (మహిళా గురుపూజోత్సవం)దినోత్సవంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యను మహిళలకు దగ్గర చేసిన సావిత్రీ బాయి పూలే చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. అనంతరం జీజీహెచ్ ఎదురుగా గల జ్యోతీరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు ప్రముఖ న్యాయవాదులు కముజు శ్రీనివాసరావు, కడలి త్రిమూర్తులు, వాసంశెట్టి సూర్యరావు, బీసీ కులాల అధ్యక్షులు మాకినీడి గణేష్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వాసంశెట్టి రాజేశ్వరరావు, ఇరుసుమళ్ల విష్ణు, పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు, బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు పి.బాలయ్య, నందగోపాల్, డీఎస్‌పీ ప్రసాద్ పాల్గొన్నారు.

దుమ్ములపేటలో హైస్కూల్ నిర్మించాలి

కాకినాడ సిటీ ఎమ్మెల్యేకు విద్యార్థుల వినతి



హైస్కూల్ నిర్మించాలని ప్లకార్డులు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

కాకినాడ అర్బన్,జనవరి 3: దుమ్ముల పేటలో హైస్కూల్ నిర్మించాలని విద్యార్థులు ప్లకార్డులతో నినాదాలు చేశారు. బుధవారం స్థానిక దుమ్ముల పేట ఎలిమెంటరీ పాఠశాలలో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి విచ్చేసిన కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు వద్ద విద్యార్థులు నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమానికి ఆధ్వర్యం వహించిన దుమ్ములపేట మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు పేర్ల దుర్గారామ్ మాట్లాడుతూ ఎలిమెంటరీ స్కూల్ ఎదురుగా గల 5500 గజాల ప్రభుత్వ స్థలంలో పురాతనమైన నూకాల మ్మ గుడి ఉందన్నారు. ఈ స్థలంలో 4 వేల గజాల స్థలంలో హైస్కూల్ నిర్మించి, 1500 గజాల స్థలంలో అమ్మవారి గుడి కట్టించాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే కొండబాబు సానుకూలంగా స్పం దించారు. పెద్దలు, పిల్లల కోరిక ప్రకారం ఈ స్థలంలో బడి, గుడి రెండు కట్టి స్తామని ప్రకటించారు. దీంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

పేద వృద్ధులకు చీరల పంపిణీ

పోర్టుసిటీ,జనవరి 3: నగర పరిధిలోని 3,9వ డివిజన్‌లలో పేద వృద్ధులకు మదర్‌థెరిస్సా సేవా సంస్థ సభ్యులు చీరలు పంపిణీ చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో సంస్థ సభ్యులు 3,9 డివిజన్‌లలో అన్నదానం చేసి 100 మంది నిరుపేద వృద్ధులకు చీరల పంపిణీ చేశారు. అనంతరం సంస్థ అధ్యక్షురాలు లీలా ప్రశాంతి మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా మురికి వాడల్లో నిరుపేదలకు వైద్య సదుపాయం తోపాటు, ఓల్డేజ్ హోమ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి రాయుడు లక్ష్మీ, సుధాలక్ష్మీ, షద్రక్, మంగాయమ్మ, కిరణ్, కమల పాల్గొన్నారు.



చీరలు పంపిణీ చేస్తున్న సంస్థ సభ్యులు

గర్భిణులకు సామూహిక సీమంతాలు

కాకినాడ అర్బన్, జనవరి 3: ఐదవ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా స్థానిక గొడారిగుంట రామాలయం వద్ద ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం సామూహిక సీమంతాలు జరిపారు. గర్భిణులకు పసుపు కుంకుమలు, చీర, పండ్లు, స్వీట్లు అందజేశారు. ఐసీడీఎస్ సీడీపీవో పంతం సావిత్రి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేటర్ కంపర రమేష్, నోడల్ అధికారి, రెవిన్యూ అధికారి ఆకుమర్తి శామ్యూల్, ఆర్ఐ కామేశ్వరిరూప. ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా సీడీపీవో సావిత్రి మాట్లాడుతూ ప్రతి డివిజన్ లో గర్భిణులకు సీమంతాలు నిర్వహిస్తున్నామన్నారు.



గొడారిగుంటలో సీమంతాలు చేస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

స్వయం ఉపాధికి నైపుణ్యాలను పెంచుకోవాలి

సర్పవరం జంక్షన్ కాకినాడరూరల్, జనవరి 3: నిరుద్యోగ యువతీ, యువకులు స్వయం ఉపాధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి కోరారు. బుధవారం స్థానిక రమణయ్యపేట శివారు సర్పవరం రహదారిలో ఎఫ్‌సీఐ కాలనీలో ప్రవీణ్ బిజినెస్ డవెలప్‌మెంట్ అండ్ అడ్వజర్ సంస్థ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి కౌశల్ వికాస యోజన (పీఎంకేఎస్‌వై) ఉచిత శిక్షణా కేంద్రంలో టైలరింగ్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న 120 మంది మహిళలకు సర్టిఫికెట్, కిట్‌లను పంపిణీ చేశారు. పీఎంకేఎస్‌కేలో టైలరింగ్‌లో 3 నెలలపాటు శిక్షణ పొందిన వారికి కేం ద్రం నెలకు రూ. 1000 స్టైఫండ్, ఉత్పాదకతనిచ్చే వ్యాపారానికి ముద్రణా లోన్ కింద రూ. 1 వరకు లోన్ మంజూరు చేస్తాందని శిక్షణా సంస్థ ఇన్‌చార్జి కె.సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఇన్‌చార్జి పిల్లి సత్యనారాయణమూర్తి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎం.ప్రకాశ్‌గౌడ్, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.



కిట్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి

వామనావతారంలో వేణుగోపాల స్వామి



నాగమల్లితోట జంక్షన్, జనవరి 3: కాకినాడ దేవాలయం వీధిలోని వేణుగోపాలస్వామి బుధవారం వామనావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ధనర్మాస మహోత్సవాల్లో భాగంగా వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈవో అడబాల శ్రీనివాసరావు, ఆలయ చైర్మన్ ఎ. ప్రసాదరావు, ధర్మకర్తలు ఆండాళ్ళు, నరసింహమూర్తి పాల్గొన్నారు

కాకినాడ సిటీ

భానుగుడి - కార్పొరేషన్ - కాకినాడ అర్బన్ -
నాగమల్లితోట జంక్షన్ - సర్పవరం జంక్షన్ -కాకినాడ క్రైం

ఆంధ్రజ్యోతి 5

తూర్పుగోదావరి •గురువారం
4 జనవరి 2018
www.andhrajyothy.com





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ చిక్కాల, సాంబమూర్తినగర్‌లో రేషన్‌కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే కొండబాబు

ప్రజలందరికీ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు

కాకినాడ అర్బన్, జనవరి 3: ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు ఏ మేరకు అందుతున్నాయో తెలుసుకోవడమే జన్మభూమి ఉద్దేశ్యమని ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు పేర్కొన్నారు. 5వ విడత జన్మభూమిలో భాగంగా బుధవారం సాయంత్రం స్థానిక సంజయ్‌నగర్ పాఠశాల వద్ద 12వ డివిజన్ లో గ్రామసభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చిక్కాల మాట్లాడుతూ పేదల జీవనస్థితిగతులు మెరుగుపరిచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత లోటు బడ్జెట్ ఉన్నా, పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తోన్నారని తెలిపారు. ఈ వేదిక ద్వారా ప్రజలు తమ సమస్యలు తెలియజేయవచ్చన్నారు.

సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మొదటి విడత జన్మభూమిలో ప్రజలు మాట్లాడనిచ్చే వారు కాదన్నారు. నాలుగు విడతలలో వారి సమస్యలు చాలా వరకు పరిష్కరించామని, ఆరవ విడత జన్మభూమిలో ప్రజలకు సమస్యలే ఉండవన్నారు. అనంతరం దుమ్ముల పేట స్కూల్‌లో 10వ డివిజన్ సభ, రాజీవ్‌గృహకల్ప కమ్యూనిటీ హాల్‌లో 11వ డివిజన్ సభ, సాంబమూర్తినగర్ కమ్యూనిటీ హాల్‌లో 13వ డివిజన్ సభ నిర్వహించారు. సంజయ్‌నగర్, దుమ్ముల పేట జన్మభూమి సభలకు పెద్ద సంఖ్యలో మహిళలు తరలివచ్చారు. కార్యక్రమాలలో మేయర్ సుంకర పావని, డిప్యూటీ మేయర్ కాలా సత్తిబాబు, కార్పొరేటర్లు మోసా దానమ్మ, గద్దేపల్లి దానమ్మ, తుమ్మల సునీత, వొమ్మి బాలాజీ, కమిషనర్ కె.శివపార్వతి, తహసిల్దార్ బాలసుబ్రహ్మణ్యం, టీడీపీ నగర అధ్యక్షుడు సుంకర తిరుమల కుమార్, రెవెన్యూ అధికారి డీవీఎస్ఎన్ మురళి, డీఈ సుబ్బారావు, కార్పొరేటర్లు పేరాబత్తుల లోవబాబు, బలువూరి రామకృష్ణ, కోరుమిల్లి బాలప్రసాద్, కో ఆప్షన్ సభ్యుడు యాళ్ల వెంకట రామకృష్ణ, టీడీపీ నాయకులు తుమ్మల కొండలరావు, మోసా పేతూరు, గద్దేపల్లి దాసు, తుమ్మల రమేష్, పేర్ల దుర్గారామ్, గాది శివ రామకృష్ణ, దిబ్బాడ పోలరాజు పాల్గొన్నారు.



సీఎం చంద్రబాబును కలిసి పుష్పగుచ్ఛం అందిస్తున్న స్టాలిన్

ఉప ప్రణాళిక నిధులు

నూరుశాతం ఖర్చు చేయాలి

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కమిటీ సభ్యుడు స్టాలిన్‌బాబు

కాకినాడ(ఆంధ్రజ్యోతి)జనవరి 3: సీఎం చంద్రబాబును జిల్లా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేలపూడి స్టాలిన్‌బాబు బుధవారం వెలగపూడి సచివాలయంలో కలిశారు. నూతన సంవత్సరం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక నిధులు నూటికి నూరుశాతం ఖర్చు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సీఎంకు విజ్ఞప్తి చేశారు. ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు వచ్చిన నేపథ్యంలో నిధులు ఖర్చుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, రానున్న బడ్జెట్‌లో నూతన పథకాలను ప్రవేశపెట్టేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తోన్న ప్రస్తుత పథకాలతో పాటు ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి ప్రత్యేక పథకాలను ప్రవేశపెట్టాలన్నారు. గత ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు కాకినాడ కార్పొరేషన్‌కు రూ. 110 కోట్లు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళడంలో స్టాలిన్‌బాబు కృషిని ముఖ్యమంత్రి అభినందిస్తూ మరింతగా ముందుకు వెళ్లేందుకు రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలను రూపొందించాలని సూచించారు.

'బూత్ కమిటీల బలోపేతానికి శక్తి కేంద్రాలు'

భానుగుడి,జనవరి 3: వచ్చే సాధారణ ఎన్నికలకు జిల్లాలోని 18 శాసన సభ స్థానాలకు, 3 పార్లమెంట్ స్థానాలకు పోటీ చేయడానికి సిద్ధంగా ఉండేలా పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయడానికి పార్టీ ఆదేశాల మేరకు శక్తి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షులు యెనిమిరెడ్డి మాల కొండయ్య తెలిపారు. ఒక్కొక్క శక్తి కేంద్రం పరిధిలో 5 పోలింగ్ బూత్‌లు వస్తాయన్నారు. శక్తి కేంద్రానికి ఒక బలమైన నాయకుడిని ఇన్‌చార్జిగా నియమిస్తామన్నారు. ఆ ఇన్‌చార్జి తన పరిధిలోని 5 పోలింగ్ బూత్‌లకు ఇన్‌చార్జిలను నియమిస్తామన్నారు. ఈ విధంగా జిల్లాలోని 4200 పోలింగ్ కేంద్రాలు 837 శక్తి కేంద్రాలుగా ఏర్పాటు కానున్నాయన్నారు. ఈశక్తి కేంద్రాల ద్వారా ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరయ్యే గృహాలు జన్మభూమి కమిటీలతో సంబంధం లేకుండా బీజేపీ నాయకులు ,కార్యకర్తలే అర్హులకు గృహాలు లభించేలా కృషి చేస్తారన్నారు. జన్మభూమి కమిటీలకు కేంద్రం అమలు చేస్తోన్న ప్రజా సంక్షేమ పథకాలకు ఎటువంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న జన్మభూమి కార్యక్రమాల్లో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఫోటో ఎక్కడా కూడా పెట్టడం లేదన్నారు. కేంద్రం ద్వారా నిధులు పొందుతూ ప్రధానమంత్రి ఫోటో పెట్టడానికి ఎందుకు భయపడుతున్నారో అర్థం కావడం లేదన్నారు.

మహిళా డిగ్రీ కళాశాలలో

ప్రాంగణ ఎంపికలు

కాకినాడ అర్బన్. జనవరి 3: ప్రముఖ చిట్ ఫండ్స్, టెలికాం సంస్థలలో నియామకాల కోసం అన్నవరం సత్యవతీదేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈ నెల 5వ తేదీ ఉదయం 9.30 గంటలకు ప్రాంగణ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రత్నగిరి తెలిపారు. అభ్యర్థులు డిగ్రీ, డిప్లమో పూర్తి చేసి ఉండా లన్నారు. డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఈ ప్రాంగణ ఎంపికలు హాజరు కావచ్చన్నారు. అభ్యర్థులు రెండు ఫొటోలు, ఒరిజినల్ మార్క్సలిస్ట్ కాపీలు, ఆధార్ కార్డుతో హాజరు కావాలని కళాశాల జవహర్‌నాలెడ్జ్ సెంటర్ సమన్వయకర్త ఎం.సు వర్చల తెలిపారు. గ్రూప్ డిస్కషన్ , వ్యక్తి గత ఇంటర్వ్యూ ద్వారా ఈ ప్రాంగణ ఎంపికలు నిర్వహిస్తామని తెలిపారు. నెలకు రూ 15 వేలు వరకు వేతనం ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. వివరాలకు 98662 66371 లో సంప్రదించాలన్నారు.

గాయపడిన వ్యక్తి మృతి

జీజీహెచ్(కాకినాడ)జనవరి 3: గ్యాస్ సిలెండర్ నాబ్ సరిగా అమరక పోవడంతో గ్యాస్ లీకై ఈతకోటలో గత నెల 28న భారీ అగ్ని ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. క్షతగాత్రులను కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతోన్న వారిలో పరిస్థితి విషమించి మంగళవారం మందా వెంకటేశ్వరావు మరణించాడు. గాయాల పాలైన మరో వృద్ధుడు పెనుమాక వెంకటకృష్ణా రావు (62) బుధవారం మృతి చెందాడు.



జన్మభూమి కార్యక్రమంలో ప్రతిజ్ఞచేస్తున్న ఎమ్మెల్యే అనంతలక్ష్మి, ప్రజాప్రతినిధులు, అధికారులు

'పేదల అభ్యున్నతే టీడీపీ ప్రభుత్వ ధ్యేయం'

కాకినాడరూరల్, జనవరి3: పేదల అభ్యున్నతే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి తెలిపారు. కాకినాడ రూరల్ మండలం సర్పవరంలో బుధవారం నిర్వహించిన 5వ విడత జన్మభూమి, మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే అనంతలక్ష్మి, జేసీ రాధాకృష్ణమూర్తి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రూరల్ ప్రత్యేకాధికారిణి సి.భవాని అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి, మాఊరు గ్రామసభలో ఎంపీపీ పుల్ల సుధాచందు, జడ్పీటీసీ సభ్యులు సత్యవతి చలపతి, కోఆప్షన్ సభ్యుడు ప్రకాష్‌గౌడ్, వైస్ఎంపీపీ కర్రి గోపాల కృష్ణ, ఎంపీడీవో విశ్వనాథరెడ్డి, తహసీల్దార్ సింహాద్రి పాల్గొన్నారు. మొదటిగా ప్రజా ప్రతినిధులు అధికారులు జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.4కోట్ల నిధులతో భావ నారాయణస్వామి ఆలయ సమీపంలో ప్రధాన రహదారిపై వంతెన నిర్మిస్తామన్నారు. గ్రామంలో 142 మందికి నూతన పింఛన్లు, 45మందికి రేషన్‌కార్డులు మంజూరయ్యాయని తెలిపారు. జేసీ రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ సమస్యలను తెలిపేందుకు 1100ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. జన్మభూమిలో ఇళ్లస్థలాలు, రేషన్‌కార్డులు, పింఛన్ల కోసం మొత్తం 518 అర్జీలు అందాయని ఎంపీడీవో విశ్వనాథరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. సూర్యారావుపేటలో బుధవారం ఉదయం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ మల్లిబాబు, ఏఈలు, డీఈలు సర్పవరం సర్పంచ్ బొండాడ విజయలక్ష్మణ్, ఎంపీటీసీ సభ్యులు, టీడీపీ నాయకులు పుల్ల ప్రభాకరరావు, సూర్యప్రకాష్‌రావు, చక్రధర్, రాంబాబు, సీతయ్యదొర తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

కాకినాడ అర్బన్, జనవరి 3: లయన్స్ ఎలైట్ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలలో భాగంగా బుధవారం స్థానిక చల్లా ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పేద విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ మేరకు క్లబ్ ఫౌండర్ ముంజులూరి విశ్వేశ్వరరావు నేతృత్వంలో ముగ్గురు విద్యా ర్థులకు సైకిళ్లు అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు అజ్జరపు మల్లికార్జునరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లింగమల్లు కృష్ణమూర్తి మాట్లా డుతూ లయన్స్ ఎలైట్ సభ్యులు నిర్వహిస్తోన్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తి దాయకంగా ఉన్నాయన్నారు.క్లబ్ కార్యదర్శి కందుకూరి చంద్రమౌళీశర్మ, మాండలిక వెంకటశాస్త్రి, చల్లా నిరంజన్ , డాక్టర్ చంద్రగుప్త, సీతారామ్, రవికుమార్, నండూరి సుబ్బారావు, శ్రీరామరాజు. వెంకటరామారావు పాల్గొన్నారు.

వేళంగి కళాశాలలో చిత్రలేఖనం పోటీలు

కరప, జనవరి 3:వేళంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు, ఆరోగ్యం-ఆనందం అనే అంశంపై చర్చాగోష్టి నిర్వహించారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. పెనుగుదురు సంధ్య ఫిజియోథెరపీ కళాశాల విద్యార్థులు పెనుగుదురు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సంధ్య ఫిజియోథెరపీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ధర్మేంద్రకుమార్, అధ్యాపకులు రత్నకిరణ్, ప్రతిభ, ఏవో రామ కృష్ణ, వేళంగి కళాశాల ప్రిన్సిపాల్ మేడూరి సూర్యమోహన్, జాతీయ సేవాపథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జీఎస్ఆర్ కృష్ణారావు, లైబ్రేరియన్ డీవీకే వర్మ, డీఆర్‌కే రెడ్డి, కె.చిన్నబ్బాయి పాల్గొన్నారు.

ఆటలపై ఆసక్తి పెంచుకోవాలి

కరప, జనవరి 3: విద్యార్థులు చదువుతో బాటు ఆటల పట్ల ఆసక్తి పెంచుకోవాలని నడకుదురు హెచ్‌ఎం వీఎస్ సుజాత సూచించారు. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆమె కరాటే శిక్షణాతరగతులను ప్రారంభించి మాట్లాడారు. అనంతరం కరాటే మాస్టర్ యు.లోవరాజు తొమ్మిదో తరగతి బాలికలకు కరాటేలో మెలకువలను నేర్పారు. బండి మార్షల్ ఆర్ట్స్ కో-ఆర్డినేటర్ టి.అబ్బులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

టూరిస్ట్ పోలీస్ విభాగం ప్రారంభం

యానాం, జనవరి 3: పుదుచ్చేరిలో పర్యటించేందుకు వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న సందర్శకులకు సహకరించడం, వారికి తగిన సమాచారం అందించడానికి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సునీల్‌కుమార్ గౌతమ్ టూరిస్ట్ పోలీస్ విభాగాన్ని ప్రారంభించారు. టూరిస్ట్ పోలీస్ పోలీసులు సందర్శకులకు సహకరించడంతో పాటు నేరాలు జరగకుండా చర్యలు తీసుకుంటారని డీజీపీ తెలిపారు. వీరిని ప్రత్యేకంగా గుర్తించడానికి ఎరుపు రంగు పోలీస్ టోపీలకు బదులుగా నీలిరంగు టోపీలను కేటాయించామన్నారు. వీరికి మాతృభాషతో పాటు ఆంగ్లం, హిందీ, ఫ్రెంచ్ బాషల్లో శిక్షణ కల్పించారు. 20 మంది పోలీసులతో ఈ విభాగం ఏర్పాటైంది.

సమస్యల పరిష్కారానికి జన్మభూమి

ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి

కరప, జనవరి 3: ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి-మాఊరు గ్రామసభలు దోహదపడతాయని ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని పెనుగుదురు, జడ్.బావారంలో బుధవారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభల్లో ఆమె మాట్లాడారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుక, కొత్త రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. రైతులకు మందులు పంపిణీ చేశారు. జన్మభూమి ప్రాధాన్యతను వివరిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగాన్ని చదివి వినిపించారు. టీడీపీ జిల్లాప్రధానకార్యదర్శి పిల్లి సత్తిబాబు, ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు బుంగా సింహాద్రి, కరప డీసీ చైర్మన్ కోటగిరి మహేంద్రబాబు, వైస్ఎంపీపీ గొల్లపల్లి ధనలక్ష్మిబుజ్జి, సర్పంచ్‌లు పులపకూర కుంతీభవానీ, పంపన మణిరాంబాబు, ఎమ్‌పీడీఓ కామశాస్త్రి, ఇన్‌చార్జ్ తహసీల్దార్ సీహెచ్.విజయశ్రీ, పంచాయతీ కార్యదర్శులు ఎస్.శ్రీనివాస్, సీహెచ్.ఆనందమోహన్‌కుమార్ పాల్గొన్నారు.



పెనుగుదురులో సీమంతాలు జరుపుతున్న ఎమ్మెల్యే అనంతలక్ష్మి

పోలవరం పాదయాత్రకు కదిలిరండి:నులుకుర్తి

కరప, జనవరి 3: ఈనెల 7వ తేదీన ధవళేశ్వరం నుంచి చేపట్టే పోలవరం పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కదిలి రావాలని పీసీసీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నులుకుర్తి వెంకటేశ్వరరావు కోరారు. కరపలో బుధవారం పార్టీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలవరం సాధన కోసం తమ పార్టీ 7 నుంచి పదో తేదీ వరకూ ధవళేశ్వరం నుంచి పోలవరం వరకూ పాదయాత్ర చేస్తుందన్నారు. ఈ పాదయాత్ర కార్యక్రమానికి కాకినాడరూరల్ నియోజకవర్గం నుంచి 200మంది వరకు కార్యకర్తలు హాజరవుతారన్నారు. 10న పోలవరం ప్రాజెక్ట్ చెంత ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరాహారదీక్ష చేసి అనంతరం బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టే ఈ పాదయాత్రను పుదుచ్చేరి సీఎం నారాయణస్వామి ప్రారంభిస్తారన్నారు. పోలవరంపై బీజేపీ, టీడీపీలు కల్లబొల్లి కబుర్లు చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత పరస్పర ఆరోపణలతో విమర్శలు చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు పెద్దాడ సుబ్బారాయుడు, కొప్పాడ గోపాలకృష్ణ, వెలుగుబంట్ల సూరిబాబు, పబ్బినీడి కృష్ణ, గుత్తుల సత్తిబాబు, పెంకే ప్రసాద్, వాసంశెట్టి స్వామి, బోస్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పీసీసీ బీసీసెల్‌అధ్యక్షుడు నులుకుర్తి

పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం

కరప:అరట్లకట్ట ముత్యాల సుబ్బన్న మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. పదో తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు తల్లిదండ్రుల సహకారంతో నిత్యం అల్పాహారం అందిస్తామని హెచ్ఎమ్ పత్తి సత్యనారాయణ తెలిపారు. ఎంఈవో కొప్పుల బులికృష్ణవేణి, సర్పంచ్ కంటే సావిత్రి సత్తిబాబు, పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షుడు యేశెట్టి సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

కరప, జనవరి3: కరప మండలం వేళంగిలో బుధవారం జరిగిన రోడ్డుప్రమాదంలో ఇద్దరు వృద్ధులు తీవ్రంగా గాయపడ్డారు. జి.బావారం గ్రామానికి చెందిన ఇద్దరు వృద్ధులు మద్యం సేవించి మోటర్‌సైకిల్‌పై వెళుతూ ఆర్టీసీ బస్సును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. క్షతగాత్రులు కాకినాడలో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నారని పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

• సినిమా గైడ్

యానాం

శ్రీపద్మ	ఎంసీఏ
శ్రీవీరేశ్వర	జవాన్
దేవీమహల్(తాళ్లరేవు)	ఎంసీఏ

త్వరలో స్టూడెంట్ పోలీస్ కేడర్ ఏర్పాటు

యానాం, జనవరి 3: నియోజకవర్గంలో ప్రజలతో పోలీసులు మమేకమై ఉండేందుకు ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా స్టూడెంట్ పోలీస్ కేడర్‌ను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు సీఐ, ఇన్‌చార్జ్ ఎస్పీ గిడ్ల సత్యనారాయణ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో కొంత మందిని ఎంపిక చేసి స్టూడెంట్ పోలీస్ కేడర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గంలో పెరుగుతున్న రద్దీ దృష్ట్యా ట్రాఫిక్‌పై ప్రత్యేక కార్యాచరణను రూపొందిస్తున్నామన్నారు. పాత్రికేయుల రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని, దీనిలో భాగంగా వారి రక్షణకు ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేశారన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ శివకుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ సత్యనారాయణ

ఫ్లెక్సీలను ధ్వంసం చేసిన వ్యక్తిపై కేసు

కరప, జనవరి 3: గొర్రిపూడి పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న రెండు తెలుగుదేశం పార్టీ ఫ్లెక్సీలను అదే గ్రామానికి చెందిన అనుకుల తణుకులరాజు అనే వ్యక్తి ధ్వంసం చేయడంపై కరప పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ మెల్లం జానకిరామ్ తెలిపిన వివరాల మేరకు... గ్రామానికి చెందిన అనుకుల తణుకులరాజు బుధవారం మధ్యాహ్నం పంచాయతీ కార్యాలయం వద్దకు వచ్చి టీడీపీ ఫ్లెక్సీలను చింపివేశాడు. ఇది చూసిన టీడీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు శ్రీపాదం వెంకటరమణ, యర్రంనీడి దనరాజు, శ్రీను అనే వ్యక్తులు అతన్ని అడ్డుకునే ప్రయత్నంచేయగా చంపుతానని బెదిరించి నానా బూతులు తిట్టాడు. దీనిపై టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటరమణ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్ఐ జానకిరామ్ కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. రెండు రోజుల క్రితం ఇదే మాదిరిగా గ్రామంలో టీడీపీ ఫ్లెక్సీలను వైసీపీ కార్యకర్త ఒకరు చింపివేశాడంటూ టీడీపీ నాయకులు కరప పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే వైసీపీ నాయకులు పెద్దఎత్తున స్టేషన్‌కు చేరుకుని ఆందోళన చేయడం వివాదాస్పదమయ్యింది.

యానాం సమాచారం



పోటీలను ప్రారంభిస్తున్న నిర్వాహకులు, మాట్లాడుతున్న విద్యార్థులు

సంగీత పోటీలలో విజేతలు వీరే

యానాం, జనవరి 3: కేంద్రపాలిత ప్రాంతమైన యానాంలో మంత్రి మల్లాడి కృష్ణారావు ఆధ్వర్యంలో 2018 జనవరి 6 నుంచి 8 వరకు జరగనున్న యానాం ప్రజా ఉత్సవాలు సందర్భంగా నిర్వహించిన సంగీత నృత్య పోటీలలో పలువురు విజేతలుగా నిలిచారని యానాం ప్రజా ఉత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. స్థానిక చిల్డ్రన్ ఆడిటోరియంలో బుధవారం మంటసాల, సినిమా పాటల పోటీలను నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని మాజీ పరిపాలనాధికారి నామాడి అప్పారావు, కోరుకొండ ప్రసాదరావులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలపించిన గీతాలు అందరిని అలరించాయి.

విజేతలు వీరే.... సినిమాపాటల విభాగంలో సబ్ జూనియర్స్‌లో పి.దక్షిత, ఎన్.దేవిషాలిని, ఎ.కృష్ణతులసి,జూనియర్స్‌లో ఎస్.లీలా కుమారి, వి.సిద్ధు, పి.సత్యదుర్గ, సీనియర్స్ విభాగంలో పి.ప్రశాంతి, సీహెచ్ సంతోషి జ్యోతి, కె.రామ్‌జీ ప్రవీణ్‌లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. మంటసాల విభాగంలో సబ్ జూనియర్స్‌లో ఎ.కృష్ణతులసి, ఎన్.వరుణశ్రీసాస్తలు ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచారు. జూనియర్స్‌లో ఎ.కృష్ణవినతి, జి.కుమార్‌రాజా, ఎస్.లీలాకుమారి, సీనియర్స్‌లో కేవీఎల్ మేఘన కె.శంకరం, సీహెచ్ సూర్యారావులు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. న్యాయ నిర్ణేతలుగా కాకరపర్తి వీరవెంకట సత్యనారాయణమూర్తి, నృశింహదేవర శ్రీనివాసశర్మలు వ్యవహరించారు. గురువారం వివిధ విభాగాలలో నృత్య పోటీలు జరగనున్నాయి. ఈ పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి 3 వేలు, ద్వితీయ బహుమతి 2 వేలు, తృతీయ బహుమతి రూ.1500 నగదును ప్రజాఉత్సవాల ముగింపు రోజున మంత్రి మల్లాడి అందజేయనున్నట్లు ఉత్సవాల నిర్వహణ కమిటీ ప్రతినిధి టీఎస్ రాజేశ్వరరావు తెలిపారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న సీఐ

గిరియాంపేట పాఠశాలను సందర్శించిన సీఐ

యానాం, జనవరి 3: గిరియాంపేటలోని ప్రభుత్వ పాఠశాలను పోలీస్‌శాఖ నూతన సీఐ గిడ్ల సత్యనారాయణ సందర్శించారు. విద్యార్థులకు ప్రార్ధన సమయంలో వారితో మాట్లాడారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏ విధమైన సమస్యలు తలెత్తినా తక్షణం తనకు ఫోన్ చేసి సమాచారం అందించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులపట్ల ఉపాధ్యాయులు అశ్రద్ధ వహించకుండా చూసుకోవాలన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

యానాం, జనవరి 3: మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని, తొలి ప్రధానోపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 187వ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్‌నగర్‌లోని కమ్యూనిటీ హాలు వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు జగడ వెంకటేశ్వర్రావు, కె.రఘు, ఎన్.సూర్యప్రకాష్, జల్లి రాఘవేంద్రరావు,కూరాటి ఆదినారాయణ, మోకా అజ్జమ్మ, వివిధ మహిళా సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

